


సంక్రాంతి ప్రత్యేక సంచిక
స్వాతి
ఫిబ్రవరి'౮౦
రూ.5/-
తెలుగు మాసపత్రిక


సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
Prem
THE REFRESHING SOAP
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.
'గులాబి మరియు ఆకుపచ్చ రంగులలో లభించును'
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imageads-2107 Tel


సంక్రాంతి శుభాకాంక్షలతో!
వివాహములకు, పండుగలకు, శుభకార్యములకు,
పోచంపల్లి, కంచి, ధర్మవరం, బెంగుళూరు,
మరియు అన్నిరకముల సిల్క్, కాటన్ ప్రింటెడ్
చీరలకై నేడే విచ్చేయండి!
పోచంపల్లి సిల్క్స్ & సారీస్
పోచంపల్లి సిల్క్స్ & సారీస్
న్యూ మార్కెటింగ్ కాంప్లెక్స్ (అబిడ్స్)
తిలక్ రోడ్, హైదరాబాద్-1
NE:232446

స్థాపకుడు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్-
లీలావతి రాఘవయ్య

ఫిబ్రవరి. 86

సంపుటి- 38

సంచిక 1

1986లో మీ రాశిఫలాలు

అయ్యా! ఇదీ వరస.


కథలు :

సీరియల్స్ :

ఫీచర్స్ :

ఈ నెల ప్రత్యేక కానుక. మధురాంతకం రాజారాంగారితో ఇంటర్వ్యూ.

జ్యోతి : పి. బి. నెం 1824 హైదరాబాదు-20 ఫోన్ : 61180



తొలిమాట

పాఠకులకు రచయితలకు
ప్రకటనదార్లకు జ్యోతి నూతన
సంవత్సర శుభాకాంక్షలు!
ఈ సందర్భంగా జ్యోతి పాఠకులకు
అందిస్తున్న ప్రత్యేక కానుకలు!.....

- జ్యోతి సాహితీ తారలైన కొడవటిగంటి మల్లాది రామకృష్ణశాస్త్రి శ్రీశ్రీ, ఆరుద్ర, తిలక్, చిత్రాల చిత్రాలతో బుక్ మార్కర్....
- మధుర కథకుడు మధురాంతకం రాజారాం గారితో జ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూ!!!

★ ★ ★

ఇంతవరకూ జ్యోతి ప్రచురించిన కార్టూన్లు, మినీ కథలు ప్రత్యేక అనుబంధాలు పాఠకుల విశేష ఆదరాభిమానాలు చూరగొన్నాయి. పాఠకులిచ్చిన ఈ ఉత్సాహంతో జ్యోతి ఈ సంచికతో అందిస్తున్న మరో ప్రత్యేకానుబంధం

1986 లో వివాహ ఫలాలు.

వచ్చే సంచికతో హైదరాబాద్ లో ప్రప్రథమంగా జరగనున్న **ఫిల్మోత్సవ్** లో ప్రదర్శించనున్న చిత్రాల విశేషాలతో **ప్రత్యేక అనుబంధం** అందజేస్తున్నాం!

★ ★ ★

ఈ సంచికతో జ్యోతి **24 వ సంవత్సరం లోకి** అడుగు పెడుతోంది.

సర్వదా మీ ఆదరాభిమానాలు ఆశిస్తూ.....

— ఎడిటర్.

ఉత్తరాలు

జనవరి సంచికలో ఉత్తరమాలికలో సాయిగారు ప్రెషర్‌ని గురించి వ్రాశారు. ఈ మధ్య సాయిగారు తెలుగు పేపర్లు జాస్తిగా చూస్తున్నట్టున్నారు. అందుకే (తెలుగు) ప్రెషర్‌ని గురించి అపార్థం చేసుకున్నారు. అనారోగ్య కారణం వార్తలు పేపర్లో చదివిచెడగొట్టుకుంటే మధ్యలోనే ఆంధ్రుల భవిష్యత్తు ఏమయ్యేట్టు. పెన్షను రాక ఆత్మహత్య చేసుకోవడం చాలా కష్టం. ఇంకో ఏదైనా రాసుంటాం అంటె సహజమైనవారు వస్తారు కదా! అలాంటి అసహజమైన చావువార్త రాయడమెందుకు? ఆంధ్రులకే అర్థశాస్త్రం బాగా తెలుసు. పన్నులు పెంచితేగాని రాబడి పెరగదు. రాబడి పెరుగుతేగాని ప్రభుత్వం ప్రజలకి కావలసిన సౌకర్యాలని సమకూర్చలేదు. అలాంటప్పుడు పన్నులు పెంచమని అడగటంలో ఆశ్చర్యం ఏముంది? ఉదాహరణకి ఇప్పుడు రోడ్లపై ఉన్న చిన్న గోతుల్లోపడి కాలో చెయ్యో విరుచుకుని ఆసుపత్రి పాలవుతున్నారు. ఎక్కువ పన్నులతో వచ్చిన డబ్బుతో పెద్ద గోతులు తీస్తే అందులో పడి ఒకేసారి ప్రాణం పోగొట్టుకోవచ్చు. ఆసుపత్రి ఖర్చు తప్పుతుంది. ఇది సౌకర్యం కాదా? బస్సులు-నీళ్ళు-కరెంటు ఆగిపోవడం ఎందుకో తెలుసా? ఏదైనా సులభంగా దొరుకుతూ ఉంటె దాని విలువ ఉండదు. వాటి విలువ గుర్తు ఉండకపోవడంకోసం అప్పుడప్పుడు ఆపుతూ ఉంటె ప్రజలు జాగ్రత్తగా వాడుకుంటారు. సమస్యలు లేని జీవితం నిజమేగా? నిండా మునిగిన వాడికి చలేమిటి? ధరలు తగ్గడం అంటె ఇక ముందు పెరగబోయే ధరలు ఊహించుకుంటె ఇప్పుడు ధరలు తగ్గినట్టేగా? ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యాధులు లేకపోవడం నిజమేగా! "ప్రాణస్య మరణం ధ్రువం" అన్న సూక్తి వినలేదా! మరణానికి ఏదో కారణం ఉండాలిగా. అదే వ్యాధి రూపంలో వస్తే దాన్ని మనం వ్యాధి అని పిల్చుకుంటాం. దాన్నే ఇష్టపూర్వకంగా ఇచ్చేది. ఇక గోల ఎందుకు! సత్యమే జయని, ... మనుష్యుల జీవితాన్ని పొడిగించినట్టు జి. ఓ. ఇచ్చిందిగా? అంతా జి. ఓ ప్రకారమే జరుగుతున్నది. ప్రెషర్‌వల్ల ఇన్ని తెలుగు సౌకర్యాలు ఉండగా మీగోలేమిటి? మీరు ఏ మంచి పని చేయబోయినా ఇంతే!

కొండేపర్తి - హైదరాబాద్.

ఏ. వి. శేషారత్నంగారి "లక్ష్మణ రేఖ" కథ చాలా బాగుంది!

మనం ఒక్క క్షణంలో తీసుకున్న నిర్ణయం, మన జీవితం మొత్తంపైదాని ప్రభావం ఉంటుందని ఈ కథ ద్వారా తెలియ చేసారు.

ఒక మంచికథ చదివామని మాకు అనిపించింది.

శేషారత్నం గార్కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు

కథలు ఇంకా పెంచండి!

శ్రీశెట్టి సుబ్రహ్మణ్యనాయుడు
కస్పా జగన్నాథపురం.

ఆకాంక్ష

ప్రతినెలా 'జ్యోతి'లో అనుద్ర గళ్ళ నుడికట్టు ఒక ప్రహేళిక. జ్యోతి వెలుగులో ఈ పదబంధ పారిజాతం నిత్యం పరిమళాలు వెదజల్లు తూండాలని ఆకాంక్ష

ఈ నుడికట్టు 'విజేతల'కు జ్యోతి చదివించే కానుక ఏమిటో దయచేసి తెలియ జేస్తారా?

వి. వి. సుబ్బారావు
గుంటూరు

యండమూరి వీరేంద్రనాథ్ "రాక్షసుడు" ఊహించని మలుపులతో ఓ ఉద్గ్రంథంలా అవుతోంది? 20వ శతాబ్దపు సమాజానికో భగవద్గీత అని చెప్పవచ్చు.

కె. సుగుణ
హనుమకొండ

హైజాక్ సీరియల్ అనుక్షణం బ్లడ్‌ప్రెషర్‌ని పెంచుతూ ఆ విమానంలో మేమే ఉన్నామా? అన్పించేట్లుగా ఉంది. మంచి సస్పెన్స్ నవలారచనలో నిష్ణాతులవుతున్నారు మైనంపాటి భాస్కర్

సూరివెంకట్రావు
కర్నూలు

జనవరి 86 సంచికలో యర్రంశెట్టి శాయిగారి హ్యూమరాలజి, చాలా బాగుంది. సీరియల్ కూడా ఆసక్తిదాయకంగా ఉంది. యండమూరిగారి సీరియల్ "రాక్షసుడు" వెరీ వెరీ ఇంట్రస్టింగ్‌గా సాగుతోంది. అందించుచున్న రచయితలకు మీకు మా ధన్యవాదాలు,

డి. వీరేంద్ర
రమాదేవి
ఖమ్మం

మన్నెం శారదగారి "నెవ్వర్ మీట్ ఏ స్ట్రేంజర్" సీరియల్ ఆసక్తి దాయ

కంగా ఉంది. డిసెంబర్ నెల "జ్యోతి"లో కథలు బావున్నాయి. డిసెంబర్ నెల నవలానుబంధం "శంకర్రావు పెళ్ళి" చాలా హ్యూమరస్‌గా ఉంది అది చదివి కడుపుబ్బ నవ్వుకున్నాం.

బద్దిరాజు అనిల్, అనిత, అజిత
మహబూబాబాద్

మీరు జ్యోతి మాసపత్రిక ద్వారా సీరియల్స్, కథలు అందిస్తూ పాఠకులను రంజింప చేస్తున్నారు బాగానేవుంది అయితే ఈ మధ్య ఆ కథంలో ఎంతో చెత్త వుంటోంది, కావున వాటి విషయంలో శ్రద్ధ తీసుకోండి. సైన్సు రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్న ఈ రోజులలో విజ్ఞాన పరమైన విషయాలను ప్రచురించుటలేదు. మీరు విజ్ఞానమునకు సంబంధించిన శీర్షికలు మానసిక, శారీరక సమస్యలకు సైక్రియాటిస్టులచేత, డాక్టర్లచేత అలాగే ఇంజనీరింగ్ టెక్నాలజీ, సమాజముగూర్చి ఎన్నో విషయాలను ఆయారంగాలలో వున్న ప్రముఖుల చేత వ్రాయించండి.

లేకపోతే మీ పేపరు చప్పగావుందని చెప్పక తప్పదు. ఆలోచించండి.

పి. సత్యనారాయణ
ఏలూరు

సాహితీ విలువలను పక్కకునెట్టి కేవలం పత్రికలను వ్యాపార పంథాలో నడిపిస్తూ, సెక్స్, హింసలను గుప్పించి పాఠకలోకాన్ని పెడత్రోవ పట్టిస్తున్న, నేటి పత్రికా రంగంలో మా (మీ, జ్యోతి' మాసపత్రిక, నేటి అంధకార బంధుర పత్రికాకాశంలో నిజంగా ఒక 'ఆదర్శజ్యోతి' వంటిదే, ఇది పొగడ్త కాదు. వాస్తవం, ఇతర పత్రికలతో పోటీపడి మీరుకూడా మారుతారని భయపడ్డాను. కాని అలా జరుగలేదు. చిరకాలంగా మీరు సాహిత్యానికి చేస్తున్న సేవను, పొగడకుండా వుండలేకున్నాను. మీరు ప్రచురిస్తున్న కథలు, సీరియల్స్ ముఖ్యంగా శాయిగారి, హ్యూమరాలజీ, అభిరుచికి మచ్చుతునకలు. కాని ఒక అభ్యర్థన. ముందు ముందు కూడా మీ (మా) పత్రిక ఇలాగే ఇతర పత్రికల కన్నా వెరైటీగా కొనసాగాలి ఇలాగే "జ్యోతి"లో ప్రతి పేజీ అమూల్యంగా నిలవాలి. సునిశిత హాస్యం సస్పెన్స్, తగుపాళ్ళలో మేళవించి ఇలాగే కలకాలం పత్రికా ప్రపంచంలో వెలగాలనీ తన ప్రత్యేకతను నిలుపుకోవాలనీ ఆశిస్తూ.

మౌంట్ క్రిస్టో
నెల్లూరు

[illegible]గారి 'రాబందుల రెక్కల చప్పుడు' మొదట్లోనే ఆకట్టుకుంది. ముందు ముందు ఇంకెంత బాగుంటుందో 'ప్రెషర్ బిల్ వస్తోంది! వస్తోంది' చదివి నవ్వాపుకోలేక పోయాం.

పి. వెంకటేశ్వర్లు
గుంటూరు

మీ కాపీతో పాటు బుక్‌మార్కర్ అడగండి!



ఫిల్మోత్సవ్ 86
Filmotsav 86

పండుగ
చలన చిత్రాల కన్నుల పండుగ
ఫిల్మోత్సవ్

వేదికగా ప్రపంచ చలన చిత్ర రంగపు రకరకాల విశేషాలతో, విశేషించి, ఫిల్మోత్సవ్ లోని ఆణిముత్యాల్లాంటి చిత్రాల కథా కథన వివరాలతో జ్యోతి ప్రత్యేక అనుబంధం చిత్ర సమీక్షలు, చలనచిత్ర రంగపు తీరుతెన్నులను తెలిపే వ్యాసాలు, చిత్రోత్సవపు సమగ్ర సమీక్ష.

జ్యోతి మార్చి 86 సంచికలో ప్రత్యేకానుబంధంగా మీ చేతుల్లో ఉంటుంది.

ఇంతవరకూ ఏ తెలుగు పత్రికా అందించని అందాల అద్భుత కానుక!

యండమూరి వీరేంద్రనాథ్



మొత్తందేశమే తలెత్తి చూస్తోందా అన్నట్టు వుంది అక్కడి దృశ్యం. ఆడవాళ్ళు పిల్లలు, ముసలిముతక, యువకులు, పనివున్నవాళ్ళు, పనిలేనివాళ్ళు-అన్ని గ్రామాలనుంచీ వచ్చి ఆకాశంకేసి చేతులు జోడించి చూస్తూ నిలబడ్డారు. నమ్మనివాళ్ళుకూడా అందులో వున్నారు. విలేకర్లు కెమేరాలతో సిద్ధంగా వున్నారు. ఆరాత్రి ఆ పర్వతశిఖరంమీద ఏ అద్భుతమూ జరగని పక్షంలో, ఓడిపోయి తలదించుకున్న జానకీరాముడిని ఫోటో తీయటానికి కొందరు, రెచ్చిపోయిన ప్రజలు జానకీరాముడిని చీల్చి చెండాడుతూవుంటే ఆ దైన్యమంతా ఫిల్ము తీయటానికి కెమేరాలు పట్టుకుని కొందరు-ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు.

రాష్ట్రపతి పదవికి పోటీచేసే ప్రతి అభ్యర్థికీ తన ఎన్నికల ప్రణాళికగురించి ప్రజలకి వివరించటంకోసం అమెరికా టి.వి.లాగే ఇక్కడకూడా దూరదర్శన్‌వారు సమయం కేటాయించటం జరిగింది.

భారత మాజీ ప్రధానమంత్రి మాట్లాడుతూ, దేశాన్ని ఇంతకాలం అభివృద్ధి పథంవైపు మళ్ళించిన అనుభవం తనకున్నదృష్ట్యా తనకే వోటు వేయాలని ప్రజల్ని కోరారు.

రెండో అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పుచ్చిపోయిన-కుళ్ళిపోయిన ఈ రాజకీయ వ్యవస్థని ప్రక్షాళనం చేయగల ఏకైక వ్యక్తి తనొక్కడ్డేనని నొక్కి వక్కాణించారు. తనకి వయసు మీరిపోయింది. అని ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారంపట్ల ఆగ్రహించి "ప్రజల అనుగ్రహం-ఆదిమానంవున్న నాకు ఈ క్షణంనుంచి ఈ చేతికర్ర అవసరమేల?" అంటూ టి. వి. కెమేరాముందే దాన్ని విసిరికొట్టారు. కెమెరాముందుకు చేతి కర్ర సాయంతో అతి నెమ్మదిగా, ప్రేక్షకుల మనసు ద్రవించేలా బలహీనంగా వచ్చినవ్యక్తి, కొన్ని క్షణాల్లోనే దాన్నెలా విసర్జించగలిగాడా అనికూడా ఆలోచించకుండా దూరదర్శన్‌ని చూస్తున్న ప్రజలు దూరంనుంచే చప్పట్లు కొట్టారు.

మూడో అభ్యర్థి జానకీరాముడు, దూరదర్శన్‌వారు తనకి కేటాయించిన సమయాన్ని తరువాత వాడుతుంటానని కోరాడు. ఇదిగో-ఇప్పుడు దాన్ని

ఈ విధంగా వాడుకుంటున్నారు. అతని శిఖరారోహణని భారతదేశపు నలుమూలలకీ టి.వి. లన్నీ ప్రసారం చేస్తున్నాయి. నాస్తిక సంఘం వారు అక్కడే ఒకమూల చేస్తున్న ప్రదర్శననికూడా అప్పుడప్పుడు చూపిస్తున్నాయికానీ, అది మైనారిటీ వర్గం అయిపోయింది. ఈ ప్రోగ్రాంగురించి అప్పటికే బాగా ప్రచారం జరిగి వుండటంవల్ల ఆ సమయంలో దేశంలో కనీసం యాభై కోట్ల మందికిపైగా దాన్ని చూస్తూ వుండి వుంటారని అంచనా!

అతడు పూర్తిగా శిఖరం ఎక్కేసరికి-అర్ధరాత్రికి మరికొద్దిగా సమయముంది!

ఆ చీకట్లో—వెనుకనుంచి పడే చంద్రకాంతిలో జానకీరాముడు, కొండశిఖరం మీద జెండా పాతినట్టున్నాడు.

టి.వి.లో 'అతడు' జానకీరాముడినే చూస్తున్నాడు. అతడిమొహం నిర్వికారంగా వుంది. కానీ అతడి మనసులోని సంచలనానికి ప్రతినిధులుగా వాణి, సింహం ఇటూ ఇటూ పచార్లు చేస్తున్నారు. మిన్నువిరిగి మీదపడ్డా తొణకని సింహంకూడా ఆ క్షణం ఆందోళనగా వున్నాడు. తనగురించికాదు.

జానకీరాముడిగురించి!

ఆ అశరీరవాణి ఆ రాత్రి అతడి నాలుకమీద బీజాక్షరాలు వ్రాసి దేశాధినేతవికమ్మని ఆశీర్వదించని పక్షంలో-అక్కడ గుమిగూడిన జనం అతడిని అక్కడే ఖండ ఖండలుగా చీల్చివేస్తారన్నది నిర్వివాదాంశం!

అర్ధరాత్రి కావటానికి ఇంకా నిముషం మిగిలుంది!

నేల ఈనినట్టున్న అంతమంది జనం, అంతా అలా తల పైకెత్తి ఆకాశంకేసి చూడటం ఒక మహత్తరమైన దృశ్యం.

టి.వి. కెమేరాలు ఆకాశంవైపు తిరిగాయి.

సరిగ్గా పన్నెండవుతూ వుండగా ఆకాశంమీద ఒక వెలుగురేఖ కనపడింది. మనోహరమైన తోకచుక్కలా అది తూర్పునించి ప్రారంభమై ఆవి ఆగ్నేయ దిక్కుగా వ్యాపించింది.

జనం ఊపిరి బిగపట్టారు.

అలా విచ్చుకున్న వెలుగురేఖనుంచి ఒకకిరణం బద్ధలైనట్టు క్రిందికి జారింది. ఆంధ్రులు గోవిందాఅని అరిచారు. తమిళులు అయ్యప్ప శరణం అంటూ కీర్తించారు. ముస్లిములు అప్రయత్నంగా మక్కాదిశగా తిరిగారు.

అతడు స్పష్టంగా కళ్ళకి కనపడటంలేదు, కానీ టి. వి.లో అతడి క్లోజప్ బాగా కనబడుతోంది. వేరే లైట్లు అవసరం లేకుండా, ఆ దివ్యకిరణమే ఒక ఫోకస్‌లా వుంది.

జానకీరాముడు మైకంలో వున్నట్టున్నాడు. కళ్ళు అర్ధనేత్రాలయ్యాయి అప్రయత్నంగా నోరుతెరిచాడు. అతడి నాలుకమీద కిరణం బీజాక్షరాల్ని వ్రాసిందా? ఆశీస్సుల్ని జాలు వార్చిందా?? మేఘాల వెనుకనుంచి అశ్వనీదేవతలు పూలవర్షం కురిపించారా? ఏమీ తెలియని తాదాత్మ్యతతో జనం చేతులు జోడించి శిలా ప్రతిమ

లయ్యారు.

కిరణం క్రమ క్రమంగా అదృశ్యమయింది.

ఏదో స్వాప్నికావస్థలోవున్న జనం అప్పుడే తేరుకున్నట్టు జైజై నాదాలు చేసారు. భక్తి ఏరులా పొంగింది. కీర్తన దిశల్ని దాటింది. ధ్వని, శిఖరాన్ని అధిగమించింది.

జానకిరాముడు మెట్లు దిగుతూవున్నాడు. అతడి మొహంలో అంతకుపుందులేని ఒక తేజస్సుని ప్రజలు స్పష్టంగా చూసారు. అతడి చుట్టూ చక్రంలా వెలుగుతున్న ఒక వలయాన్ని మరికొంచరు తిలకించారు. వారు పక్కవారికి చెప్పారు. పక్కవారికి అది కనపడలేదు. తమ పూర్వజన్మ పాపం అనుకున్నారు. లెంపలేసుకున్నారు. ఇప్పుడది వారికికూడా కనపడ సాగింది. ఇదిలా వుండగా టి.వీ.లో ఈ కిరణరేఖని గమనించిన కోట్లాది ప్రజలు దానిముందే సాష్టాంగ పడ్డారు. కొబ్బరి కాయలు కొట్టారు.

జానకిరాముడు ఆఖరిమెట్టు దిగుతూండగా ఒక ఆకస్మిక సంఘటన జరిగింది జనంలోంచి ఎవరో రివ్వాల్వర్ పేల్చారు.

ఉన్నట్టుండి అంతా అల్లకల్లోలం అయింది.

ఆ దైవాంశ సంభూతుడిని హత్యచేయటానికి ప్రయత్నించటమా అని ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. అదృష్టవశాత్తు జానకికి ఆ గుండు తగల్లేదు. ఇంత జరిగినా అతడు వేదాంతిలా నవ్వుతూనే వున్నాడు. కెరటంలా విరుచుకుపడుతూన్న జనాన్ని చేత్తో నివారించారు. "అంతా దైవసంకల్పం! ఏ దివ్యశక్తి-భావి భారత రాజ్యాధినేతవి కమ్మని నన్ను శాసించిందో, ఆ శక్తే నన్ను రక్షించింది. ఇప్పుడు నా బాధ్యత మరింత పెరిగింది" అన్నాడు.

ఆ మరుసటిరోజు పేపర్లో ప్రతీ పేజీలోనూ ఈవార్తే ఫోటోల్తోసహా ప్రచురింపబడింది. వివిధ వ్యాఖ్యల్తో, ప్రముఖుల అభిప్రాయాల్తో, రకరకాల వ్యాసాల్తో ఈ సంఘటనని ప్రచురించాయి. ఈ అద్భుతంగురించి, ఆ తరువాత జరిగిన హత్యా ప్రయత్నం గురించి.........

వ్యతిరేకత లేకపోలేదు.

ప్రతిపక్షం తాలూకు పత్రికలన్నీ ఇదంతా మోసమని, అసలు ఆకాశం నుంచి వెలుగు కిరణం రావటమేమిటనీ ప్రశ్నించాయి. కానీ వాస్తవం వాస్తవమేకదా ప్రజలు దీన్ని పట్టించుకోలేదు. జానకీరాముడు దైవాంశ సంభూతుడని ప్రకటించిన లోహియా గ్రూపు పత్రికలకి గిరాకి పెరిగింది. మధ్యాహ్నం ఎడిషను, సాయంత్రం ఎడిషను-ఇలా ఎన్నివేసినా అమ్మకాలు తరగలేదు.

ఆ తరువాత ఎలక్షన్లు జరిగాయి.

కోటి ఓట్ల మెజారిటీతో జానకిరాముడు తన సమీప ప్రత్యర్థిమీద విజయం సాధించాడు.

ఆ విధంగా ప్రసిడెంట్ తరహా పాలన ప్రవేశ పెట్టిన తరువాత భారతదేశపు మొట్టమొదటి అధ్యక్షుడు జానకీరాముడు అయ్యాడు.

కొజ్జాలుకూడా దేనికీ తీసిపోరని, ఒక రాష్ట్రాన్నికానీ-దేశాన్నికానీ ఏలటానికి. ఈ దేశపు ప్రజలు ఓట్లు వేయటానికి-ఆమాత్రం ఆకర్షణ చాలనీ-ఏ అర్హతా అఖ్ఖర్లేదనీ-ఈ ప్రజాస్వామ్య విధానాలు, ఈ ఓటింగు సిస్టమూ దేశానికి అంతకన్నా గొప్ప మేలు చేయవనీ అతడు ఇరవై లక్షల ఖర్చుతో-మేఘాలమధ్య ఎలక్ట్రానిక్ షరికరాల్తో-నిరూపించాడు. ఆఖర్లో తనే పిస్టల్ పేల్చి మరింత సానుభూతిని సంపాదించి పెట్టాడు.

ఆ తరువాతరోజు స్తబ్దత ఆవరించింది.

తుఫాను అయిపోయిన తరువాత ప్రశాంతత.

అతడు తనపాకలో అక్కడే పడుకుని పైకప్పుకేసి చూస్తున్నాడు.

ఏదో అయిపోయిన ఫీలింగు. కథ ముగింపుకొచ్చిన భావన.

—ఇంకేముంది కొద్దిరోజుల్లో తల్లి తనకి దొరుకుతుంది. సుమతికి తనకోర్కె విన్నవిస్తాడు. ఆమెకూడా ఒప్పుకుంటే ఇద్దర్నీ తీసుకెళ్ళి ప్రశాంతంగా జీవితం ప్రారంభిస్తాడు. ఇంతవరకూ జీవితంలో కోల్పోయిన ఆప్యాయతని ఇక రెండు చేతులా ఆస్వాదిస్తాడు,


ఆ ఒంటరితనపు నిశ్శబ్దంలో అతడు అలా కలలు కంటూవుండగా దూరంగా వాహనాల చప్పుడు వినిపించింది. పది పన్నెండు కార్లు, వెనుకే జీపులు వస్తున్నాయి.

అతడు చప్పున బయటకొచ్చాడు.

ముందు సెక్యూరిటీ గార్డులు వచ్చి ఆగారు. వెనుక కార్లోంచి జానకీరాముడు దిగాడు, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా! పల్లె ఒక్కసారిగా చైతన్య వంతమయింది. అంతా హడావుడి.

ప్రెసిడెంట్ అయిన వెంటనే జానకి అంతరాందరగా ఇలా తనువున్న చోటికి వస్తాడని అతడు వూహించలేదు. జానకి చేతులు సాచి ముందుకొచ్చి ఆతడిని కౌగిలించుకున్నాడు, "నేను...నే...ను....యూనో....దేశపు ప్రెసిడెంట్ నయ్యాను... అంతేకాదు....కొద్దిగా బట్లర్ ఇంగ్లీషుకూడా మాట్లాడగలుతున్నాను." మితిమీరిన ఆనందంతో ఏడుస్తూ అన్నాడు జానకీ రాముడు. అతడి కళ్ళల్లోకూడా నీళ్ళు తిరిగాయి. కానీ వెంటనే తమాయించుకుని అన్నాడు. "జానకి-ఇందులో నేను చేసిన సాయం ఏమీలేదు. ప్రస్తుత ఓటింగ్ సిస్టమ్‌లో ఒక రాష్ట్రానికికానీ-దేశానికిగానీ అధినేత కావడానికి ఏ అర్హతా అవసరంలేదని నిరూపించటానికి నాలోని శాడిస్టు ఈ వ్యూహం పన్నాడు. నాలో ఈ వ్యవస్థపట్ల పెరిగిపోయిన కసి నన్నీవిధంగా చేయించింది. లాంగ్‌లివ్ ఇగ్నోరెన్సీ ఆఫ్ అవర్ పీపుల్. ఈ దేశ ప్రజల అజ్ఞానం ఇలాగే వర్ధిల్లుగాక—"

ఇద్దరూ పాకలోకి వెళ్ళారు.



నాకు ఎక్కువ టైమ్‌లేదు. ఎల్లుండే ప్రమాణ స్వీకారం. బాధ్యతలు అప్పుడే చుట్టుముడుతున్నాయి. నేను ప్రెసిడెంట్ అవుతే ఒక పని చెయ్యాలని అని నువ్వు కోరావు. మిత్రమా! అది కనుక్కోవటానికే వచ్చాను. చెప్పు. ఏంచెయ్యాలి? నీకేం పని చేసి పెట్టాలి?"

అతడు జానకి వైపు సూటిగా చూసాడు. జానకి మొహంలో అప్పుడే ఓ దీక్ష కనపడుతూంది. ముందున్న అమాయకత్వం, తన శారీరక వైకల్యంపట్ల అనుక్షణం కుంచించుకు పోవటం-ఇవిలేవు. ఏదో చెయ్యాలన్న తపన కనిపిస్తూంది.

"చెప్పు ఫ్రెండ్. ఈ దేశపు ప్రెసిడెంట్‌గా ఏంచేసి పెట్టాలినీకు! ఏం ఆశించి నన్ను ప్రెసిడెంట్‌ని చేసావ్?"

"నిజంగా చేస్తావా జానకి?"

"సందేహముందా? నీముందు ఇక్కడే ఆత్మార్పణ కావించుకొమ్మంటావా?"

అతడు వెంటనే జవాబు చెప్పకుండా. జానకి వైపు సూటిగా చూస్తూ "నిజంగా చేస్తావా—తరువాత కాదనకూడదుసుమా"అన్నాడు.

"నామీద అంత నమ్మకంలేదా?"

అతడు లేచి పచార్లు చేయసాగాడు. గోడదగ్గిరికి వెళ్ళి ఆగి, మరకల్తోనూ బీటల్తోనూ నిండివున్న ఆ గోడవైపు చూస్తూ నెమ్మదిగా అన్నాడు.

ఈ దేశాన్ని ఆటంబాంబుతో పేల్చెయి జానకీ, అదే నా కోరిక!"

ఆమాటే ఆ గదిలో ఒక బాంబులా పేలింది. జానకి అదిరిపడ్డాడు. అర్థంకాక "ఏమిటి?" అన్నాడు, అతడు తన మాటల్ని రిపీట్ చేసాడు.

"ఏనువ్వు.... నువ్వు అంతా తెలిసే మాట్లాడుతున్నావా?"


"స్పృహలో వుండే అడుగుతున్నాను జానకీ! గోడలాగే బీటలువారిన— మరకలు పడిన ఈ దేశాన్ని పరిరక్షించటానికి వున్న ఒకేఒక మార్గం-ఈ రాక్షసుడి దృష్టిలో -స-ర్వ-నా-శ-నం? అవును దేశం ఒక హిరో షిమాలా బ్రద్దలవ్వాలి.ఒక నాగసాకిలా పేలిపోవాలి. మోర్నింగ్ షోల అభిమాన సంఘాల కుళ్ళుతో పుచ్చిపోయింది యువత. పేరంటాల —పొరుగింటి వ్యర్థ ప్రేలాపనలతో పుచ్చి పోయింది స్త్రీ జనత. మూఢాచారాల ముసుగులో భవిష్యత్తు గురించి ఆలోచించటం మానేసింది వెనుకతరపు ముసలితనం. ఆఫీసు ఫైళ్ళ అలసత్వం కళ్ళుకొట్టు ఖాతా అప్పులతో జడత్వం నింపుకుంది మధ్యతరగతి మనస్తత్వం. నినాదాలకోసం గోడల్ని వెతుక్కోవటానికే సరిపోతోంది మన వేడి రక్తానికి సమయం! ఇదంతా ఎందుకు? ఎందుకు? ఎందుకో తెలుసా జానకీ!" అతని గొంతు ఆ పాకలో ధ్వనించి, ప్రతిధ్వనించింది.

"ఎందుకంటే 'యుద్ధం' లేదు కనుక! మన దేశం యుద్ధాన్ని ఎదుర్కొని, ఎన్నో సంవత్సరాలైంది కనుక..." ఒకవేళ యుద్ధం వచ్చినా అది పంజాబ్ కాశ్మీరులకే పరిమిత మవుతూంది కనుక- దేశపు నడిబొడ్డులోవున్న మనం

-తెర-

ఒకరి భాష్పకణమే చాలు
కోటి దుఃఖాల భాష్యాలు చెప్పు
చిన్ని చిరుహాసమే చాలు
తియ్య తియ్యని కలల కథలు చెప్పు
ఎర్రని కంటి చూపే చూపు
మండుతున్న గుండెల కోపం
నిశ్చలంగా కనుపించే
కవి హృదయ జలధి మాత్రం
కనరానీదు బడబాగ్ని నీకు.

— గురజాడ సత్యకుమారి —




శాంతి పేరిట పొట్టలు పెంచుకుని చిన్న విషయాలకి అనవసరమైన ప్రాముఖ్యత ఇచ్చి జడత్వాన్ని పెంచుకున్నాం! ఈ చీకటి పేలిపోవాలంటే మామూలు వెలుగు సరిపోదు జానకీ! ఆటంబాంబు పేలేప్పుడు వచ్చే వెలుగుకావాలి! యువత మిలటరీలో చేరాలి. జనానికి నిజమైన కష్టం అంటే ఏమిటో తెలియాలి! మార్క్స్ ఏమన్నాడో తెలుసా జానకీ? యుద్ధానికి యుద్ధానికి మధ్యనున్న విరామమే శాంతి అట! శాంతి యొక్క నిజమైన విలువ యుద్ధంవల్లే తెలుస్తుంది. మన దేశానికి యుద్ధం అవసరం ఎంతోవుంది. చిన్న యుద్ధంకాదు. ధరలు క్రమ క్రమంగా పెంచి వ్యవస్థను అస్థిరం చేసే యుద్ధంకాదు మనకి కావల్సింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాళ్ళకి పరుగునేర్పే యుద్ధం! అంతా బూడిదకావాలి. ఆ బూడిదలోనుంచి కొత్తదేశం పుట్టాలి! హిరో షిమా కొత్త కట్టడాలు మనదేశంలోనూ పునాదులు తీసుకోవాలి. అలాటి కొత్తప్రపంచానికి నువ్వు ప్రార్థన గీతం ప్రారంభించు. చైనామీద కాలుదువ్వుతావో, ఏకంగా అమెరికామీదే యుద్ధం ప్రకటిస్తావో నీ ఇష్టం. ఈ దేశాధినేతగా నీనుంచి నేను అడిగేది అదే- కోరదామనుకున్నది ఆ ఒక్కటే-ఒక కొత్త ప్రపంచం పుట్టాలీ అంటే పాతది సమూలంగా నాశనం కావాలి. ఎవల్యూషన్‌తో అది ఈ దేశంలో సాధ్యం కాదు. రెవల్యూషన్ ఎలాగూ మనకి చేతకాదు. కేవలం ఎక్స్‌ప్లోజన్ వల్లే అది సాధ్యం. అందుకే నిన్నొక కోర్కె కోరాను."

జానకి ముఖం పాలిపోయింది. ఏదో అనబోయాడు.

"వద్దుజానకీ, ఏమీ వాదించకు ఇంత రాజ్యానికి అధికారివయ్యాక, దీన్ని పరిరక్షించు కోవటానికి ఏవో సాకులు చెప్పకు. నీకిష్టం లేకపోతె మానెయ్యి. నీ వాగ్దానాన్ని నేను మనస్ఫూర్తిగా మర్చిపోతాను గుడ్‌బై."

జానకి రాముడు తటపటాయించి, ఒక నిర్ణయానికి వచ్చిన వాడిలా "నీ కోర్కె నెరవేరుస్తాను" అన్నాడు. అని అక్కణ్ణించి వెళ్ళిపోయాడు.

(ఇంకా వుంది)



యువచిత్ర వారి 'సీతారామకళ్యాణం'లో బాలకృష్ణ, రజని
దర్శకత్వం: జంధ్యాల.





'శ్రావణ సంధ్య' లో శోభన్ బాబు, విజయశాంతి.



'దొంగుడు మరితులు' లో భానుచందర్, శోభన.



పొరుగింటి పుల్లకూర.

అతడి పేరు ఆస్వాల్డ్
అతడికి రకరకాల తేళ్ళు సేకరించడం హాబీ
వాటికోసం అతడు కారులో ఎడారి ప్రాంతానికి వెళ్ళాడు
అక్కడ ఫ్యాన్ బెల్ట్ తెగిపోయి కారు ఆగిపోయింది.
అజీజ్ అనే ధనవంతుడు కల్సి తన ఇంటికి ఆహ్వానించి
తీసికెళ్ళాడు........ ....తర్వాత........?

అనితర సాధ్యమైన కథనంతో పాఠకుల్ని ఊపిరి తీసుకోనివ్వకుండా చదివించే..........

"రోల్డ్‌డాల్" పెద్దకథ

విజిటర్

వీరభద్రరావ్ పమ్మి అనువాదంలో.

త్వరలో ప్రారంభం.


ఎదురు చూడండి!


LEPAKSHI

ఉషాకిరణ్ పిక్చర్స్ వారి
'మల్లెమొగ్గలు' చిత్రంలో 'సాగరిక'
దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాత: రామోజీరావు.



భలే మిత్రులులో
ఆనందబాబు.
సిల్క్ స్మిత.






గోపీకృష్ణామూవీస్ వారి తదుపరి ప్రతిష్ఠాత్మక చిత్రం 'తాండ్రపాపారాయుడు' షూటింగ్ సందర్భంగా నిర్మాత యు. వి. సూర్యనారాయణరాజు, రెబల్ స్టార్ కృష్ణంరాజు, దర్శకరత్న దాసరి

వందేమాతరం–శతదినోత్సవం

నూతన సంవత్సర శుభారంభంలో జరుగబోవు మొదటి శతదినోత్సవ చిత్రం 'కృష్ణచిత్ర' వారి "వందేమాతరం".

ఈ చిత్రం లక్ష్మీ చిత్ర అధినేత శ్రీ హరికృష్ణ సమర్పణలో గ్రామాభ్యుదయమే దేశ సౌభాగ్యం అనే మహాత్ముని ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా నిర్మించిన చిత్రం–

ఆంధ్రా-నైజాం ఏరియాలో 17 కేంద్రాలలో దిగ్విజయంగా నూరురోజులు పూర్తి చేసికొని జనవరి 5వ తేదీ ఉదయం హైద్రాబాద్ వేంకటేశ థియేటరులో శతదినోత్సవ సంరంభం జరుపుకొంటున్నది. దీనికి చలనచిత్ర పరిశ్రమలోని అనేకమంది ప్రముఖులు చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హాజరు కాబోతున్నారు.



'మాకూ స్వాతంత్రం కావాలి' అనే ప్రత్యేక తరహా చిత్రంలో.

హ్యూమరాలజి-37

భారతదేశంలో మిగతా ఏనగరంలోనూ లేని గూండాయిజం! దొంగతనాలు, రేప్ కేసులు కేవలం విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోనే జరుగుతున్నాయనీ, అంచేత అక్కడి పోలీసులకు భారత రాష్ట్రపతికున్నన్ని అధికారాలు ఇవ్వాలనీ మన రాష్ట్ర ప్రభుత్వం ముచ్చట పడుతోంది.

అధికారంలో ఉన్న పార్టీ నాయకులకూ-ధనవంతులకూ కీలుబొమ్మలా ఉపయోగ పడుతున్న పోలీసు శాఖలో ఎంతటి దుర్మార్గం, అవినీతీ పేరుకుపోయి ఉన్నాయో మన వార్తా పత్రికలు ఎప్పటికప్పుడు చాటుతూనే ఉన్నాయ్.

ఇప్పుడున్న అధికారాలతోనే అంధులమీద లాఠీఛార్జి, లాయర్ల ఊరేగింపుపై లాఠీఛార్జి, ప్రెస్ రిపోర్టర్లను ప్రెస్ ఫొటోగ్రాఫర్లను తన్ని వెళ్ళగొట్టటం, తాగిన మత్తులో పౌరులమీద దౌర్జన్యకాండ జరపటం, లాంటి మహత్తరమయిన విన్యాసాలు మన పోలీస్‌శాఖ జరుపుతోంటే-ఇంక వాళ్ళకి భారత ప్రెసిడెంట్‌కుండే అధికారాలు హస్తగతం చేస్తే ఎంతటి అరాచకం జరుగుతుందో-తేలిగ్గా ఊహించవచ్చు.

ఒక తాగుబోతు పోలీసధికారి చేతిలో ''పోలీస్ బిల్'' ఎంతటి మారణాయుధంగా మారుతుందో చూపటమే ఈనెల హ్యూమరాలజీ ధ్యేయం


★ ★ ★

ఫైవ్‌డేవీక్ వచ్చిందని మా కాలనీ వాళ్ళందరం ఎంతో సంతోషించాంగానీ మా సంతోషం ఎంతకాలం నిలువలేదు. వారానికి రెండురోజులు ఖాళీ దొరికేసరికి శాయిరామ్ మరింత విజృంభించాడు ప్రతి చిన్న సంఘటనకీ నానా హడావుడీచేసి కొంపలు మునిగిపోయినట్లు పెద్ద మీటింగ్‌లు పెట్టేస్తున్నాడు.

యర్రంశెట్టి శాయి

శుక్రవారంనాడు ఉదయం నేను నిద్ర లేస్తూనే మా పక్కింటివాళ్ళ పిల్లి మొఖం చూశాను. తాము పొద్దున్నే పిల్లినిచూస్తే అశుభంఅని మా పక్కింటివాళ్ళు దానిని రాత్రే బయటకు తోసేసి తలుపులు వేసేస్తూంటారు అంచేత అది మిగతా ఇళ్ళల్లో ఎక్కడో పడుకుని పొద్దున్నే కిటికీలోనుంచి దర్శనమిస్తూంటుంది.

"పిల్లి శకునం మంచిదికాదుకదా-ఏంజరుగుతుందో" అని అనుకుంటూ "ఈ క్షణం" పేపరు తీసుకున్నాను.



ఈలోగా బయట పెద్ద కోలాహలం బయల్దేరింది.

మరి కాసేపటికి మా శ్రీమతి రానేవచ్చేసింది.

"త్వరగా బయటకురండి-సినిమాయాక్టర్లు వచ్చారు.-" అందామె నాకేం అర్థంకాలేదు. బయటకొచ్చి చూశాను. అదే సమయానికి రంగారెడ్డి. గోపాల్రావ్,

శాయిరామ్, చంద్రకాంత్ అందరూ కళ్ళు నులుముకుంటూ వాళ్ళిళ్ళల్లోనుంచి బయటకొచ్చారు.

కాలనీ మధ్యలో ఆడాళ్ళూ పిల్లలూ గుమిగూడి పోయారు. మధ్యలో జనార్ధన్, యాదగిరి నిలబడి ఉన్నారు. "సినిమా యాక్టర్లంటే వీళ్ళా?" నిరాశగా అన్నాడు చంద్రకాంత్.

అందరం వాళ్ళ దగ్గరకెళ్ళాం.

జనార్ధన్ ఆడాళ్ళకూ పిల్లలకూ సినిమాఫీల్డ్ గురించి ఎంతో ఉత్సాహంగా చెప్పేస్తున్నాడు.

"చిరంజీవి తెలీకపోవటంఏమిటి? రోజూ నేను చిరంజీవి కలిసే భోజనం చేసేవాళ్ళం స్టూడియోలో-"

"మరి కృష్ణతో మాట్లాడావా?"

"మాట్లాడ్డమా? వాళ్ళింట్లో రెండురోజులున్నాను-"

కొంతమంది పిల్లలు సంతోషం పట్టలేక చప్పట్లు కొట్టారు.

"మీ పిక్చర్లో మీ పక్కన హీరోయిన్ ఎవరు?" అడిగింది రాజేశ్వరి

"విజయశాంతిని బుక్ చేస్తామన్నారుగానీ నేను ఒప్పుకోలేదు. కొత్తవారికి అవకాశం ఇచ్చాను-"

"ఎవరయినా మంచి యాక్టర్స్ ఉన్నారా మీ పిక్చర్లో?" అడిగింది పార్వతీదేవి

జనార్ధన్‌కి కోపం వచ్చింది.

"అంటే మీ ఉద్దేశ్యం ఏమిటి? మేము మంచి యాక్టర్స్ కాదనా?"

పార్వతీదేవి తడబడింది.

"అబ్బే అలాఅనికాదు. పేరున్నవాళ్ళు ఇంకెవరయినా-"

"మా పిక్చరు రిలీజయినాక చూడరాదు? మా ఇద్దర్లో ఎవలొకళ్ళకు బెస్ట్ యాక్టర్ ఎవార్డొస్తది-" అన్నాడు యాదగిరి.

హఠాత్తుగా మమ్మల్నందరినీ చూశాడు జనార్ధన్.

"పిక్చర్ పూర్తయిపోయిందా?" అడిగాన్నేను.

"ఆ అయిపోయింది! వచ్చేవారమే రిలీజ్-" అని నావేపు అనుమానంగా చూశాడతను "సారీ! ఏమీ అనుకోవద్దు- మీపేరు ఉపయార్కార్ కదూ?"

నాకు వళ్ళు మండిపోయింది. రెండు నెలలకే పేర్లు మర్చిపోయినట్లు నటనా?

"ఏం సినిమాల్లో కెళ్ళాక మతిపోయిందా?" శాయిరామ్ వెటకారంగా అడిగాడు.

"అబ్బే మర్చిపోవటంకాదు! జస్ట్ కన్‌ఫ్యూజన్ బలరామ్‌గారూ-"

"నాపేరు శాయిరామ్! బలరామ్‌కాదు-"

"ఓ! అవునవును-వెరీసారీ! వేలమంది అభిమానులుండటంవల్ల ఈ జ్ఞాపక శక్తితో మహా ఇబ్బందిగా ఉంది రఘురామరెడ్డిగారూ!"



"ఫోజులు కొట్టకు! నాపేరు రంగారెడ్డి–" చిరాగ్గా అన్నాడు రంగారెడ్డి

"ఓ–అయామ్‌సారీ! ఆ మధ్య గుమ్మడి నేనూ కలసి షూటింగ్ కెళ్ళినప్పుడు ఇలాగే...."

ఈలోగా వాళ్ళావిడ వచ్చింది.

"ముందింటికి పదండి! తరువాత తీరిగ్గా చెప్పురుగాని మీ అనుభవాలు–" అంటూ అతగాడి సూట్‌కేస్ బాగ్ తీసుకుని వెళ్ళిపోయింది.

దాంతో జనార్ధన్ యాదగిరి అయిష్టంగానే ఇళ్ళల్లోకి వెళ్ళక తప్పలేదు. అయితే వెళ్ళేప్పుడు జనార్దన్ అచ్చం సినిమా హీరోలాగానే అందరికి చేయి ఊపుతూ వెళ్ళాడు.

"ఇంక మనాడి ఫోజులు భరించలేమనుకుంటాను-" అన్నాడు రంగారెడ్డి, "వచ్చే శని ఆదివారాల్లో మన కాలనీ తరపున మావాడికి సన్మానసభ ఏర్పాటు చేద్దాం!" అన్నాడు శాయిరామ్ ఉత్సాహంగా

నేనూ, గోపాల్రావ్ శాయిరామ్‌వంక తీక్షణంగా చూశాము.

ఆ వారం రోజులూ జనార్ధన్ మా కాలనీలో అందరికీ 'సినిమా' అంటే విరక్తి కలిగేంతగా బోర్‌కొట్టి వదిలేశాడు.

గురువారం ఉదయం జనార్ధన్, యాదగిరి, శాయిరామ్ మా ఇంటికొచ్చేశారు హడావుడిగా.

గురూ! మా పిక్చర్ రేపు విజయవాడలో రిలీజవుతోంది! మనందరం వెళ్ళి సినిమా చూసివద్దాం!" అన్నాడు జనార్ధన్

"విజయవాడకు వెళ్ళాలా?" ఆశ్చర్యంగా అడిగాను.

"అవును!"


"అక్కడి కెళ్ళడం ఎందుకు? ఇక్కడే చూడవచ్చుకదా?"

"ప్రస్తుతానికి ఇక్కడ రిలీజవటంలేదు-"

"ఎందుకని?"

"ఈ ఏరియాలో ఎవరూ కొనటంలేదు. అంచేత ముందు విజయవాడ ఒక్క–





ఉళ్ళోనే రిలీజ్ చేస్తున్నారు. అదికూడా మార్నింగ్‌షో మాత్రమే అంచేత మనం ఇవాళ్ళ సాయంత్రమే బయల్దేరి వెళ్దాం! ప్లీజ్! మా ప్రొడ్యూసరుకూడా ఫామిలీతో బయల్దేరుతున్నాడు. ఒక బస్ బుక్‌చేశాం. మనందరికోసం-"

"అయన్నడిగే దేమిటిలెండి-మన కాలనీవాళ్ళ మొఖాలకు ఒక పిక్నిక్కు-లేదు పాడులేదు. తెల్లారిలేస్తే మన కాలనీలోనే ఒకరి మొఖాలొకరు చూచుకోవటం-మన మీదపడే అవాంతరాలు సరిదిద్దుకోవటంతోనే సరిపోతోంది. అందరం సరదాగా వెళ్దామని మా ఆడాళ్ళంతా నిర్ణయించుకున్నాం-" అంది మా శ్రీమతి లోపల్నుంచీ

ఆ పరిస్థితుల్లో ఇంక మాకు గత్యంతరంలేక బయల్దేరడానికి వప్పుకున్నారు. సాయంత్రం ఆరుగంటలకల్లా బయల్దేరిందిబస్. అనుకున్న దానికంటె ఎక్కువ మంది బయల్దేరే సరికి బస్ ఫుల్ అయిపోయింది, దారిలో గోవర్ధన్ పిల్లలకూ ఆడాళ్ళకూ తమ సినిమా ఫీల్డ్ తాలూకూ విశేషాలు వివరిస్తున్నాడు.

"ఆ సినిమా షూటింగవుతూండగానే ఇంకా బోలెడు ఆఫర్లు వచ్చాయ్ పార్వతీ దేవిగారూ! నన్నూ? చిరంజీవినీ పెట్టి ఇద్దరు హీరోలుగా సినిమా తీయాలని ఒక ప్రొడ్యూసర్ వచ్చాడు. కానీ నేనే వప్పుకోలేదు.

"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగింది సావిత్రమ్మగారు,

"ఎందుకేమిటి? టైటిల్స్ వేసేప్పుడు-మా ఇద్దరిలో ముందు ఎవరిపేరు వేస్తారని అడిగాను! చిరంజీవి పేరు ముందువేసి తరువాత నాది వేస్తామన్నారు. నాకది నచ్చలేదు, ముందు నాపేరు వేయమన్నాను."

"అబ్బ-" అందరూ ఆశ్చర్య పోయారు.

"అవునుమరి! చిరంజీవికి నాకంటె ఎక్కువమంది అభిమానులుండవచ్చు, రేపు ఈ పిక్చర్ రిలీజయాక నాకుమాత్రం అభిమానులుండరూ?"

బస్ విజయవాడలో ప్రవేశించే సరికి రాత్రి ఒంటిగంటయి పోయింది.

తీరా గవర్నర్‌పేట దగ్గర కొచ్చేసరికి బస్ ఓ పోలీస్‌వాన్ మా కెదురుగ్గా వచ్చింది. అందులోనుంచి ఓ కానిస్టేబుల్ దిగి బస్ ఆపమని సైగ చేశాడు,

బస్ ఆపాడు డ్రైవరు.

మరుక్షణం నలుగురు కానిస్టేబుల్స్ బస్‌లో జొరబడ్డారు.

"దిగండి అందరూ-" అరచాడొకతను.

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు సాయిరామ్.


"బస్ చెక్‌చేయాలి!"

"ఎందుకు?"

"ముందు దిగవోయ్-" మీదకొస్తూ అన్నాడతను.

ఇంకేమయినా మాట్లాడితే ఈసారి 'రా' అంటాడని ఊహించి అందరం బస్ దిగాము.

బస్‌అంతా అయిదునిమిషాలపాటు నెతికారువాళ్ళు.



"ఏదీ మీరు దొంగతనంచేసిన సామాను?" కిందకుదిగి అడిగాడు ఓ కానిస్టేబుల్.

"దొంగతనమేమిటి?"

"హైద్రాబాద్ పొలిమేరలో దొంగతనంచేసి ఒక పెద్దగాంగ్ బస్‌లో ఇటే పారిపోయివచ్చినట్లు తెలిసిందిమాకు-"

"అంటే మేము డెకాయిట్స్‌లాగా కనబడుతున్నామా?"

హఠాత్తుగా పోలీస్ వాన్‌లోనుంచి ఓ గొంతు కర్ణకఠోరంగా, ముద్దగా వినిపించింది.

"ఒరే శ్రీశైలం-ఆళ్ళనిషు, తీషుకురా!"

"పదండి-" అన్నాడు కానిస్టేబుల్.

నేనూ, శాయీరామ్, జనార్ధన్, యాదగిరి, రంగారెడ్డి, గోపాల్రావ్ వాన్ దగ్గరకెళ్ళాం. వాన్‌లోనుంచి బ్రాండీవాసన గుప్పుమంది.

ముందు కూర్చున్న పోలీస్ అధికారి మా మొఖాలమీద టార్చ్‌లైట్ వేశాడు.

"ఎవఠ్రామీరు?"

మాకు కోపం పొడుచుకొచ్చింది. మా ఆఫీస్‌లో పెద్ద అధికారికూడా మమ్మల్ని 'రా'అని అనడు.

"మర్యాదగా మాట్లాడండి! 'రా' అంటారేమిటి?" అన్నాడు శాయీరామ్ ధైర్యంచేసి

లోపలి ఆకారం టార్చిలైట్ శాయీరామ్ మొఖంమీద ఫోకస్ చేశాడు.

"నువ్వెవఠ్రా?"

"'రా' అనవద్దనే చెప్తోంది!"

"వీడిని లోపల వేషేయంఠ్రా!" అరచిందా గొంతు

మరుక్షణంలో ఇద్దరు కానిస్టేబుల్స్ దిగివచ్చి శాయీరామ్‌ని లాక్కెళ్ళి వాన్ వెనుక తలుపులు తెరచి శాయీరామ్‌ని లోపలకు తోసి తలుపు వేసేశారు మళ్ళీ



"వీళ్ళతో తలనొప్పి ఎందుగ్గానీ సరిగ్గా సమాధానంచెప్పి మన్దారినమనం పోవటం మంచిది" అన్నాడు రంగారెడ్డి.

మాకు భయం వేసింది ఈ గొడవెంతదూరం వెళ్తుందోనని! అసలే ఫామిలీ, చిల్డ్రన్‌తో ఉన్నా.

"మాట్లాడరేంరా-ఎవరు మీరు?"

"ఎదురు తిరగటంకంటె జవాబు చెప్పటమే మంచిదని తెలిసిపోయింది,

"మేము హైద్రాబాద్ నుంచి వస్తున్నాము-" అన్నాడు రంగారెడ్డి.

"హైద్రాబాద్‌నుంచి వస్తున్నారని మాకూ తెలుషోయ్! మీ రెవరు?"

"నాపేరు ఉదయార్కున్ ఇతనిపేరు రంగారెడ్డి-ఇతను...."

"ఆ విషయం మాకూ తెలుషోయ్-మీరెవరు?"

నేను రంగారెడ్డివంక చూశాను. రంగారెడ్డి నావంక చూశాడు. ఏం చెప్పాలో ఇద్దరికీ అర్థం కాలేదు.

"ఒకవేళ ఉద్యోగం అడుగుతున్నారేమో-" అన్నాడు రంగారెడ్డి

"మేము గవర్నమెంట్ సర్వెంట్స్." అన్నానేను,

గోర్నమెంట్ షర్వెంట్స్ అని తెలుషోయ్-మీరెవరు?"

మా గొడవచూసి తను ముందుకువచ్చి నిలబడ్డాడు గోపాల్రావ్

"వాట్ జ్ ది ప్రాబ్లెమ్?" అడిగాడు గోపాల్రావ్ నిద్ర కళ్ళతో.

"హూఆర్‌యూ?" కమిషనర్ గోపాల్రావ్ నడిగాడు.


"పేరు గోపాల్రావండీ?"

"గోపాల్రావ్‌అని తెలుషోయ్-మవ్వెవరు?"

"జర్నలిస్ట్‌నండీ!"

"జర్నలిస్ట్‌వని మాకు బాగాతెలుషురా! నువ్వెవడివి?"

గోపాల్రావ్‌కి వళ్ళు మండిపోయింది,



"మా వాడి నెందుకు వాన్‌లో పడేశారు ముందు చెప్పండి"

"నువ్వెవడ్రా అడగటానికి?"

"నేనెవరు రేపు పేపర్ చదువుతే తెలుస్తుంది."

"వీడినికూడా లోపలేషేయండ్రా-"

"కానిస్టేబుల్స్ గోపాల్రావ్‌నికూడా ఈడ్చుకెళ్ళి వాన్ లోపలకు తోశారు."

"బస్ షెక్ షేషారా?" అడిగిందాగొంతు కానిస్టేబుల్స్‌ని

"చెక్ చేశాంసార్!"

"ఏమయినా దొరికాయా?"

"ఏమీ దొరకలేదుసార్!" ఈక్షణం "న్యూస్‌పేపర్ హైద్రాబాద్ ఎడిషన్ దొరికింది." ఆ పేపరు అందిస్తూ చెప్పాడు కానిస్టేబుల్.

ఆ ఆకారం పేపర్ తీసుకుని టార్చ్‌లైట్ ఫోకస్‌చేసి చూసింది.

"విజయవాడలో పోలీసుల దౌర్జన్యకాండ!" గట్టిగా చదివాడతను.

"ఈ పేపర్ ఎవర్దిరా?"

రాజేశ్వరి ముందుకొచ్చి 'నాది' అంది, అతను టార్చ్‌లైట్ రాజేశ్వరి మొః మీద వేశారు.

"హైద్రాబాద్‌నుంచి ఈ పత్రిక ఇక్కడికెందుకుతెష్చావ్?"

"తెస్తే తప్పేముంది?"

"తేకూడదని నేను షెప్తున్నాను!

తేవచ్చని నేను చెప్తున్నాను-" మొండిగా అందామె.

"వీడినికూడా లోపల వేషేయండ్రా-" అరచిందాగొంతు,

కానిస్టేబుల్స్ ఆశ్చర్యపోయాడు,

"ఈమె మగాడు కాద్సార్! లేడీ!"



"మొగాడుకాదా!"

"కాద్సార్!"

అతను మళ్ళీ రాజేశ్వరి మొఖంమీద టార్చ్‌లైట్ వేశాడు.

"అయితే మన జీప్‌లో వేసేయండి! రూమ్‌కి తీసుకెళ్దాం!"

ఇంక లాభంలేదని జనార్దన్ కల్పించుకున్నాడు,

"చూడండి! ఆ పత్రిక తేకూడదని మాకు తెలీదు-"

"ఎవర్నువ్వు?" టార్చిలైట్ జనార్దన్ మొఖంమీద పడింది.

"నాపేరు జనార్దన్"

"అది తెలుస్తోంది-ఎవరు?"

"సినిమా హీరోనండి-" "సినిమా హీరోవని తెలుస్తోంది?" "సినిమాలో నటించానండి-"

"పోలీస్ ఇనిస్పెక్టర్ వేషంవేసి, రౌడీచేతిలో పోలీస్ మర్డరయినట్లు పోలీస్‌ను వేసేనా?"

"అది నేనుకాదండి...."

"పోలీస్‌లు అంత చేతకానివాళ్ళనుకున్నావా? ఆల్‌రైట్-అలాంటి వేషం వేసినందుకు వీడినికూడా లోపల వేసేయండి-"

పోలీసులు జనార్దన్‌ని పట్టుకున్నారు.


ఆ పాత్ర వేసింది నేనుకాదండి-ఇంకో ఆర్టిస్ట్-"

"ఎవడయితే నేనేమిటి? అంతా ఏ సినిమా ఒక్కేగా-వేసేయండి-"

జనార్దన్‌కూడా వాన్ ఎక్కక తప్పలేదు.

రంగారెడ్డికి కోపం ముంచుకొచ్చింది.

"మా వాళ్ళందరినీ వదలకపోతే ఇప్పుడే కలెక్టర్‌కి ఫోన్‌చేస్తాను-"



అ మాటతో అక్కడున్న వారంతా విరగబడి నవ్వారు.

"కలెక్టర్‌కి చెప్తావా! ఇప్పుడు పవర్సన్నీ పోలీసదే-ఇంకెవరికిలేవ్-"

కానిస్టేబుల్స్, రిషా తీసుకొచ్చి రాజేశ్వరిని రిషా ఎక్కమన్నారు.

"ఆమెను తీసుకెళ్ళడానికి వీల్లేదు" అంది సావిత్రమ్మ.

"ఎవడామాట అంది!"

"మగాళ్ళు కాద్సార్-లేడీస్"

"దాన్నికూడా జీప్‌లో వేసెయ్-"

"ఓరి దొంగముండా కొడకల్లారా! దొంగల్ని పట్టలేక పోయినా మా హైద్రాబాద్ పోలీసులే నయంకదురా-అంటూ తిట్లు మొదలు పెట్టిందామె.

బలవంతంగా వాళ్ళిద్దర్నీ రిషా ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కి లాక్కెళ్ళి పోయారు,

"ఈళ్ళనేంచేస్తారోఏమో" పదండి మనంకూడా పోలీస్‌స్టేషన్‌కెళ్దాం! అన్నాడు రంగారెడ్డి. అందరం మళ్ళా బస్ ఎక్కబోయాము-

గానీ డ్రైవర్ ఒప్పుకోలేదు.

"మీ మూలాన నాబస్ లాగేసుకుంటారు సార్! మీరు వెళ్ళండి స్టేషన్‌కి" అంటూ బస్ స్టార్ట్‌చేసుకెళ్ళి పోయాడు.

మనం పోలీస్టేషన్ కెళ్ళికూడా లాభంలేదిప్పుడు! మన వెంకట్రామయ్య గారింటికెళ్ళి ఆయనతో చెప్దాం పదండి" అంది పార్వతీదేవి.

"అవును అదే బెదర్ అన్నాడు రంగారెడ్డి."

అందరం రిషాల్లో వెంకట్రామయ్య గారింటికి చేరుకున్నాం ఆయన పోలీస్ ఆఫీసర్‌గా హైద్రాబాద్‌లో ఉద్యోగంచేసి రిటైరయ్యాడు. పార్వతీదేవికి బంధువవటం వల్ల మా అందరికీ బాగా తెలుసు. (తరువాయి వచ్చే సంచికలో)



మధుర కథకుడు "మధురాంతకం రాజారాం" గారితో జ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూ

మధ్యా తరగతి జీవన రహదార్లో మనకు కన పడే రామజోగి నుంచీ నాగమణి వరకు అలుము కున్న ఆదర్శాన్నీ, వ్యథనీ పలికిన సత్కథకుడు మధురాంతకం రాజారాం ఇటీవల పలువురు విశాఖ రచయితలని కలిసినప్పుడు వై. రాంబాబు, శాయి, అదూరి వెంకట సీతారామ్మూర్తి రాజారాం గార్ని ఇంటర్వ్యూ చేసారు.

ప్రసిద్ధ కథకుల అభిప్రాయాలు, భావాలు పాఠ కులు పంచుకుంటారు. గనక ప్రత్యేకించి పాఠ కులకు అందిస్తున్న కానుక ఇది. ఇక చదవండి.

ఎడిటర్

ప్రశ్న: ప్రప్రథమంగా మీరు రచనా ప్రవృత్తిని చేపట్టడానికి మిమ్మల్ని ఉత్తేజ పరచిన విషయం ఏమిటి?

జవాబు: అప్పట్లో మరి చిత్రగుప్త, ఢంకా, ఆనందవాణి, వినోదిని-అలాంటి పత్రికలు మద్రాసు నుంచి వస్తావుండేవి. పోతే, చదవడమనే అలవాటు మాత్రము చిన్నప్పుడు ఎట్లాగో వచ్చేసిందండి. అది పురాణాలతో ప్రారంభమయి ఈ కథా.... నవలా సాహిత్యంలోకి వచ్చిందన్న మాట మళ్లా. అప్పటికి మరి ఈ చదివే ఆలోచన బాగా పెంపొందించి నటువంటి రచయితలు అనేకమంది ఉన్నారుసార్: కొవ్వలి లక్ష్మీనరసింహారావుగారు, జంపన చంద్రశేఖరరావు, కృత్తివెంటి వెంకటేశ్వరరావు, మానాపురం అప్పారావు పట్నాయిక్కు- అప్పుడు వీళ్ళ నవలలండీసార్! చాలా....రూపాయికైదు. రెండురూపాయిలిస్తే ఆరు. కానీ వాటిని మేము కొని చదవలా! అప్పటికి చిత్తూరు, తిరుపతి లాటి పట్టణాలల్లో ప్రతి వీధికీ ఒక లైబ్రరీ ఉండేదిసార్, ఒక అణాయిస్తే నెలకి, ప్రతిరోజు ఒక పుస్తకం యిచ్చేవారు. వాటిని తెచ్చుకొని చదవటం అలవాటయింది. ఇప్పుడు ఈ సీరిస్‌లో ఈ రచయితల నవలలే గాకండా డిటెక్టివ్ నవలలు కూడా బాగా వచ్చేవండి అప్పుడు. శివహత్య, వాడేవీడు, కోపగృహం....పాంచకడీ దేవ్, తర్వాత తిరుపతి వేంకట కవులు.



సోమరాజు రామానుజరావు....దేవరాజని వాళ్ళింటి పేరు-ఒకాయన ఉన్నారు. ఆ తర్వాత నెక్స్టస్టేజి ఏవో చదవడంలో పత్రికలండీ-భారతి. ఆంధ్ర సచిత్రవార పత్రిక మళ్ళీ లేటర్ స్టేజస్‌లో చదివాను. మరి పాత రోగే వైద్యుడు అవుతాడు గదా అంతే మరి, యాదృచ్ఛికమైన సంఘటన-రాయట మనేది. రాయాలనుకున్నది గాదు....కుటుంబంలో సాహిత్యాభిరుచి మాత్రం ఉంది. మొదట్నించీ ఉంది. మా తల్లివైపూ ఉంది. మా తండ్రివైపు సాహిత్యాభిరుచి ఉంది. ఎందుకంటే ఆ కాలంలో మరి వినోదాలేం లేవుగదా; పురాణ పఠనమో, పురాణ శ్రవణమో చాలా మామూలైన విషయమన్నమాట మా ఫాదర్‌కూడా టీచరేనండి. లోయర్‌గ్రేడ్ అనే

ప్రిన్సిపల్ టీచర్ ఆయన. అంటే మరి వీధిబళ్ళు చెప్పేవారు. ఆయనపేరు విజయరంగ ...శైగారు. అం: తమకులటిడి. తల్లిపేరేమో ఆది లక్ష్మమ్మ. జననం 1930 అక్టోబరు 5.

ప్ర: నిన్నటికే అరవై ఏళ్ళు నిండాయిసార్: నిన్న తెలిసుంటే బాగా జరుపు కునే వారం కదండీ:

జ. సరదాగానే గడిచిందిసార్ నిన్న.

ప్ర: గత కాలపు రచయితల్లో మీ అభిమాన రచయితలు ఎవరు? ఏ ఏ



రచనలు మీరు యిష్టపడ్డారు? వాటిల్లో మీకు స్ఫూర్తి నిచ్చిన రచనలు ఏవైనా ఉన్నాయా?

జ: గత కాలపు రచయితల్లో నాకు గొప్ప హిమవత్ శృంగాల మాదిరి ఇద్దరు రచయితలు ఉన్నారుసార్: ఒకరేమోవిశ్వనాథ సత్యనారాయణగారు-ఇంకొకరేమో కొడవటిగంటి కుటుంబరావుగారు. వారు జీవితకాలమంతా ఇదే రచనా వ్యాసాంగానికే వెచ్చించిన మహారచయిత లన్నమాట. మొదట ప్రారంభంలో విశ్వనాథ ఆక

ర్షిస్తే, నా రచన రానురాను కుటుంబ రావుగారిలోకి లాక్కొని పోతా వచ్చింది.

ప్ర: వారిద్దరికీ కాస్త దూరం కదా?

జ; దూరమే! కాని మొదట కాస్త కాల్పనిక ప్రపంచమూ, చమత్కారాలూ- ఇవన్నీ ఉన్నాయి కదండీ విశ్వనాథలో. అవన్నీ మొదట నచ్చినాయన్నమాట. రాను రాను ఈ హంగులేవీ లేకుండా నిజ వాస్తవ జీవితాన్ని పరిశీలించే....అనే టప్పటికి కుటుంబరావుగారు. విశ్వనాథ నవలలన్నీ చదివాను సార్! వేయి పడగలు, మా బాబు, ఏకవీర, చెలియలికట్ట....నాకు తెఱచిరాజు అంటే చాలా యిష్టము; చాలా వ్యంగ్యము ఉంటుంది అందులో. మా బాబు అంటే కూడా యిష్టమే! కుటుంబ రావుగారి కథా సాహిత్యం మూడు సంపుటాలూ నా దగ్గర ఉన్నాయండీ-అన్నీ చదివినా: లేచిపోయిన మనిషి, అపనమ్మకం, తిండి దొంగ,-ఇలాంటివన్నీ యిష్టమే!


ప్ర: 'చదువు'ని ఎలా ఫీలవుతారండీ?



జ: చదువు కూడా మంచి నవలేనండీ-వాస్తవికంగా ఉందేమో! ఆయనలో చాలా గడసరి తనం ఉంది. సున్నితమైన హాస్యం ఉంది. మరి...ఇవన్నీ చాలా పాత కుచ్చి అలరిస్తాయండి. సున్నితమైన హాస్యమూ వ్యంగ్యమూ ఉంది. ఏమీ తెలియ నట్లుగా, అమాయకంగానే కనిపిస్తారు గాని లోపల ఎన్నో లోతులు ఉంటాయండి.

ప్ర: ఇలనాటి యువ కథా రచయితల్లో ఎవరు మిమ్మల్ని ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నారు?

జ. మన సి. యస్సీ మురళిచాలా బాగా రాస్తున్నాడు. యర్రంశెట్టిశాయి రాయ గలడు. యువ రచనల్లో నాకు పెద్ద పరిచయాలు లేవండిసార్! జ్ఞాపకం ఉండే కథలు నేనీమధ్య ఏవీ చదువలేదు. నాకు కథలైతే ఎప్పుడూ బాగా జ్ఞాపకం ఉం టుందిసార్! అవి మన మనసులో హత్తుకు పోతాయి. నవలల్లో అయితే....చాలా చెప్పగలను. ఇటీవల వస్తున్నవి....ఇంక్రెడిబుల్ గాడెస్-కేశవరెడ్డి నవలలు అన్నీ



బాగానే నచ్చినాయండి. మరి తటాలున నాకు ఏమీ స్ఫురించటంలేదు. ఆలోచిస్తా ఉన్నా? మేము నూతలపాటి సాహితీ సత్కారం అని జరుపుతాఉన్నాం. ఇప్పటికి పది మంచి పుస్తకాలకి బహుమానాలు యిచ్చినాము. మూడుసార్లు మూడు నవలలకి యిచ్చినామండి. ఫస్టేమో సుదర్శనంగారి 'సంసారవృక్షం' అండి. సెకండ్ టైమ్ 'ఇన్‌క్రెడిబుల్ గాడెస్'- కేశవరెడ్డి, మూడవసారి 'స్పందన' అని మంథా వెంకట రమణారావుగారి కిచ్చినాము. అవి నచ్చినట్లే! అట్లాగే కథా సంపుటాల్లోనేమో, మొదట 'గాలిరథం' అని వసుంధరాదేవి కథల కిచ్చి నానుండి. సెకండ్ టైమ్ మన అల్లం శేషగిరి రావుగారి 'మంచిముత్యాలు' కిచ్చినాము. మూడవసారి 'మధురమీనాక్షి'- సుదర్శనంగారి కిచ్చినాము.

ప్ర: రచయిత తన రచనల్లో చెప్పింది తాను ఎంతవరకు ఆచరించాలి? అలా ఆచరించకపోతే అది "నైతిక ధర్మం" కాదంటారా?

జ: సార్ మరి! ఒక టేబిల్‌మీద పేపర్ ఉందనుకోండి. దానిపైన ఒక పేపర్ వెయిట్ పెడితే అది నిలుస్తుంది. మరి అట్లాగే నీతిపరుడుగా ఉండేవాడు చెప్తే దానికి విలువ ఉంటుంది. నీతిలేనివాడు చెప్తే దానికి విలువ రాదు. గాలికి కొట్టుక పోతుంది, అన్నమాట కాగితము. కాబట్టి రచయిత కొంచెం నీతిపరుడుగా, నిజాయితీపరుడుగా ఉండడమే అవసరం అనుకుంటాను- జీవితములో కూడా!

ప్ర: కానయితే పాశ్చాత్యుల జీవితంలో వ్యక్తుల జీవితాలు దారుణంగా ఉన్నా వారు గొప్ప కళాఖండాలు రాసారు కదా?

జ: అది మరి ఎక్సెప్షన్- అది ఏమిటో తెలీదు. మీరన్నమాట మాత్రం నిజమే! ఇప్పుడు ఓ. హెన్రీ కూడా నిజజీవితంలో, అయన కాస్త క్రిమినల్ కూడ అయి ఉండొచ్చేమో! అలాంటి వాళ్లు చాలా మంది ఉన్నారు. కానీ రాసేది బాగా రాసినారు.


వాళ్ళ గురించి నాకు తెలీదండీ.

ప్ర: రచయితకీ, ప్రవృత్తికీ తేడా ఏమిటి?

జ: కాలక్రమాన నిలవొచ్చండి రచయిత యొక్క వ్యక్తిత్వం. వీడు కొద్ది కాలంలో పోయేవాడు గదా! చాలా రోజులుంటుంది రచన నిలవడవచ్చు. రచనతోనే మనకిపని- రచయితతో కాదు.

ప్ర: రచయితలు- ముఖ్యంగా కథకులు రచనల ద్వారా సామాజికంగా ఏమయినా సాధించగలరా? అట్లాంటి అవసరం అసలు ఉందా?

జ: అదండి- ఇప్పుడు కథ అల్లడంలో రెండున్నాయి సార్! 'ఆహా' అనిపించడం. 'అయ్యో'! అని పించడం. 'ఆహా! ఎంతబావుంది.' అనిపించడం. 'అయ్యో!




శ్రీ మధురాంతకం రాజారాం కథలపై నాకుగల ప్రత్యేకాభిమానం నన్ను పరిశీలనకు పురికొల్పింది అన్నారు రాజారాం కథలపై పరిశోధనచేసి ఇటీవలే ఎం.ఫిల్ పట్టా పొందిన ఎస్. రాజవర్ధన. డాక్టరు ఎస్. గోపి పర్యవేక్షణలో ఆయన ఈ పరిశోధన చేశారు. రాజారాంగారు దాదాపు 300 పైగానే కథలు రాసినప్పటికీ అందులో రేడియో, ఇతర ప్రచార సాధనాలకోసం రాసినవి కాక మిగిలిన 200 కథలపై ఇందులో నిశిత పరిశీలన జరిగింది. కథలన్నింటినీ పది విభాగాలుగా వర్గీకరించి విపులంగా చేర్చారు.

ఎంతపని జరిగిపోయింది' అనిపించడం. ఈ మాత్రం కథకి రెస్పాన్స్ వస్తే చాలునను కుంటాను సార్! ఈ రెండు పనులవల్లాకూడా మనుషుల్లోని మంచి తనాన్ని మనం కొంచెం పెంచగలిగితేచాలు! కథవల్ల ఆమాత్రం ప్రయోజనం చాలునని నేను అనుకుంటాను. నా స్వీయమైన అనుభవంలో చాలా కథలుచదివి ఆనందించి నానండి. కొన్ని కథలు చెరగనిముద్ర వేసినాయన్నమాట మనసుపైన. ఇప్పుడు 'పలాయితుడు' అనుకోండి- రామారావుగారికథ- ఎన్నిసార్లు చదివి వుంటానో లెక్కలేదు సార్! అట్లే ఎన్. ఆర్. చందూర్‌గారు 'మంగుళూర్ మెయిల్' అని ఒక కథ రాశారు సార్. అది ప్రేమ కథ అన్నమాట. ఇదేమో (పలాయితుడు) ఇది ఆర్థిక పరిస్థితుల్ని గురించిన కథ. తర్వాత మన అంగర వెంకట కృష్ణారావు. 'విరిగిన పుటలు' అని ఒకటుంది చూడండి. వాడు పరమ నైష్ఠికుడన్నమాట. కానీ వాడు చాలా అప్రాచ్యపు పని చేస్తాడు- ఒక సమయంలో. అంటే, మానవుడు ఒకప్పుడు ఎలాంటి పనులైనా చేయడానికి వీలుందని. సామాన్య రీడర్ గూడా వాడికి కాస్త పరిణతి వస్తుంది కదా చదవను చదవను. చదివే అభిరుచి పెరిగేకొద్దీ వాడిలో పరిణతి వస్తుంది. ఒక మంచి ఎన్నిక చేసి చదివే అలవాటు వస్తుంది కదండీ! కావచ్చు. పరోక్షంగానైనా సాహిత్యం వాడిమీద కాస్త ప్రభావం చూపెట్టవచ్చనే అనుకోవచ్చు.

ప్ర: ప్రతి సాహిత్య ప్రక్రియకీ ఉచ్ఛస్థితీ నీచస్థితీ అని ఉంటాయి కదా? రచనా ప్రక్రియల్లో కథాప్రక్రియ స్థానం ఏమిటి?

జ: 1945-65 వరకూ ఈ 20 ఏళ్లూ చాలా బాగుందండి. కథకి స్వర్ణయుగం అనొచ్చు. అప్పట్నుంచీ ఎందుకో కొంచెం కొంచెంగా పతనం ప్రారంభం అయింది. ఎందుకంటేసార్- మరి మన రచయితల్లో చదవడం కన్నా రాయడం ఎక్కువై పోయింది. మరి ఆ చదవడం కూడా తాను ఏ పత్రిక్కి రాస్తున్నాడో ఆ పత్రిక మాత్రమే చదవడ మన్న మాట. ఇతర పుస్తకాలు చదవడం లేదు. ఇకపోతే, సినిమాలుచూసి, మరి ఇంకొక పత్రికలోని కథలు చదివి వాటికి అనుకరణలుచేసి,



వాటికి కొనసాగింపులాగా కథలు రాయడం ప్రారంభం అయింది. అంటే జీవితం నుంచి కథ దూరంగా పోతోంది అన్నమాట. పోతే రాయగలిగినవాళ్ళు మానేసినారు సార్! రామారావుగారిలాంటివారు, బాగారాయగలిగినవాళ్ళు రాయడం మానేసినారు.

ప్ర: తెలుగులో ఒకప్పుడు మంచి కథలు వచ్చాయి. ఇప్పుడు అంత మంచి స్థాయిలో కథలు రావడం లేదని కొందరి అభిప్రాయం. దీనితో మీరు ఏకీభవిస్తారా? ఇలాంటి పరిస్థితికి బాధ్యత ప్రస్తుతపు పత్రికలదా? రచయితలదా? పాఠకులదా?


జ: ఇదొక విషవలయం సార్! ఆఁ! ఇప్పుడొక కథ రాస్తాడనుకోండి రచయిత. దీన్ని ఆపత్రిక్కి పంపిద్దామా, ఈపత్రిక్కి పంపిద్దామా, ఇంకొకదానికి పంపిద్దామా అని, ఇట్లా ఆలోచిస్తాడు. ఇప్పుడు బండిని గుర్రం లాగడం లేదన్నమాట. గుర్రాన్నే బండి లాగడానికి ప్రయత్నిస్తా ఉంది. పత్రికలు కూడా చాలా వరకూ కారణమండి. వ్యాపారంలోదిగి వాళ్ల మరి క్వాలిటీ విషయం పూర్తిగా విస్మరిస్తా ఉన్నారు. అది నవలలకు బాగా వ్యాపించింది ఆ జబ్బు. కథానికలకు కూడా వ్యాపించవచ్చు.

ప్ర: సైన్స్ ఫిక్షన్ ఇంగ్లీషులో ఉన్నంతగా తెలుగులో లేదన్నమాట వాస్తవం. అది మన జీవన పరిస్థితుల దృష్ట్యా అవసరమా? ఇలాంటి రచనలు సామాజిక శ్రేయస్సుకు ఎంతవరకూ దోహదం చేస్తాయి?

జ: సైన్స్ ఫిక్షన్ గురించి నాకేం తెలియదండీ: సైన్స్‌ఫిక్షన్‌తో కథలేం రావటంలా! ఆ మధ్య కొంచెం నవలలు-ఒకటో రెండో వచ్చినయి. అవి మరి కొనసాగించే ఒదికూడా లేదులెండి.

ప్ర: ఈ కీవలి కాలంలో వస్తున్న ఒకరకమైన నవలలు, కథలు క్షీణసాహిత్యపు శిశువులని కొందరి అభిప్రాయం. మీరేమంటారు?

జ: ఇది నిజమేనండీ! నిజమే! ఎందుకంటే చాలా నవలలు వస్తున్నాయి. ఏదీ కూడా సాహిత్యంలో చోటు చేసుకోవడంలేదు. ఊఁ! ఒక-ఒక నవలొచ్చిందంటే, అది-దానివల్ల సాహిత్యంలో కొంత సంచలనం రావాల. పాఠకులేమో చదువుతావున్నారు. అంతటితో దాన్ని మర్చిపోతావున్నారు. కాబట్టి మరి....క్షీణ సాహిత్యమే! కానీ యిది చాలా కాలం నిలవదేమోనని అనిపిస్తోంది. అపకారం తప్పకుండా చేస్తాది. మరి ఒక నవల అలాంటి పద్ధతిలో వచ్చిందనుకోండి. ఇంకొక పత్రికలో కూడా అలాంటిదే వేయక తప్పదు. దీనియొక్క అవశ్యకత ఎప్పుడైతే రచయితలు గుర్తిస్తున్నారో-వాటికి బాగా డబ్బులుకూడా వస్తున్నాయి కదండీ! డబ్బులు వస్తా ఉన్నాయి. మరి ఆ విధమైన సాహిత్యాన్ని సృష్టించిన వాళ్ళకి పేరుకూడా బాగానే వస్తాఉంది.




ప్ర: మనకున్న పత్రికల్లో ఒక్కొక్కటీ 'పాఠకుల అభిరుచి' అనే మేలి ముసుగుతో ఒక్కొక్క మెట్టూ దిగి, జారిపోతూ, 'కమర్షియలిజం' అనే సుడిగుండంలోపడి కొట్టుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మంచి సాహిత్యాన్ని-ముఖ్యంగా కథా సాహిత్యాన్ని ఆందలం ఎక్కించడానికి సరైన వేదిక ఏమిటి ఎలాంటి పత్రిక నడుం కడితే, లేక, వెలువడితే ఆ ఆశ తీరుతుందని మీ భావన?

జ: దీనికి కొన్ని పన్లు చేయొచ్చుసార్! ప్రతి సంవత్సరము విధిగా ఒక సింహావలోకనం లాటిది వెయ్యొచ్చు- ప్రతి ప్రక్రియమీద. ఒక నవల, నాటకం, కథ-వీటిపైన ఒక్కొక్కరు ఒక్కొక్క శాఖను తీసుకుని- మరి రివ్యూచేసి దాన్నొక పుస్తకంగాగాని తీసుకొస్తే పదిమంది, పడిచెడ్డ అనేది సంవత్సరాంతానికైనా తెలిసిపోతుంది సార్! మంచి రాసేవాడికేమో కాస్త ప్రోత్సాహం' చెడు రాసేవాడికి ఇది చెడు అనే పరిజ్ఞానమన్నా అందువల్ల కలుగుతాది. ఆ పని చేస్తే బావుంటుందిసార్. ఆ పని మనం-మంచి రచయితలే ఒక సిండికేట్‌గా ఏర్పడితే చేయొచ్చుసార్?

ప్ర: భావితరాల కోసం విశిష్ట కథా సంకలనాలు తయారు చేయడంలో మీరూ పాలు పంచుకున్నారుకదా? మరలాంటి సంకలనాల్లో చెదురు మదురుగా 'మంచికథలు' రాసే రచయితల రచనలకు స్థానం లభించక పోవడం మీద మీ వివరణ ఇవ్వగలరా? అలాంటి రచనలను ముందుతరాల వారికోసం జాగ్రత్తచేసే మరో మార్గం ఏమయినా ఉందంటారా?

జ. మంచి సంకలనాలంటే అకాడమీకి ఎడిట్ చేసినవండీ: అవును చేసాను సార్! మంచి రచనలకు—నాకు తెలిసిన మంచి రచనలంతా ఇన్‌క్లూడ్ చేసినాను సార్? మంచి రచయితలనుగానీ, ఎవర్నీ ఎక్కడ కూడా వదిల పెట్టలేదు. పని గట్టుకుని ఏ పొరపాటు కూడా జరగలేదు. 1946 నుండీ 55 వరకూ అని ఒక పీరియడ్ పెట్టుకున్నానుసార్!-ఆ పీరియడ్‌లో వచ్చిన మంచి కథలన్నీ చేసినా: అంటే పరిమితు లుంటాయి కదా! మనం ఒక నూరు కథలు ఎన్నిక చేయలేం! పది పది సంవత్సరాలకి ఒకటి చేద్దామనుకున్నామండీ. కనీసం మూడు గానీ చేసిఉంటే అది ఒక సమగ్రమైన పనిగా ఉండేది. 36-45 వచ్చేసిందిసార్! 46-56 వచ్చింది. 56-65 గానీ వచ్చుంటే, అది చాలా గొప్ప సంపుటం అయి ఉండేది. ఎందుకంటే-అప్పుడు చాలా గొప్ప రైటర్స్, సీనియర్ రైటర్స్ ఉన్నారు. తర్వాత ఇంకా రెండో తరం, మూడో తరం వారు కూడా వస్తారన్నమాట, అందులో. అది-ఆ డ్యూరేషన్‌ది రెండు సంపుటాలుగా కూడా రావచ్చునుసార్! ఎందుకంటే చాలా



వాటికి కొనసాగింపులాగా కథలు రాయడం ప్రారంభం అయింది. అంటే జీవితం నుంచి కథ దూరంగా పోతోంది అన్నమాట. పోతే రాయగలిగినవాళ్ళు మానేసినారు సార్! రామారావుగారిలాంటివారు, బాగా రాయగలిగినవాళ్ళు రాయడం మానేసినారు.

ప్ర: తెలుగులో ఒకప్పుడు మంచి కథలు వచ్చాయి. ఇప్పుడు అంత మంచి స్థాయిలో కథలు రావడం లేదని కొందరి అభిప్రాయం. దీనితో మీరు ఏకీభవిస్తారా? ఇలాంటి పరిస్థితికి బాధ్యత ప్రస్తుతపు పత్రికలదా? రచయితలదా? పాఠకులదా?


జ: ఇదొక విషవలయం సార్! ఆఁ! ఇప్పుడొక కథ రాస్తాడనుకోండి రచయిత. దీన్ని ఆపత్రిక్కి పంపిద్దామా, ఈపత్రిక్కి పంపిద్దామా, ఇంకొకదానికి పంపిద్దామా అని, ఇట్లా ఆలోచిస్తాడు. ఇప్పుడు బండిని గుర్రం లాగడం లేదన్నమాట. గుర్రాన్నే బండి లాగడానికి ప్రయత్నిస్తా ఉంది. పత్రికలు కూడా చాలా వరకూ కారణమండి. వ్యాపారంలోదిగి వాళ్ల మరి క్వాలిటీ విషయం పూర్తిగా విస్మరిస్తా ఉన్నారు. అది నవలలకు బాగా వ్యాపించింది ఆ జబ్బు. కథానికలకు కూడా వ్యాపించవచ్చు.

ప్ర: సైన్స్ ఫిక్షన్ ఇంగ్లీషులో ఉన్నంతగా తెలుగులో లేదన్నమాట వాస్తవం. అది మన జీవన పరిస్థితుల దృష్ట్యా అవసరమా? ఇలాంటి రచనలు సామాజిక శ్రేయస్సుకు ఎంతవరకూ దోహదం చేస్తాయి?

జ: సైన్స్ ఫిక్షన్ గురించి నాకేం తెలియదండీ: సైన్స్‌ఫిక్షన్‌తో కథలేం రావడంలా! ఆ మధ్య కొంచెం నవలలు-ఒకటో రెండో వచ్చినయి. అవి మరి కొనసాగించే ఐదికూడా లేదులెండి.

ప్ర: ఈ మధ్య కాలంలో వస్తున్న ఒకరకమైన నవలలు, కథలు క్షీణసాహిత్యపు లక్షణాలని కొందరి అభిప్రాయం. మీరేమంటారు?

జ: ఇది నిజమేనండీ! నిజమే! ఎందుకంటే చాలా నవలలు వస్తున్నాయి. ఏదీ కూడా సాహిత్యంలో చోటు చేసుకోవడంలేదు. ఊఁ! ఒక-ఒక నవలొచ్చిందంటే, అది-దానివల్ల సాహిత్యంలో కొంత సంచలనం రావాల. పాఠకులేమో చదువుతా వున్నారు. అంతటితో దాన్ని మర్చిపోతావున్నారు. కాబట్టి మరి....క్షీణ సాహిత్యమే! కానీ యిది చాలా కాలం నిలవదేమోనని అనిపిస్తోంది. అపకారం తప్పకుండా చేస్తాది. మరి ఒక నవల అలాంటి పద్ధతిలో వచ్చిందనుకోండి. ఇంకొక పత్రికలో కూడా అలాంటిదే వేయక తప్పదు. దీనియొక్క అవశ్యకత ఎప్పుడైతే రచయితలు గుర్తిస్తున్నారో-వాటికి బాగా డబ్బులుకూడా వస్తున్నాయి కదండీ! డబ్బులు వస్తా ఉన్నాయి. మరి ఆ విధమైన సాహిత్యాన్ని సృష్టించిన వాళ్ళకి పేరుకూడా బాగానే వస్తాఉంది.




ప్ర: మనకున్న పత్రికల్లో ఒక్కొక్కటీ 'పాఠకుల అభిరుచి' అనే మేలి ముసుగుతో ఒక్కొక్క మెట్టూ దిగి, జారిపోతూ, 'కమర్షిలిజం' అనే సుడిగుండంలో పడి కొట్టుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మంచి సాహిత్యాన్ని-ముఖ్యంగా కథా సాహిత్యాన్ని అందలం ఎక్కించడానికి సరైన వేదిక ఏమిటి ఏలాంటి పత్రిక నడుం కడితే, లేక, వెలువడితే ఆ ఆశ తీరుతుందని మీ భావన?

జ: దీనికి కొన్ని పన్లు చేయొచ్చుసార్! ప్రతి సంవత్సరము విధిగా ఒక సింహావలోకనం లాటిది వెయ్యొచ్చు- ప్రతి ప్రక్రియమీద. ఒక నవల, నాటకం, కథ-వీటిపైన ఒక్కొక్కరు ఒక్కొక్క శాఖను తీసుకుని- మరి రివ్యూచేసి దాన్నొక పుస్తకంగాగాని తీసుకొస్తే పదిమంచి, పదిచెడ్డ అనేది సంవత్సరాంతానికైనా తెలిసిపోతుంది సార్! మంచి రాసేవాడికేమో కాస్త ప్రోత్సాహం' చెడు రాసేవాడికి ఇది చెడు అనే పరిజ్ఞానమన్నా అందువల్ల కలుగుతాది. ఆ పని చేస్తే బావుంటుందిసార్. ఆ పని మనం-మంచి రచయితలే ఒక సిండికేట్‌గా ఏర్పడితే చేయొచ్చుసార్?

ప్ర: భావితరాల కోసం విశిష్ట కథా సంకలనాలు తయారు చేయడంలో మీరూ పాలు పంచుకున్నారుకదా! మరలాంటి సంకలనాల్లో చెదురు మదురుగా 'మంచికథలు' రాసే రచయితల రచనలకు స్థానం లభించక పోవడం మీద మీ వివరణ ఇవ్వగలరా? అలాంటి రచనలను ముందుతరాల వారికోసం జాగ్రత్తచేసే మరో మార్గం ఏమయినా ఉందంటారా?

జ. మంచి సంకలనాలంటే అకాడమీకి ఎడిట్ చేసిననండీ: అవును చేసాను సార్! మంచి రచనలకు—నాకు తెలిసిన మంచి రచనలంతా ఇన్‌క్లూడ్ చేసినాను సార్? మంచి రచయితలనుగానీ, ఎవర్నీ ఎక్కడ కూడా వదిల పెట్టలేదు. పని గట్టుకుని ఏ పొరపాటు కూడా జరగలేదు. 1946 నుండీ 55 వరకూ అని ఒక పీరియడ్ పెట్టుకున్నానుసార్!-ఆ పిరియడ్‌లో వచ్చిన మంచి కథలన్నీ చేసినా: అంటే పరిమితు లుంటాయి కదా! మనం ఒక నూరు కథలు ఎన్నిక చేయలేం! పది పది సంవత్సరాలకీ ఒకటి చేద్దామనుకున్నామండీ. కనీసం మూడు గానీ చేసిఉంటే అది ఒక సమగ్రమైన పనిగా ఉండేది. 36-45 వచ్చేసిందిసార్! 46-56 వచ్చింది. 56-65 గానీ వచ్చుంటే, అది చాలా గొప్ప సంపుటం అయి ఉండేది. ఎందుకంటే-అప్పుడు చాలా గొప్ప రైటర్స్, సీనియర్ రైటర్స్ ఉన్నారు. తర్వాత ఇంకా రెండో తరం, మూడో తరం వారు కూడా వస్తారన్నమాట, అందులో. అది-ఆ డ్యూరేషన్‌ది రెండు సంపుటాలుగా కూడా రావచ్చునుసార్! ఎందుకంటే చాలా



ఎక్కువ మంచి కథకులు వస్తారు.

ప్ర: విరివిగా కథాసంపుటాలు వెలువడడానికి, ప్రాచుర్యం సంపాదించడానికి రచయితలు కథారచయితలు ఏ విధంగా కృషిచేయాలి?

జ: నవలలు పోయినట్లుగా కథలు పోవడం లేదన్నది పెద్ద కంప్లైంట్ సర్: ఏ పబ్లిషర్ అయినా నవల అంటే అది బరువుని బట్టి వేసేస్తున్నారు- చదవకుండా: కానీ కథలు మంచివి అయినా కూడా బుక్‌గా రావడం లేదు. కాబట్టి దానికి మరి అకాడమీల లాంటి పెద్ద సాహితీ సంస్థలు గానీండి.... మంచి కథలు- మొదటినుంచీ చెప్తున్నాం సార్. అకాడమీలో ఇప్పుడు మల్లాది రామకృష్ణ శాస్త్రి అనుకోండి, శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారే అనుకోండి- వాళ్ళ కథలు ఒక పది పదిహేను కథలు మంచివి సెలెక్ట్ చేసి విపులమైన పీఠికతో గనక వస్తే అవి చాలా ఉపయుక్త మౌతాది. మళ్ళీ కొత్త రీడర్స్ కూడా చదివే అవకాశం ఉంటది. వాళ్లూ చేయటం లేదు అపని.

ప్ర: తర్వాత మరో దురదృష్టం ఏమిటంటే మంచి కథలన్నీ-ఆ సంపుటాలు దొరకడం లేదు పాతవి. మార్కెట్లో లేవు?

జ: లేవు సార్! వాళ్ళ పాత కథలు లేనే లేవన్నమాట. కుటుంబరావుగారు పోయినాక ఆయన కథలన్నీ విశాలాంధ్ర వాళ్లు వేస్తా ఉన్నారు. ఊఁ! కేరళలో ఇదుంది గదండీ- సహకార ప్రచురణాలయం- కో ఆపరేటివ్ సొసైటీ- అలాంటిది పెట్టుకుని మన తెలుగు రచయితలు కూడా మంచి పుస్తకాలు వస్తే వేసుకోవచ్చు. మా చిత్తూరు జిల్లాలో ఉందిసార్! మనం చేస్తా ఉన్నాము. ఇప్పటికి ఇరవై పుస్తకాల వరకూ వేసినాము. మాకు ఎక్కడ చిక్కు వస్తాదంటే అమ్మకం దగ్గరే! గోదవుల్లో పుస్తకాలు ఉండి పోయాయి. వాటిని అమ్మేవాడు ఉండడు. అందరివీ వేసినాము. అంతరి పుస్తకాలూ వేసినాము.


ప్ర: నిజమైన ఉత్తమ రచనలుంటే అవి తిరస్కరించ బడుతున్నాయి. అన్ని చోట్లా - ఉదాహరణ చెప్తాను. 'పతంజలి' 'ఖాకీ వనం' రాశారు. అది అన్ని పత్రికలూ తిరస్కరించాయి.

జ: మళ్ళీ చతురలో వచ్చింది. గాదా!

ప్ర: నిజమైన మంచి రచన అయితే ఎక్కడ చోట్ల నుంచి వెనక్కి వస్తుంది.

జ: కానీ మాన్యు స్క్రిప్ట్‌చూసి పరిశీలించి వేయడం కష్టం. ఎక్కువగా జరగదు. మీ కెవరికన్నా ఓపికా, తీరికా ఉంటే చేయొచ్చు...'ఖాకీవనం' కంటే 'పిరబొబ్బిలి' బాగుందండి. బ్రహ్మాండమైన నవల. అట్లాంటి సెటైర్ ఈ మధ్య రానేలేదు... మంచి రచనలను మరీ అంత నిర్దాక్షిణ్యంగా అన్ని పత్రికలూ ఎందుకు వాళ్లైనా





కొంచెం మంచి రచనలు ఎప్పుడన్నా వస్తాయని చూస్తారుగా! మంచి రచనను ఎవరైన ఒకరు వేస్తారని నేను అనుకుంటాను.

ప్ర: *యితర భాషా సాహిత్యాన్ని మనం ఆహ్వానించి నంతగా, మన భాషా సాహిత్యాన్ని యితర భాషల్లోకి తీసుకు వెళ్లే ప్రయత్నాలు ఆశించ దగి నంతగా కనపడటం లేదు. దీనికి తరుణోపాయం చెప్పగలరా?*

జ: కావచ్చండీ! ఎందుకంటే ఇప్పుడు టమిల్‌కి పోవాలనుకోండి, తెలుగు తెలిసినవాళ్ళు టమిల్‌కి దాన్ని అనువదించాలి అన్నమాట. మనం దాన్ని గురించి పెద్ద కృషి కూడా చేయటం లేదండి. ఇప్పుడు తంజావూర్‌లో టమిల్ యూనివర్సిటీ ఉంది. వాళ్లేం చేసారంటే- మంచి ఒక తమిళ గ్రంథాన్ని- అది ఏ భాషలోకి పోయినా సరే, పక్కనుండే తెలుక్కి పోయినా సరే- ఇంత డబ్బులిస్తామని- కాస్త పెద్ద మొత్తాన్నే- ఎవార్డుగా చెప్పినారన్నమాట. చాలా పుస్తకాలకి ఇచ్చినారు వారు. అలాంటి పని మనం ఏదైనా చేస్తా ఉన్నామా?

ప్ర: *అకాడమీ ఒక వర్గానికే ఎక్కువ సాయం చేసిందని ఇంకొక ఎలిగేషనండి-*

జ: ఏమోసార్. నేను-నాకు ఒక వర్గం అంటే నాకేం తోచటం లేదు....అంటే అకాడమీ పనులు చేయడానికి కొందరు ముందుకి వస్తారు.

ప్ర: *'సామ్యవాదం'పై మీ అభిప్రాయం ఏమిటి? ప్రస్తుతపు దేశ, కాల పరిస్థితుల దృష్ట్యా ఏ వాదం కావాలని మీ కోరిక? దాన్ని రచయితలు తమ రచనల్లో ఎంత శాతం ప్రతిఫలింప జేయాలని మీ అభిప్రాయం?*

జ: సామ్యవాదంపైన సదభిప్రాయమే!

ప్ర.ఎటువంటి సామ్యవాదం?

జ: మనదేశ పరిస్థితులకి అనుకూలమైన, ఆరోగ్య కరమైన సామ్యవాదం.

ప్ర: *ఇంకేమైనా చెప్పగలరా సార్?*

జ: దాన్ని గురించి నేను ఎక్కువగా చెప్పలేనేమో సార్! ఆరోగ్య దాయకమైన సహజ పరిణామముగా వచ్చిన సామ్యవాదం అయితే బాగుంటుంది.

ప్ర: *స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, రాజకీయ పరిస్థితులకు క్లాష్ వచ్చినపుడు ఏది ప్రాథమికంగా ఉంటుంది?*


జ: స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకే నండి?

ప్ర: *స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకీ, ఆర్థిక కారణాలకి, క్లాష్ వచ్చినప్పుడు-?*

జ; అప్పుడు ఆర్థిక పరిస్థితులను చక్క దిద్దాలేమో అనిపిస్తదండి.

ప్ర: *ఆ దిద్దే ఈ ప్రయత్నంలో స్వేచ్ఛమీద ఏమయినా ఆంక్షలు పడితే?*

జ: అది తప్పక జరగాలంటే జరగొచ్చు. త్యాగం అంటారు.



ప్ర: *ఆ కృషికి రచయితలు నిజంగా ఏమయినా చేయగలరా?*

జ: ఏమోనండి! ఇప్పుడు సామ్యవాద దేశాల్లో కూడా సార్! రచయితలకి న్యాయం జరగడం లేదని అనిపిస్తా ఉందండి. కనీసం నా ఉదాహరణ-నాదేమిటంటే, నేను రాసిన నవలకి ఒకగొప్ప సామ్యవాద దేశం తన భాషలోకి అనువాదం చేసి ప్రకటించు కొనిందిసార్! కాని నాకు ఇంటిమేషన్ లేదు. కాంప్లిమెంటరీ కాపీ లేదు. కనీసం పర్మిషన్ కూడా లేదుసార్! పర్మిషన్‌కూడాలేదు. నా బుక్ పబ్లిష్ అయిం తర్వాత ఒక సంవత్సరానికి తెలిసిందండీ!

ప్ర: *దానిపేరు చెప్పండిసార్!*

జ: "చిన్న ప్రపంచం-సిరివాడ" అండీ: ఎమెస్కో పాకెట్‌బుక్ సార్ అది. నవలిక.

ప్ర: *తెలుగు సాహిత్యం ఒకటే అయినా, రచయితల సంఘాలు చాలానే ఉన్నాయి, అవి నిజంగా అవసరమా? వాటికి రాజకీయ స్పర్శ ఎంత వరకు సమర్థనీయం?*

జ: రచయితలకు సంఘాలు ఒకప్పుడు ప్రతి జిల్లాకు ఒక సంఘం అంటూ ఏర్పడింది సార్! కానీ ఏమయిందంటే రాను రానూ, రచయితలుకాని వాళ్ళ ఆధిపత్యం వచ్చేసిందన్నమాట. (వీళ్ళు రచయితలు) పెద్ద లౌకికులుగా ఉండరుగా పాపం: వాళ్ళ డామినేషన్ ఎక్కువయి పోయింది.

ప్ర: *రాజకీయ స్పర్శ అవసరమా?*


జ: దేన్లో- రచనల్లోనా- రాజకీయాల గురించి నటువంటి పరిజ్ఞానం మాత్రమే సార్! అంతే గానీ, అంతే గానీ, ఒక రాజకీయ సంస్థకి మనం అనుబంధంగా ఉండాల్సిన అవసరం లేదు. హానికరం కూడా! రచయిత అనేవాడు చాలా స్వతంత్రుడుగా ఉండడం మంచిది. లేకపోతే పాలిటీషియన్స్‌కి లోబడాల్సి ఉంటుందన్న మాట.

ప్ర: *అరసం, విరసం ప్రచురణల మీద మీ అభిప్రాయం ఏమిటి?*

జ: ప్రచురణలాండి. అరసం విరసం ప్రచురణ లేమీ ఎక్కువగా రాలేదులెండి. మరి- అహ- మరి బుక్స్ అన్నమాట మీరు చెప్పేది. ఆఁ! బుక్స్ వస్తున్నాయి. మరి నాకేమీ అవి నచ్చటం లేదు సార్!- అరసం, విరసం వి.

ప్ర: *ఇప్పటి వరకూ మీరు చేసిన రచనలు-సంఖ్యారీత్యా-ఎన్ని ఉంటాయి? ఏ ఏ ప్రక్రియలో ఎన్ని?*

జ: సార్! నేను మూడు వందల కథలు రాసినానండి. ఈ....నవలలేమో రెండు మూడు రాసినాను. ఈ మూడు వందల కథలపైనా మా వెంకటేశ్వర్ విశ్వవిద్యా



అయంలో, ఉస్మానియాతో పరిశోధనలు జరిగినాయండి-యం. ఫిల్. కోసరం. ఇప్పటికి మూడు పరిశోధనలు జరిగినాయిసార్. పి. హెచ్ డి కి కూడా ఒకమ్మాయి చేస్తావుంది. ప్రస్తుతం.

ప్ర; *కవిత్వం రాశారా?*

జ: కవిత్వం రాయలేదు. లలిత గీతాలు రాసినాను. నవలలు-అదిసరే! నాటకాల్లు చాలా రాసానండి. ప్రింట్ కాలేదు అయితే. మా సమాజం వాళ్ళకి వ్యాసాలు రాసినాను-కథా సాహిత్యం మీద. కథా సాహిత్యం మీద ఒక వాల్యూంకి సరిపడే వ్యాసాలున్నాయి. అనువాదాలు దండిగా చేసినానుసార్! ఇప్పుడు మరి....జయకాంతన్ కథలు చేసినాను-నేషనల్ బుక్ ట్రస్ట్‌వాళ్ళకు. అఖిలన్‌ది-జ్ఞానపీఠ్ నవల 'చిత్తిరపావై' చేసినాను. దీనికి తంజావూర్ యూనివర్సిటీవాళ్ళు-తమిళ యూనివర్సిటీ వాళ్ళు అవార్డు కూడా యిచ్చినారు-బెస్ట్ ట్రాన్స్‌లేషన్‌కి. పోతే యింకా చాలా పుస్తకాలు చేసినాను-జ్ఞాన పీఠ్ నవల 'చిత్తిరపావై' అని దానిపేరు తమిళంలో. తెలుగులో "చిత్ర సుందరి" అండి.

ప్ర: *మీ రచనల్లో మీ రెక్కువ యిష్టపడిన, సంతృప్తి యిచ్చిన రచన ఏది? కారణం ఏమిటి?*

జ: కథలంటే ఒక పాతిక కథలయినా బాగా నచ్చినవి ఉంటాయికదా! 'పాంథశాల,' 'నోరులేని జీవుడు'-మొన్నొకటి 'ఆశ్రయం' అని రాసినానండి. 'సర్కస్‌డేరా'-ఇలాంటివి ఉన్నాయి.

ప్ర: *నవలలు?*


జ: నవలలు రెండే-రెండూ నచ్చినవే!

ప్ర: *మీ రచనల మీద మీ జీవిత విధాన ప్రభావం ఎంత వరకూ ఉంది?*

జ: నేను నా అనుభవ పరిధిలోకి వచ్చిన విషయాన్నే తీసుకున్నానుసార్! నేను నాకు దాన్ని అందుబాటులో లేని విషయమయితే దాని జోలికి పోలేదు.

ప్ర: *సబ్జెక్ట్ గురించి మీరెప్పైనా. ఎక్కడకైనా వెళ్ళి....*

జ: అది తెలుసుకునే అవకాశం లేదండీ! ఎందుకంటే, నేను పల్లెటూళ్లో ఉన్నాను. ఇప్పుడు ఒక కారుందనుకోండి. కారులో ఎక్కి కూచున్నాను-ఏదో ఒకాయన పిలిస్తే అని చెప్పగలనుగానీ, డ్రైవింగ్‌ను గురించి చెప్పలేను. అది తెలియక ఎన్నో కథలు రాయడం మానేసినాను కూడా! ఒక కారుకి యాక్సిడెంట్ అవుతుం దనుకోండి. దాన్ని గురించి రాయాలంటే నేను మిషనరీ గురించి రాయాలి గదా! అది మనకు తెలియదన్న మాట. ఎవరో ఇంకెప్పుడన్నా కనిపించి వాళ్లు చెప్పేదాకా మనం దాన్ని రాయలేం! కానీ నాకు ఎప్పుడూ రాయాల్సినవీ, మనకి



అందుబాటులో ఉన్నటు వంటివీ, వస్తువులూ బోల్డు ఉన్నాయి. రాయల సీమలో కథా వస్తువుకి ఏ మాత్రం దరిద్రం లేదండీ! జీవన పరిస్థితుల్లో ఉండే ఉండొచ్చు.

ప్ర: *సాహిత్యాన్ని మీరు జీవితంలో ఒక భాగంగా భావించారా? వైయుక్తిక కళామూర్తిగానే యోచించారా?*

జ: సాహిత్య వ్యాసాంగం అనేది జీవితంలో ఒక ముఖ్యమైన భాగమనుకున్నాను సార్! జీవితంలో నుంచి సాహిత్యం తీసేస్తే ఏమీ ఉండదేమో అనుకున్నాను. ఇప్పుడు నేను సాహిత్యం లేకపోతేనేను ఈ విశాఖపట్నం రావడంగానీ, మిమ్మల్ని కలుసు కోవటం కానీ ఇదంతా ఉండదుగదా! ఇప్పుడు (రచన) పెద్ద వ్యాసాంగం కదా! కాలక్షేపానికి గానీండి, మంచిపుస్తకాలు చదువుకోవటం గానీండి-ఇవన్నీ ఆనంద దాయకమైన విషయాలు కదా! ఇది మా కుటుంబంలోనే-ఇదిఒకభాగం సార్!

ప్ర: *మీరు రాయలసీమ ప్రాంతీయ వాసులై ఉన్నా, మీ రచనల్లో రాయలసీమ మాండలికం చోటుచేసుకోవటం లేదు. ఎందువేత?*

జ: దానికాకారణం ఏమిటంటేసార్-1940లోనే రాయడం ప్రారంభించే టప్పటికి-50లో.... ఫిఫ్టీస్‌లో నేను ప్రారంభించింది. తప్పు చెప్పినామో సిన్న రేడియో ఇంట ర్వ్యూలో....50 అన్నానా: నేను రాసేటప్పుటికి మరి పత్రిక లొస్తున్నాయండి. ఆంధ్రపత్రిక-వీక్లీ పత్రిక, ఇవన్నీ తరువాత ధంకా, చిత్రగుప్త ఇలాంటివి వీటిలో వచ్చే భాషలోనే రాయాలని పించిందండి. అసలు రాయలసీమ భాష వేసేవాళ్ళు కారేమో?

ప్ర; *వాడితే వేసేవాళ్ళు కారేమో?*

జ: వాడితే వేసేవాళ్ళు లేరని నేను చెప్పను. ఎందుకంటే ఆంధ్రపత్రిక వాళ్ళు-పాపంవాళ్ళు విశాలమైన అభిరుచి, దృక్పథం ఉండే వాళ్ళే నన్నమాట. కానీ దీంట్లో రాయాలి అనిపించలేదు. ఏదన్నారాస్తే రచన ఈ భాషలో రాయాలనే టటువంటి ఒక దురభిప్రాయం ఏర్పడి పోయిందండి. అది చాలా రోజులగ్గానీ పోలేదు. ఎందుకంటే ఇప్పుడున్న అంతమంది రచయితలు లేరు. ఒకవేళ విశ్వంగారు, సభాగారు-సీనియర్ రైటర్స్ అన్నమాట మాకు. వాళ్ళుకూడా ఇట్లాగే రాస్తా వచ్చినారు.

ప్ర: *మీ మొదటి కథ ప్రచురణ ఎప్పుడు? ఏ కథ? ఎందులోనండి?*

జ: 1951-సరిగ్గా జ్ఞాపకం లేదుసార్ "వీరోచిత వర్తకం" అని ఒక కథ అనుకుంటా, పత్రిక వీక్లిలోనండి-ఆంధ్రపత్రిక.అప్పటికే ఈ సైజులోకి వచ్చేసిందండి పత్రిక.

ప్ర: *ప్రస్తుతం మీరు కొత్తగా ఏమైనా రచనలు చేస్తున్నారా?*

జ: ప్రస్తుతంకూడా చేస్తున్నానండి- కొద్దిగా తక్కువగా. కొన్ని పరిస్థితుల్ని-

అంటే కాస్త కౌటింబికమైన సమస్యలు, చేయాల్సిన పనులు-ముఖ్యమైనవి ఉంటాయి కదండీ ఈ వయస్సులో అవయినాక మళ్ళీ బాగా రాద్దామని ఉంది.

ప్ర: *సాహిత్యంలో సెక్స్ పాత్ర ఎంత వరకు ఉంటుంది? రచనల్లో అది ఎంతవరకూ వాంఛనీయం?*

జ: దాంపత్య శృంగారం మాత్రమే నేను ఎక్కడయినా రాశానేమో సార్. మిగత విషయాలతో నాకేమీ-

ప్ర: *చలం?*


జ: చలం గారి రచనలు నేను చాలా తక్కువగా చదివినాను.

ప్ర: *అదెలాగ అసాధ్యమైంది?*

జ: అసాధ్యమంటే- ఎందుకో గానీ నేను చదవలేకపోయినాను. ఎందుకోగానీ చదివితే కాస్త తుఫాను లాగా ఉండేదన్నమాట- అయన రచనలు. అందువల్ల నేను చలంగారి సాహిత్యాన్ని సాకల్యంగా చదవలేక పోయినాను. ఎక్కడైనా- అంతే మరి కథలు— ఈ సంపుటాలు వేయడానికి అప్పుడు కథలు చదవాల్సి వచ్చిందండి! ఆ కథలుకూడా నేను కొంచెం జాగ్రత్తగానే— చలంగారి కథలు- ఒకసారి-' ఓ పువ్వు పూచింది',- కాంట్రవర్సీ లేదు. ఇంకొక దాంట్లో 'సుశీల' అని ఒక మంచి కథ ఉందండి! అందులో దేశం కోసం పాటు పడ్డం- ఇలాంటివి వస్తాయన్నమాట. ఈ రెండు కథలూ కూడా నాకు ఆయన కథల్లో చాలా కష్టపడి ఎన్నిక చేసినవన్న మాట. నాకు నచ్చనవి.

తాగుడు మాతలు

- 13



— ఎమ్బీయల్

చిన్నప్పుడు,—

అంటే మరీ పాకేటప్పుడు కాదు

తెల్లారగట్ట తలంటి పోస్తానని బామ్మ వెంట తరిమే టప్పుడు,

పదమూడో ఎక్కం చెప్పమని పంతులు పట్టు పట్టినప్పుడు,

బీడీలు కాలుస్తున్నట్టు నాన్న చెవిన పడినప్పుడు, బాపనమ్మగారి దొడ్లో జామ కాయలు గాలికిరాలి మనచేతిలో పడిన చప్పుడు వాళ్ల పాలేరు విన్నప్పుడు.

బాగానే పరిగెత్తేవాణ్ణిట!

ఆ అలవాటు కొద్దీ హైస్కూలు ఆటల పోటీల్లో ఫోర్త్ ఫారంలో ఫస్టు, ఫిఫ్త్ ఫారంలో సెకండు. ఎస్సెస్సీలో ఢర్డు—రన్నింగ్ రేస్‌లో బహుమతులు గెలిచుంటాను.

చదువుతున్నకొద్దీ ఆటలమీద ఆసక్తి క్షీణించిం-దనటానికి అదిగో-అదే నిదర్శనం!

మళ్లా యిన్నేళ్ళకి,-

ఈ వయసులో ఆడాలనిపించక పోయినా జాతీయ అంతర్జాతీయ క్రీడల పోటీల గురించి పేపర్లలో చదివి, టి. వి. లో చూసి అదపాతడపా బహుమతి

ప్రదానోత్సవ సభల్లో పాల్గొని-

చూడాలని వాటిగురించి మాటాడాలని, శ్రీకాంత్ అంటే తెరవేలు అనే కాక క్రికెట్‌లోనో టెన్నిస్‌లోనో కనీసం కాఫీ టీల ప్రకటనల్లోనో ఇలవేలుపుగాకూడా రాణించడం తెలుసుకోవాలని కుతూహలం కలిగిందయ్యా నాయుడూ!

చెప్తొద్దూ-

ఉషలాంటి అవహూతుని లేడిలా పరిగెడుతుంటే నాకూ పరిగెత్తాలన్న ఉషా రొచ్చింది.

కాని.

ఏ వేళప్పుడు ఎక్కడ పరిగెత్తాలా అన్నదే సమస్యగా తయారయింది.

ఆరోగ్యం కోసం తెల్లారు ఝామున వాకింగ్ చెయ్యమన్నాడు డాక్టరు అనే వంకతో నడవొచ్చు-పరిగెడితే కుక్కలు వెంటపడొచ్చు.

అర్ధరాత్రో అపరాత్రో వూరు సద్దుమణిగాక పొలిమేరదాటి ప్రాక్టీస్ చెయ్యొచ్చు-క్షుద్ర శక్తుల్ని వుపాసిస్తున్నాడని ఎవరైనా నింద వెయ్యొచ్చు.

ఖందర్లోవుండగా కాలితీట తీరదని నిర్ణయాని కొచ్చేశాను.

పరిగెత్తాలన్న కోరిక మాత్రం చల్లారలేదు. హైదరాబాదులో వున్నన్నాళ్ళూ రాత్రి తిన్న కోడి అరక్క రెండింటిదాకా నిద్ర పట్టేదికాదు. మరో రెండు గంటలు నిద్ర కాసి తెలిసిన భాయిసాబ్ కారు అరువడిగి బ్రహ్మానంద చిత్రపురి దాటేసేవాణ్ణి.

పదేళ్ళ కిందట అక్కడ వూరుండేదికాదు చిత్రపురి దెబ్బతో అదీ నగరం ముసుగేసుకుంది.

చలనచిత్ర పరిశ్రమ బెజవాడ రోడ్డులోనే మరి కాస్త ముందడుగేస్తే అక్కడ వెంగళరావు చిత్రపురి వెలిసేది కాని-ఆయన ఒకరి అడుగు జాడలో నడిచే మనిషి కాకపోటంతో పరిశ్రమ తరలింపు బంజారా కొండెక్కింది. నా రన్నింగ్ ప్రాక్టీస్‌కి కాస్త దారిచ్చింది.

ఓ నెల్రోజులు భాయిసాబ్ కారు నా పరుగు ప్రాక్టీస్‌కి ప్రత్యక్ష సాక్షి.

పరిగెత్తి పరిగెత్తి పాలుతాగటం అలవాటయింది.

అభివృద్ధిని అంచనా వేసుకోటానికి స్టాప్ వాచీ కొన్నాను.

అంతర్జాతీయ స్థాయిలో కాలం పరిగెత్తింది. అక్కడ మొదలైంది డ్రీం సీక్వెన్స్.

పోటీల్లో పాల్గొనాలి.

పేపర్లలో: టి. వి. లో పేరు మారుమోగి పోవాలి.

బహుమతి ప్రధాన సభల్లో మామూలుగా కాక అంతర్జాతీయ క్రీడా- కారుడిగా మాటాడాలి.

ఎప్పుడో పెట్టిన పోలీసినస్పెక్టరుద్యోగానికి అప్పుడొచ్చింది పిలుపు.

అంతే!

కలలు కలవరింతలై కాళ్ళిలవలేదు. అంతర్జాతీయ క్రీడలకి వెళ్ళటమంటే

డైరెక్టుగా ఎమ్మెల్లేకి నిలబడి మినిష్టరయి పోటమనుకున్నారు.

కాకపోయినా ఎమ్మెల్సీ దొడ్డి దోవలాటిది దొరుకుతుందిలే అని ధైర్యం చెప్పుకున్నాను.

వార్డుకి నిలబడి పంచాయితీకి నెగ్గి. సమితికెక్కి అప్పుడు కనబడమని వైకుంఠపాళీ ఆడమంటా రనుకోలేదు.

అయినా వెరవుంటే తెరవుండదా-

ప్రాక్టీస్ మాత్రం ముమ్మరం చేశాను.

కాని కొత్తిగా జాతీయ స్థాయిలో ముప్పయ్యారో నెంబరూ, అంతర్జాతీయంగా అరవై మూడూ అయిపోతా ననుకోలేదు. ఏదైనా లక్కీ నెంబరు తొమ్మిదే కదా అని సరిపెట్టుకోవాలనుకుంటే- పరిగెత్త టానికి పనికిరాని వాడివి దొంగల్నేం పట్టుకుంటావని ఇనస్పెక్టరుద్యోగం కాస్తా పీకేసి మళ్ళా బెజవాడ రోడ్డు ప్రాక్టీసుకి పంపేశారు.

కళ్ళ నెత్తి కెక్కితే కాళ్ళకి దెబ్బ తగుల్తాయని విన్నాను కాని- కలల్లో తగిలే దెబ్బకి గోరేకాదు వేలు కూడా లేచిపోతుందని తెలుసుకున్నా.

విన్నావు రా బ్రహ్మం!

ఏవంటావురా శాస్త్రీ!

మీకేం తెలుసులే మీ బొంద.

కేసులో పార్టీ ఓడిపోయినా, ప్రాణాలు పోయినా మిమ్మల్ని గుండెలవిసేదాకా తిడతారు కాని రాజకీయ నాయకులకి అంతటితో ఆగదు.

ఆగదు అని గ్లాసుకేసి చెయ్యి చూపించాడు సర్వేశ్వర్రావు.

జగన్నాధం చిరుపెగ్గులా నవ్వాడు.

"ఎక్కడాగుతుందో నాకు తెలుసులేరా" అని సర్వాయి గ్లాసులో ద్రవోప ద్రవ సమ్మేళనం చేశాడు.

అంత తెలిసినవాడివి వెనకాడతావేం మరి అన్నట్టు చప్పరించాడు సర్వాయి.

"మొన్నీ మధ్యన జరిగిందే! రంజయిన కథ," "వేగుచుక్క వేళకి మొదలెట్టావానాయనా" అన్నాడు బ్రహ్మం కుర్చీలో జార్లపడి, "వేగుచుక్కో తోక చుక్క- రాజకీయ జీవితం తెల్లారే చుక్కో తెలీదుమరి-

రాజకీయ నాయకుడికి రన్నింగ్ రేస్‌లో అనుభవం వుండితీరాలని గట్టిగా నొక్కి వక్కాణించే చుక్క-- అని మాత్రం చెప్పగలను. ఖద్దరు వేసుకున్నవాడికి ప్రచారం లేకపోతే నిద్దర పట్టదు గదా!

మంచో చెడో పేరు పది మంది నోళ్ళలో నలుగుతుండకపోతే పెద్ద చికాకేస్తుంది. బతికున్నానా లేదా అని గంటకోసారి గిల్లి చూసుకోవాలన్నంత అనుమాన మొచ్చేస్తుంది. తన మెడలో పడని దండలు తన ఫోటోకి పడిపోతున్నాయేమోనని గాభరా పుట్టేస్తుంది. అక్ష్యర్థుల జాబితాలో సంగతి హైకమాండెరుగు ఓటర్లలిస్టులో

పేరుందా కొట్టేశారా అనే వణుకు పుట్టేస్తుంది.

అంత కంగారెక్కి-

కారు దిగి మనాళ్ళేకదా అన్న నమ్మకంతో ప్రజలమధ్య కెళ్ళాడు కోటిలింగం. దిగిన వాణ్ణి దిగినట్టు చుట్టుముట్టేశారు.

చెల్లని సిఫార్సు వుత్తరాలు, చిరిగిన వాగ్దానాల జాబితాలు కలిపి- పూర్వం రూపాయిల దండ వేసినట్టు మెళ్ళోవేశారు. పూలదండ కాకపోయినా "దండలో దారం దాగుందని తెలుసు- గుండె గుండెలో ఏమి దాగుందో తెలుసునా- నవ్వినా ఏడ్చినా కన్నీళ్ళే వస్తాయి ఏ కన్నీ వెనకాల ఏ ముందో తెలుసా" అనే పాటనే మైకు సెట్టువాడు వూదర గొట్టేస్తున్నాడు.

దారం పదును దేరితే గాయం చేస్తుందని తెలుసుకోటానికి కోటిలింగానికి కాస్త టైం పట్టింది.

ఎంత?

నవలల్లో రాసినట్టు క్షణంలో సగం!


ఆ కాసేపట్లో బుగ్గలు నాదస్వర విద్వాంసుడివి,చేతులు దారాసింగ్‌వి, డొక్కడోలు వాడివి, వీపు విమానం సర్వీసు వారిది అయినట్లు వాచిపోయాయి.

కొట్టింది అపొజిషన్ వాళ్ళయితే ఓపికున్నంతవరకు ఎదురు తిరగొచ్చు. నాలుగు పడినా- నాలుగు కొట్టొచ్చు. ప్రజల సొమ్ముతో పంచాయతీవార్డునుంచి పెంచిన శరీరాన్ని ఎదురు మసురు దెబ్బలతో కాపాడుకోవచ్చు.

అపొజిషన్‌వారి అత్యాచారం, హత్యాప్రయత్నం, దివాళాకోరు రాజకీయం అని యాగీ చెయ్యొచ్చు.

అందువల్ల వచ్చే పబ్లిసిటీని పబ్లిక్ సింపతీకి వాడుకుని రాబోయే ఎలక్షన్లో టికెట్టు సొమ్ముకి పెట్టుబడిగా తిప్పొచ్చు. అదృష్టం బాగుంటే ఏ గాలికి వచ్చినవాడు ఆ గాలికే ఎగిరిపోయి, పాతపదవి- ఖాళీ చెయ్యని క్వార్టర్సులా, ఖర్చుతప్ప, అద్రసు





ఛూపని ఖరీదయిన ఫర్నిచర్లా పదిలంగా వుండొచ్చు.

కాని

కొట్టింది మనోళ్ళే!

అందుకే కోటిలింగానికి పరిగెత్తే పందెంలో ప్రయత్నించి ఓడిపోయే ఛాన్సు కూడా లేకపోయింది.

మెడికల్‌సీటు డబ్బుకిది గుర్తు

ఖంజరుహక్కు ధనానికిది గుర్తు

క్రిమినేరం మాఫీ సొమ్ముకిది గుర్తు

అని వాయించేస్తుంటే– పాకటం మానేశాక నేర్చుకున్న నడక మరిచిపోయిన మనిషిలా నిలబడిపోయాడు.

మొగుడు కొట్టినందుక్కాదు తోడి కోడలు చూసినందు కన్నట్టు.

మైకు సెట్టువాడు 'శాత్రవుల ఆర్తనాదములు శ్రవణా నందకరముగానున్నవి!' అనే మాయబజారు పద్యాలు.


'గుండెలలో గునపాలు-గుచ్చారే నీవాళ్ళు' అనే ఎం. ఎల్. ఏ. సినిమా పాటలు వినిపించటం సరే-వినాల్సి రావటం మర్యాదంటావా?

'కంటికి నిద్ర వచ్చునే-సుఖంబగునే రతికేళి జిహ్వాకున్'-అన్నాడు సర్వేశ్వరావు పద్యం ఎక్కడ ఆపకూడదో అక్కడే గాడి కొడుతూ– 'దీనివల్ల నీతి ఏవిటంటావ్' అన్నాడు బ్రమ్మం చుక్కెక్కడి కొచ్చిందా అని ఆకాశం రిఫ్లెక్షను గ్లాసులో వెతుకుతూ–

'బంజారాహిల్స్ పైకి రన్నింగ్ ప్రమాదం ప్లస్ ఆయాసం–కనక బ్రహ్మానంద చిత్రపురివేపు కారాపి పరిగెత్తటం సేఫ్టి డిగ్నిటి మరియు ప్రతి రాజకీయ నాయకుడికీ అవసరమూ-అంతేన్రా సర్వాయ్' అని అడిగాడు జగన్నాధం.

"ప్రస్తుతానికి అంతేలావుంది" అన్నాడు సర్వాయి-ఖాళీ గ్లాసు ఖాళీచేస్తూ.





KRISHNA PRIYA/css/86-D-12

ఆహ్లాదమైన అనుభూతి, కనువిందయిన సరదాల సమ్మేళనం.




ఆ సరదా క్షణాలలో అసోకా వారి మధురమైన అనుభూతి.
పుష్టికరమైన పోషక పదార్థాలతో తయారు చేయబడి నోరూరించే అసోకా వారి నాలుగు రుచులు –
ఇలాచీ, ఆరంజి, పైనాపిల్ మరియు చాక్లెట్ క్రీమ్ బిస్కెట్లు.



అసోకా ®
బిస్కెట్లు

నాంధారి ఇండస్ట్రీస్, అంబర్ పేట్, హైదరాబాదు - 500 013 అసలైన రుచితో మధురమైన ఆహ్లాదం

TARA/AB/55/85 TEL



బహుమతి పొందిన ప్రశ్న:
మోహన్
బెల్లంపల్లి
ప్ర. రచయితను ఉత్తమ రచయితగా గుర్తించటానికి, అతను శైలి ప్రధానమా లేక కథనంలో నూతనత్వమా?
* జ. అతను కాపీకొట్టబోయే రచనలో నూతనత్వం,



కె. శ్రీధరరెడ్డి
హైదరాబాద్
ప్ర. స్మిత సీతవేషం ధరిస్తే?
* జ. రాముడికి సీత శీలంమీద అనుమానం కలగదు.

రెడ్డి శివనాగేశ్వరరావు
మాచెర్ల
ప్ర. వ్యసనాలుమానండిఅని బోధిస్తూనే సారాదుకాణాలు, లాటరీలు, రేస్‌లు నిర్వహిస్తోంది మన ప్రభుత్వం దీని భావమేమి...?
* జ. ప్రభుత్వం తాగుబోతు జూదరికానీ ప్రజలు కారాదని.

డి. కె. శ్రీనివాసరెడ్డి
తాడేపల్లి
ప్ర. స్త్రీ నిర్భయంగా తలెత్తుకు తిరిగే రోజెప్పుడొస్తుంది.?
* జ. ప్రక్కన మగాడు చేరగానే.

టి. వి. కిషోర్
గుంటూరు
ప్ర. లోకుల్ని కాకులు అంటారుకదా మరి వారంతా కోడై కూయటమేమిటి?
* జ. పక్షిజాతికి తారతమ్య భేదాలు లేవు.

వీఖనా శేషగిరిరావు

విశాఖపట్నం

ప్ర. కోర్టులో అంతా నిజమే చెబుతామని ప్రమాణం చేయిస్తారు ఇద్దరిచేత ఇద్దరూ నిజమే చెపితే కోర్టుకు రావడమెందుకు?

* జ. తమకు తెలియని నిజాలు లాయర్లు చెప్తే వినడానికి



బి. చంద్రశేఖర్ రావు

హైదరాబాద్

ప్ర. కష్టపడకుండా డబ్బు సంపాదించటం ఎలా?

* జ. రాజకీయాలలో చేరవలెను. (చూడుడు–మన దేశ రాజకీయ చరిత్ర.)

కె. కారంచేటి

న్యూఢిల్లీ

ప్ర. కనీసం చాలీచాలని గుడ్డలసమస్య తీర్చడానికి నువ్వు మంచి సలహా ఇవ్వగలవా?

* జ. ఆదిమానవుడిలా బ్రతకటమే పరిష్కారం.



దుర్గ

అరసవిల్లి

ప్ర. డబ్బు పేరుకోసమేకాదు, సమాజ శ్రేయస్సుకోసమే వ్రాస్తున్నామని తమను తాము ఆత్మవంచన చేసుకొనే రచయిత (త్రు)లకు మీరిచ్చేసలహా?

* జ. ఇతరులను వంచించటంకన్నా ఆత్మవంచన మేలు.

ఎన్నికైన ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా ఈ క్రింది పుస్తకాలలో మీరు కోరుకున్నది ఇవ్వబడుతుంది. మీకు కావలసిన పుస్తకం పేరు కార్డువెనుక రాయటం మర్చిపోకండి.

ఎడిటర్—.

1. డబ్బు-డబ్బు—	యండమూరి వీరేంద్రనాథ్.
2. యుగాంతం—	,, ,,
3. హ్యూమరాలజీ—	యర్రంశెట్టి శాయి.
4. నవ్వూ నవ్వించు— (3 భాగాల్లో ఏదైనా)	,, ,,
5. రైల్వేజంక్షన్—	,, ,,

ఎమ్. శ్రీనివాసరావు,

నెల్లూరు

ప్ర. లంచం ఇచ్చి పుచ్చుకోవడాలు లేకుండా చేయాలంటే!

* జ. లంచం లీగలైజ్ చేయాలి.



కె. కిరణ్ కుమార్

ఐ డి పి ఎల్ కాలనీ

ప్ర. ఈసారి పరీక్ష పేపర్లు ఒక్క దగ్గరుంచుకొని మరీ ఇద్దు.

* జ. ఎవరి ఒక్కో వ్రాయలేదు.

జి. శేషగిరిరావు

అనపర్తి

ప్ర. ఆకాశవాణి, దూరదర్శన్ లకు స్వతంత్రం ఎప్పుడొస్తుంది!

* జ. సైకియాట్రిస్ట్‌ని అధిపతిగా నియమించినప్పుడు!

వై. మురళీకృష్ణ

రాజమండ్రి

ప్ర. స్త్రీల సమస్యలు ఎందుకు తీరటంలేదు?

* జ. పురుషుల సమస్యలవల్ల!

ఎస్. ఎస్. శ్రీహర్ష

కాకినాడ

ప్ర. నువ్వే ముఖ్యమంత్రివైతే?

* జ. ప్రస్తుత ముఖ్యమంత్రికి పదవి ఉండదు.




యర్రంశెట్టిశాయి

సీరియల్

1946 ఎన్నికలు ముగిశాయ్. మహేశ్వర్‌రాజా అత్యధిక మెజారిటీతో గెలు పొందాడు. మద్రాస్ రాష్ట్రానికి నాయకునిగా ఎవర్ని ఎన్నుకుంటారో మహేశ్వర్ రాజా ఊహించాడు. ప్రకాశంగారు! ఆయన ముఖ్యమంత్రి అయితే ముందుగా జమీందారీ బిల్‌ని శాసనసభలో ప్రవేశపెడతాడు. ఆ బిల్ వచ్చిందంటే జమీందార్లందరూ ఆస్తులు చాలావరకూ వదులుకోవలసిందే! అంచేత ప్రకాశంగారు ముఖ్యమంత్రి కాకూడదు. మిగితా జమీందార్ల ప్రాపకంతో అందుకు ప్రయత్నాలు ప్రారంభించాడతను.

ఆ ప్రయత్నాలకు మద్దతు పట్టాభి, కళా వెంకటరావ్ వర్గాలనుంచి లభించింది వారికి. ముఖ్యమంత్రిని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమయింది.





ఏప్రిల్ 7వ తేదీనే నాయకుని ఎన్నిక!

ఆరోజే దిన కాంగ్రెస్ అధ్యక్షులయిన మౌలానా అబ్దుల్ కలాం అజాద్ నుంచి టెలిగ్రాం వచ్చింది ఆ సభను వాయిదావేసి వెంటనే ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షుల ముగ్గురూ ఢిల్లీ రావాలని!

ఢిల్లీలో గాంధీగారు చెప్పినమాట ఒక్కటే!

"మీరు రాజాజీని నాయకుడిగా ఎన్నుకోవాలి!"

భారతదేశంలో ప్రజాస్వామ్యం మొట్టమొదటిసారిగా గాంధీగారి చేతుల్లోనే సమాధి అయింది. కామరాజ్‌నాడార్ 'అలా చేయటం కుదరదు' అని చెప్పేశారు గాంధీజీకి.

"ఎందుకు కుదరదో నేను చూస్తాను. శాసనసభ సమావేశంలో "రాజాజీ పేరు ఒక్కటే ప్రతిపాదించండి!" అన్నారు గాంధీజీ.

ఏప్రిల్ 18న శాసనసభ సమావేశం జరిగింది. అయితే వారు నాయకుని ఎన్నుకోడానికికాదు సమావేశమయింది. అధిష్టానవర్గం వారి సలహా పాటించాలా వద్దా

రాబందుల రెక్కల చప్పుడు...

అనే విషయం చర్చించడానికి! చివరకు ఆ సలహాను త్రోసిపుచ్చాలనే 148 మంది అభిప్రాయం వెలిబుచ్చారు. ఆ సలహా పాటించాలని 98 మంది మాత్రమే కోరారు.

ఈ విషయాన్ని సభాధ్యక్షులు గిరిగారు టెలిగ్రాంద్వారా అధిష్టాన వర్గానికి తెలియజేశారు.

అప్పుడు మరో వింత జరిగింది.

"నాయకులుగా ఉండడానికి ఒకరిపేరే ఉండాలన్న కండిషన్ ఏమీలేదు. అన్ని పేర్లూరాసి మాకు పంపుతే–ఏదోఒకపేరు మేమే ఖాయం చేస్తాం!" అంటూ టెలిగ్రాం ఇచ్చారు ఆజాద్. దాంతో ఏప్రిల్ 21న జరగాల్సిన సమావేశం మళ్ళీ వాయిదా పడింది.

అక్కడ ఢిల్లీలో మహాత్మాగాంధీ ప్రకాశానికి ఒక ఉత్తరం పంపించారు.

"మీరు మీ 'లా' ప్రాక్టీస్ మానేసి ప్రజల సొమ్ము (పార్టీ చందాలు) తిని జీవిస్తున్నారని కళా వెంకట్రావ్ నాతో అన్నారు. కనుక మీరు నాయకత్వం వహించడానికి వీల్లేదు-"

ప్రకాశంగారు అప్పటికప్పుడే ఆ ఉత్తరానికి సమాధానం రాశారు.

"ఈ దేశంలో ప్రజాసేవ చేసేవారు జీవించడానికి రెండు పద్ధతులున్నాయ్, గొప్పవారు ఏర్పాటు చేసిన నిధినుంచి డబ్బు వాడుకోవటం ఒక పద్ధతి! ప్రజలు అభిమానంతో ఇచ్చేడబ్బు వాడటమో, లేదా ప్రజలే నాయకునికోసం ఖర్చుపెట్టటం రెండోపద్ధతి! నేను రెండోపద్ధతితో డబ్బు ఖర్చుపెడతాను!

ఆ ఉత్తరం చూసేసరికి గాంధీగారికి కోపం మరింత ఎక్కువయింది. కామరాజ్‌నాడార్‌ని అప్పటికప్పుడే పిలిపించి రహస్యంగా మంతనాలు జరిపారు. దాంతో అంతవరకూ ప్రకాశంగారి శిష్యుడిలా మెలిగిన నాడార్ ప్రకాశంగారిని వ్యతిరేకించాడు.

"ప్రకాశంగారిని నాయకత్వానికి పోటీ చేయవద్దని నేనాదేశించాను. ఒకవేళ నిలబడితే మీరు ఆయనను ఓడించాలి" నాడార్‌తో గాంధీగారన్న మాటలివి.

పరిస్థితి ఉద్రిక్తంగా తయారయింది.

పట్టాభిని పోటీగా నిలబెట్టేందుకు మహేశ్వరరాజా ఎంతగానో ప్రయత్నించాడుగానీ మహాత్మాగాంధీ అయిష్టతవల్ల ఆ ప్రయత్నం సాగలేదు. ఇక మిగిలిన మార్గం-తమ సర్వశక్తులూ వినియోగించి ప్రకాశాన్ని గెలవకుండా చూడటం!

ఏప్రిల్ 28న శాసనసభ సమావేశముంది.

ప్రకాశంగారు గాంధీగారి మాటకు వ్యతిరేకంగా పోటీ చేయడమేకాకుండా విజయంకూడా సాధించారు.

భారత్ ప్రజల్లో బలంగా నాటుకుపోయిన ప్రజాస్వామ్యం - ఎవరెన్నివిధాల హతమార్చినా-తిరిగి విజయం సాధిస్తుందనడానికి ప్రకాశంగారి విజయమే ఋజువు! ప్రకాశంగారు ముఖ్యమంత్రి అయ్యారు.

అదే పెద్ద దెబ్బ అనుకుంటూంటే మానేపల్లి చేరుకునేసరికి మరో దుర్వార్త సిద్ధంగా ఉంది.

"మన రైతు వీరయ్య కమ్యూనిస్టుల్లో చేరిపోయాడట" అంది రాజేశ్వరి కలవరపాటుతో ఎదురుగ్గా వస్తూ. మహేశ్వరరాజా దిగ్భ్రాంతి చెందాడు.

"ఎప్పుడు జరిగింది?"

"నిన్నరాత్రి కుప్పలు నూర్చుకుని ధాన్యం తీసుకుపోతున్నారని తెలిసి మన మేనేజర్‌ని పంపించాను. వీరయ్యతోపాటు కమ్యూనిస్ట్ నాయకులెవరో ఉన్నారట!"

మహేశ్వరరాజా మేనేజర్‌కోసం కబురు చేశాడు.

గంటసేపటి తర్వాత వచ్చాడతను.

"ఇప్పుడే పోలీస్ రిపోర్ట్ ఇచ్చానండీ ఆ వీరయ్యగాడిమీద-"

మహేశ్వరరాజా ఆలోచనలో పడ్డాడు. ఇదేమొదటిసారి! తన రైతులమీద కమ్యూనిస్ట్ ప్రభావం పడటం! అప్పటికే తెలంగాణాలో కమ్యూనిస్టుల ఉద్యమం ముమ్మరంగా సాగుతోంది. అక్కడ గ్రామాలలో జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు ప్రజల మీద సాగిస్తున్న దౌర్జన్యాలు, అన్యాయాలను ఎదుర్కోడానికి వేలమంది కార్యకర్తలను తయారు చేసింది. ఇటీవలే ఓ భూస్వామిని హత్య చేసిన ఉదంతంకూడా తెలిసింది.

తను వీరయ్యనలా వదిలివేస్తే లాభంలేదు. రేపు మళ్ళీ ఇదేపని చేయవచ్చు. అప్పుడు వాడితోపాటు మిగతా రైతులు మరి కొంతమంది తనకెదురు తిరగవచ్చు. అంచేత మరొకరెవ్వరూ అలాంటిపని చేయకుండా భయభ్రాంతులు సృష్టించాలి.

"వీరయ్య దొరుకుతాడా మనకి?"

"దొరకటం కష్టమనుకుంటానండీ-ఆ కమ్యూనిస్టులతోపాటు పారిపోయాడు."

"వాడింట్లో ఎవరయినా ఉన్నారా?"

"వాడిపెళ్ళాం, తల్లీ, ఇద్దరు పిల్లలూ ఉన్నారండీ-"

జరిగిన కథ:-

అది 1945వ సంవత్సరం. ఆంధ్రప్రదేశ్‌లో అతిముఖ్యమయిన జననాలు నాలుగు జరిగాయ్: నిజాయితీగల స్వాతంత్రోద్యమ నాయకుడు ప్రకాశ్‌రావ్‌కి సిద్ధార్థ—

అవకాశవాది అయిన జమీందార్ మహేశ్వర్ రాజాకు గజపతిరాజా, నిజాయితీగల పత్రికాధిపతి సీతారామ్‌కు రామవర్మ, తెలంగాణా ఉద్యమ నాయకుడు కృష్ణారెడ్డికి జయలక్ష్మి-అనే పాపాయిలు జన్మించారు.

సిద్ధార్థ తండ్రి ప్రకాశరావ్ మరణశయ్య మీదున్నారు. ఆయనకు కొడుకు రాజకీయాల్లో చేరటం ఇష్టంలేదు. కానీ సిద్ధార్థకు అదే జీవితాశయం.

ఇక చదవండి.

"వాళ్ళందరినీ తీసుకొచ్చి కోటలో ఉంచు! వాళ్ళకోసమయినా రాకెక్కడికి పోతాడో చూద్దాం!"

ఆ సాయంత్రానికల్లా జమీందారు సిబ్బంది వాళ్ళందరినీ కోటకు లాక్కొచ్చారు. మహేశ్వరరాజా ఊహించినట్లే వీరయ్య రెండోరోజు వచ్చాడు.

"దణ్ణందొర!"

"ఏరా! కమ్యూనిస్ట్ వై పోయావా?"

"తరతరాలనుంచీ భూమి సేద్యంచేస్తే ఆ భూమిమీద వాళ్ళకేహక్కుంటదంటదొరా!"

చాలా తెలిసిపోయిందిరానీకు! ఇంతతెలిసినవాళ్ళు మన జమీలోఉంటే చాలా కష్టంమాకు!"

"నా భార్యాపిల్లలను వదలండిదొరా!"

"వాళ్ళతో నాకేంపనిరా! నీతోనే-"

నవ్వుతూ అన్నాడు మహేశ్వర్ రాజా!

ఆ మర్నాడు అతనిశవం ఊరిబయట పంట కాలువగట్టున దొరికింది పోలీసులకు.

వీరయ్య భార్యా పిల్లలూ మహేశ్వరరాజామీద రిపోర్ట్ ఇచ్చారు.

అయితే ఇంకెవ్వరికీ కమ్యూనిస్టుల్లో చేరడానికి ధైర్యం చాల్లేదు.

సాయంత్రం నాలుగ్గంటలకు పోలీసు ఇనిస్పెక్టర్ వచ్చాడు సైకిల్‌మీద. అర గంటసేపు అతనిని బయట వేచి వుండనిచ్చి అప్పుడు లోపలకు రమ్మని కబురంపించాడు మహేశ్వరరాజా!

"జమీందారుగారికి నమస్కారాలు!"

"ఏమిటి విశేషం?"

"మీ రైతు వీరయ్య హత్య చేయబడ్డాడు, అతనిభార్య మీ మీద హత్యాభియోగం చేస్తూంది.

"మీ కేమయినా మతిపోయిందా?"

"మీ మీద కేస్ పెడుతున్నాను-"

"నీకు ఉద్యోగం చేయాలనిలేదా?" ఇనిస్పెక్టర్‌కి కోపం ముంచు కొచ్చింది.


"విధులు నిర్వర్తించనీయని ఉద్యోగం ఉన్నా లేపోయినా ఒకటేనండి!"

"నీ ఇష్టంవచ్చినట్లు చేసుకో-వెళ్ళు-"

ఇనిస్పెక్టర్ వెళ్ళిపోయాడు.

మహేశ్వరరాజా తన ప్రయత్నాలు ప్రారంభించాడు.

కలెక్టర్ ఆంగ్లేయుడవటంతో అతనిని ప్రలోభ పెట్టటానికి వీల్లేక పోయింది. ప్రకాశంగారి ద్వారా కేస్ రద్దు అవుతుందేమోనని ప్రయత్నాలు చేశాడు. అదీ సాధ్యంకాలేదు. ఇలాంటి కేసులో రికమండేషన్ చేసేవారినికూడా ఆయన చీదరించుకునేసరికి మహేశ్వరరాజాకు ఆయనమీద మరింత కక్ష పెరిగింది.



ప్రకాశంగారి మంత్రివర్గాన్ని పడగొట్టటానికి మళ్ళీ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

పదకొండు నెలలతర్వాత ఆ ప్రయత్నాలు ఫలించినయ్. రాజాజీ వర్గం, కామరాజ్ నాడార్ వర్గం, పట్టాభి వర్గం ఒకటయి ప్రకాశం మంత్రివర్గంమీద విశ్వాస రాహిత్య తీర్మానం ప్రవేశ పెట్టారు. ప్రకాశంగారి మంత్రివర్గం పడిపోయింది. అధిష్టానవర్గం ఇష్టాఇష్టాల ప్రకారం నడవని రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టటం కూడా ప్రకాశంగారి మంత్రివర్గంతోనే ప్రారంభమయింది.

రామస్వామిరెడ్డియార్ ముఖ్యమంత్రి అయ్యారు.

ఆ రోజున తన మద్రాస్ భవనంలో మహేశ్వరరాజా పెద్ద విందు ఇచ్చాడు. ఆ తరువాత మానేపల్లి పోలీస్ ఇనిస్పెక్టర్‌కి బదిలీ అయింది.

వీరయ్య భార్య కేస్ ఉపసంహరించుకుంది. తన భర్తను చంపించినవారెవరో తనకు తెలీదంది!

ఆ కేస్ రికార్డ్సులోనుంచి తొలగిపోడానికి మరెన్నో రోజులు పట్టలేదు.

గజపతి రాజాకు ఆరేళ్ళు వచ్చినయ్. ఆతనిని ఊటీ పబ్లిక్ స్కూల్లో చేర్చాడు మహేశ్వరరాజా! కేవలం జమీందార్లు, కోటీశ్వరుల పిల్లల్ని మాత్రమే చేర్చుకుంటారక్కడ!

జగపతిరాజాకు పబ్లిక్ స్కూల్లో చదువుతున్న చదువుమీద ఆసక్తి ఏ మాత్రం లేకుండా పోయింది. గుర్రపుస్వారీ, ఈతకొట్టటం, స్పోర్ట్స్ వీటిలోనే చక్కని ప్రావీణ్యత సంపాదించాడు. అయితే చదువు విషయంలో మరీ వెనుకబడి ఉండటం మూలాన ప్రత్యేకంగా ట్యూషన్స్ ఏర్పాటు చేయాల్సి వచ్చేది. దాంతో చదువంటే మరింత ఎలర్జీ కలిగిందతనికి. శెలవుల్లో ఇంటికి వెళ్ళినప్పుడు కూడా మహేశ్వరరాజా ట్యూషన్ ఏర్పాటు చేసేసరికి అతనికి పిచ్చెక్కినట్లయి పోయింది!

దానికితోడు తన చెల్లాయ్ జగదీశ్వరి అనుభవిస్తోన్న ఫ్రీలైఫ్ ఆతనికి ఈర్ష్య

"వాళ్ళందరినీ తీసుకొచ్చి కోటలో ఉంచు! వాళ్ళకోసమయినా రాకెక్కడికి పోతాడో చూద్దాం!"

ఆ సాయంత్రానికల్లా జమీందారు సిబ్బంది వాళ్ళందరినీ కోటకు లాక్కొచ్చారు. మహేశ్వరరాజా ఊహించినట్లే వీరయ్య రెండోరోజు వచ్చాడు.

"దణ్ణందొర!"

"ఏరా! కమ్యూనిస్ట్ వైపోయావా?"

"తరతరాలనుంచీ భూమి సేద్యంచేస్తే ఆ భూమిమీద వాళ్ళకేహక్కు ఉంటదంటదొరా!"

చాలా తెలిసిపోయిందిరానీకు! ఇంతతెలిసినవాళ్ళు మన జమీలోఉంటే చాలా కష్టంమాకు!"

"నా భార్యాపిల్లలను వదలండిదొరా!"

"వాళ్ళతో నాకేంపనిరా! నీతోనే-"

నవ్వుతూ అన్నాడు మహేశ్వర్ రాజా!

ఆ మర్నాడు అతనిశవం ఊరిబయట పంట కాలువగట్టున దొరికింది పోలీసులకు.

వీరయ్య భార్యా పిల్లలూ మహేశ్వరరాజామీద రిపోర్ట్ ఇచ్చారు.

అయితే ఇంకెవ్వరికీ కమ్యూనిస్టుల్లో చేరడానికి ధైర్యం చాల్లేదు.

సాయంత్రం నాలుగ్గంటలకు పోలీసు ఇనిస్పెక్టర్ వచ్చాడు సైకిల్‌మీద. అరగంటసేపు అతనిని బయట వేచి వుండనిచ్చి అప్పుడు లోపలకు రమ్మని కబురంపించాడు మహేశ్వరరాజా!

"జమీందారుగారికి నమస్కారాలు!"

"ఏమిటి విశేషం?"

"మీ రైతు వీరయ్య హత్య చేయబడ్డాడు, అతనిభార్య మీ మీద హత్యాభియోగం చేస్తూంది.

"మీ కేమయినా మతిపోయిందా?"

"మీ మీద కేస్ పెడుతున్నాను-"

"నీకు ఉద్యోగం చేయాలనిలేదా?" ఇనిస్పెక్టర్‌కి కోపం ముంచు కొచ్చింది.


"విధులు నిర్వర్తించనీయని ఉద్యోగం ఉన్నా లేపోయినా ఒకటేనండీ!"

"నీ ఇష్టంవచ్చినట్లు చేసుకో-వెళ్ళు-"

ఇనిస్పెక్టర్ వెళ్ళిపోయాడు.

మహేశ్వరరాజా తన ప్రయత్నాలు ప్రారంభించాడు.

కలెక్టర్ ఆంగ్లేయుడవటంతో అతనిని ప్రలోభ పెట్టటానికి వీల్లేక పోయింది. ప్రకాశంగారి ద్వారా కేస్ రద్దు అవుతుందేమోనని ప్రయత్నాలు చేశాడు. అదీ సాధ్యంకాలేదు. ఇలాంటి కేసులో రికమండేషన్ చేసేవారినికూడా ఆయన చీదరించుకునేసరికి మహేశ్వరరాజాకు ఆయనమీద మరింత కసి పెరిగింది.



ప్రకాశంగారి మంత్రివర్గాన్ని పడగొట్టటానికి మళ్ళీ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

పదకొండు నెలలతర్వాత ఆ ప్రయత్నాలు ఫలించినయ్. రాజాజీ వర్గం, కామరాజ్ నాడార్ వర్గం, పట్టాభి వర్గం ఒకటయి ప్రకాశం మంత్రివర్గంమీద విశ్వాస రాహిత్య తీర్మానం ప్రవేశ పెట్టారు. ప్రకాశంగారి మంత్రివర్గం పడిపోయింది. అధిష్టానవర్గం ఇష్టాఇష్టాల ప్రకారం నడవని రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టటం కూడా ప్రకాశంగారి మంత్రివర్గంతోనే ప్రారంభమయింది.

రామస్వామిరెడ్డియార్ ముఖ్యమంత్రి అయ్యారు.

ఆ రోజున తన మద్రాస్ భవనంలో మహేశ్వరరాజా పెద్ద విందు ఇచ్చాడు. ఆ తరువాత మానేపల్లి పోలీస్ ఇనిస్పెక్టర్‌కి బదిలీ అయింది.

వీరయ్య భార్య కేస్ ఉపసంహరించుకుంది. తన భర్తను చంపించినవారెవరో తనకు తెలీదంది!

ఆ కేస్ రికార్డ్స్‌లోనుంచి తొలగిపోడానికి మరెన్నో రోజులు పట్టలేదు.

గజపతి రాజాకు ఆరేళ్ళు వచ్చినయ్. ఆతనిని ఊటీ పబ్లిక్ స్కూల్లో చేర్చాడు మహేశ్వరరాజా! కేవలం జమీందార్ల, కోటీశ్వరుల పిల్లల్ని మాత్రమే చేర్చుకుంటారక్కడ!

జగపతిరాజాకు పబ్లిక్ స్కూల్లో చదువుతున్న చదువుమీద ఆసక్తి ఏ మాత్రం లేకుండా పోయింది. గుర్రపుస్వారీ, ఈతకొట్టటం, స్పోర్ట్స్ వీటిలోనే చక్కని ప్రావీణ్యత సంపాదించాడు. అయితే చదువు విషయంలో మరీ వెనుకబడి ఉండటం మూలాన ప్రత్యేకంగా ట్యూషన్స్ ఏర్పాటు చేయాల్సి వచ్చేది. దాంతో చదువంటే మరింత ఎలర్జీ కలిగిందతనికి. శెలవుల్లో ఇంటికి వెళ్ళినప్పుడు కూడా మహేశ్వరరాజా ట్యూషన్ ఏర్పాటు చేసేసరికి అతనికి పిచ్చెక్కినట్లయి పోయింది!

దానికితోడు తన చెల్లాయ్ జగదీశ్వరి అనుభవిస్తోన్న ఫ్రీలైఫ్ ఆతనికి ఈర్ష్య

కలిగించింది, ఆమె రోజుకి రెండు గంటలు మాత్రమే ట్యూషన్ చదవాలి? అంతే! మిగతా రోజంతా ఆమె స్నేహితురాండ్రతో ఆటలూ, పాటలతో గడిపేసేది. సాయంత్రమయ్యే సరికి చుట్టుపక్కలున్న ఓ అరడజనుమంది ఆడ పిల్లలు ఆమెకోసం వచ్చేవాళ్ళు. తను ఊటీలో చదవడంవల్ల ఆ ఊళ్లో స్నేహితులెవరూ లేకుండా పోయారు. అంచేత వాళ్ళందరూ కలిసి తమ భవనం వెనుకభాగాన అడవిలా పెరిగిన పూలతోటలు, గడ్డివాములు, ధాన్యం గరిసెలు, పశువుల కొట్టాలు, పంప్‌హౌస్‌ల దగ్గర దాగుడుమూతలు, నేలబండ ఆటలు ఆడుతూంటే వారినేచూస్తూ ఆనందిస్తూండేవాడు. తనూ వారితో కలిసి ఆడాలన్న కోరిక ఎంత ప్రయత్నించినా దాగేదికాదు. చివరకు అయిష్టంగానే తననుకూడా చేర్చుకుంది జగదీశ్వరి. మొదట్లో ఆడపిల్లలతో ఆడటం ఎబ్బెట్టుగానే ఉండేదిగానీ రాన్రాను తనూ వారిలో ఒకడయిపోయాడు.

జగదీశ్వరి దొంగయిందారోజు. అందరూ దాక్కోడానికి తలో మూలకూ పరుగెత్తారు. తను గడ్డివామువెనక్కు పరుగెత్తి గడ్డివాములో దూరబడేసరికి అప్పటికే అక్కడ బాలా త్రిపురసుందరి దాక్కుని కనిపించింది.

"రా! కూర్చో." అంది రహస్యంగా.

తను చేసేదిలేక ఆమె పక్కనే కూర్చున్నాడు. ఆమె అతిసమీపంగా ఉండడంతో ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసలు తన మొఖానికి తగులుతున్నాయ్.

"ఇంకా దగ్గరకురా!" అందామె రహస్యంగా. తను ఆమె మొఖంలోకి చూశాడు. పెదాలమీద నవ్వు! అంత చీకటిలోనూ ఆమె కళ్ళు మెరుస్తున్నయ్.

అలా చూస్తావేమిటి?" అంటూ ఛటుక్కున తన వీపుమీద చేయివేసి దగ్గరకు లాక్కుంది, ఆమె స్పర్శ తనలో అలజడి కలిగించసాగింది. అంతవరకూ తన ఊహ లెప్పుడూ సెక్స్‌మీదకు పోలేదు.

"ఇలా....బాగుందికదూ?"

గజపతి మొఖం పాలిపోయింది వళ్ళంతా చెమటలు పట్టేస్తున్నయ్. ఎవరయినా వచ్చి తమనుచూస్తే?

బయటనుంచి కేకలు వినిపించినయ్. "మంజులత దొంగా..."

"వెళ్ళిపోదాం" అన్నాడు. తను ఆమె కౌగిలినుంచి బయటపడడానికి ప్రయత్నించాడతను.

ఆమె మరోసారి నవ్వి అతని పెదాలకు తన పెదాలను ఆనించి ముద్దు పెట్టుకుని లేచి బయటకు పరుగెత్తింది.

ఆ తరువాత తనింక ఆడలేకపోయాడు. శరీరమంతా తిమ్మిరెక్కినట్లు అనిపిస్తోంది.

త్రిపురసుందరి స్పర్శ ఇంకా తనను అంటిపెట్టుకుని ఉన్నట్లే అనిపిస్తోంది. భయంతో ఆమెకు తను దూరమయాడేగానీ ఆమెలో ఆకర్షణ లేకకాదు.

మర్నాడు సాయంత్రం మళ్ళీ త్రిపురసుందరి ఆటలాడటానికి వచ్చింది. తను ఆమెవంక బెరుగ్గా చూశాడు. ఆమె అంతకుముందు తామిద్దరిమధ్యా ఏమీ జరగనట్లే చాలా మామూలుగా మాట్లాడింది. మరో రెండు మూడు రోజులు గడిచిపోయినయ్. ఆటల్లో ఆమె కావాలని తనను తాకడం, కవ్విస్తూ మాట్లాడడం నవ్వటం–ఇవన్నీ తనకుకూడా ఆమెమీద ఆసక్తిని పెంచసాగినయ్. మరోసారి ఆమెతో ఒంటరిగా–రహస్యంగా గడిపే అవకాశంకోసం తనూ ఎదురుచూడసాగాడు.

ఆ అవకాశం రాకముందే తన శెలవులయిపోయాయి. తను మళ్ళీ ఊటీ వెళ్ళాల్సి వచ్చింది.

ఈసారి చదువుమీద అంతకుముందెన్నడూ లేనంత అయిష్టత కలిగింది.

ఆ తరువాత సంవత్సరం తనను శెలవులకుకూడా ఊటీలోనేఉంచి ప్రత్యేకంగా కోచింగ్ ఏర్పాటు చేశారు.

రెండేళ్ళ తరువాత తిరిగి త్రిపురసుందరిని చూచాడతను. ఆమె రూపం మరింత ఆకర్షణీయంగా ఉందిప్పుడు. లంగాఓణీలో అరిందాలా కనబడుతోంది.

తనెవరో తెలీనట్లే పరుగెత్తుకెళ్ళిపోయింది జగదీశ్వరి గదిలోకి. శెలవులన్నీ ఆమెతో ఒంటరిగా మాట్లాడే అవకాశంకోసమే ఎదురుచూస్తూ గడిపాడు.

చివరకు ఆఖర్లో ఆ అవకాశం లభించింది.

"జగదీశ్వరీ" అంటూ పరుగుతో మేడమీద కెళ్ళటం తను గమనించి ఆమె వెనుకే మెట్లెక్కాడు. తనకు తెలుసు జగదీశ్వరి భవనం వెనుక తోటలో ఉందని! జగదీశ్వరి గదిలోకి వెళ్ళి వెనక్కు తిరిగేసరికి తను ఎదురుగ్గా నిలబడి ఉండటం చూచి ఆమె ఆశ్చర్యపోయింది.

"నువ్వెప్పుడు దొరుకుతావాఅని చూస్తున్నాను–"

"ఎందుకు?"

తను ఆమెను ఛటుక్కున కౌగిట్లోకి లాక్కుని పెదాలమీద ముద్దు పెట్టుకున్నాడు గాఢంగా.

"ఇందుకు!"

ఆమె ఒక్క ఉదుటున అతని చేతినుండి తప్పించుకుని కిందకి పరుగెత్తింది.

అతికష్టంమీద పరీక్ష పాసయ్యాడతను. అదీ-లిఖిత పరీక్ష ఆసలెలా పాసయ్యాడో తనకేమాత్రం అర్థంకాలేదు. తండ్రి తన పలుకుబడి ఉపయోగించి ఉండాలి బహుశా!"

కాలేజ్ చదువు విషయమై గజపతికీ, మహేశ్వరరాజాకు సుదీర్ఘ వాగ్వివాదం జరిగింది.

"నేనింక చదవదల్చుకోలేదు నాన్నగారూ-" అని ఖండితంగా చెప్పేశాడు తను.

అతను ఆశ్చర్యపోయాడు.

"మన వంశంలో ఇంత తక్కువ చదివిన వారెవ్వరూ లేరు-" అన్నాడు.

"నాతో ప్రారంభమనుకోండి!"

"కానీ చదువు లేకపోతే నీకేంవిలువ ఉంటుంది?"

"మనకున్న ఆస్తి, అంతస్థూబాలు- విలువను కాపాడటానికి!"

"ఎంతయినా విదేశీ చదువులకున్న గౌరవం డబ్బు సంపాదించలేదు."

"మీ విదేశీచదువువల్ల మీకేం లాభం జరిగిందో చెప్పండి!"

"కొద్దిసేపు ఆలోచనలో పడిపోయాడు మహేశ్వర్‌రాజా!

"అయితే నువ్వేంచేయదల్చుకున్నావో చెప్పు పోనీ! ఇండస్ట్రీ ఏదయినా స్టార్ట్ చేస్తావా! బిజినెస్ లైన్‌లో కెళ్తావా? మన భూములే చూచుకుంటావా? నీ ఉద్దేశ్యం ఏమిటి?"

గజపతి వెంటనే సమాధానమిచ్చాడు. "నేను రాజకీయాల్లోకెళ్తానునాన్నా! మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవడమే నా ఉద్దేశ్యం!"

మహేశ్వర్‌రాజా ఉలిక్కి పడ్డాడు.

అప్పుడే 1952 సార్వత్రిక ఎన్నికలు ప్రకటింప పడ్డాయి.

"ఆంధ్రాసర్క్యులర్" గురించిన వాదోపవాదాలు యథాతథంగా ప్రచురించిన ఘనత "ఆంధ్రదేశం" దినపత్రికకే దక్కింది. ముఖ్యంగా విజయవాడ బహిరంగ సభలో పట్టాభిగారు మాట్లాడుతూ ఆంధ్రాసర్క్యులర్ గాంధీగారి అనుమతిలోనే తను ప్రకటించినట్లు చెప్పిన విషయం హెడ్‌లైన్స్‌లో వేసేసరికి ఆ రోజు ఆంధ్ర దేశం కాపీలు దొరకటం కష్టమయిపోయింది.

ఆరోజునుంచీ సీతారామ్ వెనక్కు తిరిగి చూడలేదు. పత్రిక బాధ్యత చాలా వరకూ భార్య సావిత్రిమీద వదిలి- తను ముఖ్యమయిన రాజకీయ వార్తలు, వ్యాఖ్యానాలు, స్టేట్‌మెంట్స్ సంపాదించి ప్రచురించటం ప్రారంభించాడు. ఆ తరువాత ఆ పత్రిక ధోరణి మారిపోయింది.

అవినీతి, అధికార దుర్వినియోగంలాంటి అంశాలను శోధించి ప్రచురించటం

ప్రారంభించాడు సీతారామ్.

గోపాలరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు, పారిశ్రామిక శాఖామంత్రి హెచ్. సీతారామరెడ్డిగారి యాజమాన్యంకింద నడిచే ఒక మిల్లుకు ఆరులక్షలు ఋణం మంజూరు చేశారు .అందుకు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక శాఖామంత్రి అయిన సీతారామరెడ్డిగారు, గోపాలరెడ్డిగారు, వారి బంధువులు కలసి స్థాపించదల్చుకున్న సుదర్శన్ ఆయిల్ మిల్స్‌కు పదిలక్షలు మంజూరు చేయవచ్చని సిఫారసు చేశారు. గోపాలరెడ్డిగారు ఆ సిఫారస్ ఆధారంగా డబ్బు మంజూరు చేసుకున్నారు.

ఈ అధికార దుర్వినియోగాన్ని "ఆంధ్రదేశం" లో ప్రచురించి సెన్సేషన్ కలిగించాడు సీతారామ్.

ఆ తరువాత తెనాలి శాసనసభ్యులు ఆలపాటి వెంకటరామయ్యగారికి మోహన్ ఇండస్ట్రీస్ అనే సంస్థకోసం లక్షరూపాయలు మంజూరు చేశారు. అందుక్కారణం ఆయన గోపాలరెడ్డి ముఠాకు చెందిన వ్యక్తి అవటమే!

ఆ మోహన్ ఇండస్ట్రీస్‌కి "సైన్‌బోర్డు" ఒక్కటే ఉన్నదన్న నిజాన్ని ప్రకటించింది ఆంధ్రదేశం పత్రిక.

ఆ తరువాత ఈ అధికార దుర్వినియోగాలమీద జరిగిన చర్చలు, గొడవలు శాసనసభలో ప్రారంభమయ్యాయి.

1951 ఏప్రిల్‌లో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక జరగవలసి ఉంది. ఆచార్యరంగా యాజమాన్యంలో ఉన్న కాంగ్రెస్ కమిటీని తమ చేతుల్లోకి తీసుకో డానికని పట్టాభివర్గం (బె॥ గోపాలరెడ్డి, కళావెంకటరావ్, నీలం సంజీవరెడ్డిగారలు) ఒక లక్ష పేర్లు జాబితారాసి, లక్షమందికి అయే చందా మొత్తం ఇరవై అయిదువేల రూపాయలు ఢిల్లీకి పంపారు. నిజానికి ఆ పాతికవేలు చందాదారులిచ్చిన డబ్బుకాదు. జమీందార్లు, ఒకరిద్దరు వర్తకులు కలసి పోగుచేసి ఇచ్చారు. ఈ వార్తకూడా ఆంధ్రదేశం పత్రిక ప్రముఖంగా ప్రచురించింది. దాంతో ఆ లక్ష పేర్లూ కొట్టివేయ దం జరిగింది.

ఆ ఎన్నికలలో బలం చేర్చుకోవటం రాష్ట్ర సంఘ సభ్యులను పశ్చిమగోదా వరి జిల్లాలో ఒక గ్రామంలోని భవనంలో దాచివేశారు ప్రభుత్వంవారు.

అలాంటి ఎన్నికలలో ఓటర్లను దాచే పద్ధతికూడా అప్పుడు ప్రారంభ మయినదే!

ఈ విధానాన్ని దుమ్మెత్తిపోసింది ఆంధ్రదేశం.

ప్రకాశంగారు ఆంధ్రప్రజాపార్టీ స్థాపించటం, ఆ తరువాత ఆయన ఆచార్య కృపలానీగారు స్థాపించిన కిసాన్ మజ్‌దూర్ ప్రజాపార్టీలో చేరటం,, రంగా "కృషి కార్ లోక్‌పార్టీ" అనే కొత్త పార్టీ స్థాపించటం– "ఆంధ్రదేశం పత్రిక ఉపయోగిం చుకున్న కొన్ని ముఖ్యమయిన వార్తలు.

ఆ తరువాత శాసనసభ ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్‌కి మెజారిటీ రాలేదు.

కృషికార్ లోక్‌పార్టీలు కలిసినాకూడా వాం సంఖ్య 150కి దాటలేదు. "యునైటెడ్ ఫ్రంట్" పేరుతో ప్రకాశంగారు ఏర్పాటుచేసిన ప్రతిపక్ష సమాఖ్యలో 164 మంది సభ్యులున్నారు. వారందరూ తమ నాయకునికే మంత్రివర్గం ఏర్పాటుచేసేందుకు ఆహ్వానం పంపాలని గవర్నరుగారికి విజ్ఞప్తి అందజేసారు. అయితే గవర్నర్ శ్రీ ప్రకాశ రాజాజీ నాయకత్వం వహించిన మైనారిటీ కాంగ్రెస్ వర్గాన్ని మంత్రి వర్గం ఏర్పాటుచేయమని ఆహ్వానించారు.

మైనారిటీపార్టీతో మంత్రివర్గం ఏర్పాటుచేయించిన ఘనత ప్రప్రథమంగా గవర్నర్ శ్రీ ప్రకాశకే దక్కుతుంది.

"మైనారిటీ మంత్రివర్గం ఎర్పాటు చేయడంద్వారా ప్రజాస్వామ్యాన్ని చిత్ర వధ చేసిన గవర్నర్ శ్రీ ప్రకాశ! ఈ అవినీతిచర్యకు 'నెహ్రూ' మద్దతు ఉందా?" అంటూ హెడ్‌లైన్స్‌తో వెలువడ్డ ఆంధ్రదేశం పత్రిక కొనటంకోసం బందరు ప్రధానవీధిలో జనం క్యూ కట్టి నిలబడ్డారు.

ఆ తరువాత జరిగిన మరో సంఘటన గురించీకూడా ఆంధ్రదేశం విరుచుకు పడింది.

"మంత్రిపదవికి అమ్ముడయి. పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల బృందం!" అనే పతాక శీర్షిక ప్రచురించింది.

"మాణిక్యవేలు నాయకరుగారికి మంత్రిపదవిని ఎరగాచూపి కాంగ్రెస్ ప్రభు త్వం నలుగురు సభ్యుల బృందాన్ని కొనుగోలు చేసింది." అంటూ రాసిన వివరాలు జనం ఎగబడి చదివారు.

రామవర్మ అంతవరకూ రాజకీయాలగురించి పట్టించుకోలేదు. స్కూలు, ఆటలు, అప్పుడప్పుడు తమ 'ఆంధ్రదేశం' పత్రికాఫీసుకి వెళ్ళి తల్లికి సహాయం చేయటం– ఇదే అతని దినచర్య.

కానీ 1952 అక్టోబర్ 19వ తేదీన పొట్టిశ్రీరాములుగారు ఆంధ్రరాష్ట్రం

కోసం నిరాహారదీక్ష ప్రారంభించిన దగ్గర్నుంచీ రామవర్మకు రాజకీయాల్లో ఆసక్తి మొదలయింది. అప్పటికే సావిత్రి రాజకీయాలన్నీ తెలుసుకుని ఉండడంవల్ల అతని సందేహాలన్నీ ఇట్టే తీర్చగలిగిందామె.

మొదట్లో పొట్టిశ్రీరాములుగారి నిరాహారదీక్షగురించి ఎవరూ అంతగా పట్టించుకోలేదు. శాసనసభలో ఈ ప్రసక్తి వచ్చినప్పుడు రాజాజీ చాలా చులకనగా మాట్లాడాడు. నెల రోజులు దాటేసరికి శాసనసభ్యులు, పెద్దలు, కలసి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణగారికీ, నెహ్రూగారికీ, పొట్టిశ్రీరాములుగారి పరిస్థితి గురించి టెలిగ్రామ్ ‌లివ్వసాగారు! అయినా ఎవ్వరూ పట్టించుకోలేదు.

యాభై ఆరోరోజు రాత్రి ఒకరు శ్రీరాములుగారిదగ్గరకొచ్చి ఉపవాస దీక్ష విరమించవలసిందనీ, సమస్య పరిష్కారమవుతుందనీ రాధాకృష్ణగారు ట్రంక్‌కాల్ ద్వారా తెలియజేసినట్లు చెప్పారు.

"ఈ మాట జవహరుగారు అన్నదా లేక రాధాకృష్ణగారు అన్నదా?" అనడిగారు పొట్టిశ్రీరాములు నీరసంగా.

అది రాధకృష్ణగారే అన్నట్లు తెలిసేసరికి "అయితే ఉపవాస దీక్ష విరమించాల్సిన అవసరంలేదు" అన్నారాయన ధృఢనిశ్చయంతో.

58వ రోజు అర్ధరాత్రి ఆయన ప్రాణాలు వదిలారు. స్కూల్లోని మిగతా విద్యార్థులతోపాటు రామవర్మకూడా ఆ మర్నాడు జరిగిన విధ్వంస కాండలో పాల్గొన్నాడు. రైలుస్టేషన్లు తగలబెట్టటం, రైళ్ళను ఆపివేయటం, పోస్టాఫీసులమీద దాడి చేయటం.

ఆ తరువాత అతను ప్రతికాఫీసులో పనిచేయటం ప్రారంభించాడు. స్కూలుకి తరచుగా ఆబ్సెంట్ అవుతూండేవాడు. సావిత్రికి అందులో అభ్యంతరం తెలియజేయాల్సిందేమీ కనిపించలేదు. రామవర్మ తన సమయాన్ని వృదా చేయకుండా ఉండటమే ముఖ్యం అని భావించింది. "అదీగాక ఏదొకరోజు ఆ పత్రిక బరువూ బాధ్యతలూ, మంచిచెడ్డలూ అన్నీ చూచుకోవలసింది! వాడేకదా" అనుకుందామె.

ఆంధ్రరాష్ట్రం నిర్మితమయ్యాక అన్నివర్గాల నాయకులూ వేస్తున్న రాజకీయపుటెత్తులూ, పై ఎత్తులూ, అన్నీ నిశితంగా కనిపెట్టసాగాడు రామవర్మ.

ఢిల్లీ నాయకులందరూ చేరి మరోసారి స్వేచ్ఛగా నాయకుని ఎన్నుకునే అవకాశాన్ని భంగపరచటం గోపాలరెడ్డిని ముఖ్యమంత్రిగా చేయటం, ఆ తరువాత విశాలాంధ్ర ఏర్పడటం, మళ్ళీ ఎత్తులూ పైఎత్తులూ, వ్యూహాలూ, పన్నాగాలూ.

చివరకు సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికవటం-అతనికి చాలా ఆసక్తిని కలిగించినయి. సీతారామ్ రామవర్మకు వార్తలు శీర్షికలూరాసే పద్ధతులు నేర్పటం ప్రారంభించాడు.

1962లో జరిగిన ఎన్నికలు రామవర్మకు కొత్త అనుభవాలు కలుగజేసినయి సీతారామ్ తరచుగా అనారోగ్యానికి గురికావటంవల్ల అప్పటికే 'ఆంధ్రదేశం' పత్రిక

పూర్తిగా రామవర్మ అధీనంలోకొచ్చేసింది. ఎన్నికలు సమీపిస్తోన్న సమయంలో ఓ సంఘటన జరిగింది.

రాత్రి పది గంటలకు కార్లో కొందరు వ్యక్తులు అతని ఆఫీసు కొచ్చారు

"మీతో మాట్లాడాలి" అన్నాడు వారిలో ఒకతను.

"కూర్చోండి!" అన్నాడు రామవర్మ.

వాళ్ళు కుర్చీల్లో కూర్చున్నారు.

"మేము ఒక రాజకీయ పార్టీకి చెందినవాళ్ళం. మాకు ఈ ఎన్నికలయేంత వరకూ మీ పత్రిక సహాయం చేయాలి!"

రామవర్మకు అదివరలో ఇలాంటి సంఘటనలు జరిగిన విషయం సీతారామ్ చెప్పాడు. అంతేకాదు. రామవర్మను అనేక సందర్భాల్లో హెచ్చరించాడు.

"నువ్వు ఏ రాజకీయ నాయకుడినీ నమ్మవద్దు. ఏ నాయకునీ ఆశ్రయించవద్దు, ఏ పార్టీని దగ్గరకు రానీయకు! మన పేపర్ విజయవంతం అవటానికి కారణం ఏమిటి తెలుసా? మన నిష్పక్షపాత వైఖరి! ఎప్పటికీ నువ్వీ న్యాయాన్ని వదలద్దు!"

తండ్రి ఆ మాటలు చెప్పినప్పుడల్లా రామవర్మకు నవ్వు వచ్చింది. కానీ అతి కష్టంమీద ఆపుకునేవాడు.

తమ దినపత్రిక విజయవంతమయిందా? పాత పెంకుటింట్లో ప్రెస్సూ, పాత ఫర్నిచరూ, పాత ప్రింటింగ్ పద్ధతులూ, చాలని ప్రెస్ సిబ్బంది, ఆఫీస్

సిబ్బంది, రెండు పూటల భోజనానికి తప్పితే; మరెందుకూ చాలని సంపాదన-ఇదా విజయవంతమయిన దినపత్రిక అంటే? ఏదొకరోజు "ఆంధ్రదేశం" పత్రికను అన్నివిధాలా నిజంగా విజయవంతమయిన దినపత్రికగా మార్చాలి! అంటే ఆధునికమయిన ప్రెస్, చాలినంత సిబ్బందీ ప్రత్యేకంగా టెలిప్రింటర్స్ యిథేచ్ఛగా డబ్బు ఖర్చుచేసుకునేంత రాబడీ-ఇవన్నీ కావాలి తనకు! అప్పుడే ఆ పత్రిక విజయవంతమయిందిగా భావిస్తాడు.

ఎదురుగ్గా కూర్చున్న వారివంక చిరునవ్వుతో చూశాడు రామవర్మ.

"ఏపార్టీ మీది?"

వాళ్ళు చెప్పటానికి తటపటాయించారు.

"అదంత ముఖ్యమయిన విషయం కాదుగదా! ముందు మీ అంగీకారం తెలియజేస్తే—అప్పుడు మిగతా విషయాలు మాట్లాడదాము-"

రామవర్మ ఇలాంటి వాళ్ళతో ఎలా మాట్లాడాలో వారిని ఎలా తన దారిలోకి తెచ్చుకోవాలో ఏనాడో రిహార్సల్స్ వేసుకుని ఉండడంచేత నింపాదిగా మాట్లాడుతున్నాడు.

"నిజానికి ఏ పార్టీవేపూ పక్షపాతం చూపకూడదని, నాన్నగారు గట్టిగా చెప్పారు-"

ఆ వ్యక్తికి అర్ధమయింది రామవర్మ మాటల్లోని సందేశం.

"మీరీ సహాయం చేసినందుకు మేము మీ ఋణం ఉంచుకోము-"

రామవర్మ గుండె వేగంగా కొట్టుకుంది.

"సరే! ఎక్కడ మాట్లాడుకుందాం? ఇక్కడ 'ప్రైవెసీ' అంతగా ఉండదు-"

అతను ఆనందంగా చూచాడు.

"రేపు ఉదయం కారు పంపుతాను! మా యింట్లోనే మాట్లాడదాం!"

"పదిగంటలకు ఆఫీస్‌కే పంపండి!"

"థాంక్‌యూ-"

కరచాలనంచేసి వెళ్ళిపోయాడతను.

ఆ రాత్రి అతనికి నిద్రపట్టలేదు.

తన జీవితాశయం ఒకే ఒక్కటి. కోటీశ్వరుడవడం! ఇంతకాలం ఆ కోరిక కేవలం కలగా మిగిలిపోతుందేమోఅని అనుకుంటూ వచ్చాడు. కానీ ఇప్పుడు తెలుస్తోంది,

నిచ్చెనలో మొదటిమెట్టు ఎక్కబోతున్నాడతను.

(సశేషం)

వి. రాజారామ మోహనరావు



మనోస్వేచ్ఛ

పదహారేళ్ళ పార్వతికి భర్త రుద్రయ్యే జీవితంలో మొదటి మగాడు. భర్తతో గడిచిన మొదటి రాత్రి అన్నిరకాల అనుభూతులతో గడిచినా...ఆ తెల్లారేసరికి పార్వతికి.... వొళ్ళంతా నొప్పుల్లా అనిపించింది తప్ప సుఖంగా అనిపించలేదు....భయంగా అనిపించింది తప్ప.... భర్తంటే దగ్గరగా అనిపించలేదు.

ముచ్చటగా అని మూడు రోజులే తప్ప....మరో నాలుగు రోజులు తల్లీ, తండ్రి అలవాటున్న యిల్లు ఆ వాతావరణంతోనే గడిస్తే ఎలా వుండేదో కానీ రుద్రయ్య ప్రయాణానికి హడావిడి చేశాడు.

వయసు అంతగా లేని పార్వతి పెళ్ళయిన నాలుగోనాడే విచిత్ర సంసారంలోకి....మరో వింతలోకంలోకి అడుగెట్టింది. ఇల్లులేని సంసారం వాళ్ళది....చూపు చొరబట్టానికి వీలులేకుండా నాలుగువేపులా తెరలు కట్టేసిన ఎద్దుబండే సంసారం.... అదే ఇల్లు.... ఆ బండికిందే వంట.... దాని నీడనే పడక.

నిలకడలేని చక్రాల జీవితానికి....అన్ని రకాల గాలివాటు సరదాలకి అలవాటుపడ్డ రుద్రయ్య ఒక్కోసారి తెగనవ్వుతూ మంచి సరదాగా వుండేవాడు....మళ్ళీ అంతలోనే ధుమధుమలాడుతూ రుద్రుడిలా మారిపోయేవాడు యీ ఆటూపోటూ కూడా తట్టుకోటం కష్టంగానే వుంది పార్వతికి

ఇద్దరు పిల్లల తర్వాత మిగిలిన ఆడపిల్లవటం వల్ల ఎంతో ముద్దుగా పెంచారు పార్వతిని తల్లీతండ్రి మేదరపని చేసే తల్లీ తండ్రీ దగ్గరుండి తను బుట్టలు, చాపలూ అల్లేది పార్వతి.... స్నేహితులు పని....సరదాలు ఆలోకమే వేరు. తండ్రి తరపు బంధువు రుద్రయ్య. చిన్నప్పట్నించీ అనుకున్న సంబంధం అవి చేశారు. పెళ్ళంటే ఏమిటో సరిగ్గా తెలియని పార్వతికి ఏమీ అనే అవకాశం లేకపోయింది. ఇంటిపట్టున వుండటం అలవాటైన పార్వతికి యిల్లూ, వాకిలీ లేని యీ సంసారం సరిపట్టంలేదు.

పోనీ యీమార్పు తాలూకు లోటునంతా కప్పిపుచ్చే భర్త అనురాగం వుంటే ఆ బతుకెలా వుండేదో....ఆ అవకాశం లేకుండా పోయింది.

వయసు నింపుకుంటున్న పార్వతి తనకి మంచి బాగానే వుందనుకోటం తప్ప ..పార్వతికి ఎలా వుంటోంది జీవితం అన్న ఆలోచనా, వోపిక లేకపోయాయి రుద్రయ్యకి. దీనికి తోడు నానా రకాల పనులు పార్వతి నెత్తినేశాడు. అలవాటులేని, అయిష్టమైన ఆ పనులు నిత్యం చెయ్యాల్సిరావటంతో మరింత కుంగిపోయింది పార్వతి.

యేడాది తిరిగేటప్పటికి ఆడదానిగా పూర్తి అనుభవం వచ్చేసింది పార్వతికి. అన్ని అయిష్టాలకి సర్దుకుపోతోంది. అయినా జీవితం యిబ్బందిగానే వుంటోంది.... ఏ ఒక్కటీ యిష్టంగా వుండటంలేదు. వుదయం, సాయంత్రం....వెన్నెల, చీకటి ఒక్కలాగే వుంటున్నాయి ఒక్క సంవత్సరంలో సెలయేటిలాంటి పార్వతి జీవితం కదలికలేని నీటికుంటలా మారిపోయింది.

కొంచెం సేద తీర్చేవో మాట పలికే చల్లటిగాలి కోసం, తనని ఒక్కక్షణమైనా నిరుత్సాహమైన తన సంసారలోకం నుంచి కుదిపి కదిపే పవనంకోసం పార్వతి మనసు ఆనాలోచితంగానే ఎదురుచూస్తోంది. సరిగ్గా అలాంటి సమయంలోనే మల్లియ్య కనిపించాడు.

మల్లెలమ్మ జాతర అది ఆ చుట్టుపక్కల వూళ్ళల్లో ఆ జాతరకి మంచి పేరుంది. ఆ జాతరలో తనమకాం పెట్టాడు రుద్రయ్య. యిది వరకటికన్నా యీ సారి జాతరలో సంపాదన బాగుండటంవల్ల మంచి హుషారుగా వున్నాడు రుద్రయ్య. మూడు రోజుల జాతర అది. అంతేకాక అయిదోనాటి నుంచి అక్కడే మరో గొప్ప దేవత ఎల్లమ్మ తిరనాళ్ళు జరుగుతాయి.

పెద్ద మార్పులేకుండా నిర్ణీతక్రమంలో నడిచే జీవితంనుంచి మంచి ఆటవిడుపు యీ జాతర ఆ చుట్టుపక్కల పల్లెజనానికి.

జాతరలో రకరకాల వింతలు .. వినోదాలు .. సరదాలు రుద్రయ్య బండి ఓ వింతవినోదం. దాని ఖరీదు జాతరలో అయితే రూపాయి. మిగిలిన సమయాల్లో అయితే అర్ధరూపాయి.

చుట్టూ తెరలు కట్టిన రుద్రయ్య బండిలో ప్రస్తుతం పన్నెండు వింత జంతువులున్నాయి. మూడు కొమ్ముల దుప్పి... అయిదుకాళ్ళ ఆవు....రెండు రంగుల కొండచిలువ....యిలా. స్వల్పమైన శారీరక వైచిత్రితో ప్రత్యేకత ఆపాదించిన జంతువులు. వాటిలో చాలా వాటిని రుద్రయ్య తండ్రి పోగుచేశాడు...మిగిలిన

వాటిని రుద్రయ్య పోగుచేశాడు. రుద్రయ్యకి చిన్నతనం నుంచీ యిదేవృత్తి... ఆ జంతువులు నిండిన బండే రుద్రయ్యకి జీవనాధారం.

ఆ జంతువులకి పరదాల ఘోషా...ఎక్కడో మరో నిర్జన ప్రదేశంలో తప్ప వాటిని బండిదింపడు. నలుగురి కంటపడితే వ్యాపారానికి నష్టం...వాటి ప్రత్యేకతపోతుంది.

కొత్తలో ఆ జంతువుల్ని....గాలి వెలుతురు లోపలికి రాని ఆ బండిని చూస్తే అసహ్యంగా వుండే పార్వతికి రానురాను అలవాటైంది. క్రమేపి ఆ జంతువుల మీద జాలికలిగింది. తమదంటూ వో బతుకులేని ఆ జంతువుల్ని వదిలేసి మరో బతుకు చూసుకుందామని అయిదారుసార్లు రుద్రయ్యని బతిమాలింది. పార్వతి ఆ మాటలన్నప్పుడల్లా అడ్డమైన తిట్లూతిట్టాడు రుద్రయ్య-చివరికి మరోసారి ఆ మాటెత్తితే వీపు చీరేస్తానన్నాడు...రెండు వేల రూపాయలకి బేరం వచ్చినప్పుడే అమ్మలేదన్నాడు...ఆ తర్వాత పార్వతి ఆప్రసక్తి వదిలేసింది.

బండి వదలలేని ఆ జంతువులకి, ఆ బండి పరిసరాలు దాటని రుద్రయ్యని అంటి పెట్టుకుని బతికే తనకి ఏదో సామీప్యం. ఐక్యత కనిపించాయి పార్వతికి.

ఆ పన్నెండు రకాల జంతువుల విసర్జనలు నిత్యం శుభ్రం చెయ్యటం కొత్తలో మహానరకంలా వుండేది పార్వతికి ఆమె కొత్త సంసారపు కోరికలకి...యీ బతుక్కీ సంబంధమేలేదు. ఆరు బైటకూచుని బుట్టలల్లేటప్పుడు చేతికొసల్ని మెత్తగా తాకే వెదురు బద్దల వాతావరణానికి... జంతువులసేవకి పరిమితమైన యీ సంసారానికి లంగరందటంలేదు పార్వతికి. పార్వతి వచ్చిదగ్గర్నుంచి జంతువుల గురించి పూర్తిగా పట్టించుకోటం మానేశాడు రుద్రయ్య. అంతేకాక వాటి విషయంలో ఏ మాత్రం లోటు కనిపించినా వూరుకునే వాడుకాదు

పార్వతి సంసారానికి పెద్దగా సామానులేదు. మూడు గిన్నెలు రెండు గ్లాసులు, రెండు ప్లేట్లు ..అయినా అవంటే ఎంతో మమకారం పార్వతికి వాటినితాకినప్పుడు....శుభ్రం చేసేటప్పుడు.. చేతుల్ని...చర్మపు కొసల్ని దాటి స్పర్శానుభూతి ఆమెని ఆక్రమించేది....యించుమించు అటువంటి స్పర్శాభావం కోసం రుద్రయ్యని చాలాసార్లు వెతికింది పార్వతి.

తనని ముట్టుకున్నప్పుడు...బండిలో జంతువుల్ని ముట్టుకున్నప్పుడు రుద్రయ్య ముఖం, చూపు ఒకేలా వుండటం ఏమాత్రం మార్పులేకబోవటం పార్వతి మనసుని మరింతగా బాధించింది.


బంతిపువ్వు వో రకం....గులాబీ పువ్వు మరోరకం అని అడదానిగా ఎలా అర్థం చేసుకుందో రుద్రయ్య తీరుని అలాగే అర్థం చేసుకుంది పార్వతి. అతనితో సర్దుకు పోవాలనే ఆమె ప్రయత్నం కానీ ఎంత ప్రయత్నించినా రెండు విషయాలలో మాత్రం రుద్రయ్యతో సరిపెట్టుకోలేక పోతోంది. చెప్పుకుంటే చాలా మంచి దృష్టిలో అతిచిన్న విషయాల్లానే కనపడినా పార్వతి సున్నితమైన మనసుకి తట్టుకోలేని విషయాలయ్యాయి అవి.

మోతాదుమించి తాగినప్పుడు వో వికృతమైన జంతు ప్రవృత్తికి లోనయ్యేవాడు రుద్రయ్య. ఆ సమయాల్లో అతనితో పడక చాలా అసహ్యంగా వుండేది పార్వతికి. ఆ సమయంలో శారీరకంగా కొంచెం మోటుగా ప్రవర్తించే రుద్రయ్య తీరుకన్నా.. అతని వెకిలి ప్రవర్తన...దిగజారిన సరదాలు....తనతో వున్నది మనిషి అన్న స్పృహలేని అతని నీచత్వం పార్వతికి దుర్భరంగా వుండేవి. ఆ సమయంలో రుద్రయ్య నోటివాసన పార్వతి భరించలేకపోయేది. ఆ వాసన జంతువులున్న బండిని గుర్తుతెచ్చేవి... ఆ నోటి వాసనని తనకి దగ్గరగా రానివ్వద్దని ఎంతగానో బతిమాలింది పార్వతి చాలాసార్లు....బతిమాలిన కొద్దీ వెకిలిగా నవ్వి.... మరింత వెకిలిగా పార్వతి ముఖాన్ని ఎంగిలి మయం చేసేవాడు రుద్రయ్య....వెకిలితనంలోని అవ్యుదిక్తత ఆ సంతృప్తి రుద్రయ్యకి మరెందులోనూ లేదేమో అన్నట్టుండేది అతని ప్రవర్తన...

మరో విషయం....ఏడాది దాటినా తల్లీతండ్రిని చూడనివ్వలేదు రుద్రయ్య. పార్వతి అడిగినప్పుడల్లా ఏదో సాకులు చెప్పాడు. చివరికి వుద్రిక్త సమయంలో అతను చెప్పిన నిజం ఏమిటంటే....మీ అమ్మానాన్నని చూస్తే . అక్కడి కెడితే తిరిగి నువ్వురావు.... అని... అటువంటి ఉద్దేశం పార్వతిలో మచ్చుకేనా లేదు. అతని అనుమానం తనమీద ఆతనికున్న నమ్మకం ఎంతో తెలిసొచ్చింది పార్వతికి....తనచుట్టూ కళ్ళకి కనిపించకుండా వెలకొన్న జైలు రుద్రయ్య....

జంతువులు...వంటా...తిండి ..రుద్రయ్య తప్ప మరో వేపు మనసు కూడా కదలటం మానేసిన సమయంలో మల్లయ్య ఆ జాతరలో కనిపించటం పోయిన ప్రాణాలన్నీ తిరిగి వచ్చినట్టనిపించింది పార్వతికి. మల్లయ్య పార్వతి వూరివాడే కాదు.... పార్వతితో కలిసిపెరిగాడు....కలిసి బతికాడు...రుద్రయ్య బంధుత్వం లేకపోతే మల్లయ్యే పార్వతి బతుక్కి మగాడయ్యుండేవాడు.

మల్లయ్య కనిపించగానే పార్వతి తల్లీతండ్రీ గురించి అడిగింది...నువ్వెల్లా వున్నావంది. తన వాళ్ళందరి గురించీ అడిగింది...వూరంతటినీ పలవరించింది. ఎన్నోరోజుల మాటలన్నీ మాట్లాడేసింది....మల్లయ్య అన్నింటికీ బదులు చెప్పాడు....చెప్పి....



చివరికి.... 'నువ్వెలావున్నావు....' అన్నాడు.

ఆ మాటకి గుండె కదిలింది పార్వతికి... కళ్ళనిండుగా నీళ్ళు తిరిగాయి... జలజలా కన్నీళ్ళు రాలాయి...

"ఏమిటి, ఏమిటని".... కంగారు పడ్డాడు మల్లయ్య....

"అబ్బే ఏం లేదండి...." పార్వతి....ఆని నవ్వు తెచ్చుకుంది.... నవ్వింది....

వీళ్ళిద్దర్నీ చూశాడు రుద్రయ్య....మల్లయ్య ఎవరో చెప్పింది పార్వతి...

ఒకటికి రెండు రోజులు గడిచాయి.... మల్లయ్య వీళ్ళతో వుంటూ వచ్చాడు. మల్లయ్య రాకతో పార్వతి ముఖంలో వచ్చిన మార్పు గమనించలేకపోయినా.... రుద్రయ్యకి మల్లయ్య తమతో వుండటమే బాగుంది.

జంతువులకి మేత కొనఖర్లేకండా అక్కడికీ యిక్కడికి వెళ్ళి చాలావరకూ పోగేసుకొస్తున్నాడు. బండి దగ్గరుండి చెప్పినట్టు అరిచి రుద్రయ్య శ్రమ తగ్గించాడు. మరి కొంచెం విశ్రాంతిగా విలాసంగా వుంది రుద్రయ్య జీవితం.

మూడోనాటికి....మనసు కుదుట పడ్డాక అడిగింది పార్వతి మల్లయ్యని ఏమిటిలా వచ్చావు అని..పెద్దగా మాటకారి కాకపోయినా నెమ్మదిగా తన మనసంతా చెప్పాడు మల్లయ్య...


"పెళ్ళయి నువ్వెళ్ళిందగ్గర్నించీ....నాకలాగో వుంది.... ఆ వూరే బాగోలేదు...ఏం చెయ్యాలో తోచేదికాదు....ఏ పని మీద మనసులేదు...నిన్ను చూడాలనివుంది...ఎక్కడికి రాను....నువ్వే ఓ మాటువస్తావని చూశాను..నువ్వు రాలేదు....దీనికితోడు మా అయ్య నాకు మనువు ..మనువులని మొకలెట్టాడు....అందుకని పారిపోయి వచ్చా...రెండు నెలలు తిరగ్గా యిక్కడ నువ్వు కనిపించావు.." అన్నాడు.

మల్లయ్య చెప్పిన మాటలకన్నా మరినాలిగింతలు అర్థమైంది పార్వతి ఆడ మనసుకి పరిస్థితి. మల్లయ్యతో బతుకు అన్న వూహకే వొళ్ళు జలదరించింది పార్వతికి....మనసు కొత్తగాలి పీల్చుకుని పులకరించింది. మరికాస్సేపు "తప్పేమో..." అనుకుంది....ఎవరినేనా అడిగితే అనుకుంది...ఏ సలహా అడగటానికేనా ఎవరున్నారు ... ఎవరూలేరు ... కొంచెం చనువుగా మాట్లాడే కాంతమ్మని అడగాలి....అయినా పార్వతికి అలాగ చెయ్యాలనిపించలేదు....ఎవరు ఏ సలహా చెప్పినా తన మనసు మరో మాట వినదనిపించింది.

అంతే పార్వతి అలా నిర్ణయించుకున్న ఆ రోజే మల్లయ్యని తన బతుకులో శరీరంలో కలుపుకుంది. ఆ మర్నాడు తెల్లారు ఝామున మల్లయ్యతో వెళ్ళిపోతున్న పార్వతి బండిముందు వో నిముషం ఆగింది....మల్లయ్య పార్వతి చెయ్యిపుచ్చుకునిలాగాడు. వాడిచేతి స్పర్శతో, కదలికలో ముందుకు నడిచింది పార్వతి.

○ ○ ○ ○

బాగా తెల్లారిన రెండుగంటలకి కానీ పార్వతి లేదన్న



విషయం తెలిసిరాలేదు రుద్రయ్యకి.

మల్లయ్య కూడా కనిపించటం లేదన్న విషయం తెలిశాక మరింతకంగారు పడ్డాడు రుద్రయ్య. ఆలోచిస్తుంటే పార్వతిలేని జీవితం శూన్యంలా తోచింది. పిచ్చెక్కినట్టు ఆ చుట్టు పక్కలంతా వెతికాడు ఆ రోజు.... ఆ మర్నాడు వెతికాడు....

మూడో నాటికల్లా తెలిసిపోయింది రుద్రయ్యకి పార్వతి తనబతుకులోంచి వెళ్ళిపోయిందని పూర్తి ఆనారోగ్యంలోనూ, పరిస్థితులు అకస్మాత్తుగా మారినప్పుడు మనిషి జీవితంలో విలువలన్నీ తల్లకిందులవుతాయి. రుద్రయ్యకి జీవితం అంతా తల్లకిందులుగా వుంది.

పార్వతిని అతనెలా చూసినా....ఆమె తాలూకు...వోసు వాసనకి అతని జీవితం అలవాటుపడింది. స్వచ్ఛత, మంచితనం రుచి అతనికి తెలియకుండానే ఆమె ద్వారా అతనిలో ప్రవేశించాయి. పార్వతి లేని యీ రాత్రిళ్ళకు స్వర్గంలాంటి జీవితం దుర్భరంగా ఉంది.

తిరణాళ్ళ మామ్మూలుగా నడుస్తున్నా వ్యాపారం మీద శ్రద్ధలేదు. జంతువులకి మేత కూడా వెయ్యిలేదు రుద్రయ్య. రేకెత్తినట్టు తాగటం...వొళ్ళు తెలియకుండా పడుకోటం తప్ప ఏం చెయ్యలేకపోతున్నాడు.

తాగినమత్తూ ఎక్కువసేపు వుండటంలేదు. తిండీతిప్పలూ లేక శవంలా మారిన రుద్రయ్యని చూశ్శేక ఇంత అన్నం తీసుకుని వచ్చింది కాంతమ్మ. అరవైఏళ్ళ కాంతమ్మని "అత్తమ్మా" అంటాడు రుద్రయ్య.

కాంతమ్మ మనవరాలు లక్ష్మికి రెండుచేతులు లేవు. కాళ్ళతో రకరకాల పనులు చేస్తుంది. సూదిలో దారం ఎక్కించటం.... దీపం వెలిగించటం....లాంటి పనులతో....అవిటివినోదం చూపించి బతికే శాతర బతుకే కాంతమ్మదీనూ....


కాంతమ్మ వచ్చి అన్నంపెట్టి రుద్రయ్య చేత బలవంతంగా తినిపించింది....రుద్రయ్య అన్నం తింటుండగా "నువ్విలా అయిపోటం ఏం బాగోలేదు అల్లుడు...." అంది.

రుద్రయ్యకి బదులు చెప్పటానికి మాటలురాలేదు. కళ్ళమ్మట నీళ్ళొచ్చాయి. కొంచెం తేరుకున్నాక "పార్వతి యిలా ఎల్లి పోతుందనుకోలేదు....అత్తమ్మా" అన్నాడు.

"అనుకున్నా, అనుకోకపోయినా అమ్మాయి అలా ఎల్లి పోటమే మంచిది రుద్రయ్య..." అంది కాంతమ్మ నెమ్మదిగా

"అదేమిటి...." అన్నట్టు అయోమయంగా చూశాడు రుద్రయ్య.

"అంతే అల్లుడూ...కొన్ని పనులు మనం చెయ్యలేం... లక్ష్మిని చూడు...దాంది అవిటి బతుకు...మీ బండిలో జంతువుల్లాగే దానిది చీకటి గుడారం బతుకే ..నాలుగేళ్ళ క్రితం వొకడి మీద మనసు పడింది...వాడూ మనువుకి యిష్టపడ్డాడు. నేనే ఒప్పుకోలేదు .. యీ ముసలి బతుక్కి తిండి ఎలాగని....వొప్పుకో లేదు...ఇప్పుడు లక్ష్మిని చూస్తుంటే గుండెతరుక్కుపోతోంది. దాన్ని చూడలేను....చూడకుండా వుండలేను....నా బలవంతంవల్లే ఆది బతుక్కి దూరం అయింది. నీ పార్వతీ అంతే...తనది యీ



బతుక్కాదు....యింధులో వుండలేదు. వున్నకొద్ది యిద్దరికీ ఎప్పటికో అప్పటికి బాధే...అందుకే చేపుతున్నా..యింక ఆధ్యాస వొదిలేసి...బతుకు..." అంది. అరవైఏళ్ళ కాంతమ్మ జీవితంలోని సారం అరగంటలో చెప్పలేకపోయినా రుద్రయ్యకి చాలానే చెప్పింది.

మర్నాటి నుంచి రుద్రయ్య తిరిగి మనిషవ్వాలని ప్రయత్నిం చేశాడు. శరీరం వరకూ సద్దుబాటు కుదిరినా మనసు కుదుట పట్టంలేదు. బండిదగ్గరికి వెళితే చాలు పార్వతే గుర్తొస్తోంది. ఎప్పుడూ లేంది బండిలోపలి జంతువుల్ని చూస్తే యిబ్బందిగావుంది. బండిలో తాళ్ళతో కట్టింది వాటినికానట్టు...తననే తను కట్టేసు కున్నట్టు....ఆ బంధం వూపిరి ఆడనట్టు వుంది రుద్రయ్యకి.

ఆ చోటు మారాడు...మరి రెండు వూళ్ళుమారాడు...

అయినా రుద్రయ్యకి మనసు కుదుటపడలేదు. తను కదిలినా తన చుట్టూవున్న బోనుతోపాటే కదులుతున్నట్టుంది. బండిలోని జంతువుల్లో యింకాతను పార్వతినికట్టేసికూడా తిప్పుకుంటున్నట్టే వుంది. పార్వతి లేకపోయినా...పార్వతి తిరిగి రాకపోయినా... పార్వతిలాంటి జీవితం కావాలన్న కోరిక రుద్రయ్యని గట్టిగా పట్టుకుంది.

తనని బంధిస్తున్నదేమిటో తెలిశాక యింక ఆ బంధిఖానాలో వుండాలనిపించలేదు. ఆ రాత్రి ఎప్పుడూ తాగనంతగా తాగాడు రుద్రయ్య. జీవితం, వొళ్ళు మరిచిపోయేలాతాగి...ఆ తాగటం గుర్తులోనే చెయ్యాలనుకున్నపని సవ్యంగాచేశాడు. మారువేరం చూసుకోకుండా జంతువులతో సహా బండిని వోదశారికి యిచ్చే శాడు. పార్వతి వెళ్ళిపోయిన బాధలేదు. తనూ మరో బతుక్కి వెడుతున్నాడు.

వెన్నెల్లో...చాలా ఏళ్ళకి వొంటరిగా నడుస్తున్న రుద్రయ్యకి నిబ్బరంగా వుంది. తన చుట్టూ చాలా విశాలంగా వున్నట్టుంది యిన్నాళ్ళుతనని నొక్కిపట్టి తనతో పాటే కదిలిన ఖైదు దూర మైనట్టుంది. అది కొత్తజీవితంలాగే వుంది... *





సుజాత మోహన చెల్లెలని వినగానే ఆకాశం విరిగి తనమీద పడ్డట్లు అనిపించింది శత్రుఘ్నకి.

ఈ సుజాత మోహన చెల్లెలా?

ఏ అమ్మాయి మానమర్యాదలు కాపాడడానికి తను మొరటు మృగాలలాంటి రంజన్ గ్యాంగుమీద తిరగబడి, అందుకు ఫలితంగా తన కెరీర్నీ, జీవితాన్నీ పాడు చేసేసుకున్నాడో, ఆ మోహన చెల్లెలేనా ఈ అమ్మాయి?

విధిమనుషులని విచిత్రంగా ఆడించగలదు!

సుజాత శత్రుఘ్నని ఆ పాదమస్తకం ఎగాదిగా చూస్తోంది. భరించలేనంత ఆశాభంగం, షాక్ ఆమె మొహంలో కనబడుతున్నాయి.

"మీరా! మీరేనా శత్రుఘ్న అంటే!" అంది విషాదంగా. "మా అక్కయ్య వైనవైనాలుగా వర్ణిస్తే విని, ఇన్నాళ్ళూ నేను ఊహించుకున్న మహాపురుషుడికీ, ఇప్పుడు నేను ప్రత్యక్షంగా చూస్తున్న మొండి మనిషికీ ఎంత తేడా! మనుషుల్లో దేముడిలాంటివారు మీరని చెప్పేది అక్క! అంతగొప్ప ప్రవర్తన మీదని చెప్పేది. నిజమేనని నమ్మాను నేను. అల్లూరి సీతారామరాజులా ఉంటారు మీరని ఊహించు

కున్నాను. అభినవ రాబిన్‌హుడ్‌లా ఉంటారనుకున్నాను. మీరెప్పుడన్నా అసలు నాకు కనబడటం అంటూ జరిగితే, నడిరోడ్డులో అయినాసరే వంగి మీ పాదాలుతాకి నమస్కరించదలుచుకున్నాను. మీతో మాట్లాడాలనీ, మీ మాటలద్వారా స్ఫూర్తిని పొంది, ఆ ఉత్తేజంతో ఉత్తమ కార్యాలెన్నో చెయ్యడానికి పునాదులు వేసుకోవాలను కున్నాను.

కానీ మిమ్మల్ని చూస్తుంటే ఇప్పుడు...భగవాన్!

తన ఆరాధ్య దైవాన్ని చూడాలని ఉర్రూతలూగుతున్న వ్యక్తికి ఒక ఆవారా మనిషి ప్రత్యక్షమయితే, ఎంత దుర్భరంగా ఉంటుంది మిస్టర్ షాట్‌గన్!"

తీక్షణంగా చూస్తూ ఉండిపోయాడు శత్రుఘ్న. అంతేగానీ సమాధానం ఏమీ చెప్పలేదు.

తన ఊహలనీ, వాస్తవాలనీ సమన్వయం చేసుకోలేక సతమతమయిపోతోంది సుజాత. ఆ అయోమయంలోనే ఆమెకు తను చిన్నప్పుడు చదివిన కథ ఒకటి

జరిగిన కథ:-

బ్యాంకు కాషియర్ సుజాతకిఢిల్లీలో పెళ్ళిచూపులుఏర్పాటుచేస్తారు తన తల్లిదండ్రులు. ఆమె పని చేస్తున్న బ్యాంకుని దోచుకుంటారు శత్రుఘ్న, ఇక్బాల్, విక్టర్. ఆశించినంతడబ్బు దొరకదు వాళ్ళకి, అందుకని ఢిల్లీ వెళ్ళే ఒక విమానాన్ని హైజాక్ చెయ్యాలని ప్లాన్‌వేస్తారు. ఆ ప్లేన్‌లోనే సుజాతకూడా ఉంటుంది. విమానం గాల్లోకి వెళ్ళాక పైలట్లను బెదిరించబోతాడు శత్రుఘ్న. అప్పటికే స్పృహ తప్పి పడిపోయి ఉంటారు వాళ్ళు. డ్రింక్సులో కలిసిన విషం అందుకు కారణం అయి ఉంటుంది. అగమ్యంగా వెళ్ళిపోతున్న విమానాన్ని నడపడానికి రాజేందర్ అనే అమెచ్యూర్ పైలట్ ముందుకు వస్తాడు.

ఎయిర్‌పోర్టులో నుంచి మెహతాఅనే పైలట్ అతన్ని గైడ్‌చేస్తూ ఉంటాడు.

ఈలోగా, ఉక్కుమనిషిలాంటి పైలట్ సవ్యసాచి విషప్రభావంలో నుంచి కోలుకొని మళ్ళీ కంట్రోల్స్ అందుకుంటాడు.

ప్రభుత్వానికి తమ డిమాండ్స్ తెలియజేస్తాడు శత్రుఘ్న. తమకి పదికోట్ల రూపాయలు ఇచ్చి, పాకిస్తాన్ పోనివ్వాలని అడుగుతాడు. ఆలోచించుకోవడానికి టైం కావాలని చెబుతారు ప్రభుత్వాధికారులు. విమానంలో ఫ్యూయెల్ అయిపోతోందనీ, రీఫ్యూయెలింగ్ కోసం మెడ్రాస్‌లో దిగాలనీ చెబుతాడు సవ్యసాచి.

శత్రుఘ్న ఏమరుపాటుగా ఉన్న సమయం కనిపెట్టి అతని మీదకు దూకబోతాడు రాజేందర్. సుభాష్‌చంద్రబోస్ అనే వృద్ధుడి చాదస్తంవల్ల ఆ అవకాశం తప్పిపోతుంది.

నిజాయితీ పరుడైన ఇన్స్పెక్టర్ రెడ్డి, ట్రాన్స్‌ఫర్‌మీద ఆఊరికి వచ్చి ఉంటాడు. వచ్చిన రోజునే ఒక దొమ్మీ కేసులో దోషులని వెంటాడుతూ ఊరిబయటఉన్న పాడుపడిన ఎయిర్‌డ్రోమ్‌కి వస్తాడు.

రాజేందర్ తనని బంధించడానికి చేసిన ప్రయత్నం గ్రహించి, ప్లాను మార్చేస్తాడు శత్రుఘ్న. విమానాన్ని ఆ పాతకాలపు ఎయిర్‌పోర్టులో దింపిస్తాడు.

ప్లేన్‌ని హైజాక్ చేస్తున్నది తన క్లాస్‌మేట్ శత్రుఘ్న అని అర్థమవుతుంది రెడ్డికి.

మెడిసిన్లో తన క్లాస్‌మేట్ అయిన మోహన చెల్లెలే సుజాత అని తెలుస్తుంది శత్రుఘ్నకి.

ఇక చదవండి.

గుర్తొచ్చింది. ఒక ఆర్టిస్టు, జీసస్‌క్రైస్తు బాల్యాన్ని చిత్రీకరించదలుచుకుని, అలాంటి దేవతాంశలు ఉట్టిపడే పిల్లవాడికోసం ఎంతో వెదికాడు. చివరికి ఒక అబ్బాయి దొరికాడు అతనికి అంతచిన్న వయసులోనే ఆ అందమైన మొహంలో ప్రశాంతత కరుణ, సహనం గోచరిస్తున్నాయి.

ఆ పిల్లవాడిని మోడల్‌గా పెట్టుకుని, జీసస్‌క్రైస్తు బొమ్మని చిత్రీకరించాడు ఆర్టిస్టు. అత్యద్భుతంగా వచ్చింది అది.

చాలా సంవత్సరాలు గడిచాయి.

ఈ సారి ఒక పరమ దౌర్భాగ్యుడయిన మనిషి చిత్రాన్ని వేయదలుచుకుని, దానికి మోడల్ కోసం వెదకడం మొదలెట్టాడు ఆ ఆర్టిస్టు. నెలల తరబడి గాలించాక ఒక పానశాలనుంచి బయటికి వస్తున్న మనిషి కనబడ్డాడు. శనిదేవతకు స్నేహితుడిలా ఉన్నాడతను. చాలా నీచుడయి ఉంటాడని మొహంలోకి చూసీ చూడగానే తెలిసి పోతోంది.

డబ్బు ఆశచూపి, అతన్ని తనతో తీసుకువెళ్ళి, మోడల్‌గా కూర్చోబెట్టుకుని చిత్రం పూర్తిచేసాడు ఆర్టిస్టు. పరమాద్భుతంగా వచ్చింది అది.

సంతోషంతో డబ్బు ఇవ్వబోయాడు ఆర్టిస్టు. అతను అది తీసుకోలేదు. వెక్కి వెక్కి ఏడుస్తూ ఉండిపోయాడు.

ఆశ్చర్యంతో కారణమేమిటని ప్రశ్నించాడు ఆర్టిస్టు.


"చాలా సంవత్సరాలక్రితం బేబీ జీసస్ చిత్రానికి మీకు మోడల్‌గా ఉండిన వాడిని నేనే! ఇప్పుడు...." అని ఆపేశాడు. గొంతు పూడుకుపోతూ ఉండగా.

నిట్టూర్చింది సుజాత. చెప్పలేనంత వెలితిగా అనిపిస్తోంది ఆమెకు.

పాసెంజర్సు చాలామందికి జరుగుతున్నదేమిటో అంతుబట్టలేదు. నోళ్ళు తెరుచుకుని చూస్తున్నారు వాళ్ళు.

శత్రుఘ్న నిలబడ్డచోటుకి వెనకగా, దగ్గరగా, ఉన్న రెండుసీట్లలోని పక్క పక్కనే కూర్చుని ఉన్న ఇద్దరు మనుషులు భావగర్భితంగా మొహ మొహాలు చూసుకున్నారు. చక్కటి శరీర సౌష్టవంతో, ఉక్కుమనుషుల్లా ఉన్నారు వాళ్ళు. నిర్భయంగా, అలర్టుగా చూసేకళ్ళు, పొట్టిగా కత్తిరించిన క్రాపులూ, నిటారుగాకూర్చున్న తీరూ, వాళ్ళు మిలిటరీ వాళ్ళయి ఉంటారని సూచిస్తున్నాయి.

ఆ అమ్మాయి ఎవరో ఆవేశంతో పెద్ద పెద్ద మాటలు మాట్లాడేస్తూ ఉంటే, అతను కొంచెం అప్‌సెట్ అయిపోవడం గమనించారు వాళ్ళు. ఇందాక రాజేందర్ చేసిన విఫల ప్రయత్నాన్ని మరోసారి చేసి చూడదలుచుకున్నారు. వాళ్ళు. రెండో సారికూడా అలాంటి ప్రయత్నం భగ్నమయిపోతే, హైజాకర్స్ అదుపు తప్పిపోయి తమని నిర్దాక్షిణ్యంగా హింసించవచ్చని బాగా తెలుసు వాళ్ళకి. తాము తలపెట్టిన పని అత్యంత ప్రమాద భరితమైనదని తెలుసు. కానీ, ప్రమాదానికి భయపడి చేతులు ముడుచుకు కూర్చోవడం కాక, దాన్ని ధైర్యంగా ఎదుర్కొని కంట్రోలులోకి తెచ్చుకోవడమే వాళ్ళ వృత్తీ, ప్రవృత్తీ కూడా దానికోసమే వాళ్ళు అనేక సంవత్సరాలు



అతి కఠోరమైన శిక్షణ పొందారు.

'రెడీ' అన్నట్లు తన సహచరుడికేసి నెమ్మదిగా తలపంకించి, స్ప్రింగులా లేవబోయాడు ఒకతను.

తక్షణం అతని భుజాలమీద తేలిగ్గా, బలహీనంగా ఉన్న ఒక చెయ్యి పడింది.

ఉలిక్కి పడ్డాడు అతను.

"మీరు ఇంగ్లీషు సినిమాలు చూస్తారా?" అన్నాడు సుభాష్ చంద్రబోస్, చిరునవ్వుతో "ఇందాకటినుంచీ చెప్పాలనుకుంటున్నాను. మీరు అచ్చం యూల్ బ్రిన్నర్‌లా ఉంటారు, గుండు చేయించుకొంటే! మీరెప్పుడన్నా గుండు చేయించుకుంటే, పోలికలు సరిచూసుకోండి!

ఏడవలేక నవ్వాడు ఆ మిలిటరీ ఆఫీసరు. "ఈముసిలాడికి వయసుతోబాటు చాదస్తంకూడా పెరిగి ఉంటుంది! ష్యూర్!" అని మనసులోనే తిట్టుకుంటూ కూర్చుండి పోయాడు.

కానీ ఈసారి శత్రుఘ్న. తనని పట్టుకోవడానికి జరిగిన ప్రయత్నాన్ని గమనించలేదు, అతను తదేకంగా సుజాతనే చూస్తున్నాడు.

"శత్రుఘ్నా!" అని పిలుపు వినబడింది, సంకోచంగా, సందేహంగా!

చివుక్కున వెనక్కి తిరిగాడు శత్రుఘ్న, రివాల్వర్ గురిపెడుతూ.

ఎమర్జెన్సీ ఎగ్జిట్ దగ్గర, రెండు చేతులూ పైకెత్తి నిలబడి ఉన్నాడు రెడ్డి. ఆశ్చర్యంగా, అపనమ్మకంగా శత్రుఘ్నని చూస్తున్నాడు అతను. "శత్రుఘ్నా!"

నిర్ఘాంతపోయాడు శత్రుఘ్న,

ఇక్బాల్, విక్టర్‌కూడా రెడ్డిని చూశారు.

"అరె! ఎవరెడీ! నువ్వా?" అన్నాడు విక్టర్ ఎగ్జయిటెడ్‌గా,

శతృఘ్న పెదిమలు మెల్లిగా కదిలాయి. "రెడ్డీ!" అన్నాడు అస్పష్టంగా.

"అవును! నేను రెడ్డినే!" అన్నాడు రెడ్డి శతృఘ్న కళ్ళలోకి సూటిగా చూస్తూ "కానీ శతృఘ్నా! నువ్వు నిజంగా మా శతృఘ్నవేనా? నువ్వేనా ఈ ప్లేన్ని........" "హైజాక్ చేస్తున్నది" అన్నమాటలు ఉచ్చరించడం ఇష్టంలేక సగంలో ఆపేశాడు రెడ్డి.

సంతోషం లేని నవ్వు నవ్వాడు శతృఘ్న

తన కళ్ళతో చూస్తున్నదానిని తనే నమ్మలేనట్లు తల అడ్డంగా వూపుతూ అన్నాడు రెడ్డి.

"వెల్! అయితే నువ్వూ అందరిలాంటి వాడివేనన్నమాట! నీ ఆదర్శాలు అదృశ్యమయిపోయి ఆశయం అతిశయంగా మారిందన్నమాట! నీవాడిన మాటలవేడి కాలేజీ రోజులలోనే చల్లబడిపోయిందన్నమాట! చివరికి నువ్వుకూడా డబ్బుకి దాసోహం అనే స్థితికి దిగజారిపోయి, ఆ డబ్బుసంపాదించడానికి ఇంత ఎత్తువేశారన్నమాట!

శతృఘ్నా! నిజంగా నువ్వు నువ్వేనా! ఆడపిల్లల పరువుని నిలపడానికి ధైర్యంగా గోడఎక్కి బ్రాసరీల తోరణాన్ని తెంపిపారేసి, ఆ రౌడీమూకలతో రణం సాగించింది నువ్వేనా? అలాంటి నువ్వే ఇవాళ చీప్ క్రూక్లాగా...."

సమాధానం చెప్పకుండా నిలబడి ఉన్నాడు శతృఘ్న.

"శతృఘ్నా! మన కాలేజీడేస్లో జరిగిన మరోఇన్సిడెంట్ గుర్తుందా? పరుల సొమ్ము పాముతో సమానం అని చెబుతుండేవాడివి నువ్వు. నిన్ను టెస్ట్ చెయ్యడానికి నిశ్చయించుకున్నారు కొంతమంది క్లాస్మేట్స్. ఒక వందరూపాయలనోటు నెంబరుని రహస్యంగా నోట్చేసుకుని "ఇది మా దగ్గరయితే ఖర్చయిపోతుందిరా! నీ దగ్గర దాచు! అవసరం వచ్చినపుడు తీసుకుంటాం!" అని ఇచ్చారు నీకు. ఆరు నెలల తర్వాత వాళ్ళు అడిగితే, అచ్చు అదేనోటుని భద్రంగా తీసి ఇచ్చావు నువ్వు. ఆ ఆరునెలల్లో నువ్వు మెస్సు ఛార్జీలు కట్టక పస్తులున్న రోజులున్నాయి, కానీ శతృఘ్నా! అంతటి అవసరాల్లో కూడా ఆ వందనోటుని కదపలేదు నువ్వు. నీ అవసరాల గురించీ, ఇబ్బందులగురించీ, మా ఎవ్వరిదగ్గరా పెదవి మెదపలేదు. నువ్వు నిప్పులాంటిమనిషివని కథలు కథలుగా చెప్పుకునే వాళ్ళంమేము! అలాంటి నువ్వు... అతనిగొంతు వణికింది. "అలాంటి నువ్వు, డబ్బుకోసం ప్లేన్ని హైజాక్ చేసి, రాన్సమ్గా డిమాండ్చేసిన పదికోట్లరూపాయలూ కొత్తనోట్లుఇస్తే నెంబర్లసాయంతో దొరికిపోతానని భయపడి, పాతనోట్లు, చిన్ననోట్లు కావాలని అడుగుతున్నావా? శతృ! దిసీజ్ ఇన్క్రెడిబుల్!"

విరక్తిగా నవ్వాడు శతృఘ్న. నువ్వొక నవలకొని నాతోకూడా చదివించావ్ గుర్తుందా? "డాక్టర్ జెకిల్ అండ్ మిస్టర్ హైడ్!" "మనిషిలో మనిషి" అని తెలుగు అనువాదంకూడా ఉంది దానికి. చాలా మంచి మనిషి అయిన ఒక డాక్టరు ఒక మందుతాగినప్పుడల్లా దుర్మార్గుడిగా ఐపోతుంటాడు. అలాగే మంచి సజ్జను కావల

సిన ఈ శతృఘ్నకూడా, ఈ సొసైటీ పీలయినంతగా తాగించిన కాలకూట విషంతో కుమిలిపోయి, కుమిలిపోయి దుర్జనుడిగా మారాడురా!" అన్నాడు.

మిత్రులిద్దరూ చాలాసేపటిదాకా ఒకరినొకరు తేరిపార చూసుకుంటూ ఉండిపోయారు.

తననితాను అతికష్టంమీద తమాయించుకుని అన్నాడు శతృఘ్న.

"రెడ్డీ! బాగా చిక్కిపోయావురా నువ్వు! నల్లబడి పోయావ్కూడా!"

"నువ్వు మహా బలిసినట్లు! చెంపలుచూడు ఎలా పీక్కుపోయాయో!"

అన్నాడు రెడ్డి.

ఇద్దరూ మళ్ళీ ఒకళ్ళని ఒకళ్ళు అభిమానంగా చూసుకున్నారు.

"మెడమీద ఆ మచ్చేమిటిరా? ఇదివరకు లేదనుకుంటానే!"

మెడ తడుముకుని చిన్నగా నవ్వాడు రెడ్డి. "ఎవడో ఒక గూండావెధవ, పట్టపగలే హత్యచేసి పరారీ అయిపోయాడు. వాడికోసం రాష్ట్రమంతా గాలించాను నేను. చివరికి వాడు విశాఖపట్నంలో ఒక ఇంట్లో దాక్కుని ఉన్నట్లు తెలిసింది. నేను పోలీసుననీ, అరెస్టు చెయ్యడానికి వస్తున్నాననీ తెలిస్తే ఆ సమాచారం వాడికి ముందుగానే ఎవరన్నా చేరవేయవచ్చు వాడు ఏ దొంగదారిలోనో పారిపోవచ్చు. అందుకని పోస్ట్మెన్లా మేకప్ వేసుకుని వెళ్ళి తలుపు కొట్టాను. వాడు తలుపు తెరిచాడు. అయితే గడుసుపిండంఅవడంవల్ల వెంటనే నేనెవరో గుర్తుపట్టేసి రివాల్వర్తో కాల్చాడు నన్ను. మెడకి రాచుకుంటూ పోయింది గుండు మొత్తానికి వాణ్ణి పట్టుకున్నాననుకో! ఆ తర్వాత రెండు నెలలు హాస్పిటల్లో ఉండి చచ్చి బతికాను.

"అప్పుడేమయింది? మెచ్చుకుని మేకతోలు కప్పారానీకు? వెంటనే ప్రమోషన్ ఇచ్చారా?" అన్నాడు శతృఘ్న హేళనగా.

తలవంచుకున్నాడు రెడ్డి, "ప్రమోట్ చెయ్యలేదు. తక్షణం డిమోట్చేసి, ఒక రిమోట్ ఏరియాకు ట్రాన్స్ఫర్ చేసేశారునన్ను. ఆ హత్యవెనక వెంకట్రావుఅనే రాజకీయ నాయకుడి హస్తం ఉందని తర్వాత తెలిసింది నాకు."

వింటున్న వెంకట్రావు ఒక్కసారి ఉలిక్కిపడి, ఆ తర్వాత సర్దుకుని, తేలు కుట్టిన దొంగలా కిక్కురు మనకుండా కూర్చున్నాడు.

అప్పుడతన్ని మొదటిసారిగా గమనించాడు రెడ్డి, గుడ్ మోర్నింగ్ రావుసాబ్!" అన్నాడు చాలా మామూలుగా.

పొడుగాటి నమస్కారం పెట్టాడు వెంకట్రావు. భయంగా తను పూసుకుని అఘమేఘాలమీద రెండోసారి ట్రాన్స్ఫర్ చేయించిన ఈ రెడ్డి, మళ్ళీ ఇక్కడ ప్రత్యక్షమవడం విచిత్రంగా కనబడింది అతనికి.

"బ్లడీషిట్!" అన్నాడు శతృఘ్న ఆగ్రహంతో వణికిపోతూ, అర్థమయిందా ఈ దేశమెంత దౌర్భాగ్యమయినదేశమో! మనుషులు మనుషుల్లా బతకలేరురా ఈ దేశంలో! బలం గలవాడు రాక్షసుడిలా బతకగలడు ఇక్కడ! బలం లేనివాడు కుక్కలా బతకాలి ఇక్కడ! అంతేగానీ మనిషి మనిషిలా బతకలేడురా! అందుకేరా

నేను ఇలా మారింది.

"కానీ నేను మారలేదే!" అన్నాడు రెడ్డి. "మొండిగా నిలబడి, అన్యాయాలకి అడ్డం పడుతూ, చేతనయినంతగా మంచిని పెంచుదామని చూస్తున్నాను. సాధ్యమయినంతగా మనుషుల్ని మార్చాలని ప్రయత్నిస్తున్నాను. కానీ శతృఘ్నా! నువ్వు వెళ్తున్నదారి............"

"ఈ పాత చింతకాయ పచ్చడి నీతి బోధలు చేసి నన్ను మరిపించాలని చూడకు! నీ తాతతరం కాదురా ఈ కుళ్ళిపోయిన కుష్టురోగపు సొసైటీని మార్చడం! రెడ్డీ! కుక్కలు సాటికుక్కలని తినవురా! కానీ మనుషులు సాటి మనుషులని పీక్కుతినే దేశంఇది! ఈ దేశంలో నువ్వు బతకాలంటే, పక్కవాణ్ణి చంపాలి! నువ్వు డబ్బు సంపాదించాలంటే, ఎదుటివాణ్ణి నిలువు దోపిడీ చెయ్యాలి! నువ్వు సుఖపడాలంటే, మిగతావాళ్ళని నరక యాతన పెట్టాలి!

అందుకే, అందుకేరా ఈ దేశం ముక్కుపిండి ఒక పదికోట్లు రాబట్టుకుని, వెళ్ళిపోదలుచుకున్నాను. యా(! ఈ దేశం నాకు పదికోట్లు బాకీ! నా జీవితం పాడు చేసినందుకు నష్టపరిహారంగా! ఆగ్రహంతో ఊగిపోతున్నాడు అతను.

కాసేపు తదేకంగా శతృఘ్న వైపు చూసి, తలపంకించాడు రెడ్డి. "నువ్వు చాలా ఆవేశంలో ఉన్నావు శతృఘ్నా! ఇప్పుడు నేనేం చెప్పినా నీకు తలకెక్కదు!"

పిడికిళ్ళు గట్టిగా బిగించి, తననితాను అదుపులోకి తెచ్చుకున్నాడు శతృఘ్న ప్రయత్నపూర్వకంగా చిరునవ్వునవ్వి, "ఆ విషయం ఇంక వదిలెయ్! ఒగర్ పెళ్ళి చేసుకున్నావుట్రా?" అన్నాడు

అవునన్నట్లు నవ్వుతూ తల ఊపాడు రెడ్డి.

"ఎంతమంది జూనియర్స్?"

"ఇంకా లెరు."

చిన్నగా విజిలేసి, గొంతు తగ్గించాడు శతృఘ్న,

"ఏరా? ఈ ఖాకీజట్టలు అసలు ఎప్పుడంలేదా ఏమిటి? ఇరవైనాలుగ్గంటలూ డ్యూటీఅని ఊళ్ళంబడి తిరుగుతున్నావా? ఇంట్లో డ్యూటీ చెయ్యడంలేదా?"

నవ్వాడు రెడ్డి, "నువ్వు పెళ్ళి చేసుకున్నావా శతృఘ్నా?"

"పెళ్ళా!" అన్నాడు శతృఘ్న తమాషాగా. "ఈ రాక్షసుడు పెళ్ళి చేసుకుంటే ఇంకో రాక్షసినే చేసుకోవాలి. అలాంటిదెవరూ తగలలేదు ఇంతవరకూ!"

నెమ్మదిగా తలఎత్తి శతృఘ్న వైపు చూసింది సుజాత.

తర్వాత అక్కడ నిలబడే ఇక్బాల్‌నీ, విక్టర్‌నీ కుశల ప్రశ్నలు వేశాడు రెడ్డి. అతని మనసులో ఒకే భావం మెదులుతోంది. తాము నలుగురూ కాలేజీలో క్లాస్‌మేట్స్, హాస్టల్లో రూంమేట్స్. ఇక్బాల్, ఇంటరుతో చదువుకి సలాం పెట్టెయ్యగా, తానూ, విక్టర్ మాత్రం గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

తమలో ప్రొఫెషనల్ కోర్సుకి వెళ్ళింది శతృఘ్న ఒక్కడే. తమ అందరి

కంటే అతను చాలా గొప్పవాడవుతాడని ఊహించారు అప్పట్లో సహజంగానే.

కానీ,

ఇప్పుడు, అందరిలోకీ అతని జీవితమే భ్రష్టమైపోయినట్లుంది. ఈవిల్ జీనియస్‌లా తయారయ్యాడన్నమాట శతృఘ్న!

"నీ జీవితం గతుకుల దారిలో పడిపోయింది శతృఘ్నా! దాన్ని సరిచేసుకోవడానికి ఎందుకు ప్రయత్నించవు?" అన్నాడు విచారంగా.

తీవ్రంగా చూశాడు శతృఘ్న.

"ఇనఫ్ ఈజ్ ఇనఫ్! ఇంక ఈ మెలోడ్రామా చాలు! రెడ్డీ! నీకు రెండే ఆప్షన్‌! ఒకటి! నాతో చేరిపోయి నేను సంపాదించబోయే డబ్బుని షేర్ చేసుకో! నా బెస్ట్‌ఫ్రెండ్‌గా నీకు అందులో వాటా ఉంటుంది! కిక్ డిస్ బ్లడీ కంట్రీ ఇన్‌దషిన్ అండ్ కమ్ అలాంగ్ విత్‌మీ! లేదా, డ్యూటీనే పట్టుకు వేళ్ళాడే పోలీసుగానే ఉండదలుచుకున్నావా. నీ ఇష్టం! తేల్చుకో!"

"నా డ్యూటీ నాకు ప్రాణాలకంటే ఎక్కువ! సో! గుడ్‌బై శత్రూ!" అంటూ కరస్పర్శకై చెయ్యి జాచాడు రెడ్డి.

అతని ఎత్తు ముందే ఊహించి రెడీగా ఉన్నట్లు వెనక్కి ఒరిగి. బాలన్స్ చేసుకున్నాడు శతృఘ్న, మెరుపులా ఒక కాలు ముందుకుజాపి, దానితో రెడ్డి కాలుకి అందంవేసి లాగాడు.

వెనక్కి విరుచుకు పడిపోయాడు రెడ్డి.

ఒంగి, చెయ్యి అందించి, రెడ్డిని లేవదీశాడు శతృఘ్న, అతని బట్టలకు అంటిన దుమ్ముదులిపాడు. అభిమానంగా రెడ్డి మొహంలోకి చూస్తూ, "దయచేసి ట్రిక్స్‌ప్లే చెయ్యాలని చూడకురా నేస్తం! నేనిప్పుడు నిజంగా రాక్షసుణ్ణే! మనిషన్నవాడిని నమ్మను నేను! నన్నునమ్ము!" అన్నాడు.

నెమ్మదిగా తల తడుముకున్నాడు రెడ్డి. తర్వాత నిదానంగా, స్పష్టంగా చెప్పాడు.

"శతృఘ్నా! నిన్ను నేను పట్టుకుని తీరతాను. ఈ రెడ్డి టేకప్ చేసిన కేసు ఏదీ ఇంతవరకూ ఫెయిలయిపోలేదు. గుర్తుంచుకో!"

అసహనంగా భుజాలు ఎగరేశాడు శతృఘ్న. "ఓకే ఆఫీసర్! నీ ప్రయత్నాల్లో నువ్వుండు! కానీ అవి నిష్ఫలమని ముందే చెబుతున్నాను. ఈలోగా, ఫస్ట్ థింగ్స్ ఫస్ట్! ముందుగా, ఈ పేషెంట్లని నీ వాన్లో ఎక్కించి, దగ్గరలో ఉన్న హాస్పిటల్‌లో చేర్పించు. కేస్ ఆఫ్ స్లయిట్ ఫుడ్ పాయిజనింగ్! అంతే! నెక్స్ట్ - మీ కానిస్టేబుల్ని ఊళ్ళోకి తోలి, మా అందరికీ మంచి భోజనాలు ఏర్పాటుచెయ్! ఈ పాసెంజర్లలో, చచ్చేవాళ్ళు చావగా, మిగిలినవాళ్ళు ఎన్ని పూటలు ఇక్కడ ఉండవలసి వస్తుందో తెలియదు. వాళ్ళకి ఆహారం సరిగా అందే ఏర్పాట్లు చెయ్! ఓకే! ఒక్కసారి ఇలా నాతోరా! ఇటు!" అని పైలట్స్ కేబిన్‌లోకి తీసుకెళ్ళాడు రెడ్డిని.

పైలట్ సవ్యసాచి చిరాకుగా అలుముకుంటూ చూశాడు శతృఘ్న వైపు.

"రేడియోలో మాట్లాడాలి." హెడ్‌ఫోన్స్ అందించాడు సవ్యసాచి, అవి తగిలించుకున్నాడు శతృఘ్న. ఎయిర్‌పోర్టుతో కంటాక్ట్ ఏర్పడింది.

"నా డిమాండ్స్ సంగతి ఏమయింది?"

మెహతా కొంచెం గాభరాగా అన్నాడు. "ఢిల్లీలో అత్యవసర సమావేశం జరుగుతుంది ఈ విషయంగురించే! ఇంకా నాకు ఇన్‌స్ట్రక్షన్స్ ఏమీ రాలేదు."

కసిగా నవ్వాడు శతృఘ్న. "తీరుబడిగా మీటింగ్ పెట్టుకుని చర్యలు జరిపే వ్యవధి మీకు నేనివ్వను. ఇంకోగంట- సరిగ్గా ఇంకొక్క గంటలో నా డిమాండ్స్‌ని ఒప్పుకోకపోతే, ఒక పాసెంజర్స్‌ని చంపేస్తాను, మీకు నమ్మకం కుదరడంకోసం; ఆ తర్వాత ప్రతిగంటకీ ఒకళ్ళని చొప్పున చంపేస్తూ ఉంటాను. అందుకని చప్పున తేల్చుకోమను.

"చెబుతాను."

"మరోవిషయం! ఇక్కడొక సబిన్స్పెక్టరు ఉన్నాడు. చాలా అసమర్థుడను

కుంటాను. ఒకసారి రివర్షనూ, లెఖలేనన్నిసారు ట్రాన్స్‌ఫర్లూ వచ్చాయిట అతనికి ఒక్క ప్రమోషనూ రాలేదుట! అతనేదో హడావిడి చేస్తున్నాడు ఇక్కడ! డర్టీ ట్రిక్స్‌ప్లే చెయ్యొద్దని చెప్పు."

"అతన్ని లైన్లోకి రమ్మను."

"నీకు!" అని హెడ్‌ఫోన్స్ రెడ్డికి అందించాడు శతృఘ్న.

హెడ్‌ఫోన్స్ తగిలించుకుని వింటున్న రెడ్డి ముక్కుపుటాలు కోపంతో పెద్దవయ్యాయి.

"యస్సర్!" అని విసురుగాఅని, లేచి నిలబడ్డాడు.

కన్నుగీటాడు శతృఘ్న.

"ఆఫీసర్! లిమిట్సు దాటకు! గుర్తుంచుకో!" అని హెడ్‌ఫోన్స్ తగిలించుకున్నాడు. "గుర్తుంచుకోండి! సరిగ్గా అరవై నిమిషాల తర్వాత, మొదటి పాసెంజరు శవంగా మారతాడు!"

హఠాత్తుగా ప్రత్యక్షమయిన ఇన్స్పెక్టర్ హైజాకర్స్‌కి అప్తుడు కావడంతో, సమస్యలు సమసిపోతాయేమోఅని ఆశపడ్డ ప్రయాణీకులకు నిరాశే ఎదురయింది.


గడియారంలో సెకెండ్లముల్లు గబ గబ గబ పరిగెడుతూ నిమిషాలని మింగేస్తోంది.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కూర్చుని ఉన్నారు అందరూ.

(ఇంకా ఉంది)

ప్రతిజ్ఞ

పోల్కంపల్లి శాంతాదేవి



"ఏమడోంయ్., సరస్వతి గారూ! ఇవాళ పేపర్లో బి.ఎ. ఫైనల్ రిజల్ట్స్ పడ్డాయిగా? మీ సుధ పాసైందా?" ప్రక్కింటి విజయలక్ష్మి పెరటి గోడదగ్గర నిలబడి అడిగింది.

నూతిలోంచి నీళ్ళుతోడుతున్న సరస్వతి నీళ్ళుతోడడం ఆపి, "పాసవడమేమిటీ, డిస్టింక్షన్‌తో పాసైతేనో! మరి మీ అబ్బాయో? అనడిగింది, గోడదగ్గరికివస్తూ.

"అడక్కండి! పేపరులో నంబరు చూచుకొనే యోగంలేదు మాకు: ఈ కాలం లో చదువుల మీద ఆడపిల్లలకుండే శ్రద్ధ, పట్టుదల మగపిల్లలకి లేకుండా పోతూందండీ! ఈసినిమాల పిచ్చిలో షికార్ల పిచ్చిలో మగపిల్లల బుర్రలు మట్టి కొట్టుకు పోతున్నాయి: ఆవిడ ఓ గాఢమైన నిట్టూర్పు విడిచింది.

"మీసుధని ఇంకా చదివిస్తారా?" ఇంతటితో ఆపేసి పెళ్ళి ప్రయత్నాలేమైనా మొదలెడతారా?"

"చదివించే కొద్దీ ఇంకా ఎక్కువ చదివిన మొగుడిగా తీసుకు రావలసిందేకదా? దీన్ని ఇంకా చదివించాలన్నా దీనికంటే ఎక్కువ చదివినవాడిని మొగుడిగా తీసుకు రావాలన్నా మాతాహతుకు మించిన పని కదండీ! ఇంక చదివించం లెండి; పెళ్ళి ప్రయత్నాలే మొదలెట్టాలి!

"కనీసం ఎం.ఎ. చదివినవాడినో, దానికి సమానంగా చదివినవాడినో తేవాలంటే ఓ పాతిక వేలయినా పట్టుకుతిరగాలి" అవునా?

"ఈ కాలంలో ఎం.ఎ. చదివినవాడు పాతిక వేలలో దొరికితే అదృష్టంగా చెప్పుకోవాలి; అదే బెంగ మాకిప్పుడు! మొన్నటిదాకా పెద్ద దాని పెళ్ళిబాకి తీర్చడంతోనే సరిపోయింది. ఎన్ని కోరికలను సమాధి చేసుకొంటే ఆ అప్పు తీర్చగలిగామో ఆ భగవంతుడికే తెలుసు! మళ్ళీ దీని పెళ్ళికి అప్పు చేయాలంటే గుండె జల్లుమంటూంది. ఈ వరకట్నం అనే ఆచారాన్ని ఎవడు మొదలు పెట్టాడోగాని, మధ్య తరగతి కుటుంబాలు ఎన్నో నేలమట్టం అయిపోతున్నాయి;"

"మీ అర్జున్‌కి పెళ్ళిడే కదా ఇప్పుడు? అతడికి తీసుకొని ఈ మెకిస్తే అంత భారం పడదు లెండి మీ మీద!"

"ఉద్యోగం దొరికే వరకు పెళ్ళిచేసుకోనని పట్టు బట్టాడు! వాడికిప్పట్లో ఉద్యోగం దొరికే ఆశలేనట్టే వాడికొచ్చే కట్నం తీసి సుధకి ఫ్తామన్న ఆశాలేదు: మాతిప్పలు మేంపడాలి"

"నా పెళ్ళి కోసం ఏంతిప్పలు పడొద్దని ఎన్ని సార్లో చెప్పాను కదమ్మా?" ఇంట్లోంచి తారాజువ్వలా వచ్చింది సుధ. కట్నం తీసుకొనే వాడిని నేను చస్తే పెళ్ళాడనని ఎప్పుడో ప్రతిజ్ఞ చేసుకొన్నా: నాపెళ్ళి గురించి మీరేం దిగులు పడొద్దు!"

"దిగులు పడొద్దు అన్నంత మాత్రాన దిగులు పడకుండా, ఉంటారా. సుధా?" నువ్వు ప్రతిజ్ఞ పూనినంత మాత్రాన, నిన్ను కట్నం లేకుండా చేసుకొనే వాడురావద్దూ?" అంది విజయలక్ష్మి.

"వచ్చినప్పుడే అవుతుంది నా పెళ్ళి! నా పెళ్ళి గురించి ఎవరూ దిగులుపడక్కర లేదు!"

"ఊరంతా ఒక దారి, ఉలిపికట్టెదొక దారి అన్నట్టుగా అవుతుంది నీ కథ! నువ్వొక్కదానివి ప్రతిజ్ఞ పూని ఏం సాధించాలని? నువ్వు చూస్తుండగానే నీ తోటి పిల్లల పెళ్ళిళ్లే కాదు, నీ కళ్ళ ముందు పుట్టిన పిల్లల పెళ్ళిళ్ళు కూడా అయిపోతాయి; నువ్వూ నీ ప్రతిజ్ఞా మిగిలిపోతారు! ఇలా ముఖం మీదే అంటున్నానని అనుకోవద్దు నీ ప్రతిజ్ఞ వల్ల జరిగేదేమిటో చెబుతున్నాను!" అంది విజయలక్ష్మి కాలజ్ఞానం చెబుతున్నట్టుగా.

"నేనొక్కదాన్ని ప్రతిజ్ఞ పూనడం కాదు, విజయాంటీ! నా తోటి పిల్లల్ని కూడా ఇదే ప్రతిజ్ఞ తీసుకోమని చెబుతాను. ఓ పది మంది చేత ఈ ప్రమాణం చేయించినా నా చిన్ని జీవితం ధన్యమైనట్టే!"

పది మంది దాకా ఎందుకు? ఒక్కదాని చేత 'కట్నం తీసుకునే వాడిని పెళ్ళాడ'నని ప్రతిజ్ఞ చేయించు! చాలు! అలా ప్రతిజ్ఞ చేయించిన కాగితం ఒకటి తెచ్చి నాకు చూపెట్టు! దీనికి నీకు నెల రోజులు గడువు ఇస్తున్నాను!" ఛాలెంజి చేసింది విజయలక్ష్మి.

రోషంతో ఎరుపెక్కిన ముఖంతో ఆ ఛాలెంజిని స్వీకరించింది సుధ.

० ० ०

సుధకి ప్రాణస్నేహితురాలు వనజ. ఇంటర్ నుండి డిగ్రీ పూర్తి చేసేవరకు సహాధ్యాయిని. ముందు ఆమెతో తన కార్యక్రమం మొదలుపెట్టదలచుకొని, ఆ రోజు వాళ్ళింటికి వెళ్ళింది సుధ.

"రా, రా! నూటికి నూరేళ్ళు ఆయుష నీకు!" సంతోషంగా ఆహ్వానించింది వనజ.

"నీ మాటే అనుకుంటున్నాను! ఇవాళ నీకు కబురు చేయాలని!" అంది స్నేహితురాలి చెయ్యి పట్టుకొని మేడ మీదికి దారి తీస్తూ.

"ఏమిటి విశేషం?" సుధ అడిగింది.

"ఇవాళ నన్ను చూచుకోడానికి పెళ్ళివాళ్ళు వస్తున్నారు. ఇలాంటి వేడుకలప్పుడు చెలికత్తెలుంటే బాగుంటుంది కదాని!"

"దేనికి వరుడిని శల్యపరీక్ష చేసి రిజల్ట్ చెప్పడానికా?"

అవునే పెళ్ళి కూతురి స్థానంలో ఉండి

వరుడిని నిర్భయంగా చూడడం కుదరదు కదా!"

"ఎందుకు చూడకూడదు నిర్భయంగా? అతడు నిర్భయంగా నీ ముక్కు, మూతి, శరీరం మొత్తం కొలతలు తీసుకొన్నప్పుడు నువ్వెందుకు తీసుకోకూడదు?"

"ఛ! మరీ అలా బరితెగించినట్టుగా ఎవరు చూస్తారే? చూశామే అనుకో, ఎంత సిగ్గూ, లజ్జా లేనిది అనుకోరూ?"

"అయితే నీ కళ్ళకు గంతలు కట్టి అతడిని చేసుకోమన్నా చేసుకుంటావా?" విస్మయంగా అడిగింది సుధ

"ఇప్పుడు కళ్ళకి గంతలు లేకపోతే కదా?" వనజ ముఖం మబ్బులు ముసిరినట్టుగా అయింది. "కాలాన్ని బట్టి అనుకొంటూ మనల్ని మన తల్లిదండ్రులు చదివిస్తున్నారే కాని మనకి ఓ వ్యక్తిత్వం, మనకంటూ ఓ ఆలోచన ఎక్కడ రూపుదిద్దుకోనిస్తున్నారు? పెళ్ళి దగ్గరికి వచ్చేసరికి మనకస్సలు స్వతంత్రమివ్వడం లేదు కదా! సంబంధం చూసేది వాళ్ళే మంచి చెడ్డలు విచారించేది వాళ్ళే! వాళ్ళకిహ నచ్చిందా మనం ఏ అభ్యంతరం చెప్పినా సహించరు. లక్ష్యపెట్టరు. మెడలో ఆ మూడుముళ్ళు వేయించి వాడి వెంట పంపిస్తారు. ఇహ స్వర్గమైనా, నరకమైనా అక్కడే. మళ్ళీ ఇక్కడ అడుగుపెట్టడానికి అధికారముండదు కదా? ఎప్పుడైనా వస్తే ఆడపడుచుగా పసుపు కుంకుమలు తీసుకోడానికి రావలసిందే."

'స్వర్గమైనా నరకమైనా అక్కడే!'


ఆ మాట మాత్రం తన అక్క రాధ విషయంలో ఎంత యధార్థమైంది!

రాధ భర్త దగ్గర పడే కష్టాలు గుర్తు వచ్చి సుధ మనస్సంతా ఎలాగో అయిపోయింది వారింట అడుగు పెట్టిన మరునాటి నుండే కష్టాలు ప్రారంభమయ్యాయి రాధకు, ఉదయం లేవగానే టూత్ బ్రష్ మీద పేస్ట్ వేసి అందివ్వటం దగ్గర నుంచి, ఆఫీసు నుండి ఇంటికి వచ్చాక బూట్లు విప్పడం దాకా చేయాలి! ఎక్కడ పొరపాటొచ్చినా నేనూ మనిషినే అని ఎప్పుడైనా గుర్తు తెచ్చుకుని జవాబిచ్చినా కళ్ళెర్రబడిపోయి ముక్కుపుటాలు ఉబ్బిపోయి పూనకం వచ్చినట్టుగా ఊగిపోయి చేతికి అందుబాటులో ఏదుంటే దానితో ఎడా పెడా వేస్తాడు.

'ఆయనతో కాపురం చేయలేను' అంటూ రెండుసార్లు అతడితో చెప్పకుండా పారిపోయి వచ్చేసింది రాధ.

"చేయలేను అంటూ వచ్చేస్తే ఎలాగమ్మా! ఆ తరువాత ఏమిటని ఆలోచించుకోవాలిగదా? ఎప్పటికీ మేం ఉండంకాదా? పాతవాళ్ళం పోయికొత్త వాళ్ళు వస్తారు, వాళ్ళు నిన్నెందుకు ఆదరంగా చూస్తారు? మొండి చట్టాన్ని చూసినట్టుగా చూస్తారు! ముష్టిదాన్ని చూసినట్టుగా చూసినా ఆశ్చర్యం లేదు: అప్పుడు ఆ నరకం కంటే, ఆ అవమానంకంటే ఇప్పుడు భర్త దగ్గర పరిస్థితే ఎంతో మెరుగనిపిస్తుంది! ఇప్పుడిలా వచ్చేసి అప్పుడు వెళ్ళడానికి ఆ దారీ ఉండదు, అతడు మళ్ళీ పెళ్ళి చేసుకొన్నాడంటే; మంచివాడో చెడ్డవాడో మగడి దగ్గరున్న సుఖం పెళ్ళయిన ఆడదానికి ఎక్కడ దొరుకుతుంది?... అయినా మగడిని మార్చుకోడానికి ఆమాత్రం తెలివి తేటలు లేవేమే? ఇవాళున్న దూకుడు ఎల్లకాలం ఉంటుందా? ఎదురింటి సుభద్ర మొగుడు పెళ్ళయిన క్రొత్తలో ఆమెను చావగొట్టేవాడట! ఇప్పుడు చూడు పెళ్ళాం ఎంత చెబితే అంత! ఇప్పుడు కొంచెం ఓర్పు పట్టాలబ్బా!" అని నీతులు బోధించింది తల్లి.

"నీ పెళ్ళికి ముప్పైవేల అప్పయింది! అష్టకష్టాలుపడి అప్పు తీరుస్తున్నాం. అప్పైనా సరే పిల్లను ఓఅయ్యచేతిలో పెట్టామన్న నిశ్చింత. ఆ నిశ్చింత మాకులేకుండా చేస్తావా? ఇంకా పెళ్ళికి నీ చెల్లెలు ఉండనే ఉంది! మళ్ళీనువ్వొచ్చేసి కూర్చుంటే మేం ఎక్కడ చావం? అయినా కూతురు కాపురం వదులుకు వచ్చేసిందంటే ఎంత అప్రదిష్ఠ? చిన్నదానికి సంబంధం వస్తుందా?" ఇలా సాగింది తండ్రి ఉపన్యాసం.



కూతురికే నచ్చచెప్పి భర్తదగ్గరికి పంపిందారుగాని 'ఇదేమిటి? పిల్లనుగొడ్డులా బాదేస్తున్నావట! భార్య అనుకొన్నావా, బానిస అనుకొన్నావా?' అని వెళ్ళి ఒక్కమాట్కా అడగలేదు అల్లుడిని. ఏమడిగితే ఏంకోపం వస్తుందో, ఆ కోపం మళ్ళీ పిల్లమీదే కదా చూపేది అనుకొన్నారు!

పెళ్ళికాక ముందు ఎంతో చలాకీగా ఉండే రాధ పెళ్ళయిన ఈ రెండేళ్ళలో ఉత్సాహం ఊదేసినట్టుగా, వట్టి బెదురుగొడ్డులా తయారైంది.

అదంతా తలచుకొంటూంటే సుధకి కళ్ళలో నీళ్ళొచ్చేశాయి!

"నరకమైనా అక్కడే ఎందుకు పడుండాలో నాకు అర్థంకాదు, వనజా! ఏకారణం చేతైనా భర్తతో కాపురం చేయలేకపోయిన స్త్రీ మరోలా ఎందుకు బ్రతకడానికి ప్రయత్నించకూడదు?"

"ఎందుకంటే అలాంటి స్త్రీతో మన సంస్కృతి సంప్రదాయాలు యుద్ధభేరి మ్రోగిస్తాయి కనుక! భర్తదగ్గర తప్ప నీకెంక్కడా చోటులేదని తరిమి తరిమి కొడతాయి కనుక!"

"అతడితో క్షణం క్షణం నరకమైనా, క్షణం క్షణం చస్తూన్నా అక్కడే ఉండాలని చెప్పే సంస్కృతి ఏమిటి? సంప్రదాయం ఏమిటి? వాటిని నేలంటు సమాధి చేసెయ్యాలి!" సుధ ఆవేశంగా అంది.

"ప్రస్తుతం మన స్థితిలో మార్పురాదుగాని, సాయంతరం వాళ్ళొచ్చేదాకా ఉంటావా? వెళ్ళి మళ్ళీ వస్తావా?"

"ఉంటానో, తరువాత వస్తానో గాని అబ్బాయిని కొంటున్న ధరెంతో చెప్పేనా?"

"కానడమేమిటి నీ మొహం!"

"వరకట్నం ఎంత అని!"

"అతడి వివరాలు చెప్పలేదుకదూ? బి.ఇ. పాసై స్టేట్స్‌కి వెళ్ళబోతున్నాడు. నాలుగు తరాలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి ఉందట. దీన్నిబట్టి చెప్పు ఎంతుంటుందో?"

"సుమారుగా లక్ష అయినా ఉంటుంది! కాని, నాకేం తక్కువని దబ్బిచ్చి మగణ్ణి

కొనుక్కోడం? చదువుంది. సంప్రదాయ ముంది? ఇవిచాలవా ఒక మంచి వరుడిని సంపాదించి పెట్టడానికి?"

"పిచ్చిదానివి! అందరికీ ఇవిలేక వరకట్నాలు గుమ్మరిస్తున్నారంటావా? వరకట్నం అంటూ అలా పడిపోయింది. ఏం చేస్తాం? అందరూ ఇస్తూ మనం ఒక్కరం ఇవ్వక పోతే, అందరి పెళ్ళిళ్ళు అయిపోయి మనం ఒక్కరం మాత్రం పెళ్ళిపెటాకులు లేకుండా మిగిలిపోతాం! అటాంటి జీవితం ఎంతమంది ఆడపిల్లలు కోరుకొంటారో చెప్పు? అందరికీ పెళ్ళికావాలని, చక్కగా కాపురం చేసుకోవాలని కలలుంటాయి! ఎవరు మాత్రం అవివాహితంగా ఉండిపోడానికి ఇష్టపడతారు?"

"ఎంత స్వార్థంగా మాట్లాడుతున్నావు, వనజా?" విస్మయంగా అంది సుధ. "అందరూ ఇచ్చిచేసుకొంటున్నారు, మనమూ ఇచ్చి చేసుకొందాం అనికాదు మనం సమర్థించుకోవలసింది? ఎవరిచ్చి చేసుకొన్నా, నేను ఇచ్చిచేసుకోను! అని ప్రతి ఆడపిల్లా ప్రతిన పూనినప్పుడుగాని, ఈ వరకట్న పిశాచాన్ని పడగొట్టలేం! నీవంతు దెబ్బ ఒకటి వెయ్యి! నావంతు దెబ్బ నేను వేస్తాను! ఇలా ఎవరి దెబ్బ వాళ్ళు వేయగలిగితే ఈ పిశాచం మొదలంటూ కూలదా?"

'ప్రస్తుతం మనమున్న పరిస్థితిలో మనం వేసే దెబ్బ దానికి తగులుతుందో లేదోగాని, ముందు ఆదెబ్బ మన జీవితానికి తగిలి మొదలంటూ నరకబడతాం! అంత త్యాగం నేను చేయలేనుగాని, సాయంత్రం వస్తావా?'

'నేను చస్తేరాను!' సుధ చివ్వునలేచింది. "నేనుఈ క్షణం నుండి వరకట్నంతో జరిగే పెళ్ళిళ్ళను కూడా బహిష్కరిస్తున్నాను. నీ పెళ్ళిచూపులకుకాదు, నీ పెళ్ళికికూడా నేను రాను!" బ్యాగ్ భుజానికి తగిలించుకొని విసకసానడుస్తున్న సుధకు "ఇదేం పిచ్చో దీనికి! చదువులో ఫస్ట్‌క్లాస్‌రాని లౌక్యంలో చాలా వెనుకబడి ఉంది!" అని వనజ గొణుక్కోవడం వినిపించింది.

"రా, సుధా!.... డిస్టింక్షన్‌తో పాసయ్యావు! ఎం.ఏ. చేస్తున్నావా?" అడిగింది రాణి.

"ఎం.ఏ.కి అప్లై చేయాలనే అనుకుంటున్నాను. మరినువ్వు?" అడిగింది సుధ.

"బి.ఏ. ఎగ్జామ్స్ వ్రాసిన మరురోజు నుండి మా వాళ్ళు పెళ్ళి సంబంధాలకోసం తీవ్రంగా గాలించేస్తున్నారు! గోత్రాలు, జాతకాలు అన్నీకలిసిన సంబంధం ఒకటి చిక్కింది? వచ్చేవారంలో పెళ్ళిచూపులు!"

"ఇక చదవవా?"

"ఇంకా చదివి ఏంచేస్తామే? పెళ్లి చేసుకొని వంటింటికీ, పడకటింటికీ పట్టాభిషేకం చేసుకొనే పాటికి ఇంకా చదువెందుకు? ఈ బి.ఏ.నే వేస్ట్ అనుకొంటున్నాను!"

"ఎంత దారుణంగా మాట్లాడుతున్నావు, రాణీ?"

"దారుణం ఏముందే? ఉన్న సంగతి చెబుతున్నాను! ఎంత చదివినా ఆడదానికి వంట చెయ్యక తప్పుతుందా? పిల్లల్ని కనక తప్పుతుందా?"

"వంటచెయ్యి! పిల్లల్ని కను! అది నామోషీ ఏంకాదు! కాని, ఎక్కడ నిన్ను అణిచి వేస్తున్నాడో, ఎక్కడ నిన్ను దోపిడి చేస్తున్నాడో ఎక్కడ నీకు వ్యక్తిత్వం లేకుండా చేస్తున్నాడో అది గుర్తించు! అది గుర్తించాలంటే ఆడదానికి చదువుండాలి! ఆ చదువెందుకంటే- ఎంత మూర్ఖవాదన!"

"గుర్తించిన వాళ్ళంతా ఏంచేస్తున్నారు? మగవాడి పాదాల దగ్గరే పడిఉన్నారుకదా?"

"ఎక్కడో నీలాంటి నీరసపు దద్దమ్మలు తప్ప ఎవరూ పడిఉండడంలేదు! తమ వ్యక్తిత్వం నిలబెట్టుకోడానికి పోరాటం సాగిస్తున్నారు! మగవాడి అజమాయిషీ తిరస్కరించి, స్వతంత్రంగా జీవించడాన్ని ప్రయ

శ్నిస్తున్నారు!"

"ఎందుకొచ్చిన పోరాటం! మగవాడిని బహిష్కరించి జీవితంలో మనం బావుకునేది ఏముంది చేయి చేయికలుపుకొని సాగిపోవడంలో ఉండే ఆనందం, చేతులు పిడికిళ్ళుగా మార్చి ముష్టియుద్ధానికి తయారవడంలో ఉంటుందా? నీకూ నేను సలహా ఇస్తున్నాను! మగవాడితో పేచీకి దిగొద్దు! వికటంగా, విపరీతంగా ఆలోచించి జీవితాన్ని వక్రమార్గం పట్టించకు!"

"నీ సలహాకు థ్యాంక్స్" సుధ కోపంగా అంది 'ఎంత ధరపెట్టి వరుడిని కొనడానికి సిద్ధంగా ఉన్నారు మీవాళ్ళు?'

"రెండు లక్షలు!"

"మగణ్ణి కొనుక్కోడానికి సిగ్గులేదూ?"

"అందరూ చేస్తున్న పని మనం చేస్తున్నప్పుడు సిగ్గెందుకు?"

ఇంకేం మాట్లాడాలనిపించలేదు సుధకు.

° °

"హాయ్, సుధా; రారా! సినిమాకెళ్ళడానికి కంపెనీ లేరే అని చూస్తున్నాను! దేవుడు పంపించినట్టుగా వచ్చావు!" సుధని చూసి మహా సంతోషపడిపోయింది స్వప్న.

"బి. ఎ. అయిపోయిందికదా? చదువా, పెళ్ళా?" అడిగింది సుధ కూర్చుంటూ.

"మా వాళ్ళు సంబంధందొరికితే పెళ్ళి చేయాలని అనుకుంటున్నారు. పెళ్ళికి నా అభ్యంతరం ఏం లేదుకాని చదువు మాత్రం ఆపను పెళ్ళి అయినా, కాకపోయినా ఎం. ఏ. పూర్తి చేసి తీరాలి!"

"వరకట్నం మీద నీ అభిప్రాయం ఏమిటి?

"అది మధ్యతరగతి వాళ్ళను ఇంకా క్రింది వాళ్ళను అడగాల్సిన ప్రశ్న! వరకట్నం మాబోటి లక్షాధికార్లకు ఒక సమస్య కాదు!"

"మీ బోటివాళ్ళకి సమస్య కాకపోయినా అదొక దురాచారమనైనా ఒప్పుకొంటావా?"

"ఇవ్వగలిగిన వాళ్ళకు అది సదాచారమే! లేనివాళ్ళకు దురాచారం కావచ్చు!"

"ఎంతకు బేరమాడుతున్నారు నీకు మగణ్ణి?" కసిగా అడిగింది సుధ.

"లక్షకు తక్కువుండదు!"

"ఉన్నవాళ్ళు కట్నరాక్షసికి తిండి పుష్టి కలిగిస్తూంటే మా బోటి వాళ్ళ పోరాటం ఎంత అర్థరహితమౌతుందో తెలుసా?"

"కట్నం లేకుండా పెళ్ళి చేసుకొమ్మంటావా? మా వాళ్ళకు ఇవ్వగలిగిన స్తోమత ఉన్నప్పుడు నేనెందుకు వట్టి చేతులతో ఈ గడపదాటాలి? నాకు అక్కయ్యలు ముగ్గురు. వాళ్ళు ఈ క్షణంలో వేరు పడినా తలా పది లక్షల ఆస్తికి తక్కువరాదు! మా అక్కయ్య లక్ష కట్నంతో, కానుకలు లాంఛనాలంటూ మరో ఏభైవేలు ఖర్చు పెట్టించి వెళ్ళింది. మరి నేనొక్కదాన్ని ఏం పాపం చేసుకొన్నాను? నేనెందుకు వట్టి చేతులతో వెళ్ళాలి? ఒక సరాయింట కోడలిగా, భార్యగా అడుగుపెట్టి జీవితం స్థిరపరుచుకోడానికి వెడుతూ వట్టి చేతులతో వెడితే ఏం మర్యాదగా ఉంటుంది చెప్పు! మన ఇంటికి వచ్చే చుట్టమే వట్టి చేతులతో రాకూడదా! పండో ఫలమో పట్టుకువస్తాడు! అలాగే ఇదీ! బేరం, కొనడం అమ్మడం అని పేరు పెట్టడం ఎందుకు? సరేగాని, నాతో సినిమాకు వస్తున్నావా లేదా? టిక్కెట్లు నేనే తీసుకొంటాలే!"

"నేనెప్పుడూ ఊహించనైనా ఊహించని సినిమా చూశాను ఇక్కడ! వేరే సినిమా చూసే ఆసక్తి చచ్చిపోయింది. వస్తాను!" అని విసురుగా లేచింది సుధ, "నీ పెళ్ళి కుదిరితే నీ పెళ్ళి శుభలేఖ నాకు పంపక్కర లేదు! ఎందుకంటే, కట్నాలకు అమ్ముడుపోయే, కొనే పెళ్ళిళ్ళను నేను బహిష్కరించాను కనుక!" సుధ చరచరా బయటికి



వచ్చింది.

° ° °

"వరకట్నం పేరు వింటే నాకూ నీలాగే కసిపుడుతుంది! ఆవేశం రేగుతుంది, వరకట్నం ఇచ్చి చస్తే చేసుకోకూడదనుకొంటాను! కాని, కట్నం ఇవ్వకపోతే మనల్ని పెళ్ళెవరు చేసుకొంటారు చెప్పు?" అంది జ్యోతి. సుధతో పాటు ఇంటర్ వరకూ చదువుకొంది జ్యోతి,

"పెళ్ళి కాకపోతే చస్తామా?" సుధ చురుగ్గా అడిగింది.

"చావం! కాని బ్రతికిచస్తూ ఉంటాం! ఎందుకంటే వయసొచ్చాక ఒంటరిగా గడపడమనేది సృష్టి విరుద్ధం! సృష్టికి విరుద్ధంగా నడిచినప్పుడు మనం ఎన్నో అగ్నిపరీక్షలకు లోనవ్వాల్సి ఉంటుంది. ఆశలనూ ఆనందాలనూ త్యజించి 'చివరి వరకూ పోరాటం సాగించామే అనుకో! మనకేం మిగులుతుంది? వృద్ధాప్యం! ఒంటరి వృద్ధాప్యం! అది ఎంత నరకమో నీకు తెలియదు. నువ్వు వేడిలో ఊహించనైనా ఊహించలేవు! కాని, నేను అన్నీ ఆలోచిస్తుంటాను! చదువు మానేసి ఇంట్లో కూర్చొన్న ఈ మూడేళ్ళలో నాకొచ్చే ఆలోచనలన్నీ ఇవే! అందుకే నేను నీలా 'వరకట్నం తీసుకొనేవాడిని పెళ్ళిచేసుకోను' అని ప్రతిజ్ఞ చేయలేకపోయాను!" అంది జ్యోతి.

ప్రతిజ్ఞ చేసినంతమాత్రాన మనకు పెళ్ళే కాదని ఎందుకు నిరాశపడాలి? కట్నం తీసుకోకూడదన్న ఆదర్శయువకులు తటస్థపడరా?"

"అమ్మో! కులాంతరమో, మతాంతరమో అయితే తప్ప అలాంటి ఛాన్స్ తగలదు! ముందు మనం ప్రేమ అనే గోతిలో పడాలి! ఆ గోతిలోంచి బయట పడడానికి వాడు నమ్మక ద్రోహం చేయకుండా చేతినందివ్వాలి! అదృష్టవశాత్తూ అందించాడనుకో అవతలికి వెళ్ళాక మన పెద్దల సహకారం ఉండదు కనుక మన పెద్దలతో పూర్తిగా కనెక్షన్సు తెగిపోతాయి! మన అదృష్ట దురదృష్టాలు అన్నీ వాడి చేతిలోనే! ఏమైనా విరుద్ధం జరిగిందా మనం ఒంటరిగా పోరాడాలి! పెద్దల సానుభూతి వుండదు! సమాజం సానుభూతి ఉండదు! పైగా ఈ పెళ్ళి ఎందుకు చేసుకొన్నానా అని పశ్చాత్తాపపడేందుకు సర్వ విధాలా ప్రయత్నిస్తూ ఉంటారు! ఎందుకొచ్చిన గొడవ! చక్కగా వాళ్ళు తెచ్చిన సంబంధం చేసుకొని వెళ్ళిపోక! ఏం జరిగినా వాళ్ళదే బాధ్యత కదా?"

"ఇలా ఎవరికి వాళ్ళతమ స్వార్థాన్ని

చూచుకొని వరకట్న పిశాచానికి ఊపునూ హుషారునూ ఇస్తూంటే అదింకా వికటాట్ట హాసం చేస్తూ ఎన్ని మధ్య తరగతి కుటుంబాలను కూలుస్తుందో తెలుసా? నేను మాత్రం చివరికి వృద్ధ కన్యగా మిగిలిపోయినా సరే! వరకట్నంతో జరిగే పెళ్ళిని చేసుకోను! ఇప్పటి నుండి నా జీవిత లక్ష్యం ఏమిటో తెలుసా? నాలాంటి ఆదర్శాలుగల యువతులను సమీకరించి, ఒక ఉద్యమంగా రూపు దాల్చి ఈ వరకట్న పిశాచాన్ని నేలంటూ కూల్చడానికి పోరాటం సాగిస్తాను."

ం ం ం

సుధ ఆలోచనలు, ఆదర్శాలు వింటున్న క్రొద్దీ వెటకారం చేసి ఎత్తి పొడవడం మొదలు పెట్టారు ఇంట్లోనూ బయటా.

"నువ్వేం అపురూపమైన రంభవని, ఐ. ఎ. ఎస్; ఆఫీసరువని, లేదా డాక్టరువని నిన్ను కట్నం లేకుండా చేసుకొంటానని వస్తాడే? కట్నం ఇచ్చేది మేం! కష్టాలు పడేదిమేం! ఒకింటికి వెళ్ళిపోయే దానికి నీకెందుకు బాధ? ఆడపిల్లల్ని కన్న తరువాత కన్నవాళ్ళు వాళ్ళ పెళ్ళి పేరంటానికి కష్టార్జితమంతా ధారబోయడం దేశమంతా ఉంది! మేం ఒక్కరమే ఈ బాధ పడటంలేదు!" అంది తల్లి.

సుధ ప్రతిజ్ఞ గురించి విన్నవాళ్ళంతా ఇదే అభిప్రాయం వ్యక్తపరిచారు.

కన్నవాళ్ళకి, సమాజరీతికి ఎదురు తిరిగి నడవాలనుకొన్నప్పుడు ఆర్థికంగా ఎవరి మీద ఆధారపడకూడదని గ్రహించి, సుధ ఎం. ఎ. చదివే ప్రయత్నం మానేసి ఉద్యోగ ప్రయత్నంలో పడింది.

ం ం ం

ఆ రోజు సుధ ఒక ప్రైవేట్ కంపెనీ ఇంటర్వ్యూకి వెళ్ళి అప్పుడే వచ్చింది ఇంటికి.

తల్లి సంతోషంగా ఎదురొచ్చింది. "నీ ప్రతిజ్ఞ విని మేం అంతా అయ్యేదా, పొయ్యేదా అని నవ్వాం! కాని ఇప్పుడు నీ ప్రతిజ్ఞే చెల్లుతూంది! నీ సంకల్పబలం అలా ఉందన్నమాట

"సంగతేమిటమ్మా?"

"విజయలక్ష్మి ఆంటీ అక్క కొడుకు నిన్ను వాళ్ళింట్లో అప్పుడప్పుడూ చూసేవాడట! నీ ప్రతిజ్ఞ గురించి విజయలక్ష్మి ఆంటీ చెప్పగా విన్నాడట! కట్న కానుకలు లేకుండా నిన్ను పెళ్ళాడతానని విజయలక్ష్మి ఆంటీ ద్వారా కబురు పంపాడు. అయితే, ఉద్యోగం తప్పనిసరిగా చేయాలని కండిషన్ పెట్టాడట."

"ఇంకేం? కట్నం ఒకేసారిగా తీసుకోకుండా నెలనెలకి వెయ్యి పన్నెండు వందలు చొప్పున ఇన్‌స్టాల్‌మెంట్‌గా తీసుకొంటాడన్నమాట!"

"అతడి మాటకు పెడర్థం తీయడం దేనికి? నువ్వెలాగూ ఉద్యోగం చేయాలనుకొంటున్న దానివేగా? వేడినీళ్ళకు చన్నీళ్ళని ఎంతమంది గృహిణులు ఉద్యోగాలు చేయడం లేదు? కట్నం లేకుండా నిన్ను పెళ్ళి చేసుకొంటున్నప్పుడు వాళ్ళ తలిదండ్రులకు కోపం రాకుండా, ఇదిగో! ఉద్యోగంచేసే కోడల్ని తెచ్చాను! అని చెప్పుకోడానికైనా ఉంటుందిగా అతడికి?"

"నా ఇష్టముంటే చేస్తాను, లేకుంటేలేదు కండిషన్ ఎందుకు పెట్టాలి? కండిషన్ ఎందుకు పెడుతున్నాడో తెలుసా? నా జీవితంమీద పూర్తిగా హక్కులు పొందడానికి: నా జీవితంమీద నాకే హక్కు లేకుండా చేయడానికి?"

"అయితే ఇప్పుడేమంటావు? చేసుకోనంటావా?" ఒళ్ళు మండినట్టుగా అడిగింది తల్లి.

"ఆ కండిషన్ పెడితే చేసుకోను!" ఖచ్చితంగా చెప్పేసింది సుధ.

కట్నం కోసం పెద్దగా ప్రయాస పడ



కుండా, కూతురి పెళ్ళి పోతుందన్న సంతోషం మిగలకుండా చేసిన కూతురిపై దొంతువాకా కోపం వచ్చింది సరస్వతికి:

"ఏమంది సుధ?" అని విజయలక్ష్మి అడిగినప్పుడు సరస్వతి చిరచిరలాడుతూ, "దాని పెళ్ళి సంగతి నా దగ్గరెత్తకండి: ఏమైనా తగలడనీ అది:" అంది.

చేసుకోనందా! నేనప్పుడే అనుకున్నాను. అన్నాను కూడా మా ఆనంద్‌తో! మగ పిల్లాడి వాళ్ళం: మనకై మనం అడిగితే లోకువరా, అదీ కట్నం తీసుకోకుండా చేసుకొంటానంటే మరీ లోకువరా అని: కట్నం అక్కర లేదంటే, 'ఏం లోపముందో? ఎవరూ పిల్లనివ్వడం లేదేమో!' అనంటారని అప్పుడే అన్నాను!" విజయలక్ష్మి జేవురించిన ముఖంతో అంది.

"అదేం కాదండి, విజయలక్ష్మిగారూ! ఉద్యోగం చేయాలన్న కండిషన్ దానికి నచ్చలేదట! ఉద్యోగం చెయ్యడం, చెయ్యక పోవడం తనిష్టమట!"

"ఇప్పుడంటే ఇప్పుడు ఉద్యోగం చేయాలన్న పట్టుదలతో కాళ్ళరిగేలా తిరుగుతూందిగా? వాడు ఉద్యోగం చేయాలని కండిషన్ పెడితే ఇప్పుడు క్రొత్తగా వచ్చే కష్టమేమిటి?"

"అదేమో నాకు తెలియదు, తల్లీ!"

"ఇలాంటి విపరీతపు బుద్ధి పిల్లను పెళ్ళి చేసుకొని వాడేం సుఖపడతాడు? మళ్ళీ ఈ పెళ్ళి సంగతి నా దగ్గరెత్తొద్దని చెబుతాను వాడికి!"

"దాని అదృష్టం ఎలా ఉందో ఎవరికి తెలుసు? ఎదురొచ్చిన అదృష్టాన్ని కాలదన్నుకొంది ఏం చేస్తాను? దాని ఖర్మ!"

ఆ విషయం అక్కడితో ముగిసిపోయి నట్టే అనుకొన్నారు గాని, ఆనంద్ అంతటితో వదిలి పెట్టలేదు, "ఒకసారి నేను సుధతో మాట్లాడతాను! తన అభిప్రాయం సూటిగా తెలుసుకొంటాను! సుధని పిలువు, పెద్దమ్మా" అన్నాడు.

"నీకెంత సిగ్గులేదురా, నాయనా! అడిగి అడిగి చేసుకోవల్సిన ఖర్మేమిటి? మగ పిల్లాడివి! పాతిక ముప్పైవేలు కట్నం ఇచ్చి పిల్లనిస్తానని నీ కోసం తిరుగుతూంటే, ఈ చండిక కోసం నువ్వు తిరగడం ఏమిటి?" బుగ్గలు నొక్కుకొంది విజయలక్ష్మి.

"ఎంతసేపు ఆడపిల్లవాళ్ళే మగపిల్లవాడి వెంట తిరగాలి! మగపిల్లవాడు తిరగడం నామోషి! మీ ఆడవాళ్ళే ఆడవాళ్ళని ఎందుకు చిన్నబుచ్చుకొంటారో తెలియదు!" అన్నాడు ఆనందరావు, పెద్దమ్మకి ఓపురక తగిలిస్తూ." ఆడపిల్ల నాకు నచ్చినపుడు ఒకటికి రెండుసార్లు అడిగితే తప్పేముంది?'

"అయితే, నీ ఇష్టం నాయనా: మధ్యన నేనెందుకు? నువ్వే వాళ్ళింటికి వెళ్ళి సూటిగా అడుక్కో: ఒప్పుకోకపోతే ఆ పిల్లకాళ్ళు పట్టుకో!"

బస్‌స్టాప్‌లో నిలబడి బస్ కోసం చూస్తుంది సుధ.

"సుధగారూ!"

సుధ తలత్రిప్పి చూసింద! ఆనందరావు

"ఎక్కడికో వెడుతున్నారు?"

"మా ఫ్రెండ్ ఇంటికి వెడుతున్నాను!"

"ఇప్పుడు అర్జంటుగా వెళ్ళాలా? తొందరేం లేకపోతే అలా పార్కుదాకా నడిచి పదినిముషాలు మాట్లాడుకొందాం!" రిక్వెస్టు చేస్తున్నట్టుగా అన్నాడు ఆనంద్.

"నిన్నటి తన జవాబుకు మామూలు మగవాడైతే తనకేసి జన్మలో తిరిగి చూసేవాడుకాదు! అలా చేయలేదంటే ఈయన ఓ మెట్టుపైకి ఎదిగి ఉండాలి! సరే, చూద్దాం! ఏపాటి ఎదిగాడో!" అనుకొని, "సరే, పదండి!" అంది సుధ.

పది నిముషాల తరవాత ఒకపార్కులో కూర్చున్నారు ఇద్దరు.

అతడు కంఠం సవరించుకొని, నెమ్మదియైన స్వరంతో మొదలు పెట్టాడు: "కట్నం తీసుకునేవాడిని పెళ్ళి చేసుకోకూడదన్న మీ ఆదర్శం నాకు నచ్చింది! మీరు కూడా నచ్చారనుకోండి: నచ్చబట్టే గా అంతట నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటానని కబురు చేశాము! ఉద్యోగం చెయ్యాలని కండిషన్ ఎందుకు పెట్టానంటే కట్నం తీసుకోకుండా నేను పెళ్ళి చేసుకొంటున్నందుకు మావాళ్ళు మనమీద దాడి చేయకుండా ఉండేందుకు, 'ఇదిగో, సంపాదించే కోడల్నే తెచ్చానుగా?' అని చెప్పేందుకు: అంతేగాని, మీచేత ఉద్యోగం చేయించి నేను వేరే మేడ కట్టుకుందుకుకాదు."

మీ తరపున మీ కండిషన్ సమర్ధనీయమే కావచ్చు: కాని నా మట్టుకు నా వ్యక్తిత్వాన్ని తాకట్టు పెట్టినట్టుగా అనిపిస్తూంది. కట్నం లేనందుకు పరిహారంగా ఇవాళ ఉద్యోగం చేయమంటారు! రేపు ఇంకేదైనా చెయ్యమంటారు; రేపు కోపం తెచ్చుకొని నాలుగు తిట్లో రెండు కొట్లో కట్నం తీసుకురానందుకు ఇవి పడకూడదా అని కూడా అనొచ్చు."

"బాబోయ్! ఎంత దారుణంగా ఆలోచిస్తారు మీరు." ఆనంద్ గాభరాగా అన్నాడు," సరే! మీరు ఉద్యోగం చెయ్యక పోయినా నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను! ఇప్పుడైనా మన పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా, సుధాదేవిగారూ?"

"కట్నం లేకున్నా, మీరు కోరినట్టుగా ఉద్యోగం చేయకున్నా నా మీద ఈ ఇంట రెస్ట్ ఏమిటో?" ఓరగా చూసింది సుధ. అతడికేసి.

"కట్నం తీసుకోనేవాడిని పెళ్ళాడనని ప్రతిజ్ఞ పట్టే ఆదర్శ యువతులేకాదు, కట్నా

నికి అమ్ముడుపోని ఆదర్శ యువకులు కూడా ఈ సమాజంలో ఉన్నారని చెప్ప డానికి! కేవలం పైపై మెరుగులు చూసికాదు వ్యక్తిత్వాన్ని చూసి ఆకర్షింప బడేవాళ్ళు కూడా ఉన్నారని చెప్పడానికి!" ఆనంద్ కళ్ళలో అనురాగపు తళుకులీనగా చిలిపిగా అన్నాడు.

"ఇప్పుడు నాకెంతో ధైర్యం వచ్చిం దండీ! నేను కట్నం తీసుకొనేవాడిని పెళ్ళా డనని ప్రతిజ్ఞ పట్టినప్పుడు నేను వృద్ధ కన్యగా మిగిలి పోతానని అందరూ హెచ్చ రించారు. అయినాసరే, అదే ప్రతిజ్ఞకు కట్టు బడి ఉండాలను కొన్నాను. వృద్ధ కన్యలుగా మిగిలి పోవలసి వస్తుందేమోనని వెనుకడుగు వేసే యువతులకు మిమ్మల్ని చూపి, 'ఇదుగో మన ప్రతిజ్ఞ నెరవేర్చుకోడానికి ఆదర్శ యువకులకు మరీ అంతకరువేం రాలేదు' అని చెబుతాను! నా ప్రచారాన్ని ఇంకా ఉధృతం చేస్తాను! నాలా ఓ వందమందిని తయారుచేసి, ఆ వందమందీ ఒక్కొక్కరు వంద మంది చొప్పున నాలా తయారు చేస్తూపోతే వరకట్న పిశాచం అంతమై పోదా?"

"తప్పకుండా అంతమై పోతుంది, సుధా కాని ఏ మార్పు ఈ సమాజంలో వస్తే బాగుంటుంది అనుకుంటామో, ఆ మార్పు ముందు మన జీవితాలలో, మన ఇంటిలో. ప్రవేశ పెట్టాలి! 'ఈ వరకట్న పిశాచం ఎప్పుడు అంతమై పోతుందో! దీనివల్ల కొంపలు కూలి పోతున్నాయి! అంటూ శాప నార్థాలు పెట్టే ఒక ఆడపిల్ల తల్లి, తమ ఒక కొడుకు తల్లి అని గుర్తుకురాగానే కోడలు కుప్పలు తెస్తే బాగుంటుందని కలలు కంటుంది! 'మేం ఇవ్వడం లేదా? మేం తీసుకొంటే తప్పేమి'టని 'సమర్థించు కొంటుంది పైగా! కాని, 'నేనివ్వను! నేను తీసుకోను!' అని చెప్పేతల్లి అరుదు. తండ్రి అరుదు.

"కట్నం తీసుకొనే వాడిని పెళ్ళాడనని చెప్పే యువతులను తయారు చేయడం ఒక్కటే కాదు! 'నేనివ్వను! నేను తీసుకోను అనే తలిదండ్రులను కూడా మనం తయారు చేయాలి, ఈ రోజునుండి నీ జీవిత భాగ స్వామిని అనడంతో పాటు నీ ఉద్యమంలో భాగస్వామిని కూడా అవుతాను!"

సుధకి ఆనంద్ ఎంతో ఎదిగిపోయిన వాడుగా కనిపిస్తూంటే, అప్పుడే చిగు రిస్తున్న అనురాగంతో అతడిని అభిషేకి స్తున్నట్లుగా చూస్తూ, తృప్తి, ఆనందం నిండిన కంఠంతో, "ఇంత గొప్పవారు... నన్ను వెదుకుతూ వచ్చి నా చేతికి మీ చేతి నందించి నాతో సాగివస్తున్నారంటే, అదృష్టం ఎంత చిత్రంగా మనిషిని వరి స్తుందాని విస్మయం కలుగుతూంది నాకు. అంది. "ఈ సందర్భంగా మిమ్మల్ని మరో కోరిక కూడా కోరదలుచు కొన్నానండీ!"


"ఏమిటది?"

సుధ రాధ గురించి చెప్పి, "ఆ దుర్మా ర్గుడు దాన్ని తన రాక్షసపు పాదాలక్రింద అణచి పెట్టి కాళ్ళ సందున ఇరికించుకొన్న కోడిపిల్లను డేగ కొద్దికొద్దిగా పీక్కు తింటు న్నట్టుగా పీక్కు తింటున్నాడు. చివరికి ఓ నాడు దాని ప్రాణాన్ని హరించినా ఆశ్చర్యం లేదు. దాన్ని ఎలాగైనా రక్షించుకోవాలి. అందుకు మీ సహాయం కావాలి నాకు!" అంది ప్రార్థనగా.

"ముందు ఆమెకు భర్త అనేవాడు లేకున్నా బ్రతికే ధైర్యం నూరి పోయాలి మనం. తరువాత ఆమె స్వతంత్రంగా తన బ్రతుకు తాను బ్రతికేట్టుగా చేయాలి! ఈ ప్రయత్నంలో నాపూర్తి సహకారం ఉంటుంది నీకు సుధా."

"సహృదయుడైన భర్త సరసన ఉంటే ఆడది ఎన్ని పనులైనా చేయగలదని నిరూ పిస్తానండీ!" సుధ ఉత్సాహంగా అంది. ●





చిరునామా: ______

ఆధారాలు

అడ్డము:

1. తాళిరేఖ. 6. బదలా; పగ తీర్చుకొనడం ఒక్కొక్కటీ పత్రగా ఉంటుందా. 7. భోగంమేళం. చప్పుడు ఇది మోజుజాణీ. 8. రాసక్రీడల ఆవిష్కరణోత్సవం జరిగిన ఏటిగట్టు. 11. నౌకాభంగం తాగోరు రెక్కు పెనిగింపు. 14. రంగులు వేసేవాడు. 15 దురారంభంగల పెద్ద పర్యవసానం! 16. చేసిన పూజాఫలితము. సో; తికమక లంపటము కలయిక.

నిలువు:

2. రాక్షసులు. 3. రమణినుండి మనోహరమైనది. 4. ఉన్నా లేకపోయినా అధికమూ; గమనమూ పట్టించుకునే దిక్కు. 5. ప్రాకారంలో మొదలయ్యే మొదళ్ళు, రంభ దర్శనమిస్తుంది. 9. స్టేజి; 10. వాదులు, ప్రతివాదులు గుప్పించే నిందలు కాబోలు. 12. ఆమనిలో జల్లుకునేది. 13. పాకేది; పాము.

ఆరుద్ర గళ్ళనుడికట్టు 20 విజేతలు

1. డా. కె. వి. నరసింహారావు, భోపాల్.

2. దయానిధి పాత్రో, విశాఖపట్నం—

1 నా	టు	2 క		3 గ్రా	మ్య	4 వ	ని	5 త
ట్య		న		మ		ల		థ్య
6 క	న	క	పు	సిం	హా	స	న	ము
లా		లిం		హం		సా		
7 పి	తృ	గే	హం		8 ధూ	మ్రా	క్ష	9 ము
		శ్వ		10 అ		[illegible]		వ్య
11 చ	ళ్ళ	ర	ము	ల్లా	ర	ప	ను	టు
త్రి		రా		సా		తు		జా
12 కే	రు	వ్రు	ప	ని		13 టి	ము	జా

నిబంధనలు

1. ప్రతి నెలా పూరించిన గళ్ళ నుడికట్టు మా కార్యాలయానికి 20వ తేదీకి చేరాలి.
2. సంచికలో గడినే ఫాడాలి విడికాయితాంపై గళ్ళగీసి పంపరాదు.
3. గళ్ళ నుడిపై మీ చిరునామా రాయడం మరవకండి.
4. నుడికట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళ నుడికట్టు 11" అని విధిగా రాయాలి.

మన్నెం శారద

కాకినాడ పోర్టులో గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కేక గాని శివప్రసాద్ మనసు స్థిమిత పడలేదు.

ఎప్పటి కప్పుడు పెళ్ళింట్లో ఏ ఆడపిల్లల గుంపు తనమీదపడి ప్రశ్నలతో చిత్రవధ చేస్తారోనని అతను క్షణక్షణం హడలిపోతూనే వున్నాడు.

అతనికిప్పుడు ప్రాణం కాస్త హాయి అనిపించింది.

తల్లిని ఆమెకు రిజర్వు చేయబడిన ఆడవాళ్ళ కూపేలోని సీట్లో కూర్చోబెట్టి తను బయట తనకు ఎలాట్ చేయబడిన బెర్త్ చూసుకుని కూర్చున్నాడు.

రైలు కాకినాడ స్టేషన్లో ఆగింది.

ఇంచుమించు శివప్రసాద్ వయసున్న ఒక యువకుడు తన లగేజ్ పక్కన పెట్టి శివప్రసాద్ వైపు చూస్తూ "మీకు రిజర్వేషన్ వుందా?" అంటూ నెమ్మదిగా అడిగేడు.

శివప్రసాద్ 'వుంది' అన్నట్లు తల వూపేడు.

"కెన్ అయ్ హెల్ప్‌యూ ఇన్ ఫైండింగ్ యువర్ బెర్త్?" అతనెంత మృదువుగా అడిగినా "ఈ బెర్త్ నాది. మర్యాదగా లే!" అన్నట్లుగా ఫీలయ్యేడు. శివప్రసాద్.

ఆ యువకుడి వైపు తెల్లబోయినట్లుగా చూసి "నేను రిజర్వేషన్ ఛార్ట్ చూసే కూర్చున్నాను. నెంబర్ సెవంటీన్ నాకు ఎలాట్ చేయబడింది!" అన్నాడు.

"మీరు చార్ట్ సరిగ్గా చూసేరా?" అవతలవ్యక్తి అదోలా నవ్వుతూ అడిగేడు.

శివప్రసాద్‌కి కోపం వచ్చింది.

"అదే ప్రశ్న నేను మిమ్మల్ని అడగొచ్చుగా!" అన్నాడు.

శివప్రసాద్‌కి కోపం వచ్చిన సంగతి అవతలివ్యక్తి గ్రహించి "సారీ, మీ కభ్యంతరం లేకపోతే మనిద్దరం కలిసి మరోసారి చూద్దాం పదండి!" అన్నాడు.

శివప్రసాద్ అయిష్టంగానే లేచాడు.

చార్ట్ దగ్గర జనం చీమల పుట్టలా వున్నారు. గార్డు మరోప్రక్క విజిల్ వూదేడు. అక్కడ రైలెంతో సేపు ఆగదు.

నెవర్ మీటే స్ట్రేంజర్

"ఇక ఇక్కడ లాభం లేదు. సామర్లకోటలో చూద్దాం లెండి!" అన్నాడవతల వ్యక్తి.

ఇద్దరూ లోపలి కొచ్చేరు.

"కూర్చోండి!" అంటూ శివప్రసాద్ ప్రక్కకి జరిగేడు.

థాంక్స్ చెబుతూ అతను శివప్రసాద్ ప్రక్కనే కూర్చున్నాడు.

అతను వెంటనే బ్రీఫ్‌కేస్ తెరచి ఏదో నవల చదువుతూ కూర్చున్నాడు.

శివప్రసాద్‌కి దేని మీదా ఏకాగ్రత కుదరడం లేదు.

కలంలో అలేఖ్య మాటలు, ఆమె రూపం పదే పదే గుర్తొచ్చి అతని మతి



"ఈ సారి కూడ నిజం చెప్పలేక పోయాడు! ఎందుకంత బలహీనంగా తయారవుతున్నాడు తను!" అనుకున్నాడు మనసులో బాధగా.

ఏది యేమైనా అలేఖ్య యింటికి 'టీ' కి వెళ్ళకుండా తప్పించుకుని పెద్దగండం నుండి బయట పడ్డాడు.

ఆమె ఆహ్వానాన్ని అంగీకరించి వెళ్తే మరి కాస్సేపు ఆమె సన్నిధిలో గడిపే భాగ్యం దొరుకుతుందని ఆశవున్నా.... సీమ టపాకాయల్లాంటి ఆమె సేహితురాళ్ళు అతనిపై ప్రశ్నల వర్షం కురిపించి అసలు రంగు బయటపెట్టే ప్రమాదముందని గ్రహించేడు శివప్రసాద్. అందుకే పని వున్నట్లు అర్జెంటుగా కాకినాడ పరిగెత్తుకొచ్చేడు.

"మీరెక్కడి దాక?" అవతలి వ్యక్తి ప్రశ్నకి శివప్రసాద్ ఉలిక్కిపడి ఈ లోకంలో కొచ్చి 'హైద్రాబాదు' అన్నాడు.

అతను తల పంకించి "ఏం చేస్తుంటారక్కడ?" అని తిరిగి అడిగేడు.

శివప్రసాద్ చెప్పాడు.

"మీపేరు తెలుసుకోవచ్చా?"

"శివప్రసాద్"

అవతలి వ్యక్తి వులిక్కి పడ్డట్టు చూసి "ఇంటిపేరు?" అన్నాడు.

శివప్రసాద్‌కి అతని ప్రశ్నలు చిరాకు తెప్పిస్తున్నాయి. "తన యింటిపేరుతో అతనికేం పని" అనుకుంటూనే చెప్పేడు 'వనస్థలి' అంటూ.

అంతటితో ఆగలేదు అవతలి వ్యక్తి.

"అంటే....మీరు ఇంగ్లీషులో ఏ లెటర్‌లో మీ సర్‌నేమ్ వ్రాసుకుంటారు?" అన్నాడు ఎంతో ఆసక్తిగా.

శివప్రసాద్‌లో ఓపిక నశించి పోతోంది.

ఈ పట్టువదలని విక్రమార్కుడు తన పక్కనే తగలబడినందుకు మనసు లోనే తిట్టుకుంటూ "డబ్ల్యూ" అంటూ చెప్పేడు.

"అదేం? 'వి' తో వ్రాయొచ్చుగా!"

"నాకు తెలియదు. మా మామయ్య అలా వ్రాయించేడు. అంతే!" అన్నాడు శివప్రసాద్ తనలో రగులుతోన్న కోపాన్ని, చిరాకుని బయటపడనివ్వకుండా.

"బాగుంది!" అంటూ నవ్వేడతను తిరిగి నవలచదువుకోడంలో మునిగిపోతూ.

అంతటితో తననివదలి పెట్టినందుకు శివప్రసాద్ తేలిగ్గా గాలిపీల్చుకున్నాడు.

మరో అయిదు నిముషాల్లో సామర్లకోట వచ్చింది.

రైలు ఆగగానే "ఛార్ట్ చూద్దామా?" అని అడిగేడు శివప్రసాద్.

"ఆ అవసరం లేదు లెండి!" అన్నాడవతలి వ్యక్తి చిరునవ్వుతో.

"ఎందుకని?" శివప్రసాద్ ఆశ్చర్యంగా అడిగేడు.

"ఎందుకంటే ఏం చెబుతాం! అదంతా రైల్వే డిపార్టుమెంటువారి మహిమ. ఈ బెర్త్ మన యిద్దరికీ కలిపి రిజర్వ్ చేసేరు!" అన్నాడతను నవ్వుతూ.

"అదెలా?"

"అదెలా అంటే అది రైల్వేవారి గొప్పతనం. మన యిద్దరిపేర్లూ ఒకటి కావడం వల్ల వాళ్ళు మనిద్దర్నీ కలిసి ఐకమత్యంగా హైద్రాబాదు దాక ప్రయాణం చెయ్యమని ఇలా ఒకే బెర్త్ ఎలాట్ చేసేరు!"

"మీ పేరు?"

"మీ పేరే?"

"బాగుంది! కాని సర్‌నేమ్స్ చూడొచ్చుగా!"

"మన అదృష్టం కొద్దీ అవీ కలిసిపోయేయి! మా యింటిపేరు 'వంగపాటి' మీలాగే 'డబ్ల్యూ'తో మొదలవుతుంది." నవ్వుతూ చెప్పేడతను.

"చాలా తమాషాగా వుంది కదూ!" అన్నాడు శివప్రసాద్ ఆశ్చర్యంగా.

"నాక్కూడ!" అన్నాడతను.

"కండక్టర్ రాగానే అడుగుదాం" అన్నాడు శివప్రసాద్.

"మీరలాంటి ఆశలేం పెట్టుకోకండి! ఇది పెళ్ళిళ్ళ సీజను రైలు చాల రష్‌గా వుంది. అతను హైద్రాబాదుదాక కనిపించడని గారంటీ యిస్తున్నాను. మనం హైద్రాబాదు చేరేలోపున మరో అరడజనుమంది శివప్రసాద్‌లు ఈ బెర్త్ కోసం రాకపోతే అదే పదివేలు!" అంటూ నవ్వేడతను.

"మీరు చాల తమషాగా మాట్లాడుతారు!" అంటూ నవ్వేడు శివప్రసాద్.

"మన దేశంలో నిత్యం జరిగే అవకతవకల్ని హాస్యంగా తీసుకోకపోతే బి.పి పెరిగిపోయి జబ్బుల పాలవుతాం! అందుకే అన్నీ తేలిగ్గా తీసుకోవడం అలవాటు చేసుకుంటున్నాను" అన్నాడతను చమత్కారంగా.

"రాత్రంతా.... మనమిలా జాగారం చేయాల్సిందేనా?" అన్నాడు శివప్రసాద్ కాస్త దిగులుగా.

అతను నవ్వి "మీరు భయపడకండి. నాకు ట్రెయిన్లో సరిగ్గా నిద్రపట్టదు. కాస్త రిలాక్స్ కావడానికే నేను బెర్త్ రిజర్వ్ చేయించుకుంటాను. మీరు పడుకోండి. నేను ఇలా చివరగా కూర్చుంటాను." అన్నాడు.

"ఫర్వాలేదు. నేనూ నిద్రపోకుండా వుండగలను!" అన్నాడు శివప్రసాద్ మొగమాటంగా.

ట్రెయిన్ రాజమండ్రి ప్లాట్‌ఫారమ్మీద ఆగింది.

శివప్రసాద్ తల్లికేమైనా కావాలేమో కనుక్కోవాలని ఆమె దగ్గరకెళ్ళేడు.

అనసూయమ్మ ఆకలిలేదని చెప్పినా కనీసం అరటిపళ్ళయినా తేవాలని అతడు గబగబా ట్రెయిన్‌దిగి పళ్ళబండి దగ్గరకి నడిచేడు.

అరటిపళ్ళుకొని కంపార్టుమెంటు దగ్గరగా వస్తుండగా 'నమస్కారం' అంటూ కోరస్ పాడినట్లుగా అతన్ని చుట్టు ముట్టేరు ఓ డజనుమంది అమ్మాయిలు.

శివప్రసాద్ కంగారుపడి అటూ యిటూ చూసేడు.

ఎందుకలా కంగారు పడ్తున్నారు? ఎప్పుడూ మీ ఫోటో చూడకపోయినా మిమ్మల్ని గుర్తు పట్టేసేమనా?" అంది కాత్యాయిని గడుసుగా నవ్వుతూ.

"నేను.... నేను...." అన్నాడతను గాభరాగా.

"తెలుసు సార్! మీరు మా అభిమాన రచయిత శివప్రసాద్!"

శివప్రసాద్‌కి దడ ప్రారంభమయ్యింది.

"ఆటోగ్రాఫ్స్ యివ్వండి. మళ్ళీ ట్రెయిన్ వెళ్ళిపోతుంది!" అంటూ పుస్తకాలు ముందుకి చాచేరు వాళ్ళు.

తను రచయిత శివప్రసాద్ అని ఈ రాజమండ్రి స్టేషన్లో ఎలా తెలిసింది? ఈ సంగతి ఎవరు చెప్పివుంటారు? కొంపదీసి అలేఖ్య ఫోన్‌చేసి తన ఫ్రెండ్ కెవరి కయినా చెప్పిందా? లేక తను నకిలీ శివప్రసాద్ అని తెలిసి వీళ్ళంతా కలిసి తనని ఏడిపిస్తున్నారా?

అర్థంకావడం లేదతనికి.

నేను రచయితని కానని గట్టిగా అరచి చెప్పేయాలని పిస్తోందతనికి.

కాని.... కొంతమంది అప్పుడే తనని.... ఆ అమ్మాయిల్ని కుతూహలంగా గమనిస్తున్నారు.

"నేను.... నేనొస్తున్నట్లు ఎవరు చెప్పేరు?" అంటూ అడిగేడు ఎంతో నీరసంగా.

"అలా ఎవరూ చెప్పకుండా తెలుసుకోగల్గడమే మా గొప్పతనం. మీరిలా ప్రశ్నలమీద ప్రశ్నలేసి కాలయాపనచేస్తే ఈ ట్రెయిన్‌కాస్త గోదావరి బ్రిడ్జెక్కేస్తుంది. కొబట్టి మీరు ఆటోగ్రాఫ్ లిచ్చేయండి! ప్లీజ్!" అంటూ కంగారు పెట్టేసింది కాత్యాయిని.

ఇక ప్రశ్నమీద ప్రశ్నలేస్తే తనకే ప్రమాదమని చేతిలోని అరటి పళ్ళని తన బెర్త్‌మీద కూర్చున్న శివప్రసాద్‌కి అందించి నోరు మూసుకొని ఆటోగ్రాఫ్స్ యిచ్చేడతను.

ఆటోగ్రాఫ్ చేస్తుండే చిత్రంగా వణికేయతని చేతులు.

వాళ్ళు అతని సంతకాన్ని చాల అపురూపంగా చూసుకోవడం అతని దృష్టిలో పడింది.

ఎంతో గిల్టీగా వుందతనికి.

గత పదిహేను ఇరవై రోజుల్నుండి అనుకోకుండా తప్పుమీద తప్పుచేసి అబద్ధాలు చెప్పాల్సిన అగత్యమేర్పడుతోంది.

'కనీసం ఈ పెళ్ళికి రాకపోయినా తన కిలాంటి గడ్డు పరిస్థితులేర్పడేవి కావు!' అనుకున్నాడు బాధగా.

గార్డు విజిల్ వేసేడు.

శివప్రసాద్‌కి ఆ క్షణం గార్డు తనని రక్షించడానికి కంకణం కట్టుకుని ప్రత్యక్షమైన ఆపద్బాంధవుడిలా అగుపించేడు. అదే అదనని అతను చటుక్కున ట్రెయిన్ ఎక్కేయబోయేడు.

కాత్యాయిని అతని చేతిని చటుక్కున పట్టుకొని 'సార్!' అంది.

శివప్రసాద్ ఆశ్చర్యంగా ఆ అమ్మాయివైపు చూసేడు. అతని కాళ్ళు అప్పుడే సన్నగా షేక్ డాన్సు ప్రారంభించేయి.

"నాదో చిన్న రిక్వెస్టుసార్!" అందా అమ్మాయి జాలిగా చూస్తూ.

"చెప్పండి!" అన్నాడు శివప్రసాద్ మెల్లిగా ఆమె చేతిలోని చేతిని వదిలించుకుంటూ.

"మీ బెర్త్ పై బెర్త్‌మీద మా తాతగారున్నారు. ఆయన హార్టు పేషెంటు. ఒంటరిగా హైద్రాబాదు వస్తున్నారు. దయచేసి శ్రమ అనుకోక కాస్త ఆయన్ని గమనిస్తారా?" అందామె.

శివప్రసాద్ కిటికీలోంచి పై బెర్తు వైపు చూసేడు.

అప్పటివరకు ఖాళీగావున్న ఆ బెర్తుమీద ఒక యాభయ్యేళ్ళ వ్యక్తి మునగదీసుకున్నట్టుగా పడుకున్నాడు.

"ఆయనేనా!" అన్నాడు శివప్రసాద్.

"అవున్సార్! తనకి జబ్బుని చెప్పుకోడానికి సిగ్గుపడ్తారు. మీరు కాస్త ఆయన చిరాకు పడినా కోపగించుకోకుండా ఆయన ఆరోగ్యాన్ని గమనించాలి!" అంది.

శివప్రసాద్ సరేనన్నట్లు తలవూపేడు.

రైలు మెల్లిగా కదిలింది.

శివప్రసాద్ జంప్ చేసినట్లు ట్రెయిన్ ఎక్కేసాడు. "మిమ్మల్ని ఎన్నో అడగాలనుకున్నాం. ఈ ట్రెయిన్ పగపట్టిన శత్రువులా మిమ్మల్ని అప్పుడే తీసుకు



పోతోంది! బై!" అన్నారు వాళ్ళు ట్రెయిన్ కూడా నడుస్తూ.

ట్రెయిన్ వేగం పుంజుకొంది.

అతను వగరుస్తూవచ్చి సీట్లో కూలబడ్డాడు.

అతనికింకా పూర్తిగా దడ తగ్గలేదు.

'నయం! ఉన్న కాస్త టైములో వాళ్ళు ఏ నవల గురించో మాట్లాడటం మొదలెట్టలేదు. అది తన అదృష్టం?' అనుకున్నాడు శివప్రసాద్ తేలిగ్గా గాలిపీల్చుకుంటూ.

రైలు గోదావరి బ్రిడ్జి మీంచి వెళ్తోంటే నది మీదనుండి వీచిన చల్లని గాలి అతన్ని కొంత ఊరట పరచింది.

"మీ అరటిపళ్ళు!" అన్నాడతని బెర్తుమీద శివప్రసాద్.

శివప్రసాద్ ఈ లోకంలో కొచ్చి అతనివైపు తిరిగి థాంక్స్ చెప్పి వాటిని తల్లికిచ్చి వచ్చేడు.

అతను తిరిగి కూర్చోగానే "మీరు రచయితా?" అని అడిగేడతను తిరిగి.

శివప్రసాద్ ఉలిక్కిపడ్డట్టుగా అతనివైపు చూసేడు.

అతను ఎంతో ఆసక్తిగా శివప్రసాద్ వైపే చూస్తున్నాడు.

శివప్రసాద్‌లో తిరిగి గాభరా ప్రారంభమైంది.

"ఆ! అవును.... కాదు కాదు!" అన్నాడు కంగారుగా.

అతను నవ్వుతూ "నాకు తెలిసి పోతుందనా! మీరా అమ్మాయిలకి ఆటోగ్రాఫ్స్ యివ్వడం నేను చూడలేదనా!" అన్నాడు.

శివప్రసాద్ ముఖం పాలిపోయింది.

"కంగారు పడకండి. నేను మిమ్మల్ని కంగారు పెట్టేయను నా ప్రశ్నలతో

నేను కూడ మీ అభిమానినే!" అన్నాడతను తిరిగి.

బలవంతంగా పెదవులమీదకి చిరునవ్వు తెచ్చుకొని "థాంక్స్" అన్నాడు శివప్రసాద్.

"అయితే ఈ నవల మీరు వ్రాసిందేనన్నమాట! ఈ రోజు అనుకోకుండా మిమ్మల్ని చూడగల్గడం నిజంగా నా అదృష్టం!" అన్నాడతను తన చేతిలోని పుస్తకాన్ని చూపిస్తూ.

శివప్రసాద్ మొహం వెలావెలా పోయింది.

"చాల బాగుదండీ! ఇందాక ప్లాట్‌ఫామ్మీద కొన్నాను. మీ శైలి అద్భుతం!" అన్నాడతను పొగడేస్తూ.

శివప్రసాద్‌కి ఏం మాట్లాడాలో తోచడం లేదు. అసలు బదులు చెప్పకపోతే అతను.తనని అనుమానించే ప్రమాదముందని "థాంక్సండీ! ఎప్పుడో చాల రోజుల క్రితం వ్రాసేను. అన్నీ నాకు గుర్తుండవు!" అన్నాడు బాగ్ తెరచి బెడ్‌షీట్ తీసుకుంటూ.

అతనుశివప్రసాద్ వైపు ఆశ్చర్యంగా చూసి "ఇది లాస్టియర్ సీరియల్‌గా వచ్చిన నవలేగా. చాల రోజులయిందంటున్నారు!" అంటూ అడిగేడు.

"అంటే.... అంటే.... లాస్టియరంటే.... చాల రోజులేగా! నాకు నిద్రొస్తున్నదండీ!" అంటూ మరో మాటకి రానివ్వకుండా ముసుగు తన్నేసేడు శివప్రసాద్.

అతను శివప్రసాద్‌వైపు ఆశ్చర్యంగా చూసేడు.

అలా అర్జెంటుగా మునగదీసుకొని పడుకొన్న శివప్రసాద్‌ని చూసి అతని పెదవులపై సన్నని చిరునవ్వొకటి తేలి పోయింది.

o o o

రైలు అమితమైన వేగంతో ఊగుతూ వెళ్తోంది.

శివప్రసాద్‌కి అకస్మాత్తుగా మెలకువొచ్చింది.

మెల్లిగా కప్పుకున్న దుప్పటి తొలగించి కంపార్టుమెంటంతా కలయజూసేడు. బెడ్‌లైట్ కాంతిలో అప్పటివరకూ ప్రగల్భాలూ, కబుర్లూ చెప్పిన ప్రయాణీకులంతా నిద్రమత్తులో జోగుతున్నారు.

తన ప్రక్క శివప్రసాద్ కూడ వెనక్కి జారబడి కళ్ళు మూసుకొని నిద్రపోతున్నాడు.

శివప్రసాద్‌కి అకస్మాత్తుగా రాజమండ్రి స్టేషన్లో కాత్యాయిని చెప్పిన సంగతి గుర్తొచ్చింది.

వెంటనే లేచి పైకి చూసేడు.

పై బెర్త్ మీద ముసలాయన అస్థిమితంగా కదులు తున్నాడు.

శివప్రసాద్ లేచి నిలబడి "ఎలా వుందండీ!" అంటూ అడిగేడు.

ముసలాయన కళ్ళుతెరచి శివప్రసాద్ వైపు గుర్రుగా చూసేడు.

శివప్రసాద్‌కి కాత్యాయిని చెప్పిన సంగతి గుర్తొచ్చింది. 'అతనికి జబ్బని చెప్పుకోవడం చిన్నతనం కాబోలు! ఈ ముసలివాళ్ళకి లేని పోని భేషజాలు!' అనుకొన్నాడు.

"మీకేదైనా అవసరమైతే పిలవండి!" అంటూ మళ్ళీ బెర్త్‌మీద ముడుచుకొని పడుకున్నాడు శివప్రసాద్.

అతనికి నిద్రపట్టడం లేదు.

రాజమండ్రిలో అమ్మాయిల సంగతి గుర్తొచ్చింది. వాళ్ళకి తను వస్తున్నట్లు ఎలా తెలిసి వుంటుంది? ఎక్కడికక్కడ తనని ఏ దేవుడో కాపాడుతున్నాడు కాని.... లేకపోతే అందులో ఏ ఒక్కరు అసలు శివప్రసాద్‌ని చూసినా తన పని అయిపోయి వుండేది! ఒక చిన్న అబద్ధం ఎంత ఘాటుగా అంటువ్యాధికన్నా అమితమైన వేగంతో ప్రబలి తనని బలితీసుకొంటోంది! అని దిగులు పడ్డాడతను.

అప్పుడే సరిగ్గా పైబెర్త్‌మీద ముసలాయన హడావుడిగా బెర్త్ దిగి లావెట్రీ వైపు వెళ్ళేడు.

శివప్రసాద్‌కి చటుక్కున తన కర్తవ్యం గుర్తొచ్చింది. అతని వెనుకే లేచి లావెట్రీ దగ్గరకెళ్ళి నిలబడ్డాడు.

మరో పావుగంట గడిచేక ముసలాయన బయటికి వచ్చేడు.

"మీరలా ఒంటరిగా వెళ్ళకండి సార్! హార్ట్ పేషంట్సు చాల జాగ్రత్తగా వుండాలి!" అన్నాడు శివప్రసాద్ ఎంతో సిన్సియర్‌గా.

ముసలాయన శివప్రసాద్‌ని ఎగాదిగా చూసి "బాబూ ఇందాకట్నుంచి నీ వాటం చూస్తున్నాను. బండెక్కిన దగ్గర్నుండి నా యోగక్షేమాలు తెగ అడుగుతున్నావు! కథేంటి!" అన్నాడు సీరియస్‌గా.

'ముసిలోడు ఘటికుడే! తను హార్టు పేషెంటునని బయట పడటం యితగాడికి అసలిష్టంలేదు' అని మనసులో నవ్వుకున్నాడు శివప్రసాద్.


"పెద్దవాళ్ళంటే నాకు చాల గౌరవం భక్తి. వాళ్ళేదైనా బాధపడటం నేను చూడలేను! అందుకని మీకు సహాయ పడదామని..." అంటూ నసిగేడు శివప్రసాద్!

"నీ సహాయం-చట్టు బండలూ నాకేం అవసరం లేదు. పెద్దవాణ్ణట పెద్దవాణ్ణి. నీ కన్నా ఎంత పెద్దాణ్ణి అంటావు! నేనీ ఫళంగా పాతిక గారెలు. పరక మినపసున్నుండలూ తినీ హరాయించుకోగలను! నువ్వు తినగలవా? అరకప్పు కాఫీ తాగటం రాని కుర్రవెధవలందరికీ పెద్దవాళ్ళంటే లోకువ!" అంటూ గయ్యిన లేచేడు ముసలతను.

Edited & Published by V. Leelavathy Raghaviah, at 1-8-519/11, Chikkdadpally, Hyd 20. & Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1, Chikkdadpalli, Hyderabad-20









1986

లో


మీ రాశిఫలాలు




ఋణానుబంధం












1986 లో మీ రాశిఫలాలు




సంక్రాంతి ప్రత్యేక కానుక.

ఆంధ్రప్రభ అనుబంధం








(21 మార్చినుండి 20 ఏప్రిల్ వరకు) —

వ్యక్తిత్వం:



రాశి క్రమంలో మొదటిది మేష రాశి. అంటే ఇది పుట్టుకకు శాక్కాటం. చిన్న పిల్లాడికి పక్కవాళ్ళు సుఖంగా ఉన్నారో లేదో, తల్లి దండ్రులు హాయిగా నిద్రపోతున్నారో లేదో అనే విషయం పట్టదు. తనకి ఆకలివేస్తే, నిద్ర పట్టక పోతే ఏడుస్తాడు. అంతే! మేష రాశిలో జన్మించిన వారి మనస్తత్వం అలాగే ఉంటుంది. ప్రతీది తమ దృష్టితో మాత్రమే చూస్తారు. అలాగని ఈ రాశి వారు స్వార్థపరు లనడానికి వీల్లేదు. చిన్న పిల్లలకి స్వార్థ గుణం అంట గట్టగాలమా?

మేష రాశి వారిలో దుర్మార్గం, దురాలోచన ఏ మాత్రం ఉండవు. ఏం మాట్లాడినా, ఏం చేసినా—అది హృదయ పూర్వకంగా ఉంటుంది. వీరికి లౌక్యం తెలియదు. దాని అవసరమూ లేదు. వాక్చాతుర్యంతోను, కార్య దీక్షతోను అన్నింటా పైటకు రాగలరు.

వీరు సాధారణంగా బలిష్టంగాను, దృఢంగాను ఉంటారు. ఎలాంటి విపత్తునైనా ధైర్యంగా ఎదుర్కొనడానికి సిద్ధపడి ఉంటారు. వీరి నడకలో, మాట తీరులో ఆత్మస్థైర్యం ప్రస్ఫుటంగా తెలుస్తూంటుంది. కొందరు వీరిని గురించి అహం కారు లనుకునే ప్రమాదం కూడా ఉంది.

ఈ రాశివారు జీవితంలో ఒడిదుడుకులకి లొంగరు. పదిసార్లు క్రిందపడినా, మళ్ళీ లేవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు-లేస్తారు.

వీరికి ప్రతి విషయంలోనునిదానం తక్కువ. ధైర్యంగా, మొండిగా దూసుకు పోవాలనే మనస్తత్వం కలిగి ఉంటారు. ముక్కుకు సూటిగా ఉండటం! నిజాయితీగా

బతకడం వీరి దగ్గరున్న ఉత్తమ లక్షణాలు. వీరికి ఎంత గుండె నిబ్బరమున్నా శరీరానికి కాస్తంతబాధ కలిగితే వోర్చుకోలేరు.

మేషరాశివారు దుందుడుకు పనులు చెయ్యకుండా జాగ్రత్త పడాలి! దానివల్ల శరీరానికి ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంటుంది, వీరు, పళ్ళు, కళ్ళు, రొంప, తిండి విషయాల్లో జాగ్రత్తగా ఉండటం అవసరం. వీరు మూత్ర పిండాలకి హాని కలిగించే మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది.

ఈ రాశి వారిదగ్గర ఓ చిత్రమైన గుణం ఉంది. అదేమిటంటే ఏ పని తన కన్నా బాగా ఎవరూ చెయ్యలేరనే ధీమా! దీనివల్ల వారు ఇబ్బందులు కొని తెచ్చు కుంటూంటారు. సోమరితనం అన్నది వీరి జీవితంలోనే లేదు.

చాలా అనుభవాల తర్వాత వీరు కాస్తంత లౌక్యం. అణిగి ఉండే మనస్తత్వం నేర్చుకుంటారు.వీరికి డబ్బు. ఆస్థిమీద కన్నా కీర్తిమీద ఎక్కువ మక్కువ ఉంటుంది. వీరు రాజుతోను, ముష్టివాడితోను ఒకే రకం గా ప్రవర్తించ గలరు. వీరికి ఆదర్శాలమీద మక్కువ ఎక్కువ. ఆశావాదం వీరికున్న మరో మంచి లక్షణం.

మేష రాశివారు రాజకీయ వాదులు కావడం చాలా అరుదు. వీరు ఎక్కువగా వ్యాపారాల్లోను, లలిత కళల్లోను రాణిస్తారు.

1986లో మేష రాశిఫలాలు

జనవరి ఈ మాసంలో సంఘంలోని ప్రముఖ వ్యక్తులతో సంబంధ బాంధవ్యాలు బాగా అభివృద్ధి చెందుతాయి. దీనివల్ల ఆర్థికంగా లాభాలు చేకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దగ్గర బంధువులవల్ల ఉపకారం జరుగుతుంది, కాకపోతే కాస్తముందడుగు వేసే అవకాశం ఉంది.

ఫిబ్రవరి ఈ నెలలో కాస్తంత ఖర్చు ఎక్కువయినట్టు అనిపించినా వృత్తి వ్యాపారాల్లో తగిన లబ్ధి కలుగుతుంది. ఈ నెలలో ప్రయాణాలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎప్పట్నుంచో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. కాస్తంత తెలివిగా అవకాశాల్ని వినియోగించుకోవాలి. అపరిచిత వ్యక్తుల్ని ఓ కంట కనిపెట్టి ఉండటం మంచిది. ఆరోగ్యం విషయంలో కాస్తంత జాగ్రత్త అవసరం.

మార్చి కొంచెం శ్రమ అయినా మీ శక్తి సామర్థ్యాలను చూపించుకునే అవకాశం మెండుగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు బావుంటాయి. మిత్రులతోను లేదా దగ్గర బంధువులతోను కలిసి చేసే వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. సన్నిహితులతో అనవసర వాగ్వివాదాలలో దిగకుండా జాగ్రత్త పడటం అవసరం. ఖర్చు విషయంలో కాస్త జాగురూకత అవసరం.

ఏప్రియల్ మీ చేతిలోని కళ ఈ నెలలో రాణింపుకి వస్తుంది. ఎన్నాళ్ళగానో పెంచుకున్న ఆశలు ఫలిస్తాయి, ప్రేమవ్యవహారాల్లో సౌఖ్యం లభిస్తుంది. డబ్బు విషయంలో అయినవాళ్ళతో గొడవపడే అవకాశం ఉంది. కాస్త నిదానం అవసరం.

వృత్తి వ్యాపారాల్లో కొత్తమార్గాలు తొక్కితే ఫలితాలు శుభదాయకంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా ముగుస్తాయి.

మే వచ్చిన అవకాశాల్ని చేజిక్కించుకుని మీకు అనుగుణంగా మార్చుకోడంలో సఫలమౌతారు. ప్రతి అవకాశం మొదట చేజారిపోయినట్టుగా అనిపించినా వెంటనే మళ్ళీ చేతిలోకి వస్తుంది. ఓ పాతస్నేహితుడు చాలాకాలం తర్వాత మిమ్మల్ని కల్సుకుని మనసుని పులకరింపజేస్తాడు. ఎన్నాళ్ళుగానో వేచి చూస్తున్న ప్రయాణం మళ్ళీ రద్దు అయ్యే అవకాశం ఉంది. ఏవైనా నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించడం మంచిది.

జూన్ దగ్గర బంధువుల ఇంట్లో శుభకార్యాలకు హాజరవుతారు. ఇంటిపనులు కుటుంబవ్యవహారాలు సానుకూలంగా నడుస్తాయి. నలుగురిలో ప్రముఖవ్యక్తిగా చెలామణి అవుతారు. విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఎంతోకాలంగా కలగా మిగిలిన ఆశలు నిజాలుగా మారుతాయి.

జూలై వృత్తిపరమైన ఒత్తిళ్ళు తగ్గి విశ్రాంతి లభిస్తుంది. సరదా కోసం ప్రయాణం చేస్తారు. రాబడి బాగానే ఉంటుందిగాని తగిన ఖర్చుకూడా పెరుగుతుంది. మాటల్లో కాస్త జాగ్రత్త అవసరం. సాధ్యమైనంత వరకు వివాదాల్లోకి దిగకుండా ఉండాలి, ఆస్తిసంబంధమైన వ్యవహారాలు చక్కదిద్దుకోడానికి ఎంతో అనువైనకాలం. ఎవరిసలహాలూ నమ్మకండి:

ఆగస్టు ఈ నెలలో డబ్బుకి కాస్త ఇబ్బంది కలుగవచ్చు. అయిన వాళ్ళతో పేచీలు రావచ్చు. కుటుంబ విషయాలు కాస్త ఆందోళన కలిగిస్తాయి. భార్య ఆరోగ్యం విషయం జాగ్రత్త, ప్రయాణాలు మానుకోడానికి ప్రయత్నించండి.

పిల్లలు విజయాలు సాధించి ఆనంద పరుస్తారు. వ్యాపారంలో కాస్త వెనకడుగు వేస్తారు.

సెప్టెంబరు క్రితం నెలలోపడ్డ చిక్కుముడులన్నీ విప్ప గలుగుతారు. మీ పరిస్థితులన్ని మెరుగు పడతాయి. కళా రంగాల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగం మార్పు కోరుకునేవారు కాస్త నిదానంగా ఆలోచించు కోవల్సిన విషయం. ఎప్పట్నుంచో మిమ్మల్ని చికాకు పరుస్తున్న శత్రుత్వం తొలగి పోతుంది. ఆవేశం తగ్గించుకుని ఆశయాల సాధనకి కృషి చెయ్యాల్సిన సమయం.

అక్టోబరు ఉద్యోగ వృత్తి వ్యాపారాల్లో జయం లభిస్తుంది. కొత్త పరిచయాలు, స్నేహాలు జాగ్రత్తగా ఉపయోగించుకుంటే లాభిస్తాయి. వివాహితులకు కుటుంబ సౌఖ్యాలు, ప్రేమికులకు విజయం లభిస్తాయి. లాటరీ, స్పెక్యులేషన్ లాంటివి అనుకూలంగా ఉంటాయి. ఏ విషయాల్లోనైనా చొరవ చూపిస్తే లాభదాయకంగా మారుతుంది.


నవంబరు ఆరోగ్యం బావుంటుంది. స్నేహితులతో కాని భాగస్వాములతోగాని చిన్న తగాదా వచ్చే అవకాశం ఉంది. వ్యాపారంలో దూరదృష్టి అవసరం. తొం

దరపడి నిర్ణయాలు చెయ్యకూడదు. అదృష్టం కలిసి వస్తుంది. వచ్చిన అవకాశాల్ని జారవిడుచుకోకుండా సమయస్ఫూర్తితో మెలిగితే కలిసి వస్తుంది. భూమి కొనుగోలు వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

డిసెంబరు విద్యార్థులకు మంచి రోజులు. వృత్తి, వ్యాపారాల్లో ఉండేవారికి ఊపిరి సలపనట్టుగా ఉంటుంది. ప్రయాణాలు రద్దు కావడం. అనుకున్న అతిథి రాకపోవడం జరిగి కొంచెం చికాకులు కలుగుతాయి. ఆర్థిక పరంగా ఇబ్బందులు లేకుండా గడుస్తుంది.

మొత్తంమీద సంవత్సరమంతా సంతృప్తికరంగా గడిచిందన్న భావంతో కొత్తసంవత్సరంలోకి ఆశగా ఎదురు చూస్తారు' *

ఈ వారం నా కేసులేవి సక్సెస్ కావని వారఫలాల్లో ఉంది వేరే డాక్టర్ వద్దకెళ్ళవయ్యా అంటే వినవేం...?



(21 ఏప్రిల్ నుండి 21 మే వరకు)

వ్యక్తిత్వం:—



ఆకాశం విరిగి మీదబడ్డా. భూమి క్రిందికి కూలిపోయినా, సప్త సముద్రాలు పొంగినా—ఏం జరిగినా 'సరే తొణుకు, బెణుకు లేకుండా పర్వత శిఖరంలా కనిపించే మనిషి మీ కెదురైతే అతను వృషభ రాశి మనిషని మీరు నిర్ధారించుకోవచ్చు.

చిక్కులు, చీకాకులు ఈ రాశివారిని కదిలించవు. ఎంతో ఓపికతో, ఓరిమితో మసలుతారు. సహనంతో ప్రవర్తిస్తారు. కాని ఒకసారి కోపం వచ్చిందా? వారికి ఎవరూ ఎదురు నిలబడలేరు. వారి కోపానికి హద్దు ఉండదు. చివరి వరకు పోరాడటం ఈ రాశివారి లక్షణం. తమకి ఏదైనా అపకారం, అవమానం జరిగితే అది మనసులో పెట్టుకుని సమయం వచ్చినపుడు ప్రతీకారం తీర్చుకోడం వీరి లక్షణం.

వృషభరాశి వారికి బుర్ర మెరుపులా పనిచేస్తుంది. నిర్ణయాలు తీసుకోడంలో ఎంతో జాగ్రత్త వహిస్తారు. మిత్రులకి, సోదరులకి ఎంతో సహాయం చేస్తారు. ఎవరైనా వచ్చి 'ఇది నీ వల్లకావాలి' అనడిగితే ఎలాగైనా ఉపకారం చెయ్యాలని ఆలోచిస్తారు. పొగడ్తలకి పొంగిపోయే లక్షణం ఉండటం వలన అప్పుడప్పుడు చిక్కుల్లోపడతారు.

ఈ రాశివారు తమ ఇంటినే ఎక్కువగా ప్రేమిస్తారు. ఇంకో చోట ఉండటానికి ఇబ్బందిగా ఫీలవుతారు.

సాధారణంగా ఈ రాశివారు ఆరోగ్యంగా ఉంటారు. మంచి తిండి యిష్టంగా తింటారు. అందువల్ల ఎక్కువగా వళ్ళు వచ్చి, బరువు పెరుగుతుంటారు. వీరికి చక్కని జీర్ణశక్తి ఉంటుంది.

ఈ రాశివారు గొంతు, కాళ్ళు, వెన్నెముక, మోకాళ్ళు- వీటి విషయంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. వీటికి ఏ మాత్రం ఇబ్బంది వచ్చినా వెంటనే వైద్యం చేయించుకోవాలి. వీరికి ఆత్మస్థయిర్యం ఎక్కువ. అందువల్ల అనారోగ్యాలను తేలికగా తీసుకుంటారు. అది మంచిది కాదు.

ఈ రాశివారికి మొండితనం ఎక్కువ, ఓసారి ఒక నిర్ణయం తీసుకున్నాక అటుఇటు బెసగడు. దీనిని చెడ్డ లక్షణంగా అందరూ అనుకుంటారు కాని, ఇదే వీరిలో గొప్ప లక్షణం.

ఈ రాశివారు కుటుంబాన్ని, స్నేహితుల్ని ప్రేమిస్తారు. వీరికి సంపాదన బావుంటుందిగాని ఎక్కువగా ఖర్చు పెట్టేస్తారు. భాగ్యవంతులు కాలేరు గాని డబ్బుకి ఇబ్బంది ఉండదు. ఒకర్ని డబ్బుకోసం, వస్తువులకోసం యాచించడం వీరికి అలవాటు

లేని విషయం. వీరు అద్భుతమైన భవంతి కడతామని చెప్పరు. చిన్న ఇల్లుకడతానని చెప్తే మాత్రం తప్పకుండా కట్టి చూపిస్తారు. వీరి మాటలు, చేతలు ఇతరుల్ని బాగా ఆకర్షిస్తాయి.

వృషభ రాశివారిలో నాయక లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి, సూత్రాలకి, నిబంధనలకి కట్టుబడి ఉంటారు. వీరికి మర్యాదగా ప్రవర్తించడం, దయ, కరుణ చూపించడం సహజమైన లక్షణాలు.

వీరిలో చాలా మంది కళాకారులు, నటులు, సంగీతజ్ఞులు అవుతారు. అందరూ తమని ప్రేమించాలని, ఇష్టపడాలని కోరుకుంటారు. ఈ రాశివారికి కోరికలు తక్కువ. కాని ఉన్న కోరికలన్నీ తీర్చుకోగలుగుతారు. కాకపోతే ప్రతి విజయం వెనకాల బోలెడంత శ్రమ, దీక్ష, యాతన ఉంటాయి. అదే వీరికి ఎక్కువ ఆనందం కలిగిస్తుంది.

1986లో వృషభ రాశిఫలాలు

జనవరి వృషభరాశివారికి ఈ సంవత్సరం ఎంతో ఆనందంగా హాయిగా మొదలవుతుంది. ఆర్థికంగా జయాలు కలుగుతాయి. కొత్తపరిచయాలు కలుగుతాయి. ప్రేమవ్యవహారాలు సజావుగా ఉంటాయి. పెళ్ళయినవారికి కుటుంబసౌఖ్యం బాగుంటుంది. వ్యాపారస్థులకి లాభదాయకమైన మాసం. నెలాఖరులో కొన్ని చికాకులు వచ్చినా ఆత్మస్థయిర్యంతో నిలదొక్కుకుంటారు.

ఫిబ్రవరి భాగస్వాములతో అభిప్రాయభేదాలు వచ్చే అవకాశం ఉంది. కుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించడం అవసరం. ఆస్థి వ్యవహారాలు చక్కదిద్దుకోడానికి మంచి సమయం. ఆర్థికంగా ఇబ్బందులు ఉండవు, కళాకారుల ప్రతిభ గుర్తింపుకి వస్తుంది. తీరిక లేకుండా ఉండటంవలన అలసటగా అనిపిస్తుంది. కొత్తవారితో వ్యాపార సంబంధాలు పెట్టుకోడం మంచిదికాదు.

మార్చి ఉద్యోగస్థులకి మంచి సమయం: మీ ప్రతిభ గుర్తింపబడుతుంది. ఆవేశ కావేశాలు తగ్గించుకుని నిర్మలంగా ఉండవలసిన సమయం. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. శత్రువులతో పూర్వపు కలహం మళ్ళీ తలెత్తుతుంది. స్త్రీ సౌఖ్యం లభిస్తుంది. సామాజిక జీవితం బావుంటుంది. మీకు లభించేవిధంగా కొత్త పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబంలో అందరి ఆరోగ్యం బావుంటుంది.

ఏప్రియల్ ఉద్యోగస్థులకి పనిభారం పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కరించుకోడానికి మంచి సమయం కాదు. భార్య ఆరోగ్యం విషయంలో జాగ్రత్తపడటం మంచిది. కొత్త పథకాలు, ప్రణాళికలు వేసుకోడానికి మంచి సమయం. ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న వార్తలు మీకు అనుకూలంగా తెలుస్తాయి. పని భారంవల్ల అలసట పెరిగి ఆరోగ్యం చికాకు పెడుతుంది.

మే సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. రాబడికన్నా ఖర్చు ఎక్కువగా ఉంటుంది. వైద్యంకోసం ఎక్కువ ఖర్చు చేస్తారు. తొందరపడి నిర్ణయాలు

తీసుకోవద్దు! స్నేహితులు సమయానికి ఉపకారం చేస్తారు. పోట్లాటలకి దిగకుండా రాజీధోరణిలో సమస్యలు పరిష్కరించుకోడం మంచిది, అమ్మడం, కొనడంలాంటి విషయాలు సజావుగా సాగుతాయి.

జూన్ వ్యాపారంలో సాహసం మంచిదికాదు. ఖర్చు ఎక్కువగా ఉంటుంది. అవసరానికి డబ్బు అందుబాటులో ఉంటుంది. మీకు తెలియకుండా శతృత్వాలు పెరుగుతాయి. ఎవడిమీదా కసి పెంచుకోడానికి మంచిసమయం కాదు. పిల్లలవల్ల ఆనందం సౌఖ్యం కలుగుతాయి, సంపాదన పెరిగే మార్గాలకి పునాది వేసుకోడం మంచిది. ఆర్థికపరమైన విషయాల్లో గొడవలు రేగే ప్రమాదం ఉంది.

జూలై ఈ నెలలో అన్ని విషయాల్లో జాగ్రత్త అవసరం. అధికారులతో పేచీలు రాకుండా చూసుకోవాలి, ఓర్పుగా వ్యవహరించాలి. ఉద్యోగస్థులు సెలవుపెట్టే అవసరం కలగవచ్చును. ఆస్థి వ్యవహారాల్లో ఫలితాలు కనిపిస్తాయి. ఇల్లు మార్పు స్థలంమార్పు అవకాశాలు ఉన్నాయి. ప్రయాణంచేసే అవకాశం ఎక్కువగా ఉంది. అతిథులు వస్తారు.

ఆగష్టు గత నెలలోని ఇబ్బందులు తగ్గుతాయి. అప్పులు చెయ్యాల్సి వస్తుంది. నెలాఖరికి ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. కుటుంబవ్యవహారాలు ముందుకి సాగవు. ప్రేమికులకు కొన్ని అపార్థాలు ఏర్పడతాయి. కొత్తపరిచయాలు ఏర్పడి, కొత్త విజయాలకు దారితీస్తాయి. ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకి సాగిపోతే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

సెప్టెంబరు ఈ నెలలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా బాగుపడుతుంది. లాభాలు గడిస్తారు. పొదుపు చేసుకోడానికి మంచిసమయం. ఆరోగ్యం బావుంటుంది. కష్టానికి ఫలితాలు కనబడక కొంచెం నిరుత్సాహం కలుగుతుంది. పెద్ద పెద్ద ప్రణాళికల్లో తలదూర్చి ఇబ్బందులకు గురి అవుతారు. ఉద్యోగస్థులకు సానుకూలంగా ఉంటుంది. విద్యార్థులకి మంచి సమయం. సామాజికమైన పరిచయాలు పెరిగి, అంతస్థు పెరుగుతుంది.

అక్టోబరు ఉద్యోగ, వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పుణ్యక్షేత్ర దర్శనం, దైవకార్యాలు నెరవేరుతాయి. ఆత్మ విశ్వాసం, ధైర్యం పెరిగి మంచి ఫలితాలు చూపిస్తాయి. స్నేహితులకోసం డబ్బు ఖర్చు పెట్టడం విషయంలో జాగ్రత్త అవసరం. సన్నిహితులతో మనస్పర్థలు వస్తాయి. అయినా చివరకి రాజీ పడతారు.

నవంబరు వివాహ అవకాశాలు బాగున్నాయి. భూమి కొనదల్చుకున్న వారికి వ్యవసాయ దారులకు మంచి సమయం. అనుకున్నట్టుగా ఋణం లభిస్తుంది. కావల్సిన వారితో వివాదం తలఎత్తే ప్రమాదం ఉంది. శత్రువులు తలఎత్తుతారు. ఆరోగ్యం ఓ మాదిరిగా ఉంటుంది. ఆశావాదంతో ముందుకి సాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. కోర్టు వ్యవహారాలకు అనుకూల సమయంకాదు.

డిశంబరు రావల్సిన డబ్బు చేతికందదు. దూర ప్రయాణాలు లాభిస్తాయి. ఉత్సవాలు, స్నేహితులవల్ల ఉపకారాలు జరుగుతాయి. ఆఖరి నిముషంలో నిర్ణయాలు తీసుకోడం మంచిదికాదు. కోర్టు వ్యవహారాలు చూసుకోడానికి మంచి సమయం. వ్యవసాయదారులకు లాభిస్తుంది. అనారోగ్య సూచనలు ఉన్నాయి.

ఒడుదుడుకులను తట్టుకుని మరింత ఆత్మస్థయిర్యంతో, అనుభవంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడానికి సన్నద్ధం అవుతారు. *

నాకేం చెయ్యమంటావ్ రాధా?!
మన జాతకాలు కలవట్లేదట మరి



(22మేనుండి 21 జూన్ వరకు)



వ్యక్తిత్వం:

ఈ రాశి కవలల్ని సూచిస్తుంది. అందువల్ల ఈ రాశివారు రెండు రకాల దృక్పథాల్ని, రెండురకాల వ్యక్తిత్వాలని రెండు రకాల ఆలోచనల్ని కలిగి ఉంటారు. మిథునరాశి వారికి ఏకాగ్రత తక్కువగా ఉంటుంది. వీరు సాధారణంగా చపలచిత్తులై ఉంటారు. ఓ పని మొదలుపెట్టి అది పూర్తికాకుండానే మరో పని మొదలు పెడతారు. వీరు బట్టల్ని, ఇంటిని, ఉద్యోగాన్ని, ప్రేమని వెంటనే మార్చి వేయగలరు.

మిథునరాశిలో జన్మించిన వారిలో చాలామంది కళాకారులు. నాట్యకళా కోవిదులు అవుతారు. వీరికి ప్రయాణాలంటే చాలా మక్కువ. ఎప్పుడూ ఒక చోట స్థిరం లేకుండా తిరుగుతూ వుంటారు వీరు చక్కని వాక్చతురత. హాస్య సంభాషణ కలిగి ఉంటారు. ఏ విషయాన్నైనా ఇట్టే గ్రహించడం, అనేక విషయాల్లో ప్రజ్ఞకలిగి ఉండటం వీరి మరోలక్షణం.

ఈ రాశివారు ఒకేసారి రెండేసి పనులు చెయ్యగలరు. మిగిలినవారు ఒక్కపని చెయ్యడానికి పట్టే కాలంలో వీరు రెండు పనులను చెయ్యగలరు. అలసట వీరికి తెలియదు.

మిథునరాశివారు వాక్చాతుర్యంతో ఎదుటివార్ని చక్కగా ఆకర్షించ గలుగుతారు. నిరాశ వాదులకుకూడా కలల్ని అమ్మగల సమర్థులువీరు. డబ్బు, ఆస్థి, పేరు, కీర్తి, ప్రేమ, ఉద్యోగంలో అంతస్థులువీరు వేటితోనుతృప్తిపడరు, ఇంకా దేనికోసమో ఆరాటపడుతూనే ఉంటారు. తన కూడా ఎంతమందిఉన్నా ఆప్తులు. దగ్గరివారు ఎంతమంది ఉన్నా తమ మనసులోమాట ఒకరికి మాత్రమేచెప్పడం వీరికి అలవాటు.

వీరు ప్రజ్ఞని, తెలివి తేటల్ని, వస్తువుల్ని అమ్మడంలో గొప్ప ప్రతిభావంతులు. వీరిలో పూర్తిగా నమ్మకస్థులు లేదా పూర్తిగా అపనమ్మకస్థులు ఉంటారు. మధ్యే మార్గంలో ఉండేవారు ఈ రాశి వారిలో చాలా తక్కువ.

మిథునరాశివారు ఎక్కువ విశ్రాంతి తీసుకోడం అవసరం. తమకు తెలియకుండానే వీరు ఎంతో శ్రమిస్తారు. అందువల్ల మెదడుకి విపరీతమైన శ్రమ కలుగుతుంది. ఎంత ఎక్కువ వీలైతే అంత విశ్రాంతి తీసుకోడం అవసరం.

ఈ రాశివారు త్వరితంగా పాత వస్తువుల్ని అమ్మేసి కొత్త వస్తువుల్ని కొంటూ ఉంటారు. జరిగిన నష్టానికి తీరికగా ఆలోచించడం వీరి లక్షణం.

1986లో మిథున రాశిఫలాలు

జనవరి ఈ నెలలో అనారోగ్యము కలిగే అవకాశం ఉంది. ఖర్చు కూడా పెరుగుతుంది. దూర ప్రయాణం చెయ్యాల్సిన అవసరం రావచ్చును. నెలాఖరుకి అగ్ని లాభము శత్రు జయము కలుగును. జూదం ఆడేవారు జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. ఆర్థిక విషయాల్లో ఎవరి సలహానూ నమ్మవద్దు. ఇంటి వ్యవహారాల్లో కాస్త శ్రమ కలుగుతుంది. శుభప్రదమైన వార్తలు వింటారు.

ఫిబ్రవరి మీ వృత్తిరీత్యా ప్రయాణం చెయ్యాల్సిన అవసరం ఉంటుంది. ఉద్యోగస్థులు తమ శ్రమ గుర్తింపబడి మన్నన పొందుతారు. కోర్టు వ్యవహారాలు ముగించుకోడానికి మంచి సమయం. స్నేహితులతోను, వాటాదారులతోను వాగ్వివాదాలకు దిగవద్దు. ఆర్థికపరమైన ఒత్తిడులు తగ్గుతాయి. నెల మధ్యలో ఏదైనా కొత్త వ్యాపారం ప్రారంభించేందుకు అనుకూల సమయం కాదు. అనుకోకుండా కొత్త బాధ్యతలు మీదపడే ప్రమాదం ఉంది.

మార్చి శరీరశ్రమ ఎక్కువగా ఉంటుంది. కళాకారులకి మంచి సమయం. అయిన వాళ్ళు ఉపకారం చెయ్యక కాస్త ఇబ్బంది పెడతారు. వ్యాపారస్థులు అనుకున్న దానికంటే ఎక్కువ అభివృద్ధి సాధిస్తారు. ఆర్థికంగా సాఫీగా ఉంటుంది. పూర్వం మీతో విభేదించినవారే మిమ్మల్ని కలుపుగోటానికి చొరవ చూపిస్తారు. అందుచేత మూడోవ్యక్తి సహకారంతో మీరిద్దరూ వ్యాపార వ్యవహారాల్లో కలిసిమెలిసి ముందుకెళ్ళడానికి అంగీకరిస్తారు.

ఏప్రియల్ కొందరితో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. సాంఘిక పరమైన పరిచయాలు వృద్ధి చెందుతాయి. ఆరోగ్యం బావుంటుంది. ఉద్యోగాలు మారదలచుకున్నవారు కాస్తమెలకువగా ఉండటం అవసరం. దూరంగా ఉన్న స్నేహితులవల్ల ఉపకారం జరుగుతుంది. ప్రయాణాలు వాయిదాపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఆర్థిక పరమైన విషయాల్లో నిర్ణయాలు తీసుకునేటప్పుడు జాగ్రత్త అవసరం.

మే అనుకోని ఖర్చులు రావడంవల్ల ఆర్థికంగా ఇబ్బందికి గురౌతారు. విలాస వస్తువులు కొంటారు. కావల్సిన వాళ్ళతో విభేదాలు తలెత్తుతాయి. సమయస్ఫూర్తితో వ్యవహరించాలి. కళాకారులకు సృజనాత్మకశక్తి కలిగిన వారికి మంచి సమయం. ప్రేమికులకు అనుకూలమైననెల. ఉద్యోగస్తులకు మంచికాలం. కుటుంబ వ్యవహారాలు చక్కదిద్దుకునేందుకు అనువైన సమయం. శుభకార్యాలు జరుగుతాయి.

వృత్తి, వ్యాపార వ్యవహారాల్లో కొన్ని ఒడుదుడుకులకు లోనుకావల్సి వస్తుంది. సహనం పెంచుకోడం అవసరం. ఒడుదుడుకులకు తట్టుకొని సమస్యల్ని పరిష్కరించుకోగలుగుతారు. నేత్రాలకి సంబంధించి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎవరితోను వాదప్రతి వాదనలు పెంచుకోవద్దు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఎటూ నిర్ణయించుకోలేని పరిస్థితుల్లో ఉంటారు.

జూలై ఆస్థి వ్యవహారాలు ఎటూ తెగక మనశ్శాంతి లేకుండా చేస్తాయి. ప్రయాణాలుచేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి నీచులతో కలహాలు వచ్చే అవకాశముంది కాని ప్రమాదమేమి జరగదు. తొందరపడి నిర్ణయాలు చెయ్యకూడదు. ఇంటి వాళ్ళతో గొడవలు రాకుండా చూసుకోడం మంచిది. ఏవో అద్భుతాలు జరిగి సమస్యలు పరిష్కారమవుతాయి. జాగ్రత్తగా వ్యవహరిస్తే కొత్త వ్యాపారాలు సఫలం అవుతాయి.

ఆగష్టు కావలసిన పనులకి ఆటంకములు కలుగుతాయి. సకాలానికి డబ్బు అందక ఇబ్బందులకు గురవుతారు. మనసుకి చికాకులు కలుగుతాయి. ధైర్యాన్ని ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోవల్సిన సమయం. పెద్దలతోను, ఉద్యోగంలో పైఅధికారులతోను జాగ్రత్తగా మెలగడం మంచిది. ఇంట్లో సరియైన సహకారం లభించదు. ఓరిమితో, ఓర్పుతో నడుచుకోవడం మంచిది. కొనుగోలు వ్యవహారాలు పెట్టుకోడం మంచిదికాదు.

సెప్టెంబరు ఈ నెలలో శరీరానికి గాయాలు తగలకుండా చూసుకోవాలి. ఉద్యోగస్థులకి కార్యభారం ఎక్కువగా ఉంటుంది. ఖర్చులు పెరుగుతాయి. వ్యవహారాల విషయం నాన్చకుండా త్వరగా నిర్ణయాలు తీసుకోడం మంచిది. వృత్తి వ్యాపారాల్లో అనుకోని సంఘటనలు జరిగి ఆటంకాలు ఏర్పడతాయి. కొత్త పథకాలు ప్రణాళికలు రహస్యంగా ఉంచుకోడం మంచిది. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం.

అక్టోబరు ఈ మాసంలో రెండవ భాగం బాగుంటుంది. వాటాలుకొనడం అమ్మడంలో లాభిస్తుంది. ఆరోగ్యం బావుంటు ది. కుటుంబ సౌఖ్యం బావుంటుంది. చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న కుటుంబ సమస్యలు పరిష్కారమౌతాయి. ప్రేమికులకు జయం కలుగుతుంద. ఆవేశకావేషాలు తగ్గించుకొని ప్రవర్తించడం మంచిది. అనుకోని అతిధిరాకతో ఆనందం లభిస్తుంది.

నవంబరు ఉత్సాహం, మనోధైర్యం పెరుగుతాయి. రావల్సిన డబ్బుచేతికందుతుంది. ఉద్యోగస్థులకు విశ్రాంతి లభిస్తుంది. కొత్త పథకాలు ప్రణాళికలు వాయిదావేసుకోడం మంచిది. కళత్రం ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించడం అవసరం. వ్యాపారస్థులు ఎక్కువ ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. కోర్టు వ్యవహారాలు, చదువుకి సంబంధించిన విషయాలు అనుకూలంగా ఉండవు

డిశంబరు స్థలమార్పిడికి అవకాశాలున్నాయి. పుణ్యక్షేత్ర దర్శనం జరుగుతుంది. నెలంతా తీరిక లేకుండా ఏదోఒక వ్యాపకంతో నడుస్తుంది. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు సానుకూలమౌతాయి. ఇంట్లో వారిని, ఆప్తుల్ని అభిమానంతో చూడవల్సిన సమయం. ఆర్థికంగా బాగా లాభసాటిగా ఉంటుంది. నెలాఖరులో ఆర్థిక పరమైన నిర్ణయాలు తీసుకుని ఆనందంతో, సంతృప్తితో కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పడానికి సిద్ధమౌతారు.

*

(22 జూన్ నుంచి 23 జూలై వరకు)

వ్యక్తిత్వం:



కర్కాటకరాశిలో జన్మించిన వారు మానసికంగా చాలా మెతకవారు. దయ, కరుణ, జాలి ఉన్నవారు. బంధుప్రీతి వీరికి ఎక్కువగా ఉంటుంది. వీరు ఎప్పుడూ నవ్వుతూ,నవ్విస్తూ హుషారుగా ఉంటారు. నిరాడంబరంగా, నిజాయితీగా బ్రతుకుతారు. వీరికి చపలచిత్తం కాస్త ఎక్కువ. ఏదైనా సాధించదలచుకుంటే మాత్రం గట్టిపట్టుపట్టి సాధించగలరు.

ఏదైనా మాట్లాడినా, చెప్పినా అది వీరి హృదయాంతరాళాలనుంచివస్తుంది. మొసలి కన్నీరు కార్చడం వీరికి చేతకాదు. వీరు ఆర్థిక విషయాల్లో పొదుపుగా ఉంటారు. భవిష్యత్తు ఎలావుంటుందో నన్న భయంతో ఖర్చుకి వెనుకాడతారు. రేపటికి పొదుపు చెయ్యాలన్న ఆత్రత ఎక్కువగా ఉంటుంది.

ఈ రాశివారు ఇతరులు తమకు చేసిన అపకారాన్ని మర్చిపోతారు. అపజయం కలిగినా, అవమానం జరిగినా ఓ రకమైన వూహాలోకి వెళ్ళిపోతారు. వీరుతమ అపజయాలకు మనుషుల్నినిందించరు. ప్రపంచమే దీనికంతకూ కారణం అన్నట్టుగా మాట్లాడుతారు.

ఈ రాశివారు చక్కని ఉపన్యాసకులు కాగలరు. మంచి రాజకీయ వేత్తలు అవుతారు. వారి మనసులోని భావాలు చాలా సులభంగా మొహంలో తెలిసి పోతాయి.

తమ జీవితంలో కలిగిన అనుభవాలు, అనుభూతులు ఓ పట్టాన మరచిపోరు హృదయంలో హత్తుకుపోతాయి. వీరికి తమతరంలో పూర్వులన్నా, చారిత్రక వ్యక్తులన్నా ఎంతో ఇష్టం. ఈ రాశివారికి మిత్రులు, ఆప్తులు తమ రహస్యాలన్నీ చెప్పుకుంటారు.వీరు మాత్రం ఓ పట్టాన తమమనసుని బైటపెట్టరు.

ప్రతిది బాగా ఆలోచించి, ఆచరించడం వీరి లక్షణం. ఆవేశ పూరితమైన నిర్ణయాలు చెయ్యరు.

ఎంత డబ్బు, సంపద కూడబెట్టినా-భవిష్యత్తుకి సరిపోదన్న చింతతోనే గడుపుతారు. రేపు తిండి దొరకదేమోనన్న చింత వీరికి ఎక్కువగా ఉంటుంది.

వీరు ఛాతి, మోకాళ్ళు, మూత్రపిండాలు, చర్మం విషయాల్లో జాగ్రత్త వహించడం మంచిది.

వీరు ఆశావాదం పెంచుకుని. నవ్వుతూ ఆనందంగా ఉండటానికి ప్రయత్నిస్తే లోకమంతా ఆనందంగా కనిపిస్తుంది.

1986లో కర్కాటక రాశిఫలాలు

జనవరి డబ్బు వ్యవహారాల్లో నిర్ణయాలు తీసుకునేందుకు మంచి సమయం కాదు. వాటాదారులతో జాగ్రత్తగా ఉండాలి. ఇంట్లో మనశ్శాంతి తగ్గుతుంది. ఖర్చులు పెరుగుతాయి. ఆప్తులతోను, తోటి ఉద్యోగులతోను మాట్లాడేప్పుడు జాగ్రత్త వహించడం మంచిది. చిన్నచిన్న సమస్యలు వేధిస్తాయి.

ఫిబ్రవరి కుటుంబంలోని వారి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోడం అవసరం. ఉద్యోగులకు సామాన్యంగా ఉంటుంది. ప్రయాణాల్లో విలువైన వస్తువులు పోకుండా జాగ్రత్తపడాలి. అలసట ఎక్కువగా కలుగుతుంది. వస్తువులు కొనడానికి మంచి సమయం కాదు. చుట్టుపక్కల వారితో వాగ్వివాదాలు చెలరేగుతాయి. నెలాఖరున కొత్త వ్యాపారాలు మొదలు పెట్టడం మంచిదికాదు.

మార్చి ఈ నెలలో కుటుంబంలోని వారి ఆరోగ్యం బావుంటుంది. ఆర్థిక పరిస్థితిబాగా మెరుగు పడుతుంది. ధైర్యం పెరుగుతుంది. ఉద్యోగ వ్యాపారాలు బావుంటాయి. క్రొత్త పథకాలు మొదలు పెట్టేందుకు మంచి సమయం' కాస్తంత శ్రమగా అనిపించినా ఈ నెల అన్నిటా లాభిస్తుంది.

ఏప్రియల్ ఈ నెలలో రెండవపక్షం బాగుంటుంది. సమాజంలో గౌరవం పెరుగుతుంది. ఉద్యోగవృత్తి వ్యాపారాలు లాభిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో జయం కలుగుతుంది. ఆరోగ్యం బావుంటుంది. ప్రయాణాలు చేస్తారు. పిల్లలవల్ల ఆనందం కలుగుతుంది. ప్రేమికులకు మంచి సమయం. తోడున్న వారిని కాదని వ్యాపారాల్లో ముందుకి సాగడం మంచిదికాదు.

మే ఉద్యోగస్థులకి గౌరవ హోదాలు పెరుగుతాయి. ప్రమోషన్లువచ్చే అవకాశం ఉంది. శుభకార్యాలు జరుగుతాయి. ఖరీదైన వస్తువులు కొనడానికి డబ్బు బాగా ఖర్చు చేస్తారు. ఆర్థిక పరమైన విషయాల్లో ఇతరులమీద ఆధారపడకుండా ముందుకి సాగాలి. కళాకారులకి మంచి సమయం. పెద్దలతో పరిచయం పెరుగుతుంది. విద్యార్థులకి జయప్రదమైన సమయం. జయాలు కలుగుతాయి.

జూన్ డబ్బుకి ఇబ్బంది కలగదుగాని ఖర్చులు పెరుగుతాయి. తలిదండ్రుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. ఎన్నాళ్ళుగానో అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కారమౌతుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. లాభసాటికాని పెట్టుబడుల్లో డబ్బు ఇరుక్కోకుండా జాగ్రత్త పడటం మంచిది.

జూలై ఈ నెలలో రాబడికన్నా ఖర్చు ఎక్కువగా ఉంటుంది. పలుకుబడి గలిగిన ఆత్మీయులు ఉపకారం చేస్తారు. గృహపరిస్థితులు కొద్దిగా చికాకు కలిగిస్తాయి వృత్తి వ్యాపారాలు చికాకు కలిగిస్తాయి. కోర్టు వ్యవహారాలు తెమలక విసుగు కలిగిస్తాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. డబ్బువచ్చే మార్గాలు అన్వేషించుకునేప్పుడు జాగ్రత్త వహించడం అవసరం. సంతానానికి సంబంధించిన వ్యవహారాలు కలిసిరావు.

ఆగష్టు శుభకార్య ప్రయత్నాలు కష్టంమీద ఫలిస్తాయి. ఆప్తుల సలహామీద నడుచుకోడం మంచిది. భార్య ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. ఎంతో కాలంగా స్నేహితులతో చర్చిస్తున్న విషయం లేదా పథకం కార్యరూపం ధరిస్తుంది. ఆర్థిక సమస్యలు పరిష్కారమౌతాయి. సంతానానికి సంబంధించిన పనులు నెరవేరుతాయి. గృహస్థులకు కుటుంబ సౌఖ్యం ఉంటుంది.

సెప్టెంబరు ఈ నెలలో ధనాదాయం బావుంటుంది. చిన్న ప్రయాణాలు లాభిస్తాయి. అప్పులు తీరి కుదుట పడతారు. కళాసాహిత్య రంగాల్లో వారికి మంచి సమయం. ప్రచురణ కర్తలకు లాభిస్తుంది. ఉద్యోగస్తులకు మంచి ప్రోత్సాహం ఉంటుంది. ఆరోగ్యం బావుంటుంది.

అక్టోబరు ఈ నెలలో కోపం తగ్గించుకుని, సహనం పెంచుకోడం అవసరం. సాహసాలు చెయ్యడానికి మంచిరోజులు కావు. వాహనాలు కొనుగోలు చెయ్యడానికి మంచి సమయం. ధనాదాయం బావుంటుందిగాని ఎక్కువగా శ్రమపడాల్సి వస్తుంది. ఉద్యోగులు కలహాలు పెంచుకోకుండా జాగ్రత్తపడటం అవసరం. జూదంలాంటి విషయాలు కలిసిరావు-ఖర్చులో వెనుకడుగు వేయడం మంచిది.

నవంబరు వంటికి గాయాలు తగలకుండా చూసుకోడం మంచిది. సంతానానికి అనారోగ్య సూచనలు ఉన్నాయి. పుణ్యక్షేత్ర దర్శనం చేస్తారు. ఉద్యోగులు పై వారితో జాగ్రత్తగా మసలడం అవసరం. ఆర్థిక విషయాల్లో సహనం అవసరం. ఆవేశం పనికిరాదు. శత్రువర్గం బలపడుతుంది-కాని వారివల్ల అపకారం జరగదు. మాప్రాంతంలో ప్రేమికులకు, గృహస్థులకు కూడా శుభప్రదంగా ఉంటుంది.

డిసెంబరు ఈ నెలలో ఆర్థికంగా పుంజుకుంటారు. వృత్తి వ్యాపారాల పనిమీద ప్రయాణాలు చెయ్యాల్సి ఉంటుంది. గృహంలో శాంతి లభిస్తుంది. ఇబ్బందులు సర్దుబాటు అవుతాయి. ఆత్మస్థయిర్యం ధైర్యం కలుగుతాయి. వినోద కార్యక్రమాలకు హాజరవుతారు. దూరపు బంధువులు ఉపకారం చేస్తారు. ఆరోగ్య విషయంలో ఎక్కువ జాగ్రత్త అవసరం. పాత చుట్టరికాలు ఉపయోగపడతాయి.

సంవత్సరమంతా ఒడుదుడుకులు, ఎత్తుపల్లాలు చవిచూసిన కర్కాటక రాశివారు అనుభవాలని నెమరు వేసుకుంటూ కొత్త ఆశలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడతారు. ఈ రాశివారు మరో రెండు నెలలు ఓపికపడితే మంచి రోజులు వస్తాయి. అంతవరకు జాగ్రత్తగా ఉంటూ, ఆశగా ఎదురు చూడటం అవసరం.

*

(24నుండి జూలై నుంచి 23 ఆగష్టు వరకు)

వ్యక్తిత్వం:



సింహరాశివారు విశాల హృదయులు. అభిమాన వంతులు, పరోపకారులు అయి ఉంటారు. వీరికి పొగడ్త అంటే ఇష్టం. వాటికి లొంగిపోయి తమకు నష్టం కలిగినా ఇతరులకు ఉపకారం చెయ్యాలని చూస్తారు. వీరికి మిగిలిన వారిమీద అధికారం చెలాయించాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది-వీరికి లొంగి ఉండక పోయినా ఫరవాలేదు-లొంగి ఉన్నట్టుగా నటిస్తేచాలు వీరు ఎంతో సంతోషిస్తారు. వీరికి కోపం సులభంగా వస్తుంది. కోపం వచ్చినపుడు నోటికొచ్చినట్టు మాట్లాడటం వీరి లక్షణం. ఎంత త్వరగా కోపం వస్తుందో అంతత్వరగా తగ్గిపోతుంది.

వీరు తమకి అవమానం జరిగినా, మర్యాద లభించక పోయినా సహించరు. తమ హక్కుల్ని కాపాడు కోడానికి చివర వరకు పోరాడటం వీరికున్న మరోలక్షణం.

వీరు తామే నీతి మంతులమని, గొప్పవారమని అహంకారంతో ఉంటారు. దానివల్ల కొన్ని ఇబ్బందులకు గురిఅవుతారు. సింహరాశివారు ప్రతి విషయాన్ని సూక్ష్మీకరించి, సన్నిహితుల సమస్యల్ని ఇట్టే తీర్చ గలుగుతారు. కాని తమ సమస్యల్ని మాత్రం పరిష్కరించు కోలేరు.

ఇంటికి వచ్చిన అతిధుల్ని సత్కరించడంలోను, వారికి కడుపునిండా తిండి పెట్టడంలోను సింహరాశివారికి మించినవారులేరు. వీరికి సంగీతం అంటే ఎక్కువ ఇష్టం. ఇల్లు అలంకరించు కోడంలోను, పరిశుభ్రంగా ఉండడంలోను వీరు ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు.

సింహరాశివారికి ఇంకొకరిమీద ఆధారపడటమంటే ఇష్టం. తమకి పనిభారం ఎక్కువై పోయిందని, తాము ఎక్కువ కష్టపడి పోతున్నామని అంటూంటారు. 'అయ్యో అలాగ' అంటే ఎంతో ఆనందపడిపోతారు. అంతేగాని సహాయం చేస్తామంటే ఒప్పుకోరు. అన్నిపనులు తామే చేసుకోవాలని అనుకుంటారు. ఆర్ధిక సహాయం అస్సలు ఒప్పుకోరు.

ఈ రాశి వారికి పొదుపు అసలు తెలియదు. డబ్బు బాగా ఖర్చుపెడతారు. ముఖ్యంగా బట్టలకి ఎక్కువగా ఖర్చు చేస్తారు. సుఖంమీద. సరదాలమీద ఎక్కువగా ఖర్చు చెయ్యడానికి ఇష్టపడతారు. వీరికి సినిమాలన్నా, నాట్యాలన్నా బాగా మక్కువ ఉంటుంది.

ఒకరి సలహా పాటించకుండా తమకు నచ్చింది చేసుకుపోవటం

వీరికిష్టం. వీరు వెన్నెముక, భుజాలు, కాళ్ళు, మోకాళ్ళు, గొంతు, విషయాల్లో జాగ్రత్తగా ఉండటం అవసరం. ఏదైనా అనారోగ్యం చేసినప్పుడే ఎక్కువ విశ్రాంతి తీసుకోకుండా అశ్రద్ధచేసి వీరు ఎక్కువ ఇబ్బంది పడతారు.

వీరికి కొన్ని దృఢమైన అభిప్రాయాలు ఆలోచనలు ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లోను అవి మారవు. వారు పనిచేసినప్పుడు పనిచేస్తారు. విశ్రాంతి తీసుకుంటే విశ్రాంతే తీసుకుంటారు. ఆటలాడితే ఆటలే ఆడుతారుమరో ధోరణి ఉండదు.

సింహరాశివారు మంచి స్నేహితులుగా ఉండగలుగుతారు. భయంకరమైన శత్రువులుగాను ఉండగలరు. ప్రాపంచిక జీవితం మీద ఎక్కువ మక్కువ లేనట్టుగా మాట్లాడుతారు. కాని వీరికి జీవితంమీద ఉన్న మక్కువ అంతాఇంతాకాదు కాస్త శ్రద్ధ కనబరిస్తే వీరు సృజనాత్మకమైన కళలయందు నాయకత్వమునందు బాగా రాణించగలరు.

సింహ రాశిఫలాలు

జనవరి ఈ నెలలో ఆరోగ్యము బావుంటుంది. ఆర్థికలాభం కలుగుతుంది. పిల్లలు సంతోష వార్తలు వినిపిస్తాయి. పెళ్ళికాని వారికి వివాహయోగ్యత కలుగుతుంది. మీకు ఆనందాన్ని కలిగించే బంధువులు వస్తారు. మీరుకూడా సరదాకోసం ప్రయాణిస్తారు. ఎన్నాళ్ళుగానో కాకుండా మిగిలిపోయిన పనులు పూర్తవుతాయి.

ఫిబ్రవరి ఈ నెలలో డబ్బు పరిస్థితి అదోమాదిరిగా ఉంటుంది. కాని యిబ్బంది ఉండదు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి. ఉద్యోగస్థులకి బదిలీలు కలగవచ్చు. కావల్సిన వారికి ముఖ్యంగా తల్లి తరపు వారికి ఆరోగ్యం క్షీణించి ఆందోళన కలిగించును. కళాకారులకి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వాటాదారుల వ్యవహారములు పన్నులు వగైరా జాగ్రత్తగా చూసుకోవాల్సిన సమయం.

మార్చి వృత్తి వ్యాపారాల మీద శ్రద్ధ చూపిస్తే బాగా లాభిస్తాయి. స్వల్ప అనారోగ్యము చేయవచ్చును. కళ్ళు జాగ్రత్తగా చూసుకోవలెను. స్థలమార్పు వలన అవసరం కలుగుతుంది. కొనుగోలు వ్యవహారాల్లో ఒకటికి రెండుసార్లు ఆలోచించడం మంచిది. భార్య ఆరోగ్యం బావుంటుంది. మొదట్లో కొంచెం అశాంతి కలిగించినా కుటుంబ పరిస్థితులు చక్కబడుతాయి.

ఏప్రియల్ ఇది చాలా మంచి సమయం. ఉద్యోగస్థులకు మన్నన లభిస్తుంది. పుణ్యక్షేత్ర దర్శనం కలుగుతుంది. ఆరోగ్యం బావుంటుంది. ఆర్థికంగా ఇబ్బంది ఉండదు. ఆత్మ విశ్వాసం ధైర్యం పెరుగుతాయి. సంపాదనలో నూతన మార్గాలు కనబడుతాయి. ఎప్పట్నుంచో వదిలేసిన పనులు పూర్తవుతాయి. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా పరిణమిస్తాయి.

మే ఈ నెలలో వృత్తి వ్యాపారాల్లో ఒత్తిడి ఎదురౌతుంది. ఆత్మధైర్యంతో నిలబడితే కీడు జరగదు. స్థిరాస్థి విషయాల్లో జాగ్రత్త అవసరం. అద్దెకు ఇళ్ళు ఇచ్చేవారు ఎవరితోనూ పేచీ పడకుండా ఉండటం మంచిది. వాటా దారులతోను,

సన్నిహితులతోను సమస్యలు పరిష్కరించుకునేందుకు మంచి సమయం.

ఈ నెలలో సంతానానికి సంబంధించిన సమస్యలు పరిష్కార మౌతాయి. శుభకార్యాలు కలిసి వస్తాయి. ఖరీదైన వస్తువులు కొంటారు. ఓర్పుచాలా అవసరం. ఎవరితోను ఘర్షణలు పెంచుకోవద్దు. స్థిరాస్తికి సంబంధించిన చిక్కుల అలానే ఉంటాయి. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నవారికి శుభం కలుగుతుంది. సరదా కోసం ఖర్చుపెట్టేప్పుడు బాగా ఆలోచించటం అవసరం.

జూలై పనులకు ఆటంకాలు కలిగి చికాకు పెడతాయి. సమయానికి డబ్బు చేతికందదు. అప్పుచెయ్యాల్సి వస్తుంది. వ్యాపారాలు అసంతృప్తికరంగా ఉంటాయి సహనంతో మెలగాలి. కొత్త పథకాలు కలిసిరావు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. నెల చివరలో అనుకోకుండా ఆర్థికంగా కలిసి వస్తుంది. జీవిత భాగస్వామితో కలిసి మెలిసి ఉండాలి.

ఆగష్టు ధైర్యం ఆత్మస్థయిర్యం కూడదీసుకోవల్సిన సమయం. ఆరోగ్యం విషయంలో ఎక్కువ జాగ్రత్త అవసరం. ఆర్థికంగా గడ్డు సమయం. స్నేహితులతోగాని, బృందంతోగాని ఆర్థిక సంబంధ బాంధవ్యాలు పెట్టుకోడం మంచిదికాదు. ఉద్యోగస్థులు ఎవరితోను గొడవలు పెట్టుకోకుండా ఉండాలి. కళాకారులకు కొత్త సంబంధాలు కలుస్తాయి.

సెప్టెంబరు ఇల్లు మార్పిడి జరగవచ్చు. ధనాదాయం బావుంటుంది. జూదంలాంటి ఆర్థిక నష్టాలు జరగకుండా చూసుకోవాలి. ఎవరి సలహానూ పాటించవద్దు. స్వబుద్ధితో ఆలోచించి ప్రవర్తించాలి. ఆస్తి వ్యవహారాలు పరిష్కారమై లాభిస్తాయి. బంధువులను కల్సుకోడం ఉపయోగకరంగా ఉంటుంది.

అక్టోబరు అలసటవల్ల శరీర బలహీనత ఏర్పడే ప్రమాదముంది. విశ్రాంతి అవసరం. ఉద్యోగస్థులకు అభివృద్ధి కనిపిస్తుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సామాజికంగా గౌరవం లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార మౌతాయి. దగ్గర వారితో వివాదాలకు దిగకుండా జాగ్రత్త పడాలి. నెలా ఖరులో అమ్మకం, కొనుగోలు వ్యవహారాలకు బావుంటుంది.

నవంబరు ఈ నెలలో గ్రహస్థితి చాలా అనుకూలంగా ఉంది. అప్పులు తీరుస్తారు. వస్తువులు కొంటారు. కుటుంబసౌఖ్యం కలుగుతుంది. ఉద్యోగ వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు కోర్టు వ్యవహారాలు పరిష్కరించుకొనేంత సహనం అవసరం. అయిన వారివల్ల ఉపకారం పొందుతారు. సంతానానికి కలిసి వస్తుంది.

డిశంబరు ఈ నెలలో ప్రయాణాలు జరుగుతాయి. కాంట్రాక్టర్లకు మంచి సమయం. మిత్రులతో అభిప్రాయ బేదాలు రాకుండా చూసుకోవడం మంచిది. ప్రేమికులు కలల్లో కాకుండా వాస్తవ జీవితంలోకి తొంగిచూడటం అవసరం. ఆవేశకావేశాలు పనికిరావు. ఆర్థిక పరిస్థితి బావుంటుంది. ఆత్మ విశ్వాసం పెంచుకుని, మరింత ధైర్యంతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెడతారు.

(24 ఆగస్టు నుండి 23 సెప్టెంబరు వరకు)



వ్యక్తిత్వం:

కన్యారాశి వారు సూక్ష్మబుద్ధి కలిగి, పరిశీలనాత్మక శక్తి కలిగినవారై ఉంటారు. ప్రతీది పద్ధతి ప్రకారం జరగాలనే పట్టుదల వీరికి ఎక్కువగా ఉంటుంది. వీరికి పొదుపు ఎక్కువ. బాగా సంపాదించాలని అనుకుంటారుగాని, ఎంతో కష్టపడితేగాని వీరికి డబ్బురాదు. వీరికి మానవ దృక్పథం ఎక్కువ. అందరి మీద జాలి కలిగి ఉంటారు.

ఈ రాశి వారికి మంచి తెలివి తేటలు ఉంటాయి. ప్రతీది బాగా ఆలోచించిగాని నిర్ణయాలు తీసుకోరు. అన్ని విషయాల్లోను వివరాలు సేకరించడం వీరికిష్టం.

వీరు ఆరోగ్యంమీద శ్రద్ధ చూపుతారు. అందువల్ల ఆహార నియమాలు ఖచ్చితంగా పాటిస్తారు. వీరు ఎంతో మర్యాదగా, పెద్దమనిషి తరహాగా ప్రవర్తిస్తారు. అందువల్ల మిగిలినవారు వీరికి తొందరగా ఆకర్షితు లవుతారు.

ఈ రాశివారికి న్యూనతా భావం ఎక్కువ. ఎవరేనా వేళాకోళం చేసినా, అవమానించినా ముడుచుకుపోయి తమ వూహాలోకి వెళ్ళిపోవడం వీరి అలవాటు. ఈ రాశివారుమంచి బట్టలు కట్టుకుని ఎప్పుడూ ఆకర్షణీయంగా కనబడతారు. వీరికి పదిమందిలో సరదాగా తిరగడం కన్నా ఇంట్లో భార్యా పిల్లలతో గడపడమంటే ఎక్కువ ప్రీతి.

ప్రతి చిన్న విషయానికి ఆందోళన పడటం వీరికి అలవాటు. బాగా కష్టించి పనిచెయ్యడంవల్ల నరాల బలహీనత కలిగి తొందరగా అలసిపోతారు. కన్యా రాశివారు ఎంతో నమ్మకస్తులు. ఏం చేసినా చిత్తశుద్ధితో చేస్తారు. వారికిష్టంలేని పనులు చెయ్యాల్సి వచ్చినా, ఇష్టంలేని స్థలాలకి వెళ్ళాల్సి వచ్చినా అనారోగ్యం, మంచి సాకుగా ఉపయోగించుకుంటారు. వీరికి అసత్య ప్రవర్తన, అసత్య కరమైన సంభాషణ నచ్చదు. అలాంటివి జరిగితే వెంటనే కోపం తెచ్చుకుని ఆవేశ పడటం వీరి లక్షణం. ఆరోగ్యం గురించి ఎక్కువగా ఆలోచించడం, ఎక్కడకి వెళ్ళినా మందులుకూడా పట్టు కెళ్ళడం, వీరికి బాగా అలవాటు.

ఎదుటి వారితో తప్పున్నెన్నినంత తొందరగా తమ తప్పులు తెలుసుకోక పోవడం వీరి లక్షణం. అంతే కాకుండా తమ తప్పులు ఎవరైనా ఎత్తి చూపితే ఓపట్టాన ఒప్పుకోరు.

అవసరంలో ఉన్న సన్నిహితులకి ఉపకారం చెయ్యడం వీరికున్న మరో మంచి లక్షణం. దేనికి ఎవరిమీదా ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించా

లని వీరు ఆశిస్తారు. సోమరిపోతులన్నా, ఎవరిమీదైనా ఆధారపడి బతికేవారన్నా కన్యారాశి వారికి ఇష్టముండదు.

ఎప్పుడూ మందులు, వైద్యము అని ఆందోళన పడతారు తప్ప వీరికి మంచి ఆరోగ్యం ఉంటుంది. వీరు కాలేయము, జీర్ణాశయము, జీర్ణశక్తి, చేతులు, భుజాలు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కీళ్ళ నొప్పులు రాకుండా చూసుకోవాలి.

1986 లో కన్యారాశిఫలాలు

జనవరి ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు ప్రమోషన్ అవకాశాలు బాగుంటాయి. ఆరోగ్యం బావుంటుంది. బంధువులతోను, ఆప్తులతోను కాలం గడుపుతారు. భవిష్యత్తు సంబంధించిన పథకాలు అమలుజరపడంలో ధైర్యం కలుగుతుంది. సంతానం వల్ల ఆనందం కలుగుతుంది. ఏ పని తలపెట్టినా విజయవంతంగా ముగుస్తుంది. కుటుంబ సౌఖ్యం కలుగుతుంది.

ఫిబ్రవరి ప్రయాణావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అవికూడా లాభదాయకంగా ఉంటాయి. భార్య ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. డబ్బురాబడి తగ్గుతుంది. కొత్తగా పరిచయం కలిగిన వ్యక్తుల వల్ల ఉపకారం జరగదు. ఖర్చు విషయంలో పొదుపు అవసరం. ప్రేమికులకు ఆశాభంగం కలగవచ్చు.

మార్చి నిరుద్యోగులకు మంచి సమయం కాంట్రాక్టులు చేసేవారికి లాభిస్తుంది. నెల చివరలో ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సంసారానికి సంబంధించిన విషయాలు కొంత చికాకుని కలిగిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆదాయానికి లోటుండదు. ఉద్యోగస్తులకు పనిభారం ఎక్కువై ఆందోళన కలుగుతుంది. అయినా గౌరవం లభిసుంది.

ఏప్రియల్ ఉద్యోగస్థులకి సామాన్యంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు తృప్తికరంగా తేలతాయి. ఖర్చులు పెరుగుతాయి. వస్తారన్న అతిధులు రాక కాస్సంత నిరుత్సాహం కలుగుతుంది. స్థానచలనం కలిగే సూచనలున్నాయి. విద్యార్థులకు శుభదాయకంగా ఉంటుంది. నెల చివరలో కుటుంబ సౌఖ్యం కలుగుతుంది.

మే ఈ నెలలో ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవల్సి ఉంటుంది. ముఖ్యంగా కళ్ళకి అపాయం కలకుండా చూసుకోవాలి. గృహంలో అశాంతి పెరిగి మనోవ్యధ కలుగుతుంది. ప్రయాణాలు లాభించవు. వస్తువులు. డబ్బు పోకుండా జాగ్రత్త పడాలి. ఖర్చు పెరిగి, రాబడి తగ్గి ఇబ్బంది పడతారు. వృధా ఖర్చు తగ్గించుకోడం మంచిది.

జూన్ శుభకార్యాలకు ప్రయత్నించడానికి మంచిరోజులు. రకరకాల రాబడుల వల్ల ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. కుటుంబంలో సంతోష వాతావరణం ఉంటుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పరీక్షల్లో విజయం లభిస్తుంది. గృహ సంబంధమైన చిక్కులు తగ్గుతాయి.

జూలై గ్రహాలు శుభస్థానాల్లో ఉన్నాయి. ప్రయత్నించడం ఒక్కటే మీరు చెయ్యాల్సింది. అవకాశాలు బాగున్నాయి. పనులన్నీ వెంటనే జరుగుతాయి. స్థిరాస్థి విషయంలో జాగ్రత్త అవసరం. వస్తువులు కొంటారు. ఆదాయం బావుంటుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అయినవారితో పేచీలు రాకుండా చూసుకోండి.

ఆగష్టు కొత్త మిత్రులు, పరిచయం అవుతారు. చుట్టరికాలు పెరుగుతాయి. ఆదాయం తగ్గి, ఖర్చు పెరుగుతుంది. చేసే ప్రయత్నాలకు ఆటంకాలు కలిగే ప్రమాదం ఉంది. జాగ్రత్త అవసరం. తొందరపడి నిర్ణయాలు చెయ్యవద్దు. కోర్టు వ్యవహారాల్లో జయం లభిస్తుంది. వ్యాపారస్థులకు సామాన్యంగా ఉంటుంది.

సెప్టెంబరు ఈ నెల ఎంతో సానుకూలంగా ఉంటుంది. ఉద్యోగ, వృత్తి వ్యాపారస్థులకు మంచిసమయం. ఇంట్లోవారి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి. కొత్త పథకాలు, ప్రణాళికలు, అమలుచేసుకోడానికి సమయం. ఆకర్షణలకు మోసపోకుండా జాగ్రత్త పడండి. ఇల్లు బాగుచేయించడం లాంటి పనులు నెరవేరతాయి. ఆర్థికంగా బావుంటుంది.

అక్టోబరు కుటుంబ సౌఖ్యం ఉంటుంది. కాంట్రాక్టులు, వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకోని విధంగా మలుపుతిరిగి మీకు తృప్తిని కలిగిస్తాయి. ఎవరిమీదా ఎక్కువ ఆధార పడటం మంచిదికాదు. స్వతంత్రంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ప్రయాణాలు చికాకు కలిగిస్తాయి. వాటా వ్యాపారాల్లో పైమాటగా ఉండటం అవసరం.

నవంబరు ఈ నెలలో అన్ని పనుల్లో విజయం లభిస్తుంది. సమాజంలో గౌరవం, మన్నన పెరుగుతాయి. చుట్టాలింట్లో, శుభ కార్యాలకి హాజరవుతారు. ప్రయాణాలు చేస్తారు. మీ కోరికలు, ఆశయాలు కార్యరూపం ధరిస్తాయి. మనసులో ప్రణాళికలు రహస్యంగా గుంభనంగా ఉంచడం మంచిది.

డిశంబరు వివాహితులకు సుఖ సౌభాగ్యాలు కలుగుతాయి. ఆర్థికంగా బాగా లాభిస్తుంది. ఆరోగ్యం బావుంటుంది. విభేదాలు పరిష్కరించు కోడానికి ఓపిక, ఓరిమి అవసరం. వ్యవహారాల్లో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలి. నెలాఖరులో అనుకోకుండా ఆర్థిక లాభం కలగడంతో మరింత ఉత్సాహంతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెడతారు.

(24 సెప్టెంబరు నుంచి 23 అక్టోబరు వరకు)



తులారాశివారు సౌమ్యులు. మర్యాదగా ప్రవర్తిస్తారు. మధ్య వర్తులుగా చక్కగా ఉపయోగ పడతారు. వీరికి వాదించడమంటే ఇష్టం, ఈ రాశివారు చక్కని తెలివి తేటలు కలిగి ఉంటారు.

ఈ రాశి వారికున్న వింత లక్షణం—కాసేపు ఎంతో ప్రశాంతంగా ఉంటారు. అందులో మనశ్శాంతి లేకుండా. మాట్లాడుతూ, గొడవచేస్తూ ఉంటారు.

ఈ రాశివారు మంచి గొంతు కలిగి ఉంటారు కఠినమైన విషయాల్ని అభిప్రాయాల్ని ఎంతో మృదువుగా చెప్పగలరు. ఈ రాశివారు ఆకర్షణీయంగా ఉంటారు.

వీరు గొడవలు లేకుండా హాయిగా ఆనందంగా బతకాలని ఆశిస్తారు. జనంలోను, గుంపుల్లోను సంచరించడం వీరి కిష్టం ఉండదు. వీరికి తిండి చాపల్యం ఎక్కువగా ఉంటుంది. ఈ రాశివారు ఒకప్పుడు ఎంతో శ్రమిస్తారు. పగలనక, రాత్రనక విపరీతంగా శ్రమిస్తారు. అంతలో విశ్రాంతి తీసుకోవాలనిపించి-ఇంకేమీ చెయ్యరు. లోకం ఏమైపోయినా సరే—కదలరు ,విశ్రాంతి, విశ్రాంతి అంతా విశ్రాంతే!

ఈ లక్షణం వల్ల వారి ఆరోగ్యం బావుంటుంది. శరీరానికి శ్రమ, విశ్రాంతి సమానంగా ఇవ్వడంవల్ల వీరి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటూ ఉంటారు.

ఈ రాశివారు. కష్టాల్ని, సుఖాల్ని ఒకే రకమైన దృక్పథంతో చూస్తారు. అంతర్లీనంగా వీరికి కొద్దిగా వేదాంత ధోరణి ఉంటుంది. వీరికి పుస్తకాలు చదవడమన్నా, సంగీతం వినడమన్నా ఎక్కువ ఇష్టం ఉంటుంది. ఆప్యాయంగా, అభిమానంగా మాట్లాడే మనుషులంటే వారికిష్టం. వారి ప్రభావం వీరి మీద ఎక్కువగా ఉంటుంది. వీరికేదైనా అనారోగ్యంవస్తే బాగా విశ్రాంతి అవసరమవుతుంది.

ఎడ్డెమంటే తెడ్డెమనడం వీరికున్న మరో లక్షణం. ఫలానా సినిమా బావుందంటే బాగా లేదంటారు-అసహనంగా ప్రవర్తించే మనుషుల్ని వీరు సహించగలుగుతారు. అనాలోచితంగా ప్రవర్తించే మనుషులంటే వీరికి కిట్టదు.

తులారాశివారు ఏదైనా నిర్ణయం తీసుకోడంలో జాప్యం చేస్తారు. తులా దండంలా అటుఇటు ఊగిసలాడటం వీరికి అలవాటు. ఆ విషయాన్ని వీరు ఒప్పుకోరు. అంతేకాదు ఆ విషయమై ఎంతోసేపు వాదిస్తారు.

వీరికి గొప్ప చూపించుకోడం, ఆవేశంగా ప్రవర్తించడం చేతగాదు. వ్యాపా

రాల్లో వీరు నిజాయితీగా ఉంటారు. చిత్తశుద్ధితో ప్రవర్తిస్తారు. తొందపడి నిర్ణయాలు తీసుకుని తర్వాత బాధ పడటంకన్నా-బాగా ఆలోచించి నిర్ణయించడం వీరికి ఎక్కువ ఇష్టం.

ఈ రాశివారు తీపి వస్తువులు ఎక్కువ తినకుండే-దీనివల్ల జీర్ణాశయము పాడయ్యే ప్రమాదం ఉంది-ఇంతేకాక మూత్ర పిండాల విషయంలో కూడా వీరు జాగ్రత్త వహించడం అవసరం. అస్తమాను తల నొప్పితో వీరు ఎక్కువగా బాధ పడతారు.

ఏ విషయంలోనైనా లోతుపాతుల్ని తరచిచూడటం వీరికి అలవాటు. శుభ్రంగా ఉండే ఇళ్ళన్నా, వస్తువులన్నా, మర్యాదగా ప్రవర్తించే మనుషులన్నా బాగా ఇష్టం. వీరి దగ్గరున్న చిత్రమైన లక్షణం—వేసంకాలంలో ఎండను భరించలేరు. శీతాకాలంలో భరించలేరు.

1986లో తులా రాశిఫలాలు

జనవరి ఈ నెలలో అన్నీ శుభాలే జరుగుతాయి. ఆర్థిక పరిస్థితి బాగా ఉంటుంది. ఉద్యోగ వృత్తి వ్యాపారాలు బావుంటాయి. మొదటి వారంలో ఊపిరి సలపనంత పనిలో ఉంటారు. పిల్లల విషయంలో ప్రయాణం చేయాల్సి వస్తుంది. మీకున్న కళకు గుర్తింపు వస్తుంది. వ్యాపారంలో ఉన్నవారికి వాటాదారులతో భిన్న అభిప్రాయ భేదాలు రావచ్చు. పాత సమస్యలు తాత్కాలికంగా పరిష్కారమౌతాయి.

ఫిబ్రవరి అవసరానికి డబ్బు అందుతుంది. ఇంట్లో పనులు సఫలమౌతాయి. బంధువులతో రాజీ కుదురుతుంది. తోటి ఉద్యోగులతో తెలివిగా ప్రవర్తించడం అవసరం. నెల రెండో భాగంలో ఆర్థిక విషయాల్లోను, పెట్టుబడులలోను జాగ్రత్త అవసరం. ఉద్యోగంకోసం ఎక్కువ సమయం ఖర్చు చెయ్యాల్సివచ్చి-సరదా ప్రయాణాలు వాయిదా వేసుకోవల్సి వస్తుంది. గౌరవం పెరుగుతుంది.

మార్చి ఈ నెలలో ధైర్యం, ఆత్మస్థైర్యం పెరిగి పనులన్నీ సానుకూలమౌతాయి. వ్యవహారాల్లో ఒడుదుడుకులు కనిపిస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలకోసం ఎక్కువ సమయం ఖర్చవుతుంది. నెలాఖరులో ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి. బాధ్యతలు పెరుగుతాయి. అనాలోచితంగా మాట్లాడడం మంచిదికాదు. ఏ విధమైన రిస్కులు తీసుకోవద్దు. వాటాదారులలో సహోధ్య ఉంటుంది.

ఏప్రియల్ ఈ నెల మిగిలిన మూడు మాసములకన్నా బావుంటుంది. ఆర్థిక పరిస్థితి బాగా మెరుగవుతుంది. ఆరోగ్యం తృప్తిగా ఉంటుంది. పాత అప్పులు తీరతాయి. ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగ వృత్తి వ్యాపారాలు బావుంటాయి. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు జాగ్రత్త అవసరం.

మే ఈ నెలలో మిత్రులు సహాయం చేస్తారు. సరైన దారిలో సాగితే

కొత్త వ్యవహారాలు లాభిస్తాయి. నెలారంభంలో పిల్లల వ్యవహారాలు సానుకూలపడి ఆనందంగా ముగుస్తాయి. సరదాకోసం, సంతోషంకోసం ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలకు అనుకూలమైన సమయం. ఉద్యోగం మార్పుకోరే వారికి నిరాశ కలుగుతుంది. నెలమధ్యలో తిండి వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. అజీర్ణం మీకు పెద్ద శత్రువు. ఈ శత్రువు మళ్ళీ తలెత్తే ప్రమాదం ఉంది.

జూన్ ఇరుగు పొరుగు వారితోను తోటి ఉద్యోగులతోను అభిప్రాయ భేదాలు రాకుండా చూసుకోండి. సమయానికి రావల్సిన డబ్బు చేతికందక ఇబ్బంది పడతారు. అయినా అవసరాలు గడుస్తాయి. చదువు, పరిశోధన రంగాల్లోని వారికి అనుకూలమైన సమయం. నెలమధ్యలో ఎటూ నిర్ణయాలు తీసుకోలేక ఇబ్బంది పడతారు. తర్వాత మీ దృక్పథం ఖచ్చితంగా ఉంటుంది.

జూలై ఈ నెలలో అన్ని రంగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. కళా సారస్వత రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పుస్తక ప్రచురణ లాభిస్తుంది. ఉద్యోగస్థులు ఉన్నత పదవులకు వెడతారు. వ్యాపారస్థులు కొంచెం వెనకడుగు వెయ్యాల్సి వస్తుంది. ఆర్థిక పరమైన వ్యవహారాల్లో బాగా ఆలోచించి నడుచుకోడం అవసరం. స్నేహితులు ఆప్తులు చక్కని సలహాలతో మీకు ఉపయోగపడతారు. సాంఘిక పరమైన విషయాలమీద ఎక్కువగా ఖర్చుచెయ్యాల్సి వస్తుంది. నెలాఖరులో కుటుంబ వ్యవహారాలు కదలనీయకుండా కట్టి పడేస్తాయి.

ఆగష్టు ఈ నెల క్రితం నెలకన్నా బావుంటుంది. కొత్త వ్యాపారాలు మొదలు పెట్టే వారికి మంచి సమయం. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి. ఉద్యోగస్థులకు ప్రమోషన్ అవకాశాలు బావుంటాయి. దూరపు బంధువు లేదా దూరంగా ఉన్న స్నేహితుడి రాకవల్ల ఆనందం కలుగుతుంది.

చిన్న చిన్న కుటుంబ సమస్యలు తల ఎత్తుతాయి. కాని ఇబ్బంది లేకుండా పరిష్కారమౌతాయి. మొదటి వారంలో ఏవార్తనీ సులభంగా నమ్మకండి ఒకటికి రెండుసార్లు వాకబుచేసి నిర్ధారించుకోండి.

సెప్టెంబరు ఈ నెలలో ఆరోగ్యం బావుంటుంది. సుఖభోగాలకు ఖర్చు చేస్తారు. శుభకార్యాలకు బాగా ఖర్చు చేస్తారు. ఇంట్లో మనస్పర్థలు రాకుండా చూసుకోండి. మీకు మనశ్శాంతి లేకుండా చేస్తున్న వ్యవహారాల్లో స్నేహితుల సలహా తీసుకోండి. పూర్తిగా ఆశావాదము లేదా పూర్తిగా నిరాశావాదము ఏదీ మంచిదికాదు. మధ్యే మార్గంలో వెళ్ళడం మంచిది. తోటి ఉద్యోగులతో గొడవలు రాకుండా చూసుకోడం మంచిది. కొన్ని ఆర్థిక వ్యవహారాలు వాయిదా పడతాయి. నిరాశపడకుండా ఉండాల్సిన సమయం.


అక్టోబరు ఈ నెలలో ఇంట్లో కొద్దిగా అశాంతి ఏర్పడుతుంది. డబ్బుకి ఇబ్బంది ఉండదు. కాని అనుకోని ఖర్చులు వచ్చిపడతాయి. ఉద్యోగస్తులకి కార్యభారం పెరుగుతుంది. జూదానికి మంచి సమయంకాదు. కోర్టు వ్యవహారాలు సానుకూల

పడతాయి. ఎవరికీ తొందరపడి వాగ్దానాలు చెయ్యవద్దు.

నవంబరు ఈ నెలలో పాతబాకీలు వసూలవుతాయి. గృహ వాతావరణం బావుంటుంది. శాంతి సామరస్యాలు ఏర్పడతాయి. స్థిరాస్థి పెరుగుతుంది. ఉద్యోగవృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. సంఘంలో గౌరవం లభిస్తుంది. కావల్సిన వారితో డబ్బు విషయమై అభిప్రాయ భేదాలు ఏర్పడతాయి. విద్యారంగంలో ఉన్న వారికి ప్రయాణాలు చేయాల్సి రావచ్చు. అనుకోకుండా ఆర్థిక ప్రగతి కనిపిస్తుంది.


డిశంబరు ఈ నెలలో అన్ని పనుల్లో జయం కనిపిస్తుంది. ఉద్యోగభారం కాస్త ఎక్కువగా ఉంటుంది. డబ్బు ఇబ్బంది ఉండదు. ప్రేమికులకు గృహస్తులకు శాంతి లభిస్తుంది. చిన్న చిన్న విషయాల్లో ఆవేశకావేషాలకు లోనుకాకుండా జాగ్రత్త పడటం అవసరం. నెలాఖరులో ఇంటి విషయాలు కాస్త అలసట కలుగజేస్తాయి. మొత్తంమీద జీవితం నవనవోన్మేషంగా ఉంటుంది. ఆరోగ్యం విషయంలోను, భద్రత విషయంలోను జాగ్రత్త అవసరం.

మొత్తంమీద అనుకూల వాతావరణంలో సంవత్సరం గడిపిన సంతృప్తితో ఈ రాశివారు కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టడానికి ఉత్సాహంగా ఎదురు చూస్తుంటారు.



(24నుండి అక్టోబరు నుంచి 22 నవంబరు వరకు)

వ్యక్తిత్వం:



ఈ రాశిలో జన్మించిన వారు ధైర్యవంతులు. ఆత్మ విశ్వాసము కలవారు, త్యాగబుద్ధి కలవారు అగుదురు. వీరు తమను గురించి వేసుకున్న అంచనా తప్పు. మిగిలిన వారు ఏం చెప్పినా ఒప్పుకోరు, వీరు పొగడ్తలకు లొంగరు విమర్శిస్తే మాత్రం వెంటనే కోపం తెచ్చుకుంటారు. వీరికి ఒకరి అధికారమునకు లొంగి ఉండటం ఇష్టం ఉండదు. మరొకరిపై అధికారం చెలాయించడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు.

ఈ రాశివారు మంచి కండపుష్టి కలిగి ఉంటారు. తిండిమీద ఆసక్తి ఎక్కువ డబ్బు ఎక్కువగా ఖర్చు పెడతారు. ఆపదల్లో అడిగినవారికి వెంటనే సహాయం చేస్తారు.

వీరు శారీక, మానసిక కష్టాలను ఓర్పుతో సహించ గలరు. కష్టాలలో హాయిగా నవ్వగలరు. ఎటువంటి క్లిష్టపరిస్థితుల్లోను మనోధైర్యాన్ని కోల్పోరు, నిర్మొహ మాటంగా మాట్లాడ్డం. తీవ్రంగా విమర్శించడం. కక్షసాధించడం వీరిలక్షణం.

వీరు చూడ్డానికే ఎంతో ఆత్మవిశ్వాసం కలిగిన వారిలా కనిపిస్తారు. కళ్ళల్లో మనోధైర్యం స్పష్టంగా తెలుస్తుంటుంది, చాలామంది మొహంలో ముక్కుస్పష్టంగా తెలుస్తూంటుంది.

ఈ రాశివారు చాలా తక్కువసార్లు నవ్వుతారు. నవ్వితే మాత్రం అది హృదయాంతరాళాల్లో నుంచి వచ్చిన నవ్వు అని ఇతరులు నమ్మవచ్చు. ఏ విషయంపైనా వీరి ప్రతి స్పందన స్పష్టంగా తెలియదు. ఈ రాశివారు దుర్మార్గులు, దుష్టులుకారు, కాని మానసికంగా ఎంతో గట్టివారు-స్థిర చిత్తులు-వారిని ఏదైనా సహాయం అడిగితే- "చేస్తాను-చెయ్యను" అని ఖచ్చితంగా చెప్పేస్తారు. వీరు ఎట్టి పరిస్థితుల్లోను మరొకర్ని పొగడరు. వీరిని ఏదైనా అభిప్రాయం అడిగితే నిర్మొహ మాటంగా చెప్తారు.

వృశ్చిక రాశివారు స్వార్థపరులనే పేరు వస్తుంది. కాని ఇది నిజంకాదు. వీరు పరోపకారం చేస్తారు. సలహాలు ఇవ్వడంలో వీరునేర్పరులు-ఈ రాశివారిపై శత్రుత్వం వహించే వారు జాగ్రత్తగా ఉండాలి.

ఈ రాశిలో జన్మించిన వారు మంచి నాయకులు. మిలిట్రీ ఆఫీసర్లు అవుతారు. అమెరికా ప్రెసిడెంట్లు ఈ రాశిలో జన్మించినవారే!

ఈ రాశివారు తమకి తమ ఉనికికి పదవికి ముప్పు వస్తుందను కున్నప్పుడు కఠినంగా వ్యవహరిస్తారు. వృశ్చికం అంటే తేలు అనే విషయం మరువరాదు. వీరు చిన్న చిన్న అవమానాల్ని అపజయాల్ని మనసులో పెట్టుకుని చివరికి ఒకేసారి గట్టి దెబ్బతీస్తారు.

ఈ రాశివారు స్నేహితులకి, సన్నిహితులకి ఎంతో ఉపకారంచేస్తారు. నమ్మిన వారిని నట్టేటముంచే మనస్తత్వం కాదు వీరిది. వీరు తమకి సహాయం చేసిన వారిని తమకు బహుమతులు ఇచ్చిన వారిని మరచిపోరు. తిరిగి వారికి ఉపకారం చేస్తారు.

కక్ష మనసులో పెట్టుకున్నందువల్ల వీరికి అనారోగ్యం చేస్తుంది. వీరికి వెన్నెముక సంబంధించిన వ్యాధులు, పొట్ట గుండెకు సంబంధించిన వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలి.

1986లో వృశ్చిక రాశిఫలాలు

జనవరి ఈ నెలలో ఆరోగ్యం బావుంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. శత్రుభయం ఉండదు. జీవితంలో నిర్ణయించుకున్న ఆశయాలు సాధించుకోడానికి పునాది వేసుకునే సమయం. సాహసం పనికిరాదు. ఆస్తివ్యవహారాల్లో, కుటుంబ వ్యవహారాల్లో నిదానం అవసరం. ప్రయాణాల విషయంలో ఎటూ నిర్ణయించుకోలేని అవస్థ ఏర్పడుతుంది.

ఫిబ్రవరి శుభకార్య ప్రయత్నాలు ఫలించే సమయం. ఖర్చు కూడా పెరుగుతుంది. బంధు మిత్రులతో మంచి సమయం గడుపుతారు. ఉద్యోగవృత్తి వ్యాపారాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగానే ఉంటుంది. ప్రేమికులకు కలలు ఫలిస్తాయి. తొందరపడి పెట్టుబడులు స్పెక్యులేషన్ విషయాల్లో ముందుకి వెళ్ళడం మంచిదికాదు. వాటాదారులతో జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది. స్వంత వ్యవహారాల్లో గుట్టు అవసరం.

మార్చి వాహనాలు కొనడానికి మంచి సమయం. పుణ్యక్షేత్రదర్శనం కలుగుతుంది. సారస్వత కళారంగాల్లో విజయం కలుగుతుంది. రాజకీయాల్లో ఉన్నవారికి అనుకూలమైన సమయం. వినోద. విలాసాలకి విలువైన వస్తువులకి ఖర్చు పెడతారు. భవిష్యత్తుకోసం ఆదాచేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవల్సిన సమయం. నెలాఖరులో ఆర్థికంగా కొంచెం ఇబ్బంది పడతారు.

ఏప్రియల్ ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. ఉద్యోగస్థులకు బాగా లాభదాయకంగా ఉంటుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. తోటివారి సహకారం లభించకపోయినా ఆత్మస్థైర్యంతో ముందుకి సాగిపోతారు. ఆర్థిక సంబంధమైన విషయాల్లో నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. మనస్పర్థలు వచ్చే అవకాశం ఉంది. తోటి ఉద్యోగులతోను, వాటాదారులతోను జాగ్రత్తగా మసలుకోడంమంచిది.

మే ప్రయాణాలు లాభించవు. మిగిలిన ప్రయత్నాలలో జయం లభిస్తుంది.

అభిప్రాయభేదాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. ఆర్థికవిషయాల్లో కాస్త సడలింపుధోరణి అవసరం. విద్యార్థులు అలసటకి గురి అవుతారు. కోర్టు, ఆస్తి వ్యవహారాలు సానుకూలపడతాయి. ఆరోగ్యం బావుంటుంది. ఎన్నాళ్ళుగానో తేలని వ్యవహారాలు అనుకూలంగా ముగుస్తాయి.

జూన్ ఈ నెల చాలా జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. అన్ని విషయాల్లోనూ అశాంతి పీడిస్తుంది. ఖర్చు తగ్గించుకోడం మంచిది. నరాల బలహీనత, మూత్రపిండాల వ్యాధులు రాకుండా చూసుకోవాలి. ఆర్థికపరిస్థితి తృప్తికరంగా ఉండదు. అనుకోకుండా దూరపు బంధువులు, పాతస్నేహితులు సహాయం చేస్తారు. నెల మొదటి భాగంలో ప్రయాణావకాశం ఎక్కువగా ఉంది. వ్యాపారపు ఎగ్రిమెంట్ల విషయంలో జాగ్రత్త అవసరం. చికాకులు కలుగుతాయి.

జూలై ఈ నెల మీ ఓర్పుకి, సహనానికి పరీక్షగా ఉంటుంది. అన్నివైపుల నిరుత్సాహం మిమ్మల్ని ఆవరిస్తుంది. అప్పులు చెయ్యాల్సి రావచ్చు. గృహపరిస్థితులు చికాకు కలిగిస్తాయి. ఇరుగు పొరుగువారితో తగాదాలు రాకుండా చూసుకోవాలి. ఉద్యోగులకు గుర్తింపు లభించక మనశ్శాంతి కోల్పోతారు. నిబ్బరంతో అన్ని చికాకుల్ని అధిగమించగలుగుతారు.

ఆగస్టు వ్యాపారంలో వాటాదారులు సహాయం చేస్తారు. ఆరోగ్యం ఓ మాదిరిగా ఉంటుంది. ప్రయాణం చెయ్యాల్సి వస్తుంది. విద్యార్థులకు సానుకూలంగా ఉంటుంది. ఎవరి వాగ్దానాలూ ఓ పట్టాన నమ్మవద్దు. చుట్టాలమధ్య గొడవలు సర్దుబాటు చెయ్యగలుగుతారు మీ ప్రతిష్ట పెరుగుతుంది. చెప్పుడుమాటలు నమ్మకండి. సాంఘిక పరమైన కార్యక్రమాల్లో తల మునకలుగా ఉంటారు.


సెప్టెంబరు ఈ మాసం అన్ని రంగాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉద్యోగ వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగస్థులు పై పదవులకు వెడతారు. ఆర్థికంగా ఓ మాదిరిగా పలుకుబడి, సాంఘికంగా ఎంతో విలువగలిగిన మనుషుల పరిచయం లభిస్తుంది. కొంచెం అలసట, అలజడి కలుగుతాయి. స్వంత సమస్యలతో వ్యాపారంనుంచి దృష్టి మరల్చాల్సి వస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది.

అక్టోబరు ఈ నెలలో ఆత్మధైర్యం. విశ్వాసం పెరుగుతాయి. వినోద విలాసాలకు ధనం ఖర్చుచేస్తారు. కోర్టు వ్యవహారాలు కలిసి వస్తాయి. లాబడి బాగానే ఉంటుంది. కాని నిలబడదు. సాహస కార్యాలు లాభిస్తాయి. స్త్రీల విషయంలో నీలాప నిందలు రాకుండా చూసుకోండి. కావల్సిన వారికోసం మీ సమయాన్ని, సంతోషాన్ని వదులుకోవల్సి వస్తుంది. ఈ నెలలో వ్యాపారం. ఆర్థిక విషయాల్లో తొందర కూడదు.

నవంబరు డబ్బుకి ఇబ్బంది ఉండదుగాని, చికాకులు కలుగుతాయి. కొంత మందికి స్థలం మార్పు వస్తుంది. ట్రాన్స్ఫర్లు వచ్చి ఉద్యోగస్తుల్ని ఆశ్చర్య పర్చవచ్చు. వృత్తి వ్యాపారాలు ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉండవు. ప్రయాణాలు చేస్తారు.

ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉంటుంది. అభిప్రాయ భేదాలు వస్తాయి. నెలాఖరులో అనుకోకుండా వ్యాపారంలో ప్రోత్సాహం లభిస్తుంది.

డిశంబరు ఈ నెలకూడా పరీక్షా సమయంలా అనిపిస్తుంది. పరిస్థితులకి తలఒగ్గి ఉండటం మంచిది. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ప్రేమ వ్యవహారాలు అనిశ్చితంగా ఉంటాయి. ఆర్థికపరంగా లాభించదు. ఒకడుగు ముందుకి నాలుగడుగులు వెనక్కి అన్న సామెతలా ఉంటాయి. వ్యవహారాలన్నీ! నెలాఖరులో సృజనాత్మక శక్తులు బాగా ఉపయోగపడతాయి. ఒడిదుడుకులన్నీ తట్టుకుని ఆశాభావంతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తారు.



(23 నవంబరు నుండి 21 డిసెంబరు వరకు)



వ్యక్తిత్వం:

ధనుర్‌రాశిలో జన్మించినవారు మంచి అవయవ పుష్టికలిగి, ఆకర్షణీయమైన రూపం కలిగి ఉంటారు. వీరు ఏ ఉద్దేశ్యము లేకుండానే అవతలివారికి కష్టం కలిగించేటట్టు మాట్లాడతారు తాము ఎంతో తెలివైన వారమని, లౌక్యులమని వీరి ఉద్దేశం. వీరి దగ్గరున్న మంచి లక్షణం ఏమిటంటే – నిజాయితీగా ఉండటం–మనసులోమాట ఏ బెదురు లేకుండా బైటికి చెప్తారు. ప్రపంచంలో అంతా న్యాయమే జరగాలని- అన్యాయం జరగకూడదని వీరు అనుకుంటారు.

ఈ రాశివారు ఏ పనైనా బాగా ఆలోచించిగాని చెయ్యరు. వీరు తొందరగా స్నేహం కలుపుతారు. వీరికి దైవభక్తి, పాపభీతి. ఎక్కువగా ఉంటుంది. సాంప్రదాయాలు బాగా పాటిస్తారు.

ఈ రాశివారి తల కాస్త పెద్దదిగాను, నుదురు విశాలంగాను ఉంటుంది. వీరికి తొందరగా నడవడం, మాట్లాడేటప్పుడు చేతులు గాలిలో ఆడించడం బాగా అలవాటు. తల నిటారుగా పెట్టుకుని నడవడం, కళ్ళు కదపడం వీరి అలవాట్లు. వీరిలో ఎక్కువమంది నుదుటిమీదపడే జుట్టుని వెనక్కి విదిలించడం చేస్తారు.

ధనుర్‌రాశిలో జన్మించినవారు ఎప్పుడు అశాంతిగా ఏదో ఆలోచిస్తూ ఉంటారు. ఒకచోట కూర్చోడం, నుంచోడం వీరికి కుదరదు. ఎప్పుడూ ఏదోఒక పని పెట్టుకుని బిజీగా ఉంటారు. వీరికి జంతువులపట్ల దయ, కరుణ ఎక్కువగా ఉంటుంది.

వీరికి ప్రమాదకరమైన పనులు చెయ్యడమే బాగా ప్రీతి ఉన్నది ఉన్నట్టు మాట్లాడి వీరు విరోధాలు కొని తెచ్చుకుంటారు. ఈ విషయంలో వీరిది చిన్నపిల్లల మనస్తత్వంలా ఉంటుంది- వీరికి శాశ్వత మిత్రులేగాని-శాశ్వత శత్రువులుండరు. వీరి మనస్తత్వం మంచిదికాబట్టి- మనసులో చెడ్డ భావాలు ఉండవు కాబట్టి- అందరూ వీరితో స్నేహాన్ని అభిలషిస్తారు.

వీరిలో చాలాభాగం పైకి మాట్లాడేవాళ్ళుంటారు. వీరు మనసులో ఏదీదాచుకోరు. కొద్దిమందిమాత్రం మరీ సిగ్గుగాను, మొహమాటంగాను ప్రవర్తిస్తారు. వీరు ముందు మాట్లాడి, లేదా పనిచేసేసి- అప్పుడు వాటి ప్రభావంగురించి ఆలోచిస్తారు.

ఈ రాశివారు ఎప్పుడూ తృప్తిగా, ఆనందంగా ఉంటారు. మరీ

[illegible] వీరి స్త్రీమాత్రం వీరి కోపం ఆకాశాన్నంటుతుంది. వీరు యవ్వనంలో [illegible] ప్రవృత్తి కలిగినవారై ఉండి, వయసు మళ్ళాక దైవ సంబంధమైన [illegible]గురించి పునరాలోచన ఏర్పచు కుంటారు.

వీరు జీవితాన్ని చాలా మామూలుగా, సరదాగా తీసుకుంటారు. [illegible] ఓ పట్టాన నెత్తిన వేసుకోరు. వీరు కదలకుండా ఒకేచోట ఉండాల్సివస్తే [illegible] శారీరక రుగ్మతగా మారే అవకాశం ఉంది. వీరికి వయసు పెరిగేకొద్దీ బుద్ధి [illegible] పెరుగుతాయేతప్ప ఏమాత్రం తగ్గవు.

ఈ రాశివారు ఊపిరితిత్తులు. చేతులు, భుజాలు, పాదాలు, ప్రేవులు, విషయంలో జాగ్రత్త అవసరం. ఈ అవయవాలకి అనారోగ్యం చేసినట్లైతే అశ్రద్ధ [illegible]రాదు.

నిన్నటికన్నా ఈరోజు, నేటికన్నా రేపు ఎంతో ఆనందమయంగా ఉంటాయనే వాదంతో బ్రతుకుతారు. వీరికి పూర్వం జరిగిన సంఘటనలు-పాత విషయాలు తేదీలతోసహా జ్ఞాపకం ఉంటాయి. కాని పర్సులు, తాళాలు లాంటివి మాత్రం ఎక్కువగా మర్చిపోతుంటారు.

1986లో ధనుర్రాశిఫలాలు

జనవరి ఈ నెల ధనలాభం బాగుంటుంది. ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం బావుంటుంది. వృత్తి ఉద్యోగ వ్యాపారాలు కలసి వస్తాయి. ఆస్తి విషయాలు సానుకూల పడతాయి. మీ ఆశలు నెరవేరేందుకు మీకు ఉపయోగపడే స్నేహితులు దొరుకుతారు. స్వంత విషయాల పరిష్కారంలో అనుకోకుండా కొత్త మార్గాలు కనబడతాయి. మూడోవారంలో అదృష్టం కలిసి వస్తుంది. కొత్త వాటాదారులతో సయోధ్య కుదురుతుంది.

ఫిబ్రవరి ఈ నెలలో కుటుంబ సభ్యుల ఆరోగ్యం అంత బావుండదు. డబ్బు మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చవుతుంది. సమయానికి డబ్బు అందుతుంది. తెలియని ప్రదేశాలకు వెళ్ళడం, తెలియని మనుషులతో వ్యవహారాలు మంచిదికాదు. వచ్చిన అవకాశాల్ని చేజిక్కించుకుని జయం సాధించగలుగుతారు. నెల మధ్యలో కుటుంబ వ్యవహారాలతో తలమునకలుగా ఉంటారు. నెలాఖరులో అలసట ఎక్కువగా ఉంటుంది.

మార్చి ఈ నెల కాస్త సాఫీగానే ఉంటుంది. ఇంటిలో పరిస్థితులు చక్కబడతాయి. మిత్రులవల్ల లబ్ధి పొందుతారు. శుభకార్యాలు జరుగుతాయి. నెల మొదట్లో ఆర్థికవిషయాల్లో జాగ్రత్త అవసరం. వాటాదారులతో మనస్పర్థలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రేమికులకు అనుకోకుండా కొన్ని శుభాలు జరుగుతాయి. నెలాఖరులో ప్రారంభించే యత్నాలన్నీ సఫలమవుతాయి

ఏప్రియల్ ఈ నెలలో ఆరోగ్యం జాగ్రత్త. ధర్మానికి సంబంధించిన వ్యాధులు రాకుండా చూసుకోవాలి. రావల్సిన డబ్బు చేతికందక కాస్త యాతన పడతారు.

శుభకార్య ప్రయత్నాలు కొస్త వెనక్కి వెడతాయి. అప్పు చెయ్యాల్సి వస్తుంది. అప వాదులు రాకుండా చూసుకోండి. ఇంటిలోని సభ్యుల సహకారం లభిస్తుంది. పెను చీకట్లో చిరుదీపంలా స్నేహితులు సమయానికి ఆదుకుంటారు.

మే ఈ మాసంలో భార్య ఆరోగ్యం జాగ్రత్త. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగ స్థులకు మంచి సమయం. వృత్తి వ్యాపారాలు బావుంటాయి. డబ్బుఇబ్బంది ఉండదు. కోర్టు వ్యవహారాలు చూసుకోడానికి అనుకూలమైన సమయం. వదంతులు రాకుండా గౌరవం పోకుండా చూసుకోండి. అభిప్రాయభేదాలు సమసిపోవడానిగి స్వంత ఆలో చనమీద ఆధారపడాలి.

జూన్ భార్య ఆరోగ్యం బాగుండదు. ఆడవారి విషయాల్లో జాగ్రత్త అవస రం. మిత్రులు సహకరిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పాత స్నేహితులు కలిసి మనసుకి ఉల్లాసం కలిగిస్తారు. బంధువుల ఇళ్ళల్లో శుభకార్యాలకు హాజరవు తారు. పిల్లలు మానసిక ఆనందాన్ని, గౌరవాన్ని కలిగిస్తారు. కళారంగాల్లో ఉన్న వారికి మంచి సమయం.

జూలై ఆరోగ్యం జాగ్రత్త. గాయాలు తగలకుండా జాగ్రత్త పడండి. ఆర్థిక విజయాలు బావుంటాయి. అనుకోకుండా డబ్బు కలిసివచ్చే అవకాశం ఉంది. ప్రయాణాలు చేస్తారు. కళారంగంలో ఉన్న వారికి కొస్త అలసట ఎక్కువ అవుతుంది నెలాఖరులో ఉద్యోగస్థులకు పనిభారం ఎక్కువ అవుతుంది. అయినా పైవారి గౌరవ మన్ననలు పొందగలుగుతారు.

ఆగష్టు అన్ని వైపులా నిరుత్సాహంగా కనిపించే రోజులు—సాహసాలు పనికి రావు. గృహ సంబంధమైన విషయాలు చికాకు కలిగిస్తాయి. ఖర్చులు ఎక్కువౌతాయి అన్ని విషయాలలో జాగ్రత్త అవసరం. వ్యాపారంలో నిదానం అవసరం. తొందర పడి నిర్ణయాలు తీసుకుంటే నష్టపోతారు. నెలాఖరులో నిర్ణయాలు చెయ్యడానికి సమయం సరిపోతుంది. అందులో ఏవీ పెద్దగా కలిసిరావు.


సెప్టెంబరు రావలిసిన డబ్బు చేతికందుతుంది. ఇది అన్నివిధాలా మంచి సమ యం. ఉద్యోగాభివృద్ధి కనబడుతుంది. ఆరోగ్యం బావుంటుంది. కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి మంచి నమయం. ఖర్చు విషయంలో కొస్త నిదానం అవసరం. కుటుంబ సౌఖ్యం కరుగుతుంది. ఆర్థిక విషయాల్లో గుట్టు అవసరం. నెలాఖరులో వివాదాలు పరిష్కరించుకోడానికి మంచి సమయం కాదు.

అక్టోబరు ఈ నెలలో ఆరోగ్యం బావుంటుంది. రాజకీయాల్లో ఉండేవారికి, నాయకత్వంలో ఉన్నవారికి మంచి సమయం. కొత్త వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యో గస్థులకు బాగానే ఉంటుంది. అనుకున్న పనులు కొన్ని కాకపోయినా వేరే సమస్య లకు పరిష్కారం దొరికి మనశ్శాంతి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలకు, వాటి సమ స్యలు పరిష్కరించుకోడానికి మంచి సమయం కాదు.

నవంబరు ఈ నెలలో అన్ని రంగాల్లో వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. కొత్త పథకాలు, ప్రణాళికలు అమలుచేసుకునేందుకు అనుకూలమైన సమయం. మీకు

తెలియకుండా ఓ శత్రువు వెన్నంటి ఉన్నాడు. జాగ్రత్తపడండి. ఆకస్మిక ధనలాభం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేప్పుడు ఆవేశకా కాలు పనికిరావు.

డిసెంబరు ఈ నెలలో ఓ మాదిరిగా ఉంటుంది. ఆర్థికపరిస్థితి గొప్పగా ఉండక పోయినా ఇబ్బందులుండవు. వినోదాలు, విలాసాలు మానసిక ఉల్లాసం కల్గిస్తాయి. నెలాఖరుకి కొన్ని వ్యవహారాలు చేయిదాటిపోయే ప్రమాదం ఉంది. జాగ్రత్తపడండి, ఆరోగ్యం బావుంటుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. సాంస్కృతిక కళారంగాల్లో వారికి ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉండదు. *



(22 డిసెంబరు నుంచి 20 జనవరి వరకు)



వ్యక్తిత్వం:

మకరరాశివారు సాధారణంగా మంచి ఆరోగ్యంతో బలమైన పాదాలు, స్పష్టమైన గొంతుక కలిగి ఉంటారు. ఈ రాశివారు చాల కష్టపడి పని చేస్తారు. వీరు బాగా ఆలోచించిగాని ఏపని తలపెట్టరు. ఒక నిశ్చయానికి వచ్చిన తర్వాత ఆ పనిని సాధించేవరకు విడిచిపెట్టరు. వీరు ఎంతో ఓర్పు, నిదానము కలిగి ఉందురు. వీరికి ధనము. అధికారము, కీర్తి ప్రతిష్టలమీద ఆకాంక్ష ఎక్కువ. వీరిని మోసగించుట కష్టము. వీరు ఓ పట్టాన ఎవరితోను స్నేహం కలపరు.

ఈ రాశివారు ఎంతో నమ్మకస్థులు. వీరికి కష్టపడకుండ ఏవీ లాభించవు. ప్రతీది చాల కష్టపడ్డాక గెలుచుకొంటారు. వీరు తమకు జరిగే అవమానాలను ఓటములను ఎంతో ఓర్మితో భరిస్తారు. వీరికి క్రమశిక్షణమీద మక్కువ ఎక్కువ.

ఈ రాశిలో జన్మించినవారు తమకన్న ముందు జయం సాధించిన వారిని ఎంతో గౌరవిస్తారు. వారి అడుగుజాడలలో నడిచి తాము జయం సాధించాలని అనుకుంటారేతప్ప ఈర్ష్యపడరు. ఒకరు తమని విమర్శిస్తే వీరు తొందరగా కోపం తెచ్చుకుంటారు. గతంలో అపజయాలను గుర్తుతెచ్చుకొని నిరుత్సాహ పడిపోకుండా ఓపికతో ముందుకుసాగి తమ ధ్యేయం సాధించడానికి ప్రయత్నిస్తారు. వీరికి పూర్వ కాలమన్నా, పూర్వపు మనుషులన్నా సంప్రదాయమన్నా ఇష్టం ఎక్కువ గతమంతా మంచేఅని వీరు నమ్ముతారు.

మకరరాశిలో పుట్టిన వృద్ధులకన్నా యువకులు ఎక్కువ ఆనందంగా ఉల్లాసంగా ఉంటారు. ఈ రాశిలో జన్మించినవారు జ్ఞానాన్ని బుద్ధి కుశలతని ఎంతో మెచ్చుకుంటారు. వీరు మరొకరి విషయాలలో జోక్యం చేసుకోవడం ఒకరిని విమర్శించడం చెడుగా మాట్లాడ్డం చేయరు. వృత్తి ఉద్యోగములపట్ల వీరు ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. వీరు ఎవరికీ అడగకుండా సలహా చెప్పరు. అడిగినవారికి నిర్మొహమాటంగా చెబుతారు. వీరికి వృద్ధాప్యంమీద దృష్టి ఎక్కువ. ముసలితనం ఇబ్బంది లేకుండా నడవడానికి వీరు సొమ్ము దాచిపెడతారు.

వీరు వయస్సు పెరిగేకొద్ది ఆరోగ్యవంతంగా తయారవుతారు. వీరికి భయం చింత ఎక్కువగా ఉండడంవల్ల అనారోగ్యం కొని తెచ్చుకుంటారు. వీరికి శారీరక శ్రమ, ఆటలు మంచివి.

ఈ రాశివారు చర్మ సంబంధమైన ఇబ్బందులు రాకుండ జాగ్రత్త పడాలి. చేతులు, కాళ్ళ, మోకాళ్ళ, ఎముకలు, తలనొప్పి మూత్రపిండాలు-వీటి విషయంలో అశ్రద్ధ కూడదు. వీరికి పళ్ళ సంబంధమైన ఇబ్బందులు ఎక్కువగా వస్తాయి.

1986 లో మకరరాశిఫలాలు

జనవరి ఈ నెల ఉద్యోగ వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ఆర్థిక పరిస్థితికూడా తృప్తికరంగా ఉంటుంది. మీ ఆశయాలు ఫలించేందుకు ఉపయోగపడే ఒక ముఖ్య వ్యక్తితో మీకు పరిచయం అవుతుంది. అన్నిటా జయం లభిస్తుంది. ఆర్థిక విషయాలలో అనుకోని సంఘటనలవల్ల మీకు కలిసి వస్తుంది. సాంఘికంగా అగౌరవం రాకుండా జాగ్రత్త పడాలి.

ఫిబ్రవరి క్రితం నెలకన్నా ఈ నెల బాగుంటుంది. గృహంలో కొందరికి అనారోగ్యంవల్ల చికాకు ఏర్పడుతుంది. అయినా అన్ని రంగాలలో విజయం లభిస్తుంది. స్థిరాస్తి అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్నేహితుల విషయంలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడడం మంచిది. ఆస్తి కొనుగోలు వ్యవహారాలలో అష్టులు సలహా తీసుకోవడం మంచిది.

మార్చి ఈ నెలకూడ మీకు బాగానే ఉంటుంది. ఉద్యోగ వ్యాపారాలు సంతృప్తి నిస్తాయి. సంతానంవల్ల ఆనందం, సంతోషం లభిస్తాయి. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. సామాజికంగా పరిచయాలు పెరిగి అవి మీ అభివృద్ధికి దారితీస్తాయి. కలతలు మీకు మానసిక ఆందోళనను కలుగచేయకుండా జాగ్రత్త పడటం మంచిది.

ఏప్రియల్ ఈ నెల శుభ కార్యాలు జయప్రదంగా నెరవేరతాయి. పుణ్యక్షేత్ర దర్శనం లభిస్తుంది. కుటుంబంతో సుఖసంతోషాలతో కాలం గడుపుతారు. వృత్తి వ్యాపారాలు బాగా లాభదాయకంగా ఉంటాయి. లాటరీలు లాభిస్తాయి అవివాహితులకు వివాహం జరుగుతుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కరించుకోవడానికి తగిన సమయంకాదు.

మే మకరరాశివారికి ఈ నెల ఇబ్బందులు ఉండవు. అనేక విధాల ధన లాభం కలుగుతుంది. కుటుంబ సభ్యులతో, బంధువులతో విరోధం రాకుండా చూసుకోండి. ప్రేమికులకు సుఖంగా గడిచే సమయం. మొదటివారం వస్తువులుకొనడానికి మంచిసమయం. తోటి ఉద్యోగస్తులలో మన్నన గౌరవం లభిస్తాయి.

జూన్ ఈ నెలలో ఉద్యోగవృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. దూర వెండి, బంగారు ఆభరణాలు కొంటారు. కుటుంబంలో మనశ్శాంతి లభిస్తుంది. దూర ప్రయాణాల విషయంలో ఆటంకాలు ఏర్పడతాయి. బంధువుల ఇళ్ళలో శుభకార్యాలకు హాజరవుతారు. నెల చివరిలో మీ ఆశయాలు సఫలం కావడానికి సంఘంలో మీ ప్రతిష్ట ఉపయోగ పడుతుంది.

జూలై ఈ మాసంలో సుఖసంతోషాలకు విలాసాలకు డబ్బు ఖర్చు పెడతారు. శత్రు జయం లభిస్తుంది. కళారంగాలలో ఉన్నవారికి మంచి సమయం కోర్టు వ్యవ

పోరాలు అనుకోకుండా జయం లభిస్తుంది. విద్యార్థులు శుభవార్త వింటారు. వాటాదారులతో వ్యాపారాలు మొదలు పెట్టడానికి మంచి సమయం.

ఆగష్టు ఈ నెలలో ఆరోగ్యం బాగుంటుంది. చేపట్టిన పనులన్నీ సఫలమవుతాయి. భవిష్యత్తుకోసం వేసుకున్న పథకాలు తాత్కాలికంగా వాయిదా వేయవలసి వస్తుంది. ఎవ్వరికైనా ఋణాలిచ్చేటపుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించడం మంచిది. పిల్లల విషయంలో భవిష్యత్తుకోసం ప్రణాళికలు వేసుకునేందుకు మంచిసమయం.

సెప్టెంబరు రహస్య శత్రువులు తల ఎత్తకుండా జాగ్రత్తపడడం మంచిది. శుభ ఫలితాలు గత మాసంకన్నా తక్కువగా ఉన్నా మొత్తంమీద బాగానే ఉంటాయి. సంఘంలో గౌరవం ప్రతిష్ఠ లభిస్తాయి. రహస్యంగా ఉంచే విషయాలలో నిర్ణయాలు చేసేముందు బాగా ఆలోచించడం మంచిది, ఆర్థిక విషయాలలో జాగ్రత్త అవసరం.

అక్టోబరు ఈ నెలలో అనారోగ్య సూచనలు కనిపిస్తున్నాయి. ఉద్యోగస్థులకు పై పదవులకు వెళ్ళే అవకాశం కలుగుతుంది. వాహనాలు కొంటారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పని ఒత్తిడి ఎక్కువగా ఉండి అలసట కలిగినా అధికారుల ఆదరణ, గౌరవం లభిస్తాయి. తీర్థయాత్రలు పుణ్యకార్యాలయాలు కలిసివస్తాయి.

నవంబరు మకరరాశివారికి ఈనెల చాలమంచి సమయం. వీరు ఈ సమయంలో పట్టిందల్లా బంగారమవుతుంది ఉద్యోగ వృత్తి వ్యాపారాలు అన్నివిధాల సంతృప్తికరంగా ఉంటాయి. ఆరోగ్యం చాల బాగుంటుంది. కొత్తపనులు ప్రారంభించడానికి మంచి సమయం. విలువగల వస్తువులు కొంటారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

డిసెంబరు ఈ నెల రహస్య శత్రుబాధ తగ్గుతుంది. అనుకోకుండా లభించిన అవకాశంవల్ల ఆర్థికంగా లభిస్తుంది. కావలసినవారి రాకతో సుఖ సంతోషాలు కలుగుతాయి. మీ ఆశలు సఫలంకావడానికి కొత్త మార్గాలు అన్వేషించ కలుగుతారు. ఈ నెలలో ఆరోగ్యం బాగానే ఉంటుంది. వస్తువులు కొనుగోలు చేసేటపుడు ఎక్కువ జాగ్రత్త అవసరం.

మొత్తంమీద గడచిన సంవత్సరంలో ఆనందాన్ని గౌరవాన్ని సుఖాన్ని పొందిన మకరరాశివారు కొత్త సంవత్సరంలో ఎదురయ్యే మరిన్ని విజయాలకోసం ఆత్రంగా ఎదురుచూస్తుంటారు.

*

(21 జనవరి నుంచి 19 ఫిబ్రవరి వరకు)

కుంభం



వ్యక్తిత్వం:

కుంభరాశిలో జన్మించినవారు మంచి అవయవ పుష్టికలిగి, కోలముఖంతో అందంగా ఉంటారు. వీరికి అమోఘమైన జ్ఞాపకశక్తి ఉంటుంది, వీరికి మంచి తెలివి తేటలు, చక్కని పరిశీలనాత్మక శక్తి ఉంటాయి. వీరు బాగా పరిశీలించి గాని ఎవరితో స్నేహం చెయ్యరు.

ఈ రాశివారికి స్వతంత్రంగా ఆలోచించడం. ప్రవర్తించడం ఇష్టం. వీరు ఒకసారి ఎక్కువమంది స్నేహితుల్ని కోరుకుంటూ జనంలో మసలుతారు. అంతలో ఒంటరిగా ఏకాంతంలో ఉండాలని కోరుకుంటారు. వీరికి 'పాత' అంటే పడదు. ప్రపంచం పూర్తిగా మారాలని పాత ఆచారాలు, సంప్రదాయాలుపోయి కొత్తవి రావాలని కోరుకుంటారు.

వీరు స్నేహితుల్ని, కొత్తవారిని ఎక్కువ ప్రశ్నలతో శోధించి విషయ గ్రహణం చెయ్యాలని చూస్తారు. ఈ రాశివారికి తక్కువమంది స్నేహితులు ఉంటారు. వారితోకూడా వీరు ఎక్కువకాలం అనుబంధం పెంచుకోరు. స్నేహితుల్ని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉంటారు.

ఈ రాశివారికి ముందుచూపు ఎక్కువ. ప్రపంచంకన్నా కొన్ని సంవత్సరాలు ముందుకి వీరి ఆలోచన వెడుతుంది. వీరికి మంచి భవిష్యద్దర్శనం ఉంటుందని పాశ్చాత్య జ్యోతి శ్శాస్త్రవేత్తలు అంటారు. దీనివల్ల వీరు వెర్రివాళ్ళుగా జమకట్టబడే ప్రమాదంకూడా ఉంది. భూమి సూర్యుడిచుట్టూ తిరుగుతుందని అన్నందుకు జైలుశిక్ష అనుభవించిన గెలీలియో ఈ రాశిలోనే పుట్టాడు.

ఈ రాశిలో జన్మించినవారు ఆవేశపరులతోను, హిస్టీరియ ఉన్నవారితోను చక్కగా మాట్లాడగలరు. వీరికి సర్వమానవ సౌభ్రాతృత్వంమీద మక్కువ ఎక్కువ. వీరు అందర్నీ తమ సోదరులుగాను, సోదరీమణులుగాను చూడగలరు. వీరు అప్పుడప్పుడు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. అలాగని ఎప్పుడూ అలానే ఉండిపోరు. వారికిష్టమైనప్పుడు మళ్ళీ జనంలో కలుస్తారు.

వీరు ఫలానా సమయంలో ఫలానాచోట ఉండాలి- అనే సిద్ధాంతానికి ఒప్పుకోరు. అలా ఒకచోట స్థిరపడిపోవడం వీరి కిష్టంలేని విషయం. అలా ఉండటానికి ఒప్పుకుంటేమాత్రం ఆరునూరైనా-నూరు ఆరైనాసరే ఆ సమయానికి అక్కడికి వస్తారు. అన్న సమయానికి రావడంలోను. పనులు చెయ్యడంలోను వీరు నిపుణులు.

ఈ రాశివారికి తమ జీవితంమీద మరొకరి ఆధిపత్యం, అధికారం

ఇష్టం ఉండదు. అలాగని వీరు మరొకరిమీద అధిపత్యం చెలాయించడానికి ఇష్ట పడరు. ఎవరి జీవితం వారిది- ఎవరి ఇష్టం వారిది- అన్న సిద్ధాంతానికి కట్టుబడి ఉంటారు.

సమానత్వం సౌభ్రాతృత్వం. అందర్నీ ప్రేమించడం, బతకడం- బతకనివ్వడం. సత్యపరిశోధన. ప్రయోగం వైజ్ఞానికం- ఈ సూత్రాలు ఈ రాశివారి జీవితాలను నడిపిస్తాయి. ఈ రాశివారిలో సైంటిస్టులు, తత్వవేత్తలు, రాజకీయ వేత్తలు నాయకులు ఎక్కువగా ఉంటారు. చాలామంది జీవితపు చివరి భాగంలో ఆధ్యాత్మిక వాదంలోను, భక్తిచింతనలోను కాలం గడుపుతారు.

వీరి అభిప్రాయాలు నిశ్చితంగా ఉంటాయి. మారవు. వీరికి పోట్లాటలు, యుద్ధాలు ఇష్టం ఉండవు.

పిర్రలు, కాళ్ళు, మోకాళ్ళకు దెబ్బలు తగలకుండా చూసుకోవాలి. వయసు పెరిగాక కాళ్ళనొప్పులురాకుండా జాగ్రత్తపడటం మంచిది. వీరికి వెలుతురు గాలి, విశ్రాంతి ఎక్కువ అవసరం. వీరికి చిత్రమైన కలలు వస్తూంటాయి.

1986లో మీ రాశిఫలాలు

జనవరి ఈ మాసంలో ధనాదాయం బాగుంటుంది. కాని ఖర్చు ఎక్కువగా అవుతుంది. ఆర్థికంగా ఇబ్బంది ఉండదు. ఉద్యోగస్తులకు విజయవంతంగా గడుస్తుంది. గౌరవం, మన్నన పెరుగుతాయి. ఆరోగ్యం బావుంటుంది. వృత్తి వ్యాపారాలు బావుంటాయి. బంధుమిత్రులు సహకరిస్తారు. అవివాహితులకు వివాహసూచనలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని విషయాల్లో అనిశ్చిత పరిస్థితులు చికాకు పెట్టినా-త్వరలోనే చిక్కులన్నీ విడిపోతాయి.

ఫిబ్రవరి ఈ నెలలో అన్ని విధాలా యోగం బావుంటుంది. కోరిన స్థలాలకి మార్పులు జరుగుతాయి. ఉద్యోగస్థులకు అనుకోని మార్పులు సంభవిస్తాయి. సారస్వత కళారంగాలలో వారికి బాగా లాభదాయకంగా ఉంటుంది. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. సామాజికంగా పరిచయాలు, గౌరవం పెరుగుతుంది. ప్రేమికులకు శుభసూచనలు కనబడతాయి. ఎవరితోనూ వివాదాలు పెట్టుకోకుండా జాగ్రత్త పడాలి.

మార్చి ఉద్యోగస్థులు పై పదవులకు వెడతారు. స్థిరాస్థి విషయంలో అభివృద్ధి కనబడుతుంది. గతమాసం లాగానే శుభఫలితాలు కనబడతాయి. ఆర్థిక విషయాల్లో పునరాలోచనచేసి మనసులో కొన్ని నిర్ణయాలు స్థిరంగా తీసుకుంటారు. కొనుగోలు చేసేటప్పుడు తొందరపడితే చివర్న చింతించాల్సి వస్తుంది. వాటాదారులలో చిన్న వివాదం వచ్చినా వెంటనే పరిష్కారం [illegible]తుంది.

ఏప్రియల్ ఈ నెల మీ ఆరోగ్యం, కుటుంబ సభ్యుల ఆరోగ్యం [illegible] ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరు[illegible] [illegible] సమాజంలో గౌరవం, [illegible]

వస్తాయి. వ్యాపారంలో భాగస్వాములు సహకరిస్తారు. ఉద్యోగ వృత్తి వ్యాపారాలు లాభిస్తాయి. కోర్టు వ్యవహారాలు పరిష్కరించుకోడానికి మంచి సమయం.

మే పొంచివున్న రహస్య శత్రువులు అపకారం చెయ్యడానికి ప్రయత్నిస్తారు. కొంచెం జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాల్లో సాహసం లాభిస్తుంది. తగాదాలలోను, కోర్టు వ్యవహారాల్లోను జయం లభిస్తుంది. ఇంటి సమస్యలు, వృత్తిపరమైన పనులమధ్య సంఘర్షణ ఏర్పడి కొంచెం అశాంతి కలుగుతుంది. జాగ్రత్త అవసరం. ఆవేశానికి లొంగి నిర్ణయాలు చెయ్యడం మంచిదికాదు.

జూన్ ఈ నెలలో ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు. ఆర్థికపరిస్థితికూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. ఉద్యోగస్థులకు కార్యభారం పెరుగుతుంది. వాటాదారులవల్ల ఉపకారం జరిగి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇంటిపనులు చేసుకోడానికి వీలు చిక్కక చికాకులకు లోను అవుతారు. నెల మధ్యలో వాటాదారులతో గాని, భార్యతోగాని అభిప్రాయభేదాలు వచ్చే సూచనలు వున్నాయి. వృత్తి వ్యాపారాల విషయమై ప్రయాణాలు చేస్తారు.

జూలై విద్యార్థులకు జయం, ఆనందం లభిస్తాయి. ఈ నెల రావలసిన డబ్బు చేతికందదు. కాని అవసరాలు గడుస్తాయి. గృహంలో అశాంతి తొలగిపోతుంది. ఉద్యోగ వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నెలాఖరులో ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉంది. జాగ్రత్త అవసరం. కొంత నిదానం, సంయమనం అవసరం. మీ నిర్ణయ శక్తిమీద ఆధారపడటం మంచిది. అంతేగాని- ఒకరి బలవంతానికి లొంగడం మంచిదికాదు.

ఆగష్టు ఈ నెల ఉద్యోగంలో కార్యభారం తగ్గుతుంది. రావల్సిన డబ్బు సమయానికి అందుతుంది. దూరపు చుట్టంవల్ల ఉపకారం జరుగుతుంది. నెలమధ్యలో అలసట కలగకుండా విశ్రాంతి అవసరం. ఎన్నాళ్ళనుంచో వాయిదాపడుతున్న పథకాలు కార్యరూపం ధరిస్తాయి. కావల్సినవారిలో అభిప్రాయభేదాలు రాకుండా చూసుకోండి. ఆవేశకావేషాలకు లోనుకావడం మంచిదికాదు.

సెప్టెంబరు స్థిరాస్థి, కోర్టు వ్యవహారాలు నెలారంభంలోనే పరిష్కారమయ్యేట్టు చూసుకోండి. ఈ నెలలో దైవకార్యాలు నెరవేరతాయి. పుణ్యక్షేత్ర దర్శనం జరుగుతుంది. కుటుంబసభ్యుల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వ్యాపారస్థులు కొత్త మార్గంలో పయనించి ఆర్థికలాభాలు చవిచూస్తారు. స్నేహితులు సమయానికి ఆదుకుంటారు. నెలాఖరులో ఆకస్మిక ధనలాభం కలుగుతుంది.

అక్టోబరు ఈ నెల సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగ వృత్తి వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. కొత్తపథకాల విషయంలో జాప్యంవల్ల చికాకు కలిగిస్తుంది. పెద్దల సంప్రదింపులు అవసరం కావచ్చు. నెలాఖరులో మాట తూలకుండా జాగ్రత్తపడటం అవసరం. మీకు మంచి అభిప్రాయంలేని ఒకవ్యక్తి ఆశ్చర్యంగా మీకు ఉద్యోగపడి ఉపకారం చేస్తాడు. వ్యవసాయదారులకు శుభసూచనలు కనిపిస్తాయి.

నవంబరు ఈమాసంలో ప్రేమికులకు సంతోషం, ఆనందం లభిస్తాయి.

ఈ మాసం గతమాసంకన్నా ఎంతో బావుంటుంది. సంతానానికి సంబంధించిన పనులు వాయిదా పడతాయి. ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగ వ్యాపారాలలో అనుకోని మంచి ఫలితాలు కనబడతాయి స్థిరాస్థి కొనుగోలు చెయ్యడానికి మంచి సమయం. శుభ కార్యక్రమాల్లో పాల్గొంటారు. తృప్తిగానే గడుస్తుంది.

డిశంబరు ఈ నెలలో అనుకోని ఖర్చులు వచ్చి ఇబ్బంది పెడతాయి. వెండి, బంగారు వస్తువులు కొంటారు. విదేశీ ప్రయాణపు ప్రయత్నాల్లో ఉన్నవారికి ఫలితాలు కనిపిస్తాయి. దూరపు ప్రయాణాలు కలసివస్తాయి. పిల్లలవల్ల ఆనందం, సంతోషం కలుగుతాయి. కుటుంబసౌఖ్యం ఉంటుంది. గడచిన సంవత్సరమంతా జీవితం నవ నవోన్మేషంగా గడిచిఉన్న ఆనందంతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టడానికి ఈ రాశివారు ఉత్సాహ పడుతుంటారు.



(20 ఫిబ్రవరి నుండి 20 మార్చి వరకు)



వ్యక్తిత్వం:

ఈ రాశిలో పుట్టినవారు ఎంతో ఔదార్యవంతులు. వీరికి వేదాంతపరమైన ఆలోచనలు ఎక్కువ. వీరికి ఆత్మస్థయిర్యం చాలవ తక్కువ. వీరు ఏ విషయంలోను ముందుకు దూసుకుపోలేరు. వీరికి నిజాయితీ ఎక్కువ. స్నేహితులను చూసి సంతోషిస్తారు. వీరికి ఇహలోకంగురించి కన్నా పరలోకం గురించిన చింత ఎక్కువ. అందువల్ల వీరు ఎక్కువ డబ్బు సంపాయించలేరు. వీరికి రాబడికన్నా ఖర్చు ఎక్కువగా ఉంటుంది. వీరు మంచి రసికులు.

ప్రపంచంలో ఏం జరిగినా వీరు పెద్దగా పట్టించుకోరు. ఇంట్లో ఆవకాయ లేదన్నా, పాకిస్తాను ఆటంబాంబు చేస్తోందన్నా వీరికి పట్టదు. ఆ విషయాలు చెప్తే ఓ నవ్వునవ్వేసి ఊరుకుంటారు. వీరికి ఏ గొడవలు లేకుండా ప్రశాంతమైన జీవితం గడపడమంటే ఇష్టం. సాధారణంగా తనని ఏమన్నా పెద్దగా పట్టించుకోరు. అలాగని మరీ వారి ఓపికను పరీక్షిస్తేమాత్రం తన నాలుక ప్రభావం చూపిస్తారు వీరికి వ్యంగ్యంగా మాట్లాడ్డం ఎక్కువ అలవాటు.

మీనరాశిలో జన్మించినవారు చక్కని అంగ సౌష్టవంతో అందంగా ఉంటారు. వీరిలో కొందరి కళ్ళు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి- వీరిలో కొందరు అందంగా లేకపోయినా- ఓ రకమైన ఆకర్షణ వీరిని చుట్టి ఉంటుంది.

ఈ రాశివారికి ప్రపంచమంతా ఎంతో అందంగాను, హాయిగాను ఉన్నట్టు కనబడుతుంది. ప్రపంచంలో చెడుగుగాని, దరిద్రంగాని లేవని అనుకుంటారు. నిజంగా జీవితంలో కష్టాలని ఎదుర్కోవల్సివస్తే మాత్రం హడలిపోయి- పగటికలల్లో కాలక్షేపం చెయ్యడానికి ప్రయత్నిస్తారు.

వీరు ఏ విషయంలోను వెంటనే నిర్ణయాలు తీసుకోలేరు. ప్రతిదానికి తడ్బాడుతున్నట్టు కనిపిస్తారు.

వీరిలో చాలామంది ఉన్నత స్థాయికి వెడతారు. కొంతమంది మాత్రం అధమ స్థానంలో ఉండిపోతారు. వీరిలో మధ్యే మార్గంలో ఉండేవాళ్ళు చాలా తక్కువ.

ఈ రాశివారిలో చాలామంది మంచి నటులుగాను, ఆర్టిస్టులుగాను రూపు దిద్దుకుంటారు. వీరికి పిరికితనం ఎక్కువగా ఉంటుంది. అదికనక పోగొట్టుకో గలిగితే వీరు జీవితంలో చాలా సాధించగలుగుతారు.

ఈ రాశివారు వృత్తి ఉద్యోగాల్లో ఎంతో నిజాయితీగా, కష్టపడి పని చేస్తారు. వీరు నిన్నటిగురించి తలచుకునే ఆనందపడుతూ రేపటిగురించి కలలుగంటూ నేటిగురించి మరచిపోతారు.

ఈ రాశివారు తమగురించి తాము ఎక్కువగా పట్టించుకోరు. మిగిలిన బంధువులకి, స్నేహితులకి సహాయం చెయ్యడానికి ప్రయత్నిస్తారు. వీరు అలసటకి గురికాకుండా జాగ్రత్త పడాలి.

ఈ రాశివారు జీర్ణాశయము, పేగులు. కాళ్ళు, ఊపిరితిత్తులవిషయంలో జాగ్రత్తగా ఉండాలి. వీరు హాస్యంగా, చతురంగా మాట్లాడ గలరు.

1986లో మీన రాశిఫలాలు

జనవరి ఈ నెలలో ఆర్థిక పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. రాబడి ఉంటుందిగాని ఖర్చులుకూడా ఎక్కువగానే ఉంటాయి. ఉద్యోగవృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్థలాలు, ఇళ్ళు కొనడం- స్థిరాస్థి అభివృద్ధి— వీటికి మంచి సమయం నెలాఖరులో విద్యార్థులకు, పరిశోధకులకు బాగుంటుంది. వ్యాపారస్థులకి కలిసివచ్చే సమయం. కొనుగోలు వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఫిబ్రవరి ఈ నెలలో శుభకార్యాలు జరుగుతాయి. సహజంగా ఖర్చుకూడా పెరుగుతుంది. కొందరికి స్థానచలనం కలిగే సూచనలు ఉన్నాయి. ఉద్యోగస్తులకు పనిభారం పెరుగుతుంది. అలసట ఏర్పడుతుంది. వ్యక్తిగత, ఆర్థిక విషయాల్లో ఎవరిమీదా ఆధారపడకుండా స్వంత తెలివితేటలమీద ఆధారపడితే మంచిది. నెలాఖరులో ఎవరితోను పోటీలకి దిగడం మంచిదికాదు. భార్యతో తగవులు రాకుండా చూసుకోవాలి.

మార్చి ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి. కంట్రాక్టర్లకు లాభదాయకమైన సమయం. ఈ నెలలో అందరికీ ధనాదాయం బాగుంటుంది. బంధుమిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు చేస్తారు. పిల్లలు తమ ప్రతిభతో మీకు గుర్తింపు, మన్నన తీసుకువస్తారు. ఖర్చు విషయంలో కొంచెం జాగ్రత్తగా ఉండటం మంచిది. ప్రేమికులు నిదానం, ఓరిమి చూపించాలి.

ఏప్రియల్ ఈ నెలలో అనుకున్న ప్రయాణాలు జరగక చికాకుకి లోనుఅవుతారు. అప్పులు చెయ్యాల్సి వస్తుంది. ఆడంబరాలకు ధనవ్యయం అవుతుంది, వృత్తి వ్యాపారాలు ఓ మాదిరిగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి వ్యవహారాలు పరిష్కరించుకునేందుకు మంచి సమయంకాదు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి.

మే ఈ నెలలో ఆత్మధైర్యం, విశ్వాసం పెరుగుతాయి. ఎన్నాళ్ళుగానో పరిష్కారం దొరకని తగాదాలు మీకు అనుకూలంగా ముగుస్తాయి. వివాహాది శుభ కార్యాల్లో పాలు పంచుకుంటారు. ఉద్యోగ, వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగస్థులకు ప్రమోషన్ అవకాశాలు బాగున్నాయి. కొత్త వ్యాపారాలు

మొదలు పెడదామనుకునేవారికి మంచి సమయం.

జూన్ అనుకున్న కార్యాలు నెరవేరుతాయి. ఆర్థిక పరిస్థితికి బాగా మెరుగు పడుతుంది. వ్యాపారం లాభదాయకంగా ఉంటుంది. ఆస్తి వ్యవహారాలు చక్కబెట్టుకునేందుకు- మీరే ప్రయత్నించాలి. అందుకు ఇదే అనుకూల సమయం. వాహన యోగం బలంగా ఉంది. చివరివారంలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు బాగున్నాయి. నెల మధ్యలో సమస్యలు ఉత్పన్నమైనా అవే సర్దుకుంటాయి.

జూలై ఈ నెల కాస్త ఓరిమితో, ఓపికతో వ్యవహరించాలి. ఖర్చులు పెరుగుతాయి. రాబడి తగ్గుతుంది. గృహవాతావరణంలో చిక్కులు ఏర్పడుతాయి. రావల్సిన డబ్బు సమయానికి అందక అప్పు చెయ్యాల్సి వస్తుంది. ప్రయాణాల విషయంలో పునరాలోచన చెయ్యడం మంచిది. వ్యాపారం విషయంలో దీర్ఘకాలిక ప్రణాళిక సిద్ధం చేసుకోగలుగుతారు. విద్యార్థులకు మంచి సమయం.

ఆగష్టు ఈ నెల రావలసిన డబ్బు చేతికందుతుంది. శత్రువులు కొంత అశాంతి కలగచేస్తారు. అపకారం జరగదు. ఉద్యోగంలో గౌరవ మర్యాదలు కలుగుతాయి ఇంట్లోవారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించడం మంచిది ఈ నెల కొంచెం కష్టంగా అనిపించినా ఫలితాలు వెంటనే కనబడి ఆనందం కలిగిస్తాయి. సాంఘిక విషయాల్లోను, శుభ కార్యాల్లోను ఎక్కువ సమయం ఖర్చు చేస్తారు.

సెప్టెంబరు ఈ నెలలో స్థిరాస్థి వ్యవహారాలు, కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారమౌతాయి. ఆర్థిక పరిస్థితి చాలాబావుంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. ఉద్యోగంలో అభివృద్ధి కలుగుతుంది. పిల్లల వ్యవహారంలో కొంచెం చికాకులు కలిగినా వెంటనే సర్దుకుంటుంది. సుఖ సంతోషాలు మిగుల్తాయి.

అక్టోబరు ఈ నెలలో రచయితలకు కళాకారులకు బాగుంటుంది. ఉద్యోగులకు కార్యభారం పెరుగుతుంది. స్థిర చరాస్థుల అభివృద్ధి కలుగుతుంది. శుభకార్యాలు అనుమతిస్తాయి. వ్యాపారస్థులు కొత్త మార్గంలో పయనించి అభివృద్ధి సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకోనివిధంగా అభివృద్ధి చెందుతుంది. నెల చివరలో ఒక బంధువు విషయం కాస్త చికాకు కలిగిస్తుంది. నిదానం అవసరం.

నవంబరు ఈ నెల ఖర్చులు తగ్గించుకుని పొదుపు పాటించాలి. స్థలమార్పు చికాకు కలిగిస్తుంది. ఉద్యోగులకు అశాంతి కలుగుతుంది. పై ఉద్యోగులతో జాగ్రత్తగా మసలుకోవాలి. వాటాదారులతో సయోధ్య బావుంటుంది. గృహ వాతావరణంలో కొన్ని చిక్కు, ముడులు వస్తాయి. నెలాఖరులో ప్రయాణాలు చేస్తారు. అవి నిరుపయోగంగా ఉంటాయి. ఓపిక పట్టవలసిన సమయం.

డిసెంబరు నూతన వ్యాపార ప్రయత్నాలగురించి ఆలోచించాల్సిన సమయం. రాబడికన్నా ఖర్చు ఎక్కువగా ఉంటుంది. అవివాహితులకు వివాహసూచనలున్నాయి.

గడచిన సంవత్సరంలోని అనుభవాలను. ఎత్తు పల్లాలను గుర్తుతెచ్చుకుంటూ- కాలానికి ఎదురీదడానికి కూడా సాహసం తెచ్చుకుని మరింత ధైర్యంతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెడతారు.

జ్యోతిశ్శాస్త్రము-శాస్త్రమా?

— మధురకృష్ణమూర్తిశాస్త్రి

ఈ రోజులలో జ్యోతిశ్శాస్త్రముయొక్క మూల స్వరూపమును, శాస్త్రమందు గల విషయ సముదాయమును తెలియని పెద్దలు, విద్యావంతులు, విద్యా హీనులు, భారతీయ ధర్మ పథగాములు అయిన వ్యక్తులు జ్యోతిషము శాస్త్రము కాదని, శాస్త్ర మర్యాదలు దీనికి తరచుగ పత్రికల్లో వ్రాయుచుండుట, ఉపన్యాసాలిచ్చుచుండుట జరుగుచునే యున్నది.

ఏ శాస్త్రమునకైనను రెండు ప్రధాన విషయములుండును. మొదటిది శాస్త్రముగ పరిగణింప బడుటకు వెనుకనున్న మూల పదార్థములు-వాని విజ్ఞానము-వానియొక్క-పరస్పర సంబంధములను తెలుసుకొని అనేక అనుభవములచేత ఆ విజ్ఞానమున కొక శాస్త్రమనిపేరు పెట్టుట. రెండవది ఆ శాస్త్రముయొక్క ప్రయోజనమును ప్రజలందరకు సమానముగ అందచేయుట. శాస్త్ర ప్రయోజనాలను ప్రజలు తమ నిత్య జీవితములో అనుభవించుచు, అనుకూలమైన, సుఖవంతమైన స్థితిని శారీరకముగ గాని, మానసికముగగాని ఒకప్పుడు రెండు విధములుగగాని పొందుట.

ఈ విధముగ ప్రతి శాస్త్ర మనుదానికి శాస్త్ర స్థితిని కల్పించు విధానము, దానివల్ల ప్రజాసముదాయమునకు ప్రయోజనమును కల్పించు విధానము రెండును నడుస్తూ వుంటాయి. ప్రయోజనము పొందేటప్పుడు ప్రతి వ్యక్తి తనకు సంతోషము నిచ్చేదానినే స్వీకరించడం, దుఃఖాన్ని కలిగించేదానిని నిరసించడం జరుగుతూ వుంటుంది.

పూర్వకాలములో శాస్త్రముఅను నిర్వచనము వేదాంగములైన శిక్ష, వ్యాకరణము ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పముఅను ఆరు శాస్త్రములను చెప్పి వీనికి వేదాంగత్వమును కలిగించి, భారతీయ పరమధర్మమైన, పరమ పురుషార్థమైన మోక్షమునకు సాధనభూతములైన వేదములందుగల విశేషములను తెలుసుకొనుటకు పై శాస్త్రములను ముఖ్యాంగములుగగుర్తించి నిర్ణయించి యున్నారు.

ఇవి మాత్రమేగాక ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వ వేదము ఇత్యాదులనేకములు శాస్త్రములుగా పరిగణింప బడినవి.

తరువాత భౌతిక శాస్త్రము, రసాయనక శాస్త్రము, భూగర్భశాస్త్రము, శిల్ప శాస్త్రము, వాస్తుశాస్త్రము, రాజనీతి శాస్త్రము ఇత్యాదులెన్నియో పరిగణింపబడినవి. ఈ విధముగ వాత్స్యాయనుని కాలమునకు పూర్వమే మనభారతదేశమందు 532 రకముల విజ్ఞానశాస్త్రములను గుర్తించియున్నారు.

వీనిలో ఐహికాముష్మిక ప్రయోజనము కలవైన శిక్షాదిశాస్త్రములను ఆరింటిని మాత్రమే శాస్త్రములనుగ నిర్ణయించి, లౌకిక ప్రయోజనము మాత్రమే గలవానినన్నిం టిని వేళలుగ తెలిపియున్నారు.

వైద్యము, సంగీతము, గనుల విజ్ఞానము, వాతావరణ పరిశోధనము, లిపి శాస్త్రము, పాకశాస్త్రము, రత్న పరీక్షా శాస్త్రము ఇత్యాదులు అన్నియు కళలనియే పిలువబడును. గాని శాస్త్ర శబ్ద నిర్వచనమునకు సరిపడు స్థితివానికి చెప్పినట్లు కనబడదు.

ప్రస్తుతకాలమున ఆంగ్లభాషాది విదేశీయ భాషలతో నిండియున్న మన భారత దేశమున కళలనుగ గుర్తించినవాటిని శాస్త్రములుగ తెలియచేయుచూ, లౌకిక ప్రయోజనమునకే ఎక్కువ ప్రాముఖ్యమునిచ్చుట జరుగుచుండుటచేత, మన ధర్మములను మనము విడనాడి పరధర్మము నాశ్రయించుటచేత మన శాస్త్రములు శాస్త్రములుకావనే స్థితికి రావలసి వచ్చినది! ప్రకృతము జ్యోతిశ్శాస్త్ర సంబంధముగ విచారణ చేయబడుచున్నందున, ఈ శాస్త్రమందే యే విషయములు తెలుపబడియున్నవో వానిని గురించిన సవిస్తరమైన విషయ విచారణ ఈ క్రింద చేయబడుచున్నది.

జ్యోతిశ్శాస్త్రము భారతదేశములో వేదమెప్పుడున్నవో అప్పటినుండి ఈ శాస్త్రమున్నది. వేదమందే యిది వేదాంగముగాన ఇదికూడ ఉండవలసినదే గదా!

వేదములిప్పుడు పుట్టినవి. అప్పుడు పుట్టినవి అనే విమర్శలు చాలవున్నవిగాని అవి అప్రస్తుతమగుటనే సచట నదలివేయదమైనది.

గత కాలమునుగురించి విచారణ చేయకుండా ఆలోచిస్తే కలియుగారంభములో ననగా నిప్పటికి 5వేల సం॥రముల పూర్వము వ్యాసాది మహర్షులు యీ శాస్త్రమును వెనుకటి యుగమునుండి యీ కాలమున కందించినట్లు తెలియుచున్నది.

ఈ శాస్త్రకర్తలనుగురించిన ప్రస్తావనలో;

బ్రహ్మాచార్యో వసిష్ఠోత్రిర్మనుః పౌలస్త్యరోమశౌ।
మరీచిరంగిరావ్యాసోనారదః శౌనకోభృగుః॥
చ్యవనూయవనో గర్గః కశ్యపశ్చ పరాశరః॥
అష్టాదిశై తేగంభీరా జ్యోతిశ్శాస్త్ర ప్రయోజకాః॥

అని బ్రహ్మ, వసిష్ఠుడు, అత్రి, మనువు పౌలస్త్యుడు, రోమశుడు, మరీచి, అంగీరసుడు, వ్యాసుడు, నారదుడు, శౌనకుడు, భృగువు, చ్యవనుడు, యవనుడు, గర్గుడు, కశ్యపుడు, పరాశరుడు, బృహస్పతి అను 18 మహర్షులీ శాస్త్రమునకు ముఖ్యులుగ చెప్పబడినారు.

జ్యోతి శ్శాస్త్రమును 8 ఖండములుగ విడదీసి అందు 1వది సిద్ధాంతము 2వది

హోరా భాగము 3వది సంహితాభాగము అని వ్యవహారము చేసినారు.

1వ దగుసిద్ధాంత భాగములో గుర్తింపబడిన అంశములు.

ఈ భాగమంతయు భూగోళ, ఖగోళ సంబంధమైన గణితము, ఖగోళమందు గల రవ్యాది గ్రహములయొక్క సంచారము మొదలగు విషయములు. దీనిలో వివరించిన అంశములు.

యుగ, వర్ష, అయన, ఋతు, మాస, పక్ష, అహోరాత్ర, యామ, ముహూర్త నాడీ, వినాడీ, ప్రాణ, తృటి, తృట్యాద్యవయవ విభాగ గణితము, యీ గణితము కాల విభాగ గణితము, క్షేత్ర విభాగ గణితము అని రెండు రకములు. సౌరాదిమాన విభాగ గణితము, సౌరమానము, చాంద్రమానము, సావనమానము, నాక్షత్రమానము అను నాలుగు మానములు. (నిత్యము మనచే ఉపయోగింపబడుచున్నవి.)

సూర్యాది గ్రహములయొక్క ఉచ్చనీచగమనములు, దక్షిణోత్తర దిగ్గమనములు, వానికి హేతువులు, సూర్యచంద్ర గ్రహణములు సంభవించు కాలములు, గ్రహణ సంభవ, అసంభవ నిర్ణయములు, గ్రహణ సమయము, గ్రహణ సమయమందు బింబముయొక్క రంగు, గ్రహణము పట్టుదిక్కు, విడిచేదిక్కు, కంకణము వలె కనబడు గ్రహణ గణితము, గ్రహములయొక్క కలయికలు, గ్రహయుద్ధములు, యుద్ధ భేదములు. గ్రహోదయములు, అస్తమయములు, గ్రహముల దూరములు, పరిభ్రమణ క్రమణము, భూభ్రమణ విధానము, నక్షత్రగతి. నక్షత్ర స్వరూపములు. నక్షత్రములకు గ్రహములకుగల సంబంధము, నక్షత్రములయొక్క ప్రదేశ నిర్ణయము, వాని వాని రంగులు, సృష్ట్యాది విచారణము, భూఖగోళ సంబంధమైన సమస్త గణిత విధానమంతయు యీ భాగమందు వివరింపబడిన ఈ గణితములను తెలుసుకొనుటకుపయుక్తమైన క్షేత్ర. గణితము, రేఖా గణితము, బీజగణితము, గోళీయ రేఖా గణితము. ఇత్యాది గణిత పద్ధతులు యిందు పేర్కొనబడినవి.

ఇంతేగాక ఈ భాగమందు రవ్యాది గ్రహములయొక్క ఖగోళస్థితి గతులను తెలుసుకొనుటకు యంత్రములు, యంత్రరచనా విధానము. కాలగణనకు ఘటికా యంత్రాది నిర్మాణము అందు భేదములుగూడ తెలుపబడినవి. సమస్తమైన ఖగోళ భూగోళ పరిజ్ఞానము దీనివలన తెలియును.

2) రెండవదగు హోరా భాగములో;

ప్రతి మనుష్యునియొక్క జీవితములో జరుగు సంఘటనములను గురించి తెలుసుకొనుట దీనినే జాతక భాగమందురు. ఇందు ప్రతివానియొక్క శరీర విషయములు, సోదర సోదరీలు, సేవకులు, పరాక్రమము, తల్లి, సుఖము, దుఃఖము, గృహము, భూమి, వాహనములు, నీటిసుఖము. చెరువులు, నూతులు, సంతానము, స్త్రీ పురుష విభాగము. బుద్ధిపాటవము, విద్య, జ్ఞానము, పదవి, పదవీచ్యుతి, లాభములు, రాజయోగము, లక్ష్మీలాభము, శత్రువులు, ఋణము, రోగమును, ఏ ఏ రోగ

ములు శరీరమందు సంభవించునో దానివిచారణ, వాటి సాధ్యాసాధ్యములు, జ్ఞాతులు, జ్ఞాతిమూలక లాభనష్టములు, కోర్టు వ్యవహారములు: భార్య, ఆమెవలన సుఖదుఃఖములు, ఆమె బంధువులవలన గలుగు మంచిచెడ్డలు, పాటాదారులు, భాగస్వామిక వ్యాపారము, అన్నపానాదులు, భోజనపదార్థ నిర్ణయములు, మృత్యువు, ఆయుర్దాయము, మరణ చిహ్నములు, మరణ ప్రదేశము, మరణానంతరము జీవియొక్క ప్రయాణము, స్వర్గ నరకాది లోకప్రాప్తి, భాగ్యము, తపస్సు, దైవచింతనయాత్రలు విదేశ సంచారము, స్వదేశ విదేశ భాగ్య విభాగము, తండ్రి, తండ్రికి జాతకునకుగల సంబధము తండ్రియొక్క స్థితి, అధికారము, అజ్ఞాపించుట, సత్కార్యాచరణములు. పుణ్యకర్మలు. ధనాదాయమార్గములు, ధనవ్యయ మార్గములు, జాతకుని మనః ప్రవృత్తి, ఋణగ్రస్తము.

దేశాంతర నివాసము దేశ బహిష్కరణము. కారాగారనివాసము, ఇత్యాది బహువిధ జీవిత సంఘటనల నాయీ గ్రహస్థితి గతులనుబట్టి వారివారి జన్మకాలమందు గల గ్రహసంచారమునుబట్టి తెలుసుకొనుట హోరా భాగమని పేరు.

1వ భాగమందు పేర్కొనిన గ్రహస్థితిని సక్రమమైన విధానములో యంత్రాదుల సహాయముతో నిజస్థితిని తెలుసుకొనినప్పుడే వానివలన గలుగు ఫలభాగము ఋజువగుచుండును.

3) మూడవదగు సంహితాభాగములో సూర్యచంద్రాదుల కిమన విశేషములను బట్టి ప్రకృతిపై జరుగు అనేక సంఘటనములను తెలుసుకొనుట, ఆకాశమందు సంచరించుచున్న గ్రహములయొక్క దైనందినగతి విశేషముచే గలుగు మార్పులను బట్టి భూ మండలముపై గలుగు మంచి చెడులను వివరించుట, గ్రహముల బింబములు కాంతి విహీనత, విశేషకాంతితో కూడి యుండుట, దూరముగ బోవుట, భూమికి దగ్గరకువచ్చుట అట్టివానివలన గలుగు శుభాశుభములు, గ్రహయుద్ధముల వలన, గ్రహముల కలయికలవలన గలుగు ఫలముల భేదములు. నక్షత్ర కూర్మ విభాగముచేత ఆకాశస్థ గ్రహములొకే సమయమున ఒక ప్రదేశమందు మంచిని, మరొక ప్రదేశమందు చెడ్డను కలుగుచేయుటనే తెలుసుకొనుట, ధరలయొక్క వృద్ధిక్షయములు, సస్యములయొక్క వృద్ధిక్షయములు ఏఏ ప్రాంతములందు బాగుగ వర్షము కురియునూ, ఏఏ ప్రాంతములందు వర్షములు కురియవోవాని సంగతులు తెలుసుకొనుట, వాతావరణ జ్ఞానము, గ్రహ సంచార విశేషముచే మేఘముల ఉత్పత్తి, వర్షించు విధానము, ఆకస్మిక వర్షములు. అకాల వర్షములు, గాలివానలు ప్రకృతి పరిశీలనలో ఆకాశముయొక్క రంగులు మార్పు చెందుట, రక్తవర్ణ ఫలము, నీలవర్ణ ఫలము, బహువిధ వర్ణముల కాయా వర్ణోచిత ఫల సూచనలు, భూకంప విజ్ఞానము, సంధ్యా కాలపు రంగుల విచారణ, గంధర్వ నగర దర్శనఫలము, ధూళితో కూడినట్లు కనుపించుటకు ఫలము, ఇంద్రధ్వజ, ఇంద్రచాప, పరివేషాదుల ఫలములు, భూగర్భ జల పరీక్షా విధానము, కాకరుత ఫలము, దివ్యాంతరిక్ష భౌమోత్పాతములు గలుగు సమయములు, వానివలన భూమియందు గలుగు మంచిచెడ్డలు, యివిగాక సాధారణ

మైన శకున శుభాశుభములు, వివిధ శకున పరీక్షలు, ఆకాశమునుండి క్రింద జారిపడు ఉల్కాపతనములు, ఉల్కలయొక్క రూపవర్ణ విచారణ వీనివలన గలుగు శుభాశుభములు ఇట్లనేక ప్రకృతి పరిశీలనలు గలవు. వృక్షములవలన, పక్షులవలన, జంతువుల వలన, భూనిమిత్తములవలన మానవ కోటికి సంభవింపింపబోవు మంచిచెడ్డలను తెలుసుకొను విధానము అంతయు ఎంతగానో విస్తరించి చెప్పబడియున్నది.

పై సంహితాభాగములో చెప్పిన అంశము లేదనియే చెప్పవచ్చును.

ఇప్పుడు ముఖ్యముగ తెలుసుకొనవలసినదేమనగా; జ్యోతిశ్శాస్త్రములోని మూడు భాగాలలోను మొదటిదగు గ్రహగణితము భాగముమీదనే మానవ జీవిత సలాన్వేషణము, ప్రకృతియందు జరుగు సామూహిక శుభాశుభములు ఆధారపడియున్నవి.

జ్యోతిషమబద్ధమనువారు గ్రహగణిత భాగమునబద్ధమనుటకు సాధ్యము కాదుగదా? ఏలననగా గ్రహగతినిబట్టి రాబోవు సమయములందు ఆకాశమందు సంభవించబోవు గ్రహముల ఉదయాస్తమయములు, గ్రహముల కలయికలు, గ్రహణములు గ్రహముల దక్షిణోత్తరదిగ్గమనాది విశేషములన్నియు గణితముమీదనే ఆధారపడి యుండుటచేత, ప్రత్యక్షముగ చూచువారికందరికి సరియగు సమయమునకు గోచరమగుటచేతను వానిని కాదనుటకు వీలుపడదు.

గ్రహ సంచారములమీద ఆధారపడి ప్రతి మనుష్యునకు చెప్పెడి ఫలిత భాగమును, భూమిమీద జరుగు సంఘటనలను అబద్ధమని చెప్పవలెను. ఈ ఫలిత భాగమంతయు శాస్త్రజ్ఞునియొక్క బుద్ధి కుశలతమీద, వాని పాండిత్యముమీద ఆధారపడి యుండును.

ఇందులకుదాహరణముగ వైద్య శాస్త్రమునుగాని, వాతావరణ శాస్త్రమును గాని, సంగీత శాస్త్రమునుగాని దేనినైనను తీసుకొని విచారించే యెడల వైద్యుడు రోగులకందరకు రోగములను తగ్గించుట జరుగుచున్నదా! వాతావరణ కేంద్రమువారి సూచనలన్నెల్ల సమయములందు సరిపడుచున్నవా! సంగీతజ్ఞులందరు అందరిని మెప్పించగలుగుచున్నారా! భౌతిక, రసాయనాది శాస్త్రజ్ఞులుగాని, భూగర్భ జలపరిశోధకులుగాని వారివారి శాస్త్రాధారములనుబట్టి నిర్ణయించిన నిర్ణయాల ప్రకారం అన్నియు అమలులోనికి వచ్చుచున్నవా! రానప్పుడు వానిని శాస్త్రములు కావని విమర్శకులేల విమర్శింపరాదు? అట్లు చేయుటకేల సాహసింపరు? వానియొక్క సత్యాసత్యములు చెప్పెడివాని శక్తిపైన, మూలభూతమైన శాస్త్రాంశములపైన ఆధారపడి యుండునుగాని ఆ శాస్త్రములయొక్క లోపములనుట యెంతమాత్రము తగదు,

శాస్త్రము ఏదైనను క్రమముగ వృద్ధి పొందుచుండును. పరిశోధనలు జరుపుచు అనుభవములను సాధించుచుండవలెను.

జ్యోతిశ్శాస్త్రమునుగురించి యీ క్రింది వాక్యములను చూడుము.

పూర్వజన్మ జనితంః శుభాశుభం కర్మదైవమితి సంప్రచక్షతే!

వ్యంజ యతిశాస్త్రమే తత్తమసి ద్రవ్యాణి దీపఇవ॥

అంటే ప్రతి జీవుడు జన్మాంతరమందు చేయబడిన తనయొక్క శుభాశుభరూపమై కర్మను, దాని ఫలితమును దైవమని అందురు. అట్టి కర్మముయొక్క ఫలితమును జ్యోతిశ్శాస్త్రము, చీకటిలో వస్తువులను దీపము చూపినట్లు చూపును. అని చెప్పినారు.

దీపముయొక్క నిర్మలత్వము, కాంతినిబట్టి చీకటిలో పదార్థము లెట్లుకనబడుచుండునో? అట్లే యీశాస్త్రముయొక్క పరిపూర్ణతను బాగుగ గ్రహించినవాడు భవిష్యద్విషయములను తెలుసుకొనుట కవకాశములుండును

జ్యోతిశ్శాస్త్రమును లెస్సగ అధ్యయనమునుచేసి శాస్త్ర తత్వమును బాగుగ అర్థముచేసుకొనిన విద్వాంసుడు యీశాస్త్ర విషయములను బాగుగ తెలియచేయగలడు. వైద్య శాస్త్రము, వైద్యుడు ఈ రెండింటిని తీసుకొనినప్పుడు వైద్యునియొక్క సామర్థ్యమునుబట్టి వైద్యశాస్త్ర మాధారపడి యుండును. ఒక వైద్యుడు సాధించలేని రోగనిర్ణాన చికిత్సలను నిపుణుడైన మరొక వైద్యుడు సాధించగలుగుచుండుట మనము చూచుచున్నాము. అసమర్థుడైన వైద్యునివలన రోగనివారణ కానంతమాత్రముచేత వైద్యమ బద్ధమని ఎవరును దానిని నిరసించుటలేదు, భూగర్భ శాస్త్ర పరిశోధకులైన వారు భూగర్భ జలపరీక్షచేసి విఫలులైన అనుభవములనేకములు గలవు. కాని అట్టి వారిని గురించిగాని, ఆ శాస్త్రమునుగురించిగాని ఎవరును అబద్ధమని విమర్శించ జాలరు. ఈ విధముగ విమర్శించుకుంటే గణాంక శాస్త్రము, రాజనీతి శాస్త్రము, ధర్మ శాస్త్రము, యింకా యితర శాస్త్రములు అన్నియుగూడే అబద్ధ శాస్త్రములే అగుచున్నవి,

కనుక శాస్త్రజ్ఞులయొక్క నైపుణ్యముమీద శాస్త్రమాధారపడి యుండుననుట నిర్వివాదాంశము.

పూర్వులు దైవజ్ఞుని గురించి వారియొక్క లక్షణము లెట్లుండవలెనో? వివరించి యున్నారు.

ద్వేషములేనివాడు, ఎల్లప్పుడు సంతోషముతో కూడినవాడు, సమస్త గణితశాస్త్రము నెరిగినవాడు, కాలములోగల మంచిచెడ్డలను తెలిసినవాడు, మంచివాక్కుగలవాడు, బుద్ధి యందు, సత్ప్రవర్తన గలిగి, సదభ్యాసములుగలవాడు, దైవచింతనాపరుడు అహోరాది నియమములుగలవాడు. నిత్య కర్మానుష్ఠాన తత్పరుడు, మానసికమైన శక్తిగలవాడుగనుండవలెను. నిష్కపటముతోనుండవలెను.

పై లక్షణములు గలిగి సంపూర్ణముగ స్కంధత్రయ జ్యోతిశాస్త్రమును క్షుణ్ణముగ చదివి, విశేషమైన ప్రజ్ఞా ప్రాభవములు గలిగి యుండవలెను

సామర్థ్యముగల వ్యక్తియైనప్పుడా శాస్త్రమందుగల విషయములను బాగుగ అర్థము చేసుకొని దానిని లోకోపకారకమగునట్లు చేయగలడు. లేనినాడు శాస్త్రమునకమర్యాదను తెప్పించగలడు. కనుకనే యీ క్రింది విషయమును చెప్పినారు

జ్యోతిషం వ్యవహారించ ప్రాయశ్చిత్తం చికిత్సకం।
వినాశాస్త్రేణ యో బ్రూయాత్తమా హుర్బ్రహ్మఘాతుకం॥

జ్యోతిషమును, వ్యవహారములను, ప్రాయశ్చిత్త విధానమును, వైద్యమును, శాస్త్రము తెలియకుండ యెవరు చెప్పుచుందురో వానిని బ్రహ్మఘాతుకుడనియందురు. అనగా శాస్త్రమున భ్యసించినవాడు మోసముచేసి ప్రజలను తప్పుదారిలో పడునట్లు చేయుట సంభవించును. దానివలన శాస్త్రముయొక్క ప్రయోజనము చెడునని గ్రహించవలెను.

పై విధముగ శాస్త్ర గ్రంధములను తిలకించినచో జ్యోతిశ్శాస్త్రమును సక్రమముగ అధ్యయనం చేయకుండ, బోర్డుకట్టి జ్యోతిషం చెప్పేవారే యీ శాస్త్రము అబద్ధమని అనుపించేట్లు చేస్తున్నారనిపిస్తుంది.

ఇదియుగాక విదేశాలలో నీకాలమున ప్రతి శాస్త్రమునకు అధ్యయనము, పరిశోధనము జరుగుచు, వానియొక్క ప్రయోజనములను ప్రపంచానికి అందేట్లు చేయడం జరుగుచున్నది, మన దేశంలో ఈనాడు జ్యోతిషమును సమగ్రముగ అధ్యయనం చేయుటకు అవకాశముగాని, పాఠశాలలుగాని, యంత్రాది పరికరములుగాని, గురువులుగాని, శిష్యులుగాని ఎవరున్ను కనుపించుటలేదు. ఎవరికి తోచిన పుస్తకాలను వారు తీసుకొని, ఎవరికి తోచిన అర్ధాన్ని వారు చెప్పుకుంటూ పోతూవుంటే యీ శాస్త్రమునకు విలువ ఏ విధంగా వుంటుందో ఆలోచించాలి, మన దేశంలో ప్రజలుగాని, ప్రభుత్వముగానీ యీ శాస్త్రాన్ని చదవడానికి చేస్తున్న సదుపాయములేమిటి? ప్రజలు పయోగించుకొనుటకే చూస్తున్నారుగాని ప్రజలు పండితులకు చేసే సదుపాయం ఏమివుంది?

ఏ విధమైన అవకాశములు లేకుండ, పరిశ్రమ, పరిశోధనలేకుండ క్రమముగ క్షీణదశకు దిగజారిపోతున్న స్థితి ఏర్పడడం సంభవించుటచేతనే యీనాడు ప్రతివారు ఇది శాస్త్రంకాదని అంటున్నారు. దీనికిగూడ యూనివర్శిటీలలో స్థానం కల్పించి. శాస్త్రక్రమంలో బోధించే ఏర్పాటు జరిగినప్పుడు ఇది శాస్త్రమని ఋజువుపరచడానికి వీలవుతుంది. వైద్యాది శాస్త్రము లేవిధముగ శాస్త్రాలుగ భాసిస్తున్నాయో అదేమాదిరి స్థాయి దీనికిగూడ సంభవిస్తుంది. గ్రహనక్షత్ర సంచార క్రమంలోకలుగు అనేక భేదములను ఎప్పటికప్పుడు కనిపెట్టుచు, వానివలన సంభవించే ఫలితాలను తెలుసుకోవడానికెంతో పరిశ్రమ అవసరంగావుంది. బహుళ పరిశ్రమతో వీనినభ్యసించినవాని వాక్కు సత్యమే అగునుగాని అబద్ధము,కాదని యీ క్రింది వరాహమిహిరవాక్యం చెబుతోంది.

తంత్రేసు పరిజ్ఞాతే లగ్నే ఛాయాంబు యంత్రసం విదితే।
హోరార్ధేచసురూఢే నాదేష్టుర్భారతీ వంధ్యా॥

జ్యోతిశ్శాస్త్రమందు గణిత ప్రక్రియను బాగుగ తెలుసుకొని ఛాయాజల యంత్రాదుల సహాయముతో లగ్న, గ్రహచారాదులను క్షుణ్ణముగ స్పష్టముగ తెలుసుకొనిన పండితులు చెప్పెడి వాక్యములు సత్యములే అగును అని దీని భావము.

ఇప్పటి రోజులలో పంచాంగాలలో గణితాలు అనేకరకాలు, ఫలితాలు చెప్పేవారి యొక్క పాండిత్యమూ గురువులేని చదువు, ప్రభుత్వ సహాయమూ సున్న, పండిత పోషణమూ అసలేలేదు. ఇట్టి స్థితిన జ్యోతిషం అబద్ధం అనడంకంటె ఇది సత్యమైనదని, శాశ్వతమైనదని ఋజువు చేసుకోవలసిన బాధ్యత ప్రజలపైన, ప్రభుత్వముపైన వుంది. మంచి విద్వాంసులను తయారుచేసుకుంటే దానియొక్క యథార్థత లోకి విదితమౌతుంది.

ఇదిగాక ఈ శాస్త్రమునకు భారతదేశములో మరొక ప్రయోజనంకూడ వుంది. ఆ ప్రయోజనమేమిటంటే రవి చంద్రుల సంచార క్రమాన్నిబట్టి గుణించే తిథినక్షత్ర యోగకరణాల ప్రాశస్త్యము, వాని ఆధారంగా చేసేటటువంటి నిత్యనైమిత్తక వ్యవహారములు, మతపరమైన కార్యకలాపములు, మానసిక పరిశుద్ధికి ఉపయోగపడి జ్ఞాన సంపాదనకు, సామాజిక శ్రేయస్సునకు అవసరమైన కార్యకలాపాలు జరుపుటకు తగిన కాలాన్ని తెలియచేయడము. మతపరమైన కార్యకలాపాలనుగాని నిత్య నైమిత్తిక క్రియలను జరుపుకొనుటకుగాని యితర మానసిక పరిశుద్ధికిగాని చేయబడు పనులకు తగిన కాలాన్ని నిర్ణయించి చెప్పడమనే విషయమీ భారత దేశంలోనేతప్ప మరియే యితర ప్రపంచ దేశాలలోను యీ స్థాయి లేదనే చెప్పాలి.

వివాహం చేసుకోవాలంటే దానికి తగిన సమయం చెప్పుతుంది. ఆ సమయంలో చేసుకుంటే దాంపత్యం సుఖసంతముగ వుంటుంది. లేకపోతే మరొక మార్గాన్ని పట్టుతుంది.

ప్రభువులు పదవిని చేపట్టాలంటే తగిన గ్రహస్థితిని సమయాన్ని సూచిస్తుంది, అట్టి సమయంలో పదవిని స్వీకరిస్తే ప్రభువునకు క్షేమం కలుగుతుంది. ప్రభువువల్ల ప్రజలకు క్షేమం కనిపిస్తుంది. నియమిత సమయంలో తత్తత్కార్యకలాపాలను ఆచరిస్తే సత్ఫలితాలను పొందడం జరుగుతుంది,

గర్భాధానమునకు సరియైన సమయం గ్రహించి స్త్రీ పురుష సంబంధము ఏర్పడితే ఆ సమయములో కలిగే గర్భమందు పుట్టబోయే శిశువు ఏరకంగా వుంటుందో యీ క్రింద వివరింపబడుతోంది.

ఋతుస్నాతయైన భార్యను 4వ దిన మందు కలసిన ఆదినమందే గర్భోత్పత్తి జరిగినచో కలుగబోవు శిశువు పురుషుడై పుట్టి ఆయువు లేనివాడగును. 5వ దినమందైన స్త్రీ కలుగును. 6వ దినమైన మధ్యమాయువుగల పురుషుడు గలుగును 7వ దినమందు స్త్రీయు, 8వ దినమందు శ్రేష్ఠుడైన కుమారుడు, 9వ దినమైన అదృష్టవంతురాలైన కుమార్తెయు, 10వ దినమందైన పురుషుడనియు, 11వ దినమందైన అయోగ్యురాలగు కుమార్తెయు, 12వ దినమందైన ఉత్తముడైన కుమారుడు, 13వ దినమందైన వర్ణసంకరమును చేయు కుమార్తెయు, 14వ దినమందైన జగత్పతియగు పుత్రుడును, 15వ దినమందైన పతివ్రత, శ్రేష్ఠురాలగు కుమార్తెయు 17వ దినమందైనచో సర్వోన్నతుడైన కుమారుడు గలుగును.

ఈ దినములలో నుత్తమకాలమును నిర్ణయించి గురు శుక్ర బలముగల లగ్నమును రవి బలముతో గూడిన లగ్నమును నిర్ణయించి ఆ సమయమందైన గర్భము వలన జనించు సంతానము సుఖదాయకమైనదగును.

దీనిపై తగిన శ్రద్ధ చూపక స్త్రీ సమాగమనే ముఖ్యమని భావించునెడల తరువాత కలుగు దుఃఖములను తామే యనుభవింపగలరుగదా!

ఈ మాదిరిగానే వివాహ విషయమై నక్షత్రములు, లగ్నములు, ఆ సమయమునకుగల గ్రహస్థితులు వీనినన్నింటిని ఆలోచించి మంచి సమయమందు వివాహ మాడినచో ఆ దాంపత్యము సుఖజీవన హేతువగును.

ఉదాహరణకు

కృత్తికా నక్షత్రముతో కూడిన మంగళవారమున వివాహమైనచో ఆ స్త్రీ దరిద్రురాలై భర్తతో అనేక కష్టములనుబడి రోగార్తయై దేశాంతరమందు చనిపోవును. లేక 8 సం॥రములు దాటిన పిదప వైధవ్యము నొందును.

ఆర్ద్రయందు వివాహిత స్త్రీ దుఃఖితురాలు, స్వల్పకాలములో వైధవ్యమును పొందునదియగును.

పునర్వసు, పుష్యమి నక్షత్రములందు, వివాహిత స్త్రీ రోగపీడితురాలై మూడు సంవత్సరముల అనంతరము మృతి నొందును.

విశాఖా నక్షత్రమందు వివాహమైన కన్య 5వ సంవత్సరము దాటిన తరువాత భర్తను వదలి మరియొక్క పురుషునితో లేచిపోవును.

ఈ విధముగ నక్షత్ర, లగ్న, గ్రహ సంబంధాదులనుబట్టి కలుగబోవు శుభాశుభములు కోకొల్లలుగనున్నవి. వీనిని పరిశోధించి ఋజువు పరచుట కెవరికి సాధ్యమగును?

ఇట్లే విద్యాభ్యాసమును గూర్చిన ప్రశంసలో విశేష విద్యా యోగములునిచ్చు గ్రహస్థితులు, నక్షత్ర, రాశ్యాదులు, విద్యా భగహేతువులు వివిధ విద్య నభ్యసించుట కనుకూలమైనవారి నిర్ణయాదులు చెప్పబడినవి.

గృహారంభ ప్రవేశ కాలనిర్ణయాదులు, ఇవియవి అననేల మానవ కృత్యముల కన్నింటికి గూడ శుభకాల నిరూపణము. అశుకాల నిరాకరణము బోధించును. ఎవరెంత వరకు వీనియథార్థతలను, అనుభవములను పరిశీలించి యున్నారు? ఇట్లనేక విషయములను ప్రబోధ చేసిన యీ శాస్త్రమును, వినియోగించువారు సరియైనపద్ధతి ననుసరించక పోవడముచేతను, కాలాధీనమైన యీ శాస్త్ర నియమములకు కాల వ్యత్యాసముచేతను, దేశకాల పాత్రాదుల భేదముచేతను, వ్యత్యయము కలుగవచ్చును. అట్టి వ్యత్యయము గలుగుచున్నప్పుడు శాస్త్రమందుగల విశేషములను పరిశీలించుకొనుట వలన, ఆచరించువారు సక్రమముగ ఆచరించుట వలనను దీని యథార్థతను గ్రహించగలరు.

మరియు ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు జ్ఞానము ముఖ్యమగుటచేత అట్టి

జ్ఞానము మనస్సునందు రూఢమైయుండుటకు తగిన సత్కర్మల నాచరించ వలయునుగాన ఆయా కర్మల నాచరించుటకు అనువైన కాలమును నిర్దేశించుటకు జ్యోతిశ్శాస్త్రమే ఆధారము, ఇతర సాధనమేదియును లేదనుట నిర్వివాదము. సమాజమునకు అనేక ప్రయోజనములను సాధించిపెట్టు బహుళ ప్రయోజనకరమైన ఈ శాస్త్రమును ఏదో ఒకకారణముచేత అబద్ధమని, శాస్త్రము కాదని అనుకొనుట కంటెదీనిని పునరుద్ధరించుకొని, సరియైన శాస్త్రజ్ఞులను తయారు చేసుకొని వారివలన ఈ శాస్త్ర ప్రయోజనములను పొంది సుఖించుట ప్రతివారికి ముఖ్య కర్తవ్యము.


జ్యోతిశ్శాస్త్రమందు గల ప్రథమ భాగమగు గణితస్కంధమును లేదనుటకు వీలులేదు. పోతే ఫలితభాగమును గురించే యీవిచారణ సాగుతోంది. దాని విషయంలో యీ శాస్త్రానికేగాక ప్రతి శాస్త్రానికి స్వంత ప్రయోజనాన్ని సాధించడంలో అస్తవ్యస్త పరిస్థితి కనబడుతూనేవుంది. గాని మిగతా వాటిని అబద్ధశాస్త్రాలను కోకుండా యీ ఒక్క జ్యోతిశ్శాస్త్రమే అబద్ధమను కొనుట విజ్ఞుల లక్షణము కాజాలదు.

మిగిలిన శాస్త్రములతో సమానమైన ప్రతిపత్తిని దీనికికూడ కల్పించి శాస్త్రజ్ఞులను తయారు చేసుకొనిన యెడల దీనిస్థితి ఉత్తమస్థాయి నొందగలదు.

15 వందల సంవత్సరములకు పూర్వమే వరాహమిహిరాచార్యుడు జ్యోతిశ్శాస్త్ర వైశిష్టమును గురించి అనేక విషయములను తన గ్రంథములందు వివరించి యున్నాడు. ఈ విషయము లీనాటికిగూడ ఋజువుగనున్నవని ఆయా విషయములను పరిశోధించిన విద్వాంసులు తెలియ చేయుచునే యున్నారు. గాన విజ్ఞులలో విమర్శించువారు దీనిని శాస్త్రమని విశ్వసించి ప్రయోజనములను పొందుచునే యున్నారని మనవి చేయుచుంటిని—గ్రంథ విస్తర భీతినేనింతతో విరమించవలమైనది.

రాజమండ్రి
కృష్ణనగరు

మధుర. కృష్ణమూర్తిశాస్త్రి
సంపాదకుడు:- జ్యోతిష విజ్ఞాన పత్రిక



శ్రీకంఠశాస్త్రి


గుర్నాథాలున్నారు.. జాగ్రత్త!

మీకెప్పుడైనా గుర్నాథం లాంటి వ్యక్తి తారసపడ్డాడా?

లేదనుకుంటాను. అయినా ఎప్పుడైనా తారసపడొచ్చు. ఉండండి.

గుర్నాథం చేసేది బడిపంతులు ఉద్యోగం. కానీ మొత్తం ప్రభుత్వ శాఖలన్నీ తన చెప్పుచేతుల్లో నడుస్తున్నట్టు మాట్లాడు తాడు. తనకు చిన్న ఆఫీసర్ల నుంచి పెద్ద ఆఫీసర్ల దాకా అందరూ పరిచయమనీ, వాళ్ళు తన నోటంట వచ్చిన మాటకు కొండంత విలువనిచ్చి గౌరవిస్తారనీ అందరి ముందూ ప్రగల్భాలు పలుకుతుం టాడు. అంతే కాదు- ఎదుటి మనిషి సుఖంగా వున్నాడంటే కుళ్ళు కోవడం; కష్టాల్లో ఉన్నాడంటే సంతోషించడం అతని ప్రత్యేకత. ఆ కష్టాల్లో ఉన్నవాళ్ళు అడక్కపోయినా తన గొప్పను చాటుకోవ దం కోసం బోలెడంత సానుభూతి చూపించి చిన్న సహాయం చేయడానికి సిద్ధపడడం; ఆ తరువాత దాన్నే కొండంతలు చేసి ఇతరుల ముందు చెప్పుకుని మురిసిపోవడం అతని స్వభావం.

గుర్నాథం బడిపంతులని ముందే చెప్పాను కదా- తన క్లాసు పిల్లలను తిట్టడం, కొట్టడం అతని అభ్యాసం. ఆ అభ్యాసం తోనే వాళ్ళు తప్పు చేయకపోయినా దండించి వాళ్ళు ఏడుస్తుంటే చూసి ఆనందించటం అతని స్వభావం. అంతేకాదు; ఏ కుర్రాడ యినా కాస్త 'ఉన్నింటి బిడ్డ' అని తెలుస్తే చాలు- వాడెంత బాగా చదివినా- మంత్లీ టెస్టులో తక్కువ మార్కులు వేసి, ఆ తరువాత నయానో భయానో వాళ్ళ దగ్గరే ప్రైవేటు కుదుర్చుకుని నాలుగు డబ్బులు సంపాదించడం అతని ప్రత్యేకత అలా చేయబట్టే ఆరుగురు పిల్లలున్న తన సంసారాన్ని సజావుగా నడుపుకొస్తు



న్నాడు.

ఎదుటివాడిని కించపరిచి తన ఆధిక్యతను చాటుకోవడమంటే గుర్నాథానికి బలే సరదా. అందుకే ఆరోజూ అలాగే చేశాడు.

క్లాసులోకి కొత్తగా చేరిన హేమ అనే అమ్మాయి కాస్త 'కలవారింటి బిడ్డలాగా' కనిపించడంతో ఆమెకు మార్కులు తక్కువ వేయడమే కాకుండా ఆమెను క్లాసులో నిలబెట్టి, నానా మాటలతో తిట్టి పిల్లలందరి ముందూ అవమానించాడు. క్లాసు పిల్ల లందరూ నవ్వుతుంటే హేమకు సిగ్గుతో ప్రాణం పోయినంత పనయింది. తలను పూర్తిగా కిందికి దించేసుకుని మౌనంగా కన్నీరు కార్చసాగింది.

అది చూసి లోలోపలే ఆనందించిన గుర్నాథం "మరీ అంతగా ఏడవక్కర్లేదులే. అన్ని సబ్జెక్టుల్లోనూ బాగా చదివి, క్లాసు టీచర్నయిన నా సబ్జెక్టులోనే నువ్వింత పూర్‌గా ఉన్నావంటే నాకెంత అవమానమో ఆలోచించావా? ఊఁ...ఇంద.... ఈ కాగి తం పట్టుకెళ్ళి మీవాళ్ళకివ్వు" అని చెప్పి మడిచి వున్న కాగితాన్ని ఆమె చేతికిచ్చాడు.

"మీ అమ్మాయి చదువులో చాలా పూర్‌గా ఉంది. ఈ విషయం మాట్లాడటానికి వెంటనే నా దగ్గరికి రండి."

ఇది ఆ కాగితంలో ఉన్న సారాంశం.

ఇలాంటి కాగితం ముక్కను ఎవరికైనా రాసి పంపిన రోజు గుర్నాథానికి పెద్ద పండగ రోజు. పరమాన్నం తిన్నంత ఆనందంగా వుంటుంది....

ఆ రోజు అంత ఆనందంగా ఉన్నాడు కాబట్టే కొంత ఖర్చవుతుందన్న సంగతి కూడా మర్చిపోయి ఓ కాఫీ హోటల్లో దూరాడు గుర్నాథం. అక్కడ ఖాళీగా ఉన్న ఓ కుర్చీలో కూర్చుని తీరిగ్గా సిగరెట్టు వెలిగించి- అప్పుడే తన శిష్యురాలు హేమ తల్లిదండ్రులు తనను వచ్చి కలుసుకున్నట్టూ, కూతుర్ని ఎలాగైనా గట్టెక్కించమని ప్రాధేయపడుతున్నట్టూ- తాను వాళ్ళ నేదో ఉద్ధరిస్తున్నట్టు ఫోజు పెట్టి- హేమకు రాని ఆ సబ్జక్టు నేను చెబుతాలెండి.... నా దగ్గర ట్యూషను చెప్పించుకుంటే ఎంతటి మొద్దు పిల్లలైనా క్లాసులో ఫస్టు రావలసిందే!" అని వాళ్ళకు అభయం ఇచ్చినట్టూ- కళ్ళు మూసుకుని కలలు కనసాగాడు...

మంచినీళ్ళ గ్లాసును బల్ల మీద టక్కున చప్పుడయ్యేలా పెట్టి "ఏం కావాలండీ...?" అని సర్వరు అడిగినప్పుడు గానీ గుర్నాథం వాస్తవంలోకి వచ్చిన తరువాత తను కూర్చున్నది హోటల్ అని గ్రహించి ఓ ప్లేటు పకోడీలకు ఆర్డరిచ్చాడు.

అవి రాగానే ఆలోచనలు కట్టిపెట్టి వాటిని తినడంలో మునిగిపోయాడు.

సరిగ్గా అప్పుడే హోటల్లోకి అడుగుపెట్టిన చలపతి అక్కడ గుర్నాథాన్ని చూసి బోలెడు సంతోషపడిపోయాడు. గబగబా వచ్చి అతని పక్కన కూర్చున్నాడు.

ఓసారి తలెత్తి అతనికేసి చూసిన గుర్నాథం "వీడిప్పుడు ఇక్కడెందుకు దాపురించినట్టు?" అని మనసులో అనుకుంటూ వుండగానే చలపతి గుర్నాథం భుజం మీద గట్టిగా చరిచి- "నీకి

సంగతి తెలుసుటోయ్ గుర్నాథం?" అని అడిగాడు.

"ఏ సంగతి?" అని విసుగ్గా అడిగిన గుర్నాథం, చలపతి చెప్పిన మాట వింటూనే అవాక్కయిపోయి అలా కూర్చుండిపోయాడు. అతని చేతిలోని పకోడీ ముక్క నోట్లోకి వెళ్ళకుండా సగంలోనే ఆగిపోయింది.

"నువ్వు చెప్పింది నిజమేనా?" అని అడిగాడు గుర్నాధం చలపతిని.

అతనికి నమ్మకం కలిగించడానికా అన్నట్టు చలపతి అతని వీపు మీద గట్టిగా చరిచి "నీమీదొట్టు. సుందరరావు ఉద్యోగం కాస్తా పుటుక్కున ఊడిందట!" అన్నాడు.

"ఊడిందా లేక అతనే మానేశాడా?" అప్పటికీ సందేహం తీరక అడిగాడు గుర్నాథం.

అతనైతే 'నేనే ఉద్యోగం మానేశాన'ని అందరితోనూ చెప్పుకుంటున్నాడట! మరేమని చెప్పుకుంటాడు పాపం!"

"ఎందుకని మానేశాట్ట?"

"ఆ ఉద్యోగం చేయడం అతనికి బోర్‌గా వుందిట!"

గుర్నాథం గట్టిగా నవ్వాడు. "అలా కాక ఇంకెలా చెప్పుకుంటాడులే పాపం! అయినా అసలు సంగతేమిటో రేపీపాటికి నేను కనుక్కోనూ?" అన్నాడు ధీమాగా.

చలపతికి ఆ మాట కొండంత బలాన్నిచ్చింది. "హమ్మయ్య.... అయితే అసలు సంగతేమిటో నువ్వు కనుక్కుంటావన్న మాట! ఇప్పుడు నా మనసు కుదుటపడింది చూడు" అన్నాడు గుండె మీద చెయ్యేసుకుని.


గుర్నాధానికి ఆ విషయం విని ఎంత సంతోషమయిందంటే.. పకోడీలు పూర్తిగా తినకుండానే అతని కడుపు నిండిపోయింది. అతని మనసంతా సుందర్రావే ఆక్రమించేశాడు. అందుకే అతని గురించి అనర్గళంగా చెప్పుకుపోయాడు :- "అసలు వాడు చిన్నప్పట్నుంచీ అంతే చలపతీ.... నువ్వంటే ఈ మధ్య ఫ్రెండయ్యావు కానీ నాకు చిన్నప్పట్నుంచీ తెలుసు. ప్రతీ దానికి తొందరపాటే వాడికి. ఏ పని చేసినా నిదానంగా పకడ్బందీగా చేద్దామన్న ఆలోచనే లేదు.... ఇప్పుడూ ఆ తొందరపాటుతోనే ఉద్యోగం మానేసివుంటాడు..."

చలపతి మధ్యలోనే కల్పించుకుని "ఉద్యోగం అతనే మానేశాడంటావా? లేక అతన్నే ఉద్యోగం నుంచి తీసేశారా?" అన్నాడు.

"ఏదయితేనేం మొత్తానికి ఉద్యోగం పోయింది."

"అయినా సుందర్రావుకి ఉద్యోగం దొరకడం మరింత కష్టం కాదనుకుంటా!" అన్నాడు చలపతి.

గుర్నాథం మొహం అసహనంగా మారిపోయింది. అయినా దాన్ని కప్పెట్టుకుంటూ అదోలా నవ్వేశాడు: "దొరికితే మంచిదేగా! ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే బాధ కలుగుతుంది గానీ సుఖంగా ఉన్నారంటే మనకూ సంతోషమేగా! కానీ ఇప్పుడే వేరే కొత్త ఉద్యోగం దొరికిందే అనుకో.... మరి 'ఇది వరకెక్కడ పని



చేశారు? ఆ ఉద్యోగం ఎందుకు మానేశారు?' అని అడగరూ అయినా నలభయ్యో పడిలో పడిన వాడికి ఉద్యోగం దొరకడం నువ్వనుకున్నంత సులభం కాదు...."

చలపతి గుర్నాథం మాటలు వినిపించుకోకుండా తన ధోరణిలోనే ఉన్నాడు ఇంకా.- "ఏమో బాబూ సుందర్రావును చూస్తే అతనేం ఇబ్బందుల్లో వున్నట్టు అనిపించడం లేదు. అద్దెదయినా పెద్ద ఇల్లు, ఫర్నీచరు.... ఎందులోనూ లోటు లేదు. అన్నీ హైక్లాస్" అన్నాడు.

గుర్నాథం తేలిగ్గా చప్పరించేశాడు: "ఆఁ.... ఆ దర్జాలన్నీ ఇంకెన్నాళ్ళులే! చేతిలో డబ్బు ఆడకపోతే దర్జాలన్నీ ఆగిపోతాయి. అయినా ఇన్నాళ్లూ వాడికి డబ్బు విలువ తెలిస్తేగా? పెళ్ళాన్ని బాగా నెత్తికెక్కించుకున్నాడు. ఆవిడగారేమో ఇంటి ముందు ఆటో రాందే కాలు బయట పెట్టదాయె...." అని చెప్పుకుపోతూ మధ్యగా చటుక్కున ఆలోచన రాగా "ఆఁ... వాడు మరీ అంత ఇబ్బందేమీ పడక్కర్లేదులే! ఎందుకంటే నాలాంటిమిత్రుడు ఉండీ కూడా చూస్తూ ఊరుకుంటానా? ఏ వందో, రెండొందలో వాడు అడిగినప్పుడల్లా సర్దనూ? స్నేహితుడన్న తరువాత ఈ మాత్రం సహాయం చేయకపోతే ఎలా చెప్పు?" అన్నాడు.

ఈ మాట అంటున్నప్పుడు అతని మనసులో ఓ చక్కటి ఊహా చిత్రం రూపుదిద్దుకోసాగింది....

...తన ఇంట్లో తను దర్జాగా వాలుకుర్చీలో వాలి, హాయిగా సిగరెట్టు కాల్చుకుంటున్నాడు....

అప్పుడు సుందర్రావు మొహం వేళ్ళాడేసుకుని తన ఇంటికి వస్తాడు. అతను వచ్చి వరండాలో నిలబడి ఉన్నాడని తెలిసినా తను ఓ అయిదు నిముషాల సేపు అలాగే కూర్చుని, ఆ తరువాత నింపాదిగా లేచి బయటకి వస్తాడు. సుందర్రావును అప్పుడే చూసినట్టు నటించి "అరె.... సుందరం నువ్వా? ఎంత సేపయింది వచ్చి? కూర్చో...కూర్చో... అంతా కులాసే కదా?" అంటూ కుశల ప్రశ్నలు వేస్తాడు. ఆ తరువాత వంటింటికేసి తిరిగి "ఇదుగో సుభద్రా..., మన సుందరం వచ్చాడు. ఓ కప్పు మాంచి స్ట్రాంగ్ కాఫీ పెట్టు... అలాగే తినడానికేమైనా పట్రా!" అని పురమాయిస్తాడు.

తన ఔదార్యం చూసి సుందర్రావు మరింతగా ముడుచుకుపోతాడు. చేతులు నులుముకుంటూ, నవ్వలేక నవ్వుతూ గొంతు తగ్గించి "అబ్బే.... ఇప్పుడవన్నీ ఎందుకులెండి.... ఇంట్లో కాస్త డబ్బుకు ఇబ్బందిగా ఉంది.. పెద్దబ్బాయి ఫీజు కట్టాలి... అందుకని...." అంటూ నీళ్ళు నములుతాడు.

అప్పుడు తను ఎంతో నొచ్చుకొని "ఛ! ఛ! మరీ అంత ఇదిగా మాట్లాడకు సుందర్రావు... కష్టాలు అందరికీ వస్తాయి. ఏం చేస్తాం చెప్పు.... అయినా ఇలాంటి అవసరాల కోసమే నేను కొంత డబ్బు దాచి వుంచుతాను ఎప్పుడూ, అందులోంచే నీకిస్తాలే. మరేం వర్రీ అవకు" అంటూ లోపలికి వెళ్ళి తను డబ్బు తెచ్చి ఇస్తాడు.

సుందర్రావుకు కృతజ్ఞతతో కళ్ళలో నీళ్ళు తిరుగుతాయి

జేబులోంచి రుమాలు తీసి కళ్ళు తుడుచుకుని, తన చేతులు రెండూ పట్టుకుని "థ్యాంక్యూ గుర్నాథం... అసలు నీకెలా కృతజ్ఞతలు చెప్పాలో అర్థం కావడం లేదు. నిజంగా నీలాంటి స్నేహితుడుండడం నా అదృష్టం" అని ఎన్నో విధాలుగా తనను పొగిడేస్తాడు.

తను ఆ అదను వదలకుండా "చూడు సుందర్రావు... అంటున్నానని మరోలా అనుకోకు. నువ్వు కాస్తా నీ దుబారా ఖర్చు ఇకనైనా తగ్గించుకోవాలోయ్. ముందే నువ్వు కొంచెం జాగ్రత్త పడి నాలుగు డబ్బులు వెనకేసుకుని వుంటే ఇప్పుడీ అవస్థే ఉండేది కాదుగా! అయినా భార్య ఎంత అందంగా వుంటే మాత్రం, ఆమెపై నీకెంత ప్రేమ వుంటే మాత్రం- ఇలా ఆమె చెప్పినట్లల్లా వినడం ఏం బాగుంది చెప్పు. భర్తగా నీ మాట కూడా కాస్త చెల్లేలా చూసుకోకూడదూ?" అంటూ మెత్త మెత్తగా నాలుగు చీవాట్లు పెడతాడు.

సుందర్రావు మరింత కుంగిపోయి "నన్నింకా ఎందుకు సిగ్గుపడేలా చేస్తావు గుర్నాథం?" అసలు దాని మాట వినేగా నేనీ స్థితికి వచ్చింది? ఇక నుంచైనా జాగ్రత్తగా ఉంటాలే!" అంటాడు.

అప్పుడు తను అతని భుజం తట్టి "ఓరి పిచ్చివాడా ఈ మాత్రానికే ఇంతలా బాధపడాలా? ఏదో అప్పుడు పొరపాటు జరిగి పోయింది అంతేగా? అయినా మనుషులన్న తరువాత పొరపాట్లు అందరికీ సహజమేగా?" అని ఓదారుస్తాడు.

ఇక సెలవు తీసుకుని సుందర్రావు బయలుదేరబోతుంటే తను మళ్ళీ అతన్ని వెనక్కు పిలిచి "అవునూ.... ఇంతకీ ఉద్యోగం ఏదన్నా దొరికిందా?" అని అడుగుతాడు గుర్నాథం, పెద్ద మనిషి తరహాలో.

సుందర్రావు తల వంచుకుని సిగ్గుపడుతూ "ఇంకా లేదు గుర్నాథం... ఎక్కడా దొరక లేదు" అని వాపోతాడు.

"ఇదుగో సుందర్రావు... పరిస్థితి ఇంతవరకు వచ్చిన తరువాత ఇక దర్జాలు మానుకోక తప్పదు. జీతం 'వేయి కావాలి రెండు వేలు కావాలి' అని పట్టుబడకుండా నువ్వు దేనిలోనో దూరి పోతే మంచిది" అంటూ హితవు చెబుతాడు.

"ఇంకా అలా అంటానా గుర్నాథం? ఎంత తక్కువైనా సరే, ఏదో ఒక ఉద్యోగం అంటూ దొరికితే చాలు" అని దీనంగా పలుకుతుంది సుందర్రావు గొంతు.

"అయితే ఓ పని చెయ్. నా ఫ్రెండు కృష్ణమూర్తి అని ఓ పెద్ద ఆఫీసరున్నాడులే .. అతన్తో చెబితే నీకు తప్పకుండా ఏదైనా ఉద్యోగం ఇస్తాడు. నా మాటంటే అతనికి చాలా గౌరవం."

ఈ మాట వినేసరికి సుందర్రావు గొంతు ఆర్ద్రమైపోయి అతనికి నోట మాట పెగలదు. తన రెండు చేతులూ అంది పుచ్చు కుని వాటిని కళ్ళ కద్దుకుంటాడు.

తను అతనికి ధైర్యం చెప్పి, చెయ్యి పట్టుకుని తలుపు దాకా వచ్చి సాగనంపుతాడు.

ఇతరుల మాటలు దొంగచాటుగా వినే అలవాటున్న చలపతి



ఈ మాటలన్నీ వినేసి ఆ పేట పేటంతా చాటేస్తాడు. ఏమని? [illegible] సుందర్రావుకి ఉద్యోగం ఇప్పించాడనీ, డబ్బు సాయం చేశాడనీ. దాంతో తనకు బోలెడంత పరపతి పెరిగిపోతుంది. ప్రతివాళ్ళూ తనను ఎంతో గౌరవంగా చూస్తూ ఆ పనికీ, ఈ పనికీ తన దగ్గరకు రావడం ప్రారంభిస్తారు.

[illegible] అన్న మాట ప్రకారం సుందర్రావుకు ఓ మూడొందల రూపాయల ఉద్యోగం ఇప్పిస్తాడు. అతను దాంతోనే ఫలాగో సరి పెట్టుకుంటూ కాపురం చేస్తుంటాడు.

[illegible] తన దగ్గర తీసుకున్న డబ్బును తెచ్చి అతను [illegible]. ఓ చేత్తో దాన్ని అందుకుంటూనే "అప్పే.... ఇప్పుడు [illegible] వచ్చింది? అయినా ఈ కాస్త డబ్బు తిరిగివ్వక [illegible]. నీ దగ్గరే ఉంచు" అని ఔదార్యం చూపి [illegible]

[illegible] ఎవరికీ ఇవ్వపెట్టని సుందర్రావు భార్య కూడా [illegible] ఎంతో వినయంగా విధేయతతో మాట్లాడుతుంది. [illegible] చూపుకుంది....

[illegible] మనసులో ఇలాంటి ఊహలు చక్కగా అల్లుకు పోయినా [illegible]

[illegible] అవన్నీ అతని ఊహలు మాత్రమే. నిజాలు కావు. ఎందుకంటే సుందర్రావుకి ఉద్యోగం ఊడినా వెంటనే డబ్బు కోసం ఎవర్నో యాచించాల్సిన అవసరం అతనికి లేదు. గుర్నాథమే సుందర్రావు దగ్గరికి వెళ్ళి బతిమాలుకుంటే జాలి తలచి రెండు మూడు ట్యూషన్లు కుదిర్చిపెట్టాడే గానీ గుర్నాథం దగ్గరికి వచ్చి ఉద్యోగం కోసం బతిమిలాడాల్సిన కర్మ అతనికి పట్టలేదు.

అందుకే కాబోలు అతని మనసు తనను అధికుడిగానూ, సుందర్రావును మరీ హీనంగానూ చిత్రిస్తూ ఏవేవో ఊహల్లో మునిగిపోయింది. అలా ఊహించుకోవడంలో అతనికి చాలా సంతోషంగానూ, తృప్తిగానూ అనిపించసాగింది. ఎందుకంటే సుందర్రావుపై అదో రకమైన అసూయ అతనికి. "అతనంత అనుకూలంగా తను లేనే... అతనికున్నంత అందమైన భార్య తనకు లేదే!" అన్న దుగ్ధ గుర్నాథం మనసులో ఎప్పట్నుంచో ఉంది. ఇప్పుడు అతనికి ఉద్యోగం పోయిందని తెలియగానే అవన్నీ పైకిలేచి ఈ విధంగా ఊహలతో అతని మనసును సంతృప్తి పరుస్తున్నాయి.

వీపుమీద గట్టిగా దెబ్బ పడేసరికి ఉలిక్కిపడ్డాడు గుర్నాథం.

"గుర్నాథం....లే ఇంటికెళదాం" అన్న చలపతికి మాట విని చటుక్కున అతనికి పరిసరాలు గుర్తుకొచ్చాయి. తను హోటల్లో కొచ్చి చాలా సేపయిందని పించింది వెంటనే కాఫీ తెప్పించుకుని తాగి బిల్లు చెల్లించి బయటపడ్డాడు. చలపతితో కలిసి తిన్నగా ఇంటి దారి పట్టాడు.

ఇంటికి వచ్చిన గుర్నాధాన్ని చూసి ఇంట్లో అతని భార్యా పిల్లలూ చాలా ఆశ్చర్యపోయారు. ఎందుకంటే వాళ్ళు అతని నవ్వు మొహం చూసి చాలా కాలమైంది. ఎప్పుడూ అతని మొహం, కోపంతో చిరాకుతో చిటపటలాడుతూఉండే తప్ప పొరపాటుగానైనా

అతని మొహంలో నవ్వు కనిపించదు.

తండ్రిని చూడగానే పెద్దపులిని చూసినట్టు ఎక్కడ వాళ్ళక్కడ తప్పుకునే పిల్లలు ఆరోజు అతని ధోరణి కనిపెట్టి ధైర్యంగా అతనిముందే ఆడుకోసాగారు.

గుర్నాధం భార్యను పిలిచి దగ్గర కూర్చో పెట్టుకుని మరీ కబుర్లు చెప్పసాగాడు. ఆమె ఆ మంచి అవకాశాన్ని జారవిడవకుండా "ఏమండీ..."మయూరి" సినిమా చాలా బాగుందిటండీ.... మనం కూడా వెళదామండీ .."అని తన మనసులోని కోరికను మెల్లగా బయట పెట్టింది.

"అలాగే వెళ్దాంలే....దానికేం భాగ్యం.... రేపు ఆదివారం ఆ సుదంౖరావు లాగా ఇంటిముందుకు ఆటోతెప్పించుకుని మరీవెళదాం" అన్నాడు ఏదో లోకంలో తేలిపోతున్న గుర్నాధం.

ఆమెతన చెవులను తానే నమ్మలేకపోయింది. ఎందుకంటే గుర్నాధానికి సినిమాలంటే అసలు పడదు. "అదో దుబారా ఖర్చు" అంటాడు "సినిమాకి వెళదాం" అని భార్య అడిగినప్పుడల్లా. అలాంటిది ఈరోజు ఇంత ఉదారంగా ఒప్పేసుకున్నాడేమిటా అని ఆమెకు ఒకటే ఆశ్చర్యం.

ఆరాత్రి వాళ్ళకు చాలా సంతోషంగా గడిచిపోయింది.

మర్నాడు గుర్నాధం లేవగానే మళ్ళీ అతనికి సుందర్రావు గుర్తుకొచ్చాడు. అంతలో ఎవరో ఇంటి తలుపు తడితే వెళ్ళి తలుపు తీశాడు గుర్నాధం. ఓ కుర్రాడు "ఇది సుందర్రావు పంపించారు" అని ఓ స్వీట్‌బాక్స్ ఇచ్చి వెళ్ళిపోయాడు.

ఆ స్వీట్ బాక్సును చూడగానే గుర్నాధం మొహం అదోలా అయిపోయింది. పిల్లలందరూ ఒక్కసారిగా ఎగబడి దాని మూతను తీయబోతుంటే కోపంతో ఒక్క కసురు కసిరాడు "అయితే సుందర్రావు తను ఊహించినంత కష్టాల్లో లేడన్న మాట!" అనుకుని ఆ బాక్సును తనే తీశాడు. అందులో ఉన్న రకరకాల స్వీట్సును చూడగానే నోరూరి ఓ ముక్క తీసి నోట్లో వేసుకున్నాడు.

అంతలో అక్కడికి భార్య రావడంతో గబగబా మూతి ముడుచుకుని "చూశావా సుందర్రావు చేస్తున్న దుబారా ఖర్చు. ఉద్యోగం ఊడినా ఇంకా దర్జాలుమాత్రం మానలేదు" అన్నాడు అతని స్థితికి జాలిపడుతున్నట్టు.

ఆమె మొహంలో అయిష్టత చోటుచేసుకుంది. "అబ్బ! ఎందుకండీ అస్తమానం ఆయన్ని ఆడిపోసుకుంటారు. వాళ్ళకేం తక్కువని? ఏదో కారణంచేత ఉద్యోగం మానేసి వుంటాడుగానీ వాళ్ళకేం లేదాపోదా చెప్పండి?" అని ఇంకా ఏదో చెప్పబోయింది ఆమె. మధ్యలోనే కసురుకున్నాడు గుర్నాధం. "దాల్లే తెలిసే తెలియని విషయాల్లో తగుదునమ్మా అని రాక నోరుమూసుక్కూర్చో. ఎన్నో కుటుంబాలు ఇలా దర్జాలకుపోయి చివరికి మట్టిలో కలిసిపోవడం ఈ కళ్ళతోనే చూశాను" అన్నాడు.

"ఛీ! ఎప్పుడూ పాడు ఆలోచనలూ, పాడు మాటలు తప్ప ఒక్క మంచి మాటలేదు" అని తనలో తానే గొణుక్కుంది ఆమె.

ఇంతకీ సుందర్రావు స్వీట్‌బాక్స్ ఎందుకుపంపాడో గుర్నాధానికి అర్థం కాలేదు. సుంధర్రావు బర్త్‌డే నేమోననుకున్నాడు. బర్త్‌డే అయినంత మాత్రాన ప్రతీ ఇంటికీ స్వీట్‌బాక్స్ పంపి తన దర్జా చూపించుకోవాలనా? ఉద్యోగం ఊడినా తన దర్జాకేమీ లోటు లేదు "అక్కడా ఇక్కడా అప్పుచేసి బర్త్‌డే జరుపుకుంటున్నాడేమో" అనుకున్నాడు గుర్నాధం.

రెండు రోజులు గడిచిపోయాయి. ఆదివారం కూడా రానే వచ్చింది. కానీ సుందర్రావు గురించిన వార్తలేవీ తెలియలేదు గుర్నాధానికి, కనీసం చలపతి అయినా వచ్చి, పీపు చరిచి ఏదైనా వార్త చెవిన పడేస్తాడేమో అని ఎదురుచూశాడు. కానీ అతనూ రాకపోయేసరికి ఇక ప్రాణం ఉండబట్టలేదు. "ఏమయితే అయింది. తిన్నగా సుందర్రావు దగ్గరికె వెళ్ళి విషయం కదిపితే సరి" అన్న నిర్ణయానికొచ్చిన గుర్నాధం వెంటనే సుందర్రావు ఇంటికి బయలుదేరాడు.

వాళ్ళ ఇల్లు సమీపించగానే మొహం మీది వెకిలినవ్వు చెరిపేసుకుని విచారం పులుముకున్నాడు.

వరండాలో తీరిగ్గా కూర్చుని సిగరెట్టు కాల్చుకుంటున్న సుందర్రావు గుర్నాధాన్ని చూడగానే అప్రయత్నంగా నొసలు చిట్లించాడు.

గుర్నాధం గుమ్మంలోకి వచ్చి రాగానే "ఏమిటీ ఈరోజు గుర్నాధంగారి దృష్టి ఇటు మళ్ళినట్టుందే? ఏదైనా ప్రైవేటు చేజారిపోయిందా? లేక ఇంకా మధ్యలో ఏమైనా ఖాళీ మిగిలిందా?" అని అడిగాడు వ్యంగ్యంగా.

ఆ మాటకు గుర్నాధం కాస్త కంగుతిన్నాడు.

ఈ సారి సుందర్రావు ఇంటికి వెళ్ళినప్పుడు తనదే పైచేయిగా ఉంటుంది. సుందర్రావు దీనంగా ఉంటాడు. ఆ ధైర్యం చూసి లోలోపల సంతోషం కలిగినా పైకి మాత్రం కనబరుస్తూ సానుభూతిగా మాట్లాడవచ్చు" అనుకుంటూ వచ్చిన గుర్నాధం తీరా అక్కడికి వెళ్ళాక పరిస్థితి ఎదురు తిరగడం చూసి కొంచెం తికమక పడ్డాడు.

అయినా వెంటనే తమాయించుకుని "ఛ! ప్రైవేట్ల కోసం నేను రాలేదు బాబూ.... అయినా వాటికోసం అంతగా పాకులాడే వాణ్ణికాను" అన్నాడు గుర్నాధం గర్వంగా.

"ఓహో... అందుకే క్రాబోలు మొన్న మా హేమని క్లాసులో అందరి ముందూ అవమానించి, దండించి ఆ తరువాత ఆమె చేత ఓ ఉత్తరం పంపారు? ఆమె తల్లితండ్రులను వచ్చి కలవమని అందులో రాశారు?" అన్నాడు సుందర్రావు వ్యంగ్యంగా.

గుర్నాధం గతుక్కుమన్నాడు. "ఆ హేమకి, వీడికి ఏమిటి సంబంధం?" అని మనసులోనే ఓ క్షణకాలం ఆలోచించి తరువాత "అబ్బే...నేనలా ఎప్పుడన్నాను? అయినా టెస్టులో అన్నీ తప్పులు రాస్తే నేను ఎవర్నయినా సరే అలాగే మందలిస్తాను" అన్నాడు సమర్థించుకుంటూ.

అంతలో హేమ ఇంటిలోపలి నుంచి ఇవతలికి వచ్చి గుర్నా

శం చేసిన అన్న మాటలన్నీ యథాతథంగా సుందర్రావుతో చెప్పి తన నోట్ బుక్ చూడు బాబాయ్ ఈయన రాయించిన నోట్సిది. ఇందులో ఉన్న సమాధానాలే రాశాను." అంది.

గుర్నాధానికి వెంటనే ఏం చెప్పాలో తోచలేదు కాసేపు ఆలోచించి ఆ తరువాత తనను తాను సమర్థించుకుంటూ "ఏదో పొరపాటు జరిగి వుంటుంది. నేను రాయించిన ఈ కరెక్ట్ సమాధానాలే పెస్టులో రాస్తే నేనెందుకు నిన్ను దండిస్తాను? చదువులో కాస్త వెనకబడి వున్నానని హెచ్చరించడం కూడా తప్పేనా?" అన్నాడు.

సుందర్రావు కల్పించుకుని "హేమ మా అన్నయ్య కూతురు. మంచి తెలివైన అమ్మాయి. ఈ చదువులో వెనకబడడమేమిటి నా మొహం? నువ్వే నీ అల్ప బుద్ధి చూపించుకోడానికి ఆమెనలా అవమానించి వుంటావు అంతే. అయినా ఆమె తన గురువుగారికి తన భక్తికే కానుక పంపడం మరిచిపోలేదు. మొన్న మీకు స్వీట్ బాక్స్ పంపింది ఎవరనుకున్నారు? మా హేమ, గురువుగారిపై భక్తి ఉండబట్టే అని పంపింది. అన్నాడు

గుర్నాధానికి తల కొట్టేసినట్టయింది. ఎంత అన్నయ్య కూతురయితే మాత్రం తన శిష్యురాలి ముందు ఇంత అవమానం చేస్తాడా?" అని సుందర్రావు మీద చెప్పలేనంత కోపం వచ్చింది. అయినా కోపం దిగమింగుకుని ఆ టాపిక్ మార్చేసి అవునూ.... మీరు ఈ మధ్య ఆఫీసుకు వెళ్ళడం లేదనో.... సెలవు పెట్టారనో విన్నాను! నిజమేనా? అని అడిగాడు ఎక్కడలేని ఆప్యాయతని ఒలకబోస్తూ.

సుందర్రావు కూడా మామూలుగా అయిపోయి నవ్వుతూ సమాధానం చెప్పాడు. "అవును నిజమే నేను ఆఫీసుకు వెళ్ళడం లేదు. ఉద్యోగం మానేశాను."

గుర్నాధం ఎక్కడలేని ఆశ్చర్యం నటిస్తూ "అరె... ఉద్యోగం మానేశావా? ఎందుకండీ.... పదిహేను వందలు వచ్చేవిగా ఇప్పుడు ఇంకో ఉద్యోగం దొరకాలంటే మాటలా?" అన్నాడు తన మాటలో సానుభూతిని కూడా తగు పాళ్ళల్లో కలపడం మాత్రం మరవలేదు.

సుందర్రావు పెద్దగా నవ్వి "ఇంకో ఉద్యోగం దొరికిందిలే.. నువ్వేం వర్రీ అవకు పాపం!" అన్నాడు ఎగతాళిగా–అతని స్వభావం తెలుసు కాబట్టి.

అప్పటికీ గుర్నాధానికి కుతూహలం తగ్గలేదు. "జీతం ఎంతుంటుందో?" అని అడిగాడు,

"ఆఁ....ఎంతో లేదులే.... రెండువేలు అంతే!"

"ఆఁ...." అంటూ షాక్ తిన్నట్టు అలా ఉండిపోయాడు ఒక్క క్షణం గుర్నాథం.

తాననుకున్నదంతా తలకిందులయ్యే సరికి ఇక ఒక్క క్షణం కూడా అక్కడుండ లేకపోయాడు గుర్నాధం. ఓర్వలేనితనంతో ఉడుక్కుంటూ చరచరా బయటికి వచ్చేశాడు.

గుర్నాథం ఇంటికి రాగానే అతనికి భోజనం వడ్డించింది అతని భార్య. వెంటనే రుసరుసలాడుతూ భోజనంచేయసాగాడు.

భర్త మనసులో జరుగుతున్న సంఘర్షణ సంగతి తెలియక ఆమె "ఆదివారం సినిమాకెళ్దాం అన్నారుకదండీ....పిల్లలూ, నేనూ ఎప్పుడో తయారయిపోయాం. మీరు భోంచేసి తయారయితే...." అని సినిమా సంగతి గుర్తుచేసింది.

అంతే... అంతసేపూ లోలోపలే పొగరాజుకుంటున్న గుర్నాథం కోపాగ్ని ఇప్పుడు ఒక్కసారిగా భగ్గుమంది.

"నీ మొహానికి సినిమా ఒకటా? ఊరికే నోరుమూసుకుని ఇంట్లో పడుండు. అయినా ఇంతమందిని సినిమాకు తీసికెళ్ళడానికి ఇక్కడ నేనేం డబ్బులు కుప్పబోసుక్కూర్చున్నానా?" అంటూ విరుచుకుపడ్డాడు.

ఆమె తెల్లబోయింది. "రెండు రోజుల ముందు నవ్వుతూ ఎంతో సంతోషంగా" సినిమాకి ఆదివారం వెడదాంలే.... అదీ సుందర్రావు వాళ్ళలా ఇంటికి ఆటో తెప్పించుకుని మరీ వెళుదాం అన్న మనిషేనా ఇప్పుడిలా కోపంతో కస్సుబుస్సు మంటున్నది?" అని ఆశ్చర్యంతో భర్త వంక చూస్తూ ఉండిపోయింది. "ఇలాంటి మనిషితో ఇన్నేళ్ళబట్టీ ఎలా వేగుతున్నానా? ఒక్కనాడైనా ఓ మంచి మాటలేదు. ఓ ముద్దూ ముచ్చటాలేదు. అనుకుంటూ మౌనంగా ఉండిపోయింది ఆమె.

గుర్నాధం భోంచేసి ఇవతలకి వచ్చాడు. వాలు కుర్చీలో కూర్చుని తీరిగ్గా సిగరెట్టు ముట్టించుకునేలోగా చలపతి పళ్ళికిలిస్తూ హాజరయ్యాడు.

"అవునూ... సుందర్రావింటికి వెళ్ళారటగా.... ఏమిటి సంగతి?" కుతూహలంగా అడిగాడు.

అక్కడ జరిగింది తల్చుకుంటే ఇప్పటికీ కడుపులో చిచ్చు రేగుతుంది గుర్నాధానికి.

అయినా పైకి మాత్రం మామూలుగా నవ్వుతూ. "సంగతికేముంది మామూలే. ఏమిటో ఆ ఉద్యోగం నచ్చక మానేశాను. ఇప్పుడు మానేసిన తరువాత తెలుస్తోంది దాని విలువ అని వాపోయాడు పాపం. ఎక్కడైనా ఓ ఉద్యోగం ఇప్పించమని ప్రాధేయ పడ్డాడు. "అలాగే ఇప్పిస్తాలే. నువ్వేం బెంగపెట్టుకోకు" అనిధైర్యం చెప్పాను. డబ్బుకు మహా ఇబ్బందిగా ఉందట.

ఓ వేయిరూపాయలు ఎలాగైనా సర్దండి.... అని కాళ్ళావేళ్ళా పడ్డాడు. అలాగే సర్దుతాలే దానికేంభాగ్యం! అని చెప్పొచ్చా. స్నేహితులన్న తరువాత ఆ మాత్రం సహాయం చేయకపోతె ఎలా చెప్పు? అని గర్వంగా గొప్పలు చెప్పుకుపోతున్న భర్తవంక కిటికీ లోంచి అసహ్యంగా చూసింది గుర్నాధం భార్య.

చలపతి మాత్రం గుర్నాధం వీపుమీద ఒక్కసారి గట్టిగా చరిచి "మంచి మాటన్నావ్ గుర్నాధం స్నేహితుడంటే నీలా ఉండాలి. అందరూ ఉన్నారు ఎందుకూ?" అని మెచ్చుకున్నాడు. ఆమెచ్చుకోలులో వ్యంగ్యం దాగివుంది. నీ సంగతి నాకు తెలీదా? అన్న భావం కూడా ఉంది.

ఇదండీ గుర్నాథం కథ మీరు ఎందుకు జాగ్రత్తగా

ఉండాలో ఇప్పుడైనా అర్థమైందా? గుర్నాథమేకాదు గుర్నాథం లాంటి వాళ్ళు బోలెడుమంది ఉన్నారు ఈ ప్రపంచంలో కాబట్టి జాగ్రత్తగా ఉండండి. ఒకవేళ అలాంటివాళ్ళు తారసపడినా సుందరావులా ఎదురు దెబ్బతీయడానికి తగిన ప్లాన్ వేసుకుని సిద్ధంగా ఉండండి. అలాంటివారికి అదే తగిన శాస్తి ఏమంటారు?

(ఈకథ గుర్నాథం పేరుగల వాళ్ళెవరికీ అన్వయించదని మనవి చేసుకుంటున్నాను-రచయిత